అనుదినం... జనస్వరం

www.navatelangana.com

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

శుక్రవారం 16-2-2024

సంపుటి : 10 | సంచిక : 46 | Published from Hyderabad, Rangareddy, Khammam, Karimnagar | 16 పేజీలు | వెల : 6.50

చారిత్రాత్మక తీర్పు : సీపీఐ(ఎం)



న్యూఢిల్లీ : ఎలక్టోరల్ బాండ్లు రాజ్యాంగ విరుద్ధమంటూ సుప్రీం కోర్టు ఇచ్చిన చారిత్రాత్మక తీర్పును సీపీఐ(ఎం) పొలిట్‌బ్యూరో స్వాగతించింది. పాలక పార్టీకి అజ్ఞాత కార్పొరేట్ దాతలు నిధులు అందించేందుకు ఉద్దేశించిన, ఈ చిత్తశుద్ధి లేని, అనాలోచిత పథకం ఈ తీర్పుతో పూర్తిగా రద్దైందని పేర్కొంది. ఈ పథకం అవినీతిని చట్టబద్ధం చేస్తున్నందున ఎన్నికల బాండ్లను తమ పార్టీ ఆమోదించబోదంటూ ప్రారంభంలోనే సిపిఎం ప్రకటించిన విషయాన్ని పొలిట్‌బ్యూరో గుర్తు చేసింది. ఇతర పిటిషనర్లతో కలిసి సీపీఐ(ఎం) ఈ ఎన్నికల బాండ్ల పథకాన్ని సుప్రీంలో సవాలు చేసింది. ఈ పథకానికి వ్యతిరేకంగా పిటిషన్‌లో పేర్కొన్న ప్రధాన వాదనలను సుప్రీంకోర్టు కూడా సమర్థించినందుకు సంతోషంగా వుందని ...15లో

ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధం

సుప్రీంకోర్టు చారిత్రాత్మక తీర్పు

- సమాచార హక్కును హరిస్తోంది
- క్విడ్‌ప్రోకోకు దారితీస్తుంది
- వివరాలన్నీ వెబ్‌సైట్‌లో ఉంచాలి : సీఈసీకి సుప్రీం ఆదేశం

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

సార్వత్రిక ఎన్నికల ముంగిట అధికార బీజేపీకి సుప్రీంకోర్టు గట్టి షాక్ ఇచ్చింది. 2018లో నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎన్నికల బాండ్ల పథకాన్ని అత్యున్నత న్యాయస్థానం కొట్టివేసింది. ఈ పథకం రాజ్యాంగ విరుద్ధమని, సమాచార హక్కును హరించేదిగా ఉందని గురువారం చారిత్రాత్మక తీర్పు వెలువరించింది. ఎన్నికల బాండ్ల జారీని తక్షణమే నిలిపివేయాలని ఎస్బీఐని ఆదేశించింది. ఈ మేరకు ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ నేతృత్వంలో న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, బిఆర్ గవాయ్, జెబి పార్డివాలా, మనోజ్ మిశ్రాతో ...3లో





మోడీ అవినీతి విధానాలకు మరో నిదర్శనం : రాహుల్ గాంధీ

వివరాలు 3లో

నేడు గ్రామీణ బంద్

కేంద్రప్రభుత్వ నిర్బంధాన్ని ఎదిరిస్తాం

- ఎన్నికల బాండ్లపై తీర్పును స్వాగతిస్తున్నాం : ఏఐకేఎస్, ఏఐఎడబ్ల్యూయూ హన్నన్ మొల్లా, బి.వెంకట్
- ప్రజాకోర్టులోనూ బీజేపీని ఓడిస్తాం



వివరాలు 8లో

గురుకులాలన్నీ ఒకే గొడుగు కిందకు

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీల పిల్లలు ఒకే చోట చదువుకునేలా ఏర్పాట్లు

- 20ఎకరాల్లో కొడంగల్‌లో పైలట్ ప్రాజెక్టు
- 70 రోజుల్లోనే 25వేల ఉద్యోగ నియామకాలు చేపట్టాం : ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి
- ప్రభుత్వ గురుకులాల ఉపాధ్యాయులకు నియామక పత్రాలు అందజేత



నవతెలంగాణ-సిటీబ్యూరో

"రాష్ట్రంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులు చదువుకునేందుకు గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేశామని గత ప్రభుత్వం గొప్పలు చెప్పుకుంటున్నది. మరి వాటిల్లో కనీస మౌలిక వసతుల్లేక.. ఆడపిల్లలు అవస్థలు పడుతుంటే కంటికి కనిపించ లేదా. వందలాది ఆడబిడ్డలు టాయిలెట్లు లేక లైన్‌లో ఉండి వెతు_న్న దుస్థితి కనిపించ లేదా. మన బిడ్డలో.. మన అక్కో.. చెల్లో అలా ఇబ్బంది పడితే చూస్తూ ఊరుకుంటామా. వారి కోసం వసతులు ఏర్పాటు చేయాలన్న బాధ్యత ప్రభుత్వాలపై లేదా.. లక్షల కోట్ల బడ్జెట్ కలిగిన మిగులు రాష్ట్రమైన తెలంగాణలో పదేండ్ల కాలంలో రూ.15.5లక్షల కోట్లు కేసీఆర్ చేతికి వచ్చినా ఎందుకు ఆ పిల్లలకు వసతులు ఏర్పాటు చేయలేదు" అని ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి ప్రశ్నించారు. అందుకే గురుకుల పాఠశాలలన్నింటినీ ఒకే గొడుగు కిందకు తీసుకొస్తామని చెప్పారు. 20ఎకరాల్లో ఒకే క్యాంపస్‌లో అన్ని రకాల గురుకుల పాఠశాలలు ఏర్పాటు చేస్తామని, కొడంగల్‌లో దీన్ని పైలట్ ప్రాజెక్టుగా చేపడుతున్నామని చెప్పారు. "ఈ మోడల్‌ను అన్ని నియోజకవర్గాల్లో ...8లో

కాళేశ్వరంపై కాగ్ గరంగరం

కేసీఆర్ ఎనిమిదో వింతపై అక్షింతలు



- డీపీఆర్ లేకుండానే రూ. 25 వేల కోట్లపనులు అప్పగింత
- తగ్గిన 50 వేల ఎకరాల ఆయకట్టు
- అంచనాలు రూ.63 వేల కోట్ల నుంచి రూ.1.06 లక్షల కోట్లకు పెంపు
- పూర్తికావాలంటే రూ.1,47,427 కోట్లు కావాల్సిందే
- వార్షిక నిర్వహణ ఖర్చులనూ తక్కువ చూపారు
- నీళ్ల అమ్మకం పేరుతో 15 బ్యాంకుల నుంచి రూ.87 వేల కోట్ల అప్పులు
- రీ ఇంజినీరింగ్, పంపుల కొనుగోళ్లల్లో రూ.3,452.51 కోట్లు దుర్వినియోగం
- భూకంపాల జోన్‌లో మల్లన్నసాగర్ : బీఆర్ఎస్ సర్కారును తూర్పారబట్టిన 'కాగ్'

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

కాళేశ్వరం సాగునీటి ప్రాజెక్టు బండారాన్ని కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్(కాగ్) బయటపెట్టింది. పథకం అంచనాల దగ్గర నుంచి టెండర్ల అప్పగింత వరకూ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించారని తూర్పారబట్టింది. అంచనాలన్నీ సరైనవికావని తేల్చి చెప్పింది. సమగ్ర ప్రాజెక్టు నివేదిక(డీపీఆర్)లోనూ తప్పుడు సమాచారాన్ని చూపించారని ఆగ్రహం వ్యక్తం చేసింది. ప్రాజెక్టు అంచనాలు, నిర్మాణం, నాణ్యత ...3లో

అసలు కాదు... వడ్డీకే రూ.2.52 లక్షల కోట్లు

- 2032-33 నాటికి జనంపై పడే భారం ఇది
- 2.02 లక్షల మంది అనర్హులకు ఆసరా పింఛన్లు
- రూ.1,175 కోట్ల అక్రమ చెల్లింపులు 8లో..



స్పోర్ట్స్ కోటా ఫలితాలను ప్రకటించి

జేపీఎస్ పోస్టులు భర్తీ చేయాలి

- మంత్రి సీతక్కకు తమ్మినేని లేఖ


నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

స్పోర్ట్స్ కోటాలో నిర్వహించిన పరీక్షా ఫలితాలను వెంటనే ప్రకటించాలనీ, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు (జేపీఎస్) పోస్టులను భర్తీ చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి డి అనసూయ (సీతక్క)కు గురువారం ఆయన లేఖ రాశారు. స్పోర్ట్స్ కోటాలో జేపీఎస్ పోస్టుల భర్తీకి రెండేండ్ల క్రితం నిర్వహించిన పరీక్షా ఫలితాలను ప్రకటించి, వారికి ఉద్యోగాలివ్వాలని కోరారు. ఉద్యోగాల భర్తీలో రెండు శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ 2012, ఆగస్టు తొమ్మిదిన ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జీవోఎంఎస్ నెంబర్ 74ను జారీ చేసిందని గుర్తు చేశారు. దాని ప్రకారం రాష్ట్రంలో మిగిలి ఉన్న ...15లో

గత బడ్జెట్లు గాలిమేడలే..

ఆదాయం లేకున్నా ప్రతి ఏటా 20శాతం పెంపు

- పాత అప్పులు తీర్చేందుకు మళ్లీ కొత్తగా అప్పులు
- భారీ అంకెలు... తక్కువ ఖర్చు
- మా బడ్జెట్‌లో రాబడికి, వ్యయానికి పెద్ద తేడా ఉండదు
- గతం కంటే బడ్జెట్ సైతం తగ్గింది
- ఆరుగ్యారంటీలకు, హామీలకు మాదే భరోసా : శాసనసభలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌పై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

గత బీఆర్ఎస్ ప్రభుత్వం శాసనసభలో ప్రవేశ పెట్టిన బడ్జెట్లన్నీ గాలిమేడల బడ్జెట్లేనని డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క విమర్శించారు. ఆదాయంపై అంచనా లేకుండా ప్రతియేటా బడ్జెట్లలో 20 శాతం పెంచుకుంటూ పోయారని ...8లో

గత ప్రభుత్వంలో ఒక్క ప్రశ్నకూ

సమాధానం రాలేదు

- పాఠశాలల్లో పారిశుధ్య సిబ్బందిని నియమించండి : మండలిలో ఏ.నర్సిరెడ్డి

వివరాలు 15లో

ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌కు అసెంబ్లీ ఆమోదం 15లో..

రైతుల ఆందోళన ఉధృతం

పంజాబ్‌లో రైలుపట్టాలపై అన్నదాతలు

- రైతులతో చర్చించి సమస్యల పరిష్కారానికి ప్రధాని మోడీ చొరవ చూపాలి : శర్వన్ సింగ్ పాంథర్
- డిమాండ్లు పరిష్కరించేదాక పోరాటం ఆగదు : రైతు నేతలు



నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

కనీస మద్దతు ధర (ఎంఎస్పీ) చట్టం చేయాలని డిమాండ్ చేస్తూ జరుగుతున్న రైతుల ఆందోళన గురువారం కూడా కొనసాగింది. పంజాబ్-హర్యానా సరిహద్దులో ఆందోళనలో రైతులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. రైతులతో ప్రధాని నరేంద్ర మోడీ చర్చలు జరిపి వారి డిమాండ్లకు పరిష్కారం చూపాలని పంజాబ్ కిసాన్ మజ్దూర్ సంఘర్ష్ కమిటీ ప్రధాన కార్యదర్శి శర్వన్ సింగ్ పాంథర్ కోరారు. ప్రధాని మోడీ నేరుగా రైతు నేతలతో సంప్రదింపులు జరపాలని తాము గతంలోనూ కోరామని స్పష్టం చేశారు. తాము శాంతియుతంగా ప్రదర్శన చేపడతామని, బారికేడ్లు పగులకొడతామని తాము చెప్పడం లేదని అన్నారు. మనది ప్రజాస్వామ్య దేశమని, ఢిల్లీలో ప్రశాంతంగా తమ ఉద్యమం చేపట్టేలా అనుమతించాలని కోరారు.

చర్చలకు ముందు..

డిమాండ్ల సాధన కోసం పోరుబాట పట్టిన రైతులు కేంద్ర ప్రభుత్వంతో తాజా చర్చలకు ముందు గురువారం పంజాబ్‌లో రైల్ రోకో నిర్వహించారు. కనీస మద్దతు ధరకు చట్టబద్ధత ...15లో

మహబూబ్‌నగర్ రైతులను ఆదుకోండి

- కల్వకుంట్ల కవిత

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని నాలుగు మార్కెట్లలో పల్లి, వేరశనగ రైతులు కనీస మద్ధత ధర కోసం ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గురువారం శాసనమండలిలో ఆమె రైతుల సమస్యలపై ప్రత్యేక ప్రస్తావన చేశారు. వీటికి కనీస మద్దతు ధర రూ.6375 ఉండగా సగం మంది రైతులకు రూ.7 వేల నుంచి రూ.10 వేలు వచ్చాయని తెలిపారు. మిగిలిన సగం మంది విషయంలో వ్యాపారులు సిండికేట్‌గా మారి కనీస మద్దతు ధర కన్నా తక్కువగా రూ.5 వేలకే కొనుగోలు చేసేందుకు ప్రయత్నిస్తుండటంతో రైతులు నిరసన తెలుపుతున్నారని చెప్పారు. కనీస మద్ధతు ధర కన్నా తక్కువగా ఇస్తే రూ.500 బోనస్ ఇస్తామని కాంగ్రెస్ హామీ ఇచ్చిందనీ, దాన్ని అమలు చేయాలని ఆమె కోరారు.

ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, తాము ధాన్యానికి మాత్రమే క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తామని చెప్పినట్టు గుర్తుచేశారు. దీంతో కవిత మాట్లాడుతూ , వరంగల్ డిక్లరేషన్‌లో ప్రతి పంటకూ బోనస్ ఇస్తామని చెప్పారని గుర్తుచేశారు.

హరీశ్‌రావు అధ్యక్షుడైతేనే బీఆర్ఎస్‌కు మనుగడ

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

తన్నీరు హరీశ్‌రావు బీఆర్ఎస్‌కు అధ్యక్షుడైతేనే ఆ పార్టీ బతుకుతుందని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ పార్టీ పేరు మారిస్తే మంచిదని సూచించారు. మాజీ మంత్రి కేటీఆర్ బీఆర్ఎస్ అధ్యక్షుడైతే పార్టీలో ఒక్కరు కూడా ఉండరని ఎద్దేవా చేశారు. గురువారం అసెంబ్లీ మీడియాపాయింట్‌లో ఆయన విలేకర్లతో మాట్లాడారు. కేటీఆర్ పొలిటీషియన్ కాదు హైటెక్ పొలిటీషియన్ అని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్‌లో చాలా మంది నేతలు అవమానానికి గురైనా ఆ పార్టీలోనే ఉన్నారని తెలిపారు. అవినీతి మరక లేని నేతలను మాత్రమే కాంగ్రెస్‌లోకి తీసుకుంటామని తేల్చిచెప్పారు.ఐదేండ్లు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎలాంటి ఢోకా లేదన్నారు. మాజీ మంత్రి ఈటల రాజేందర్‌ను ఓడించేందుకు దళిత బంధు తెచ్చారు తప్ప ప్రేమతో కాదని చెప్పారు. భవిష్యత్తులో కాంగ్రెస్, బీజేపీ మధ్యే పోటీ ఉంటుందని తెలిపారు. బీజేపీ, బీఆర్ఎస్ పొత్తు పెట్టుకుంటే ఆ రెండు పార్టీలు మునిగినట్లేనని హెచ్చరించారు. కాంగ్రెస్‌కు రాష్ట్రంలో 12 నుంచి 14 ఎంపీ సీట్లు గెలుచుకుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు. ఎంఐఎం తమతోనే ఉందనీ, ఆ పార్టీ సభ్యులతో కలిపి తమకు 72 సీట్లు ఉంటాయని చెప్పారు. భువనగిరి నుంచి బీసీకి టికెట్ ఇస్తే గెలిపించే బాధ్యత తనదని తెలిపారు.

సాగర్ అప్పగింతపై నేటి భేటీ వాయిదా

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

నాగార్జునసాగర్ డ్యామ్ అప్పగింతపై శుక్రవారం న్యూఢిల్లీల్లో జరగాల్సిన సమావేశం వాయిదా పడింది. ఈమేరకు కేంద్రజలశక్తి శాఖకు గురువారం రాష్ట్ర సాగునీటి శాఖ లేఖ రాసింది. రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో సమావేశాన్ని వాయిదా వేయాలని ప్రభుత్వం కోరింది. ఇదిలావుండగా శుక్రవారం అసెంబ్లీలో కాళేశ్వరం, ప్రాజెక్టుపై ప్రభుత్వం శ్వేతపత్రం విడుదల చేయనున్న నేపథ్యంలోనే సాగునీటి శాఖ కూడా వాయిదా కోరినట్టు సమాచారం.

ఫుడ్ ఇన్‌స్పెక్టర్ల సంఖ్యను పెంచాలి

- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎం.ఎస్.ప్రభాకర్ రావు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఫుడ్ ఇన్‌స్పెక్టర్ల సంఖ్యను పెంచాలని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ ఎం.ఎస్.ప్రభాకర్ రావు కోరారు. గురువారం శాసనమండలిలో ఆయన ఆహార కల్తీకి సంబంధించి ప్రత్యేక ప్రస్తావన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ హైదరాబాద్ అమీర్ పేటలోని రత్నదీప్ సూపర్ మార్కెట్‌లో ఒక వ్యక్తి తన కుమారుని కోసం క్యాడ్ బరీ చాక్లెట్ కొనుగోలు చేస్తే పురుగులు వచ్చాయని ఉదహరించారు.

ఇలాంటి వాటితో ప్రజారోగ్యం దెబ్బతింటుందనీ, రెగ్యులర్‌గా నిఘా లేకపోవడంతో ఇలాంటివి ఘటనలు చోటు చేసుకుంటున్నాయని ఆయన తెలిపారు.

ఫారం నెం.ఐఎన్‌సి-26
(కంపెనీస్ (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014లోని రూల్ 30కు అనుసరించి)
కేంద్ర ప్రభుత్వం రీజనల్ డైరెక్టర్, సౌత్ఈస్ట్ రీజియన్, హైదరాబాద్‌వారి సమక్షంలో
కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 13యొక్క సబ్-సెక్షన్ (4) మరియు కంపెనీస్ (ఇన్‌కార్పొరేషన్) రూల్స్, 2014లోని రూల్ 30 యొక్క సబ్-రూల్(5) క్లాజు (ఎ) విషయంలో
మరియు
వైడ్ ప్లాట్‌ఫామ్ ప్రైవేట్ లిమిటెడ్ (CIN: U72900TG2020FTC139019) దీని రిజిస్టర్డు ఆఫీసు: లెవెల్ 13, ప్లాట్ నెం.19, సాఫ్ట్‌వేర్ యూనిట్ లే ఔట్, మాదాపూర్, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా, 500081 కలిగియున్న విషయంలో ....పిటిషనర్

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి ప్రకటన ఇవ్వడమేమనగా, "తెలంగాణ రాష్ట్రం" నుండి "నేషనల్ కేపిటల్ టెరిటరీ ఆఫ్ ఢిల్లీ"కి కంపెనీ రిజిస్టర్డు ఆఫీసును మార్చు ఉద్దేశ్యంతో 02 ఫిబ్రవరి, 2024న నిర్వహించబడిన అసాధారణ సర్వసభ్య సమావేశంలో ఆమోదించిన ప్రత్యేక తీర్మానపు నియమాలలో కంపెనీ యొక్క మెమోరండం ఆఫ్ అసోసియేషన్‌లో మార్పు నిర్ధారణ కోరుతూ కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్13(4) క్రింద కేంద్ర ప్రభుత్వానికి కంపెనీ దరఖాస్తు చేయుటకు ప్రతిపాదిస్తున్నది.

కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీసు ప్రతిపాదిత మార్పుకు సంబంధించి ప్రభావితం అయ్యే అవకాశంఉన్న ఎవరైనా వ్యక్తి, అతని/ఆమె ఆసక్తి స్వభావం మరియు ఆక్షేపణలకుగల కారణాలు చూపుతూ అఫిడవిట్ మద్ధతు ద్వారా అతని/ఆమె అభ్యంతరాలను దిగువ పేర్కొన్న చిరునామా వద్ద దరఖాస్తుదారైన కంపెనీకి దీని రిజిస్టర్డు ఆఫీసు వద్ద ఒక కాపీతో ఈ ప్రకటన ప్రచురణ తేదీ నుండి 14 (పద్నాలుగు) రోజుల్లోగా రీజినల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్ చిరునామా: 3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, బండ్లగూడ, నాగోల్, తట్టిఅన్నారం గ్రామం, హయత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500068, తెలంగాణ వారికి రిజిస్టర్డు పోస్టు ద్వారా పంపవచ్చును లేదా ఇన్వెస్టర్ ఫిర్యాదు ఫారం దాఖలు చేయుట ద్వారా ఎంసిఏ-21 పోర్టల్ (www.mca.gov.in) పై బట్వాడా చేయవచ్చును.

కంపెనీ యొక్క రిజిస్టర్డు ఆఫీసు చిరునామా : వైడ్ ప్లాట్‌ఫామ్ ప్రైవేట్ లిమిటెడ్, లెవెల్ 13, ప్లాట్ నెం.19, సాఫ్ట్‌వేర్ యూనిట్ లే ఔట్, మాదాపూర్, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా, 500081

దరఖాస్తుదారు తరపున మరియు కొరకు
వైడ్ ప్లాట్‌ఫామ్ ప్రైవేట్ లిమిటెడ్
సం/-
గురుజోధ్‌పాల్ సింగ్
(డైరెక్టర్)
డిఐఎన్ నెం: 09109714
తేది : 16.02.2024 | ప్రదేశం: హైదరాబాద్

ఫామ్ నెం.ఐఎన్‌సి-26
(కంపెనీస్(వ్యవస్థాపన) రూల్స్,2014లోని రూల్ 30కు అనుగుణంగా)
కంపెనీ యొక్క రిజిస్టర్డ్ కార్యాలయాన్ని ఒక రాష్ట్రం నుండి మరో రాష్ట్రానికి మార్చేందుకు వార్తాపత్రికలో ప్రచురించాల్సిన ప్రకటన
రీజనల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్, హైదరాబాద్, తెలంగాణ ఎదుట
కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్13లోని సబ్-సెక్షన్(4) విషయంలో మరియు కంపెనీ (వ్యవస్థాపన) రూల్స్, 2014లోని రూల్30లోని క్లాజ్-ఎ సబ్ రూల్ (5) విషయంలో
మరియు
మెసర్స్ సపిగెన్ బయోలాజిక్స్ ప్రయివేట్ లిమిటెడ్ విషయంలో (సిఐఎన్:యు 73100టిజి2020 పిటిసి144962) దీని యొక్క రిజిస్టర్డ్ కార్యాలయం చిరునామా: వంశీ సదన్, ప్లాట్ నెం.265/266, కమలాపురి కాలనీ, ఫేజ్-2, హైదరాబాద్, తెలంగాణ, 500073, ఇండియా.
.....ది పిటిషనర్ కంపెనీ

ఇందుమూలంగా సమస్త ప్రజానీకానికి ఈ నోటీసు ద్వారా తెలియచేయునది ఏమనగా కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 13(4) ప్రకారం కంపెనీ వారు రీజనల్ డైరెక్టర్, సౌత్ ఈస్ట్ రీజియన్, తెలంగాణ వారికి కంపెనీల చట్టం,2013లోని సెక్షన్ 13 ప్రకారం కంపెనీ మెమోరాండమ్ ఆఫ్ అసోసియేషన్‌లోని మార్పుల నిమిత్తం మరియు ధ్రువీకరణ కోసం దరఖాస్తు చేసుకోవాలని భావిస్తున్నారు. ఈ క్రమంలో15-02-2024 తేదీన నిర్వహించిన అసాధారణ సర్వసభ్య సమావేశంలో (ఇజిఎం) ప్రత్యేక తీర్మానంలోని నిబంధనలకు అనుగుణంగా కంపెనీ తమ రిజిస్టర్డ్ కార్యాలయాన్ని "తెలంగాణ రాష్ట్రం" నుండి " ఒడిషా రాష్ట్రం" నకు మార్చాలని తీర్మానించింది.

మెమోరాండమ్ ఆఫ్ అసోసియేషన్‌లో కంపెనీ ప్రతిపాదించిన రిజిస్టర్ కార్యాలయం మార్పుకు సంబంధించిన ప్రతిపాదన వల్ల ఎవరికైనా ఇబ్బంది కలిగినట్లయితే ఎంసిఏ-21 (www.mca.gov.in) పోర్టల్‌లో సంబంధించి ఇన్వెస్టర్ కంప్లయింట్ ఫామ్‌ను నింపాలి లేదా అతడు/ఆమె తమ అభ్యంతరాలను అఫిడవిట్ ను జతచేసి రిజిస్టర్డ్ పోస్టు ద్వారా రీజనల్ డైరెక్టర్, సదరన్ ఈస్ట్ రీజియన్, తెలంగాణ వారి యొక్క చిరునామా:

3వ అంతస్తు, కార్పొరేట్ భవన్, జిఎస్ఐ బండ్లగూడ, నాగోల్, తట్టిఅన్నారం గ్రామం, హాయత్‌నగర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500068, తెలంగాణ రాష్ట్రం, ఇండియా చిరునామాకు ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి 14 (పద్నాలుగు) రోజుల్లోపు ఆసక్తి మరియు ప్రతిపాదనను వ్యతిరేకించే కారణం ఏమైనా ఉంటే తెలియజేయుచ్చు. దీనితో పాటు అఫిడవిట్ కాపీని జతచేసి దిగువ పేర్కొన్న, రిజిస్టర్డ్ కార్యాలయానికి కూడా పంపాలి.

సపిగెన్ బయోలాజిక్స్ ప్రయివేట్ లిమిటెడ్
వంశీ సదన్, ప్లాట్ నెం.265/266,
కమలాపురి కాలనీ, ఫేజ్-2, హైదరాబాద్,
తెలంగాణ, 500073, ఇండియా.

సపిగెన్ బయోలాజిక్స్ ప్రయివేట్ లిమిటెడ్ కొరకు మరియు తరపున
సం/- డాక్టర్ కృష్ణ మూర్తి ఎల్లా
డైరెక్టర్
డిఐఎన్: 00072071

ప్రదేశం: హైదరాబాద్
తేది:16-02-2024

SUPRA TRENDS LIMITED

CIN:L17121TG1987PLC007120
Registered Office: 112, A BLOCK, PARAGON VENKATADRI APTS, 3-4-812, BARKATPURA, HYDERABAD TG 500027 IN

31.12.2023తో ముగిసిన మూడో త్రైమాసికానికి మరియు తొమ్మిది నెలల కాలపరిమితికి సంబంధించి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షల్లో)

క్ర.సం	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31.12.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన తొమ్మిది నెలలు 31.12.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31.12.2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరానికి 31.03.2023 ఆడిట్‌చేసినవి
1	పూర్తి ఆదాయం	-	-	-	-
2	నికర లాభం (పన్ను, మినహాయింపుగల &/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	(5.39)	(7.17)	(5.48)	(6.81)
3	పన్నుకు ముందు నికర లాభం (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	(5.39)	(7.17)	(5.48)	(6.81)
4	పన్ను తరువాత నికర లాభం (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటం తరువాత)	(5.39)	(7.17)	(5.48)	(6.81)
5	పూర్తి సమగ్ర ఆదాయం (పన్ను తరువాత కంప్రైసింగ్ లాభం మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	-	-	-	-
6	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం వాటా (ఈక్విటీ వాటాకు రూ.10/-చొప్పున)	50.00	50.00	50.00	50.00
7	రిజర్వులు (ముగిసిన గత సంవత్సరపు బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రివ్యాల్యూవేషన్ రిజర్వులు మినహాయించి)	-	-	-	(100.17)
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/-ల చొప్పున) (వార్షికం కానిది)- ఎ) బేసిక్:	(1.08)	(1.43)	(1.10)	(1.36)
	బి) డైల్యూటెడ్:	(1.08)	(1.43)	(1.10)	(1.36)

గమనిక: 1) పైన పేర్కొన్న ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీ ద్వారా ప్రోత్సహించబడినవి మరియు బోర్డు ఆఫ్ డైరెక్టర్లు తేది:14,ఫిబ్రవరి,2024న నిర్వహించిన వారి యొక్క సమావేశంలో ఆమోదించబడినవి. 2) గత ఏడాది అంకెలు/పిరియడ్స్ అవసరమైన చోట పోలిక కోసం రీగ్రూప్ చేయబడినవి.
3) పైనపేర్కొన్న వివరాలు త్రైమాసిక ఆర్థిక ఫలితాలకు సంబంధించినవి మరియు సదరు ఫలితాలు స్టాక్ ఎక్స్ఛేంజెస్ వద్ద సెబి (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33కు అనుగుణంగా దాఖలు చేయబడినవి.త్రైమాసిక ఆర్థిక ఫలితాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్ www.supratrendsltd.com వద్ద మరియు స్టాక్ ఎక్స్ఛేంజెస్ యొక్క వెబ్‌సైట్ www.bseindia.com వద్ద పొందవచ్చును.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల తరపున మరియు కొరకు
Supra Trends Limited
సం/- ఎంవికె సునీల్ కుమార్
మేనేజింగ్ డైరెక్టర్
DIN:03597178

ప్రదేశం: హైదరాబాద్
తేది:14-02-2024

BHUDEVI INFRA PROJECTS LIMITED

CIN:L45100TS1992PLC175723
Registered Office: Regd. Off. 1-8-303/48/13/202, 302, 3rd Floor, Arya One, Sindhi Colony S.P. Road, Secunderabad, Hyderabad, Telangana - 500003

31.12.2023తో ముగిసిన మూడో త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలపరిమితి కోసం ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షల్లో)

క్ర.సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31.12.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన 9 నెలలు 31.12.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31.12.2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరం 31.03.2023 ఆడిట్‌చేసినవి
1	పూర్తి ఆదాయం	163.06	163.13	62.30	62.30
2	నికర లాభం (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	34.06	(99.28)	46.75	32.11
3	పన్నుకు ముందు నికర లాభం (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	34.06	(99.28)	46.75	32.11
4	పన్ను తరువాత నికర లాభం (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	33.78	(99.56)	46.75	32.11
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (పన్ను తర్వాత కంప్రైసింగ్ లాభం మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	-	-	-	-
6	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ఈక్విటీ వాటాకు రూ.10/- చొప్పున)	458.92	458.92	458.92	458.92
7	రిజర్వులు (ముగిసిన గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రివ్యాల్యుయేషన్ రిజర్వులు మినహాయించి)	-	-	-	(528.23)
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) (వార్షికం కానిది) 1. బేసిక్ :	0.74	(2.17)	1.02	0.70
	2. డైల్యూటెడ్ :	0.74	(2.17)	1.02	0.70

గమనిక:
1) పై ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సిఫారసు చేయబడినవి మరియు 14,ఫిబ్రవరి,2024 తేదీన నిర్వహించిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్‌చే పరిగణించబడును మరియు ఆమోదించబడినవి.
2) గత ఏడాది అంకెలు/పిరియడ్స్ అవసరమైన చోట పోలిక కోసం రీగ్రూప్ చేయబడినవి.
3) సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజీలతో దాఖలుచేసిన త్రైమాసికపు ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసికపు ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.bhudeviprojects.com లో మరియు స్టాక్ ఎక్ఛేంజీల వెబ్‌సైట్: www.bseindia.com లో లభించును.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల తరపున & కొరకు
Bhudevi Infra Projects Limited
సం/-
భాస్కర్ ఐ భట్
మేనేజింగ్ డైరెక్టర్
DIN:09463033

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14-02-2024

INNOCORP LIMITED

8-2-269/C/100, SAGAR SOCIETY, BEHIND SBI KOHINOOR BRANCH, ROAD NO-2, BANJARAHILLS, HYDERABAD, Telangana, India, 500034

31 డిసెంబర్, 2023తో ముగిసిన 3వ త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షల్లో)

క్ర.సం	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31.12.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన 9నెలలు 31.12.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31.12.2022 ఆడిట్‌చేయనివి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికర)	-	-	-
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల &/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	(2.40)	(22.51)	(66.71)
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	(2.40)	(22.51)	(66.71)
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	(2.40)	(22.51)	(66.71)
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(2.40)	(22.51)	(66.71)
6	ఈక్విటీ వాటా మూలధనం	794.14	794.14	794.14
7	వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటెంల ముందు) (రూ.10/-చొప్పున) ఎ) బేసిక్	(0.03)	(0.28)	(0.84)
	బి) డైల్యూటెడ్	(0.03)	(0.28)	(0.84)
8	వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటెం తరువాత)- (రూ.10/-చొప్పున) 1. బేసిక్:	(0.03)	-0.28	(0.84)
	2. డైల్యూటెడ్:	(0.03)	-0.28	(0.84)

గమనిక:
1) పై ఫలితాలు ఆడిట్ కమిటీ ద్వారా సమీక్షించబడినవి & సిఫారసుచేయబడినవి మరియు 14 ఫిబ్రవరి, 2024తేదీన నిర్వహించబడిన వారి సమావేశంలో కంపెనీ యొక్క బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి.
2) సెబీ (లిస్టింగ్& అదర్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజితో దాఖలుచేసిన త్రైమాసికం/వార్షిక ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మెట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నది. త్రైమాసికం/వార్షిక ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజి వెబ్‌సైట్ అనగా బిఎస్ఇ లిమిటెడ్: www.bseindia.com పై లభించును.

For innocorp Limited
సం/-
లక్ష్మీ వివివి గారపాటి
మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 15-02-2024

SOURCE INDUSTRIES (INDIA) LIMITED

CIN : L45400TG1984PLC004777
Flat No-301, DBN Padmavathi Arcade, 6-3-709/AJ10/A, Punjagutta Officers Colony, Punjagutta, Hyderabad - 500 082, Telangana, INDIA. Phone No. 040- 23352185

31-12-2023తో ముగిసిన మూడో త్రైమాసికానికి సంబంధించి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు సారాంశం (రూ.లక్షల్లో)

క్ర.సం	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31.12.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన 9 నెలలు 31.12.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31.12.2022 ఆడిట్‌చేయనివి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం (నికరం)	1.70	4.91	1.41
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	(1.93)	(13.36)	(1.55)
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	(1.93)	(13.36)	(1.55)
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపు మరియు/లేదా అసాధారణ ఐటం తరువాత)	(1.93)	(13.36)	(1.55)
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత))	(1.93)	(5.15)	(1.55)
6	ఈక్విటీ వాటా మూలధనం	1,140.31	1,140.31	1,140.31
7	గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్‌షీట్‌లో చూపినట్లు రిజర్వులు (రివ్యాల్యూవేషన్ రిజర్వు మినహా)			
8	వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంలకు ముందు) (రూ.10/- చొప్పున) (ఎ). బేసిక్:	(0.02)	-0.12	(0.01)
	(బి) డైల్యూటెడ్:	(0.02)	-0.12	(0.01)
9	వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంల తరువాత) (రూ.10/- చొప్పున) (ఎ) బేసిక్:	(0.02)	-0.12	(0.01)
	(బి) డైల్యూటెడ్:	(0.02)	-0.12	(0.01)

గమనిక:
1) పై ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు సిఫారసుచేయబడినవి మరియు 14,ఫిబ్రవరి,2024 తేదీన నిర్వహించబడిన వారి సమావేశంలో కంపెనీ యొక్క బోర్డ్ ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.
2) సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజితో దాఖలుచేయబడిన త్రైమాసికం /వార్షిక ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మేట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నవి. త్రైమాసికం /వార్షిక ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజి యొక్క వెబ్‌సైట్ అనగా (www.bseindia.com) పై అందుబాటులో ఉంటాయి.

For Source Industries (India) Limited
సం/-
ఎస్.సుధాకర్
మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం: హైదరాబాద్
తేది:15-02-2024

ఫారం A
బహిరంగ ప్రకటన
(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ బోర్డ్ ఆఫ్ ఇండియా (ఇన్సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ ఫర్ కార్పొరేట్ పర్సన్స్) రెగ్యులేషన్స్, 2016 యొక్క రెగ్యులేషన్ 6 క్రింద)
నియోకార్టెక్స్ లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క రుణదాతలు శ్రద్ధ వహించుట కొరకు
సంబంధిత వివరాలు

1	కార్పొరేట్ డెటార్ పేరు	నియోకార్టెక్స్ లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్
2	కార్పొరేట్ డెటార్ యొక్క ఇన్‌కార్పొరేషన్ తేది	21-02-2019
3	ఇనకార్పొరేటెడ్ చేసిన/ రిజిస్టర్డు చేసిన కార్పొరేట్ డెటార్ క్రింది అథారిటీ	రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్, హైదరాబాద్
4	కార్పొరేట్ డెటార్ యొక్క కార్పొరేట్ గుర్తింపు నెం./ లిమిటెడ్ లయబిలిటీ గుర్తింపు నెంబరు	U85110TG2019PTC130815
5	కార్పొరేట్ డెటార్ యొక్క రిజిస్టర్డు ఆఫీసు మరియు ప్రిన్సిపల్ ఆఫీసు (ఏదేనిఉన్నచో) చిరునామా	ప్లాట్ నెం.277, ఇ.నెం.3-6-13/2, ఉషా ఎన్‌క్లేవ్, 4వ అంతస్తు, వివేకానంద నగర్ కాలనీ, కూకట్‌పల్లి, హైదరాబాద్, తెలంగాణ, ఇండియా-500072
6	కార్పొరేట్ డెటార్‌కు సంబంధించి ఇన్‌సాల్వెన్సీ ప్రారంభ తేది	13-02-2024 (ఉత్తర్వు 14-02-2024న అప్‌లోడ్ చేయబడినది)
7	ఇన్‌సాల్వెన్సీ రిజల్యూషన్ ప్రక్రియ ముగింపు అంచనా తేది	11-08-2024
8	ఇంటెరిమ్ రిజల్యూషన్ ప్రొఫెషనల్‌గా వ్యవహరిస్తున్న ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్ పేరు మరియు రిజిస్ట్రేషన్ నెంబరు	పేరు: రాచర్ల రామకృష్ణ గుప్తా Reg No.: IBBI/IPA-002/IP-N00012/2016-2017/10029 ఏఎఫ్ఏ 18.10.2024 వరకు చెల్లుబాటు
9	బోర్డుతో నమోదుచేసుకొన్నట్లు ఇంటెరిమ్ రిజల్యూషన్ ప్రొఫెషనల్ వారి చిరునామా మరియు ఇ-మెయిల్	చిరునామా: ఆఫీసు నెం.బి 202, బిజ్పోలిస్, 1-10-74/బి, రత్నదీప్ సూపర్ మార్కెట్ పైన, చికోటి గార్డెన్స్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016 E-mail id: rp.ramakrishnagupta@gmail.com
10	ఇంటెరిమ్ రిజల్యూషన్ ప్రొఫెషనల్ వారితో సంప్రదింపుల కొరకు ఉపయోగించవలసిన చిరునామా మరియు ఇ-మెయిల్	చిరునామా: ఆఫీసు నెం.బి202, బిజ్పోలిస్, 1-10-74/బి, రత్నదీప్ సూపర్ మార్కెట్ పైన, చికోటిగార్డెన్స్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016 E-mail id: cirp.neocortex@outlook.com
11	క్లెయింలు దాఖలు చేయుటకు చివరి తేది	27-02-2024
12	ఇంటెరిమ్ రిజొల్యూషన్ ప్రొఫెషనల్‌చే నిర్ధారించిన సెక్షన్ 21లోని సబ్-సెక్షన్ (6ఎ) యొక్క నిబంధన (బి) లో క్రెడిటార్ల తరగతులు, ఏదైనా ఉన్నచో	ప్రస్తుతానికి వర్తించదు
13	తరగతిలోని క్రెడిటర్స్ యొక్క అధీకృత ప్రతినిధిగా వ్యవహరించుటకు గుర్తించిన ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్స్ యొక్క పేర్లు (ప్రతి తరగతికి మూడు పేర్లు)	ప్రస్తుతానికి వర్తించదు
14	(ఎ) సంబంధిత ఫారాలు మరియు (బి) అధీకృత ప్రతినిధుల వివరములు ఇక్కడ లభించును.	(ఎ) సంబంధిత ఫారాలు: Weblink: https://ibbi.gov.in/en/home/downloads భౌతిక చిరునామా: పై పేర్కొన్న ఎంట్రీ నెం.10లో పేర్కొన్నట్లు (బి) అధీకృత ప్రతినిధుల వివరములు ఇక్కడ లభించును: వర్తించదు

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా 13-02-2024న నియోకార్టెక్స్ లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క కార్పొరేట్ ఇన్‌సాల్వెన్సీ రిజొల్యూషన్ ప్రాసెస్ ప్రారంభమైనదిగా నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ ఆదేశించింది.
నియోకార్టెక్స్ లైఫ్ సైన్సెస్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క క్రెడిటర్లను రుజువులతో వారి క్లెయింలను 27.02.2024న లేదా ముందుగా ఎంట్రీ నెం.10లో పేర్కొన్న చిరునామాలో ఇంటెరిమ్ రిజల్యూషన్ ప్రొఫెషనల్‌కు దాఖలుచేయవలెనని తెలియజేయడమైనది.
ఫైనాన్షియల్ క్రెడిటర్లు రుజువులతో వారిక్లెయింలను ఎలక్ట్రానిక్ విధానం ద్వారామాత్రమే దాఖలుచేయాలి. అందరు ఇతర క్రెడిటర్లు రుజువులతోవారి క్లెయింలను నేరుగా, పోస్టుద్వారా లేదా ఎలక్ట్రానిక్ విధానంద్వారా దాఖలుచేయాలి.
ఎంట్రీ నెం.12 ఎదురుగా పేర్కొన్న లిస్ట్‌చేసినట్లుగా తరగతికి చెందిన ఫైనాన్షియల్ క్రెడిటర్, ఫారం సిఏ-లో తరగతి (ప్రస్తుతం లేదు) యొక్క అధీకృత ప్రతినిధిగా వ్యవహరించడానికి ఎంట్రీనెం.13కు ఎదురుగా లిస్ట్‌చేసిన ముగ్గురు ఇన్‌సాల్వెన్సీ ప్రొఫెషనల్స్ నుండి అధీకృత ప్రతినిధి యొక్క ఎంపికను సూచిస్తుంది.
తప్పుడు లేదా తప్పుదోవపట్టించు క్లెయిం దాఖలుచేయుట జరిమానాలు విధించబడతాయి.

పేరు: రాచర్ల రామకృష్ణ గుప్తా
రిజిస్ట్రేషన్ నెంబరు: IBBI/IPA-002/IP-N00012/2016-2017/10029
చిరునామా: ఆఫీసు నెం.బి 202, బిజ్పోలిస్, 1-10-74/బి, రత్నదీప్ సూపర్ మార్కెట్ పైన, చికోటి గార్డెన్స్, బేగంపేట్, హైదరాబాద్, తెలంగాణ-500016.

తేది: 15-02-2024
ప్రదేశం: హైదరాబాద్

తెలంగాణ ప్రభుత్వం
పోలీస్ విభాగం

ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ ప్రకటన తేది: 15.02.2024

1. తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో(టిఎస్‌సిఎస్‌బి), హైదరాబాద్‌వారి కోసం ఫోరెన్సిక్ ఇమేజింగ్ టూల్‌కిట్, ప్యారలెల్ ఎస్/డబ్ల్యు ప్రో, హార్డ్‌వేర్ వాలెట్ క్రిప్టో, బాడీ క్యామ్ ఇన్‌స్టా 360, హ్యాండీ క్యామ్, ప్రోస్మో రెండు-ల్యాప్‌టాపులు, విండోస్ ఆపరేటింగ్ సిస్టమ్ 10/11 మరియు యాంటీవైరస్ సాఫ్ట్‌వేర్ సమకూర్చుటకు ఇ-ప్రొక్యూర్‌మెంట్ ప్లాట్‌ఫామ్ కింద ఆన్‌లైన్ టెండర్లను ఆహ్వానిస్తున్నాం. 2. 17.02.2024 ఉ.11 గంటల నుండి వెలందారులు ఇ-ప్రొక్యూర్‌మెంట్ http:// tender.telangana.gov.in నుండి టెండర్ షెడ్యూల్లను డౌన్‌లోడ్ చేసుకోవచ్చును. టెండర్ల స్వీకరణకు చివరి తేది 24.02.2024 ఉ.11 గంటల వరకు తదుపరి వివరాల కోసం ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ ప్రదేశం http:// tender.telangana.gov.in ను దర్శించగలరు.

DIPR R.O.No.2720-DP/CL/ADVT/1/2023-24, Dt. 02.02.2024
సం./- డైరెక్టర్ కొరకు,
తెలంగాణ రాష్ట్ర సైబర్ సెక్యూరిటీ బ్యూరో,హైదరాబాద్

ADITYA ISPAT LIMITED

Plot No: 20 Phse V, IDA, Jeedimetla, Hyderabad - 500055. Phone: +914023773675, Fax: +914023746169 www.adityaispat.com,email:info@adityaispat.com CIN:L27109TG1990PLC012099

31డిసెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం & తొమ్మిది నెలల కాలపరిమితి కోసం లాభనష్టాల యొక్క ఆడిట్‌చేయని స్టాండ్‌లోన్ నివేదిక (రూ.లక్షల్లో)

క్ర.సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31.12.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31.12.2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన 9 నెలలు 31.12.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన 9 నెలలు 31.12.2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరం 31.03.2023 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	1188.41	1796.85	1374.52	4322.30	3772.70	5344.76
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/ నష్టం (పన్ను మరియు మినహాయింపుగల ఐటెంలకు ముందు)	0.56	1.50	0.97	2.84	39.83	40.05
3	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/నష్టం (మినహాయింపుగల ఐటెంల తరువాత)	0.17	1.10	0.73	1.85	29.43	29.59
4	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	0.17	1.10	0.73	1.85	29.43	30.72
5	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ముఖ విలువ రూ.10/- చొప్పున) ఎఫ్‌వి రూ.10/-	535	535	535	535	535	535
6	రిజర్వులు (గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రివ్యాల్యుయేషన్ రిజర్వులు మినహాయించి)	-	-	-	-	-	541.77
7	వాటా ఒక్కింటికి రాబడి (ఇపిఎస్) (ఎఫ్‌వి రూ.10/- చొప్పున) (వార్షికం కానిది) (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) బేసిక్ వాటా ఒక్కింటికి రూ.లలో	0.00	0.02	0.01	0.03	0.55	0.55
	డైల్యూటెడ్ వాటా ఒక్కింటికి రూ.లలో	0.00	0.02	0.01	0.03	0.55	0.55

గమనిక:
1. పై ఆడిట్‌చేసిన ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 14.ఫిబ్రవరి.2024 తేదీన నిర్వహించిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్‌డైరెక్టర్లచే ఆమోదించబడినవి. పై పేర్కొన్న ఫలితాల ఆడిట్‌ను కంపెనీ యొక్క చట్టబద్ధ ఆడిటర్లు నిర్వహించారు మరియు అన్‌మోడిఫైడ్ ఒపినియన్ ఆడిట్ రిపోర్టును వ్యక్తపరచారు.
2. కంపెనీ వారు ఒకే సెగ్మెంట్ అనగా బ్రైట్ స్టీల్ బార్స్ అండ్ వైర్స్ వాణిజ్య నిర్వహణ చేస్తారు. కంపెనీ వారు సింగిల్ రిపోర్టబుల్ సెగ్మెంట్ కలిగి ఉన్నారు, సెగ్మెంట్ వారీగా అవసరాలను ఐఎన్‌డి ఎఎస్ 108 ప్రకారం ఆపరేటింగ్ సెగ్మెంట్‌ను కలిగిఉన్నారు, ఇది వర్తించదు.
3. 1 ఏప్రిల్, 2017 నుండి సంబంధిత రూల్స్‌తో చదవగల కంపెనీల చట్టం, 2013 క్రింద నిర్దేశించినట్లుగా ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ (ఇండ్-ఏఎస్)ను కంపెనీ ఆమోదించింది. తదనుగుణంగా కంపెనీస్ (ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్) (అమెండ్‌మెంట్స్) రూల్స్, 2016చే సవరించినట్లుగా కంపెనీస్ (ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్) రూల్స్, 2015 క్రింద గుర్తించిన ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ (ఐఎన్‌డి ఏఎస్)ను అనుసరించి ఈ ఫలితాలు సిద్ధం చేయబడినవి.
4. దాని ప్రకారం గత కాలవ్యవధి/ సంవత్సరపు అంకెల ప్రాతిపదికన అవసరమైనచోట ప్రస్తుత కాలవ్యవధి వర్గీకరణకు నిర్ధారణకు రీ-గ్రూప్/రీ అరెంజ్ చేయబడినవి.
5. సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్ఛేంజిలతో దాఖలుచేయబడిన 31.12.2023తో ముగిసిన త్రైమాసిక మరియు తొమ్మిది నెలల కాలపరిమితి కోసం దాఖలు చేసిన ఆర్థిక ఫలితాలు యొక్క వివరణాత్మక ఫార్మేట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నది. 31-12-2023తో ముగిసిన సదరు త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలపరిమితి కోసం ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్ఛేంజీల వెబ్‌సైట్: www.bseindia.com పై అందుబాటులో ఉంటాయి. అదే కంపెనీ యొక్క వెబ్‌సైట్: www.adityaispat. com పై కూడా అందుబాటులో ఉంటాయి.

For ADITYA ISPAT LIMITED
సం/-
(ఆదిత్య వాహిస్)
మేనేజింగ్ డైరెక్టర్
DIN 10349309

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14-02-2024

RAMINFO LIMITED

RAMINFO Ideate • Collaborate • Deliver
Regd. Off: 3-225/SH/401, 4th Floor, Sterling Heights, Mahindra Mindspace, Kavuri Hills, GB PET Phase 2, Hyderabad - 500033, Telangana
CIN: L72200TG1994PLC017598

31 డిసెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలలకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.లక్షల్లో)

క్ర.సం.	వివరాలు	స్టాండ్‌అలోన్			కన్సాలిడేటెడ్		
		ముగిసిన త్రైమాసికం 31.12.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన 9 నెలలకు 31.12.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31.12.2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31.12.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన 9 నెలలకు 31.12.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31.12.2022 ఆడిట్‌చేయనివి
1.	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	2,082.83	5,715.59	2,093.77	2,082.83	5,715.59	2,096.43
2.	కాలవ్యవధి కొరకు నికర లాభం (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	322.99	958.21	280.90	333.37	950.17	276.89
3.	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	322.99	958.21	280.90	333.37	950.17	276.89
4.	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	231.50	598.73	209.20	246.76	595.42	205.31
5.	కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (పన్ను తరువాత కంప్రైసింగ్ లాభం మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత))	236.36	598.53	210.30	251.62	595.21	206.40
6.	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ఈక్విటీ వాటాకు రూ.10/- చొప్పున)	67.14	67.14	67.14	67.14	67.14	67.14
7.	రిజర్వులు (ముగిసిన గత సంవత్సరం యొక్క బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రివ్యాల్యూవేషన్ రిజర్వులు మినహాయించి)	3,092.35	3,092.35	1,692.62	3,041.51	3,041.51	1,967.47
8.	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) (వార్షికం కానిది)						
	ఎ) బేసిక్ (రూ.లలో)	3.45	8.92	3.12	3.68	8.87	3.06
	బి) డైల్యూటెడ్ (రూ.లలో)	3.45	8.92	3.12	3.68	8.87	3.06

గమనికలు:
సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద బిఎస్ఇ లిమిటెడ్‌తో దాఖలుచేయబడిన త్రైమాసికపు ఆర్థిక ఫలితాల వివరించిన ఫార్మాట్ యొక్క పై పేర్కొన్న వాటికి సారాంశం. త్రైమాసికపు ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు కంపెనీ వెబ్‌సైట్: www.raminfo.com మరియు బిఎస్ఇ లిమిటెడ్ వెబ్‌సైట్ అనగా www.bseindia.com నందు అందుబాటులో ఉంటాయి.

బోర్డు తరపున మరియు కొరకు
For and on behalf of the Board
సం/-
ఎల్. శ్రీనాథ్ రెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 03255638

తేది: 14-02-2024
ప్రదేశం: హైదరాబాద్

LONE FURROW INVESTMENTS PRIVATE LIMITED

CIN - U67100TG2020PTC145730
Regd. Office: H. No: 11-6-56, Survey No: 257 & 258/1, Opp: IDPL Railway Siding Road (Moosapet), Kukatpally, Hyderabad TG 500037

31 డిసెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం కొరకు ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం (రూ.మిలియన్లలో)

క్ర.సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం		ముగిసిన సంవత్సరం
		31 డిసెంబర్, 2023 ఆడిట్‌చేయనివి	31 డిసెంబర్, 2022 ఆడిట్‌చేయనివి	31 డిసెంబర్, 2023 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	4.37	2.87	7.15
2	కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	(143.85)	(127.15)	(503.40)
3	పన్నుకు ముందు కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	(143.85)	(127.15)	(503.40)
4	పన్ను తరువాత కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	(138.76)	(118.23)	(490.17)
5	కాలవ్యవధిలో పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధిలో కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	(414.25)	(182.02)	(4,344.31)
6	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం	30.10	30.10	30.10
7	రిజర్వులు (రివ్యాల్యూయేషన్ రిజర్వు మినహాయించి)	7,522.32	5,104.35	6,381.30
8	సెక్యూరిటీ ప్రీమియం ఖాతా	-	-	-
9	నికర విలువ	(1,249.30)	(956.86)	(847.36)
10	చెల్లించిన డెట్ క్యాపిటల్/ బాకీపడిన డెట్	3,500.00	3,500.00	3,500.00
11	బాకీపడిన రిడీమబుల్ ప్రీఫరెన్స్ షేర్స్	-	-	
12	డెట్ ఈక్విటీ రేషియో	0.46	0.68	0.55
13	వాటా ఒక్కింటికి రాబడులు (రూ.10/-చొప్పున) (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) 1. బేసిక్:	(4.95)	(39.28)	(46.49)
	2. డైల్యూటెడ్:	(4.95)	(39.28)	(46.49)
14	క్యాపిటల్ రీడెంప్షన్ రిజర్వు	-	-	-
15	డిబెంచర్ రీడెంప్షన్ రిజర్వు	-	-	-
16	డెట్ సర్వీస్ కవరేజ్ రేషియో	-	-	-
17	ఇంట్రెస్ట్ సర్వీస్ కవరేజ్ రేషియో	0.03	0.02	0.01

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల తరపున& కొరకు
LONE FURROW INVESTMENTS PRIVATE LIMITED
సి.భాస్కర్ రెడ్డి (డిఐఎన్: 00926550)
డైరెక్టర్

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14 ఫిబ్రవరి, 2024

మేడిగడ్డపై సమగ్ర విచారణ జరపాలి

బాధ్యులపై చర్యలు తీసుకోవాలి

- కేఆర్ఎంబిపై అఖిలపక్షం పెట్టాలి : సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి



నవతెలంగాణ -నల్లగొండ టౌన్

మేడిగడ్డ ప్రాజెక్టులో పిల్లర్లు కుంగడంపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్రమైన దర్యాప్తు జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కేఆర్ఎంబిపై తక్షణమే అఖిలపక్ష సమావేశం నిర్వహించాలని కోరారు. గురువారం నల్లగొండ జిల్లా కేంద్రంలోని దొడ్డి కొమురయ్య భవనంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నల్లగొండ జిల్లా పెండింగ్ ప్రాజెక్టులకు ప్రభుత్వం నిధులను కేటాయించాలన్నారు.

మేడిగడ్డ ప్రాజెక్టును బొందల గడ్డగా మార్చింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో నల్లగొండ జిల్లాకు తీవ్ర అన్యాయం జరిగిందన్నారు. ఈ ప్రాజెక్టులన్నీ ఉమ్మడి రాష్ట్రంలో మంజూరు అయ్యాయని, గత ప్రభుత్వం పెండింగ్ ప్రాజెక్టులకు మాత్రమే శంకుస్థాపనలు చేసిందని, కొత్తగా ఏ ఒక్కటీ మంజూరు చేయలేదని చెప్పారు. నల్లగొండ జిల్లా పెండింగ్ ప్రాజెక్టులకు నిధుల కేటాయింపులో గత బీఆర్ఎస్ ప్రభుత్వం వైఫల్యం చెందిందని విమర్శించారు. కేసీఆర్ పాలనలో రైతాంగానికి తీరని అన్యాయం జరిగిందన్నారు. వాస్తవానికి కేసీఆర్ నల్లగొండ బహిరంగ సభకు వచ్చేటప్పుడు జిల్లా ప్రజలకు క్షమాపణ చెప్పి రావాల్సిందన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో అసెంబ్లీ సమావేశాలు సజావుగా సాగలేదని, ప్రతిపక్ష నాయకులకు సమయం ఇవ్వకుండా సమావేశాలు నిర్వహించారని గుర్తు చేశారు. ప్రస్తుత ప్రభుత్వ అసెంబ్లీ సమావేశాల్లో నిరుద్యోగ, ప్రజల సమస్యలపై చర్చలు నిర్వహించకుండా రచ్చబండగా చేశారని విమర్శించారు. అసెంబ్లీ సమావేశాలు హుందాగా నడవాలని సూచించారు.

దేశంలో ప్రజల మధ్య విద్వేషాలను రెచ్చగొట్టి మూడోసారి అధికారంలోకి రావాలని బీజేపీ కుట్ర చేస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అందులో భాగంగానే అయోధ్యలోని రామ మందిరాన్ని ముందుకు తెచ్చి దేశవ్యాప్తంగా క్యాంపెయిన్ చేస్తూ ప్రజలను సెంటిమెంట్‌తో మోసం చేయాలని చూస్తోందన్నారు.

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ.. 2015లో శంకుస్థాపన చేసిన చర్లగూడెం రిజర్వాయర్‌కు సంబంధించి కనీసం భూ నిర్వాసితులకు కూడా పూర్తి నష్టపరిహారం ఇవ్వలేదన్నారు. డిండి ఎత్తిపోతల పథకానికి ఎక్కడి నుంచి నీరు తీసుకోవాలో కనీసం డీపీఆర్ కూడా ప్రభుత్వాలు రూపొందించలేదన్నారు. ఫ్లోరైడ్ భూతాన్ని తరిమికొట్టానని ఊకదంపుడు ఉపన్యాసాలు తప్ప గత పది సంవత్సరాల కాలంలో జిల్లాలో ఒక్క ఎకరానికి కూడా కొత్తగా సాగునీరు ఇవ్వలేకపోయారని తెలిపారు.

కేసీఆర్ నిన్న జరిగిన బహిరంగ సభలో శుద్ధ అబద్ధాలు మాట్లారని విమర్శించారు. ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు డబ్బికార్ మల్లేష్, తుమ్మల వీరారెడ్డి, నారి ఐలయ్య, పాలడుగు నాగార్జున, బండ శ్రీశైలం, పాలడుగు ప్రభావతి, కందాల ప్రమీల, చిన్నపాక లక్ష్మీనారాయణ ఉన్నారు.

ఇంటర్ పరీక్షలకు ఉపాధ్యాయులకు విధులు వేయొద్దు

- ఆ ఉత్తర్వులను వెంటనే విరమించుకోవాలి
- ఎమ్మెల్సీ నర్సిరెడ్డి డిమాండ్



నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఇంటర్మీడియెట్ వార్షిక పరీక్షల నిర్వహణ కోసం ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలలకు చెందిన ఉపాధ్యాయులకు విధులను వేయొద్దని ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉపాధ్యాయులకు విధులను కేటాయిస్తూ ఉత్తర్వులను ఇవ్వడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాననీ, వెంటనే విరమించుకోవాలని కోరారు. ఈ మేరకు ఆయన గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ విధానం వల్ల దాదాపు సగం మంది ఉపాధ్యాయులు వచ్చేనెల మొత్తం ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో బోధనకు దూరమవుతారని తెలిపారు. విద్యాసంవత్సరం చివరిలో చాలా ప్రాధాన్యత ఉంటుందని పేర్కొన్నారు. పాఠాలను పునశ్చరణ చేసి ఏప్రిల్‌లో నిర్వహించే సమ్మేటివ్ అసెస్‌మెంట్ పరీక్షలకు విద్యార్థులను సిద్ధం చేయాల్సి ఉంటుందని సూచించారు. కానీ ఆ ఉపాధ్యాయులను ఇంటర్ పరీక్షల కోసం ఇన్విజిలేషన్ విధులు వేయటం వల్ల ఆ పాఠశాలల నిర్వహణ అస్తవ్యస్తమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ప్రభావం వచ్చే విద్యాసంవత్సరంపైనా పడుతుందని తెలిపారు. ఇంటర్ విద్యలో దాదాపు 25 శాతం విద్యార్థులు ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో చదువుతున్నారని పేర్కొన్నారు. 75 శాతం మంది ప్రయివేటు జూనియర్ కాలేజీల్లో చదువుతున్నారని వివరించారు. విద్యార్థుల సంఖ్య దామాషాలోనే 25 శాతం ఇన్విజిలేటర్లను ప్రభుత్వ జూనియర్ కాలేజీల నుంచి, 75 శాతం ఇన్విజిలేటర్లను ప్రయివేటు జూనియర్ కాలేజీల నుంచి తీసుకుని పరీక్షలను నిర్వహించాలని సూచించారు. చదువు చెప్పిన వారే పరీక్షలకు ఇన్విజిలేటర్లుగా పనిచేయాలని కోరారు. సబ్జెక్టు మార్పుతో విధులు వేయాలని తెలిపారు. ఈ విషయంపై గతనెల 18న పాఠశాల విద్యాశాఖ కమిషనర్‌కు లేఖ రాశానని గుర్తు చేశారు. అయినా కమిషనర్ ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల ఉపాధ్యాయులకు విధులు వేస్తూ ఉత్తర్వులను జారీ చేయడం శోచనీయమని పేర్కొన్నారు. ప్రభుత్వ, మండల పరిషత్, గిరిజన సంక్షేమ, ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాల మనుగడకు ఈ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులను ఇంటర్ పరీక్షల ఇన్విజిలేషన్ విధులకు అనుమతించొద్దని డిమాండ్ చేశారు. కమిషనర్ జారీ చేసిన ఉత్తర్వులను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరారు.



ప్లాస్టిక్ ఫ్రీ జాతరగా మేడారం

పంచాయతీ రాజ్, స్త్రీ-శిశుసంక్షేమశాఖ మంత్రి సీతక్క

నవతెలంగాణ - ములుగు

మేడారంను ప్లాస్టిక్ ఫ్రీ జాతరగా నిర్వహించాని పంచాయతీరాజ్ స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అధికారులకు సూచించారు. గురువారం ములుగు జిల్లా మేడారంలోని హరిత హెూటల్ సమావేశం మందిరంలో కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆధ్వర్యంలో పారిశుద్ధ్య నిర్వహణ శిక్షణ కార్యక్రమాన్ని పంచాయతీరాజ్ కమిషనర్ అనిత రామచంద్రన్‌తో కలిసి నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. జాతర సమయం దగ్గర పడుతున్న తరుణంలో సందర్శకుల తాకిడి పెరుగుతోందన్నారు. ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా అధికారులు చూడాలన్నారు. నిరంతరం తాగు నీరు అందించాలని చెప్పారు. జాతర ముగిసిన అనంతరం కూడా ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు కొనసాగించాలని సూచించారు. పంచాయతీరాజ్ శాఖ కమిషనర్ మాట్లాడుతూ.. జాతరలో గద్దెల ప్రాంగణంలో బెల్లం, కొబ్బరికాయలు శుభ్రం చేయాలని, జంపన్న వాగు సమీపంలో తలనీలాలు కూడా శుభ్రం చేయాలని అన్నారు. మిషనరీ యంత్రాల ద్వారా పారిశుధ్య సిబ్బంది నిరంతరం విధులు నిర్వహించాలన్నారు. జిల్లా కలెక్టర్ త్రిపాఠి మాట్లాడుతూ.. వివిధ జిల్లాల నుంచి జాతర విధులుకు వచ్చే ఉద్యోగులు తప్పనిసరిగా 19 తేదీన సంబంధిత జోనల్ అధికారులకు రిపోర్ట్ చేయాలని చెప్పారు. జాతరలో పారిశుధ్య పనులు చేయడం కోసం 10 సెక్టార్లు, 60 సబ్ సెక్టార్స్‌గా విభజించామని, డీపీఓ, డీఎల్‌పీఓల ఆధ్వర్యంలో పనులు జరుగుతాయని అన్నారు. ఏమైనా సమస్యలు ఎదురైతే వెంటనే ఉన్నత అధికారుల దృష్టికి తీసుకురావాలన్నారు. అదనపు కలెక్టర్ పి.శ్రీజ మాట్లాడుతూ.. అధికారులకు కేటాయించిన జోన్‌లలో విధులు నిర్వహించాలన్నారు. ప్రతి జోన్‌కు ఎంపీఓ స్థాయి అధికారిని కేటాయించినట్టు చెప్పారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్పీ శబరిష్, డీపీఓలు, డీఎల్పీఓ, వివిధ జిల్లాల జోనల్ అధికారులు పాల్గొన్నారు.

మా నియోజకవర్గాల్లోని సమస్యలు పరిష్కరించండి

- జీరో అవర్‌లో సర్కారుకు కొత్త ఎమ్మెల్యేల మొర
- ప్రత్యేకంగా అవకాశమిచ్చిన స్పీకర్ ప్రసాద్‌కుమార్

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు గురువారం కొత్త ఒరవడికి నాంది పలికాయి. స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ నూతనంగా ఎన్నికై అసెంబ్లీకి వచ్చిన ఎమ్మెల్యేలకు శాసనసభలో మాట్లాడే అవకాశం కల్పించారు. దీంతో ఆ పార్టీ, ఈ పార్టీ అనే బేధం లేకుండా అందరికీ తమ తమ నియోజకవర్గాల్లోని సమస్యలను అసెంబ్లీలో ప్రస్తావించడం ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయేందుకు వీలు కలిగింది. స్పీకర్ ప్రసాద్‌కుమార్ అసెంబ్లీ సమావేశాలు ప్రారంభం కాగానే మాట్లాడుతూ కొత్త ఎమ్మెల్యేలకు జీరో అవర్‌లో మాట్లాడే అవకాశం కల్పిస్తామన్నారు. మీ మీ నియోజకవర్గానికి చెందిన ముఖ్యమైన సమస్యలను జీరో అవర్‌లో ప్రస్తావించాలని సూచించారు. అవకాశం రాని వారికి శుక్రవారం జీరో అవర్‌లోనూ మీ సమస్యలు మాట్లాడవచ్చని చెప్పారు. ఒక్కో సభ్యుడు ఒక్కో సమస్యను సభ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా దాదాపు 25 మంది ఎమ్మెల్యేలు జీరో అవర్ అవకాశాన్ని వినియోగించుకున్నారు. ఒక్కొక్కరు రెండు నుంచి ఐదు నిమిషాల వరకు సమయాన్ని వాడుకున్నారు. ఇంకొందరు అదనంగా కూడా మాట్లాడారు. ఇందులో కాంగ్రెస్, బీఆర్ఎస్, ఎంఐఎం, బీజేపీ సభ్యులు ఉన్నారు. బీఆర్ఎస్ ఎమ్మెల్యే పాడికౌశిక్‌రెడ్డి మాట్లాడుతూ తన నియోజకవర్గం



హుజూరాబాద్‌లో దళితబంధు నిధులు ఆగిపోయాయని అన్నారు. వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే ప్రభుత్వాసుపత్రుల్లో టెస్టులు చేయడానికి కావాల్సిన ఆధునాతన యంత్రపరికరాలు ఏర్పాటు చేయాలని కోరారు. ఎంఐఎం ఎమ్మెల్యే అహ్మద్ బలాల మాట్లాడుతూ తన నియోజకవర్గంలో పౌరులకు జీహెచ్ఎంసీ అధికారులు బర్త్ సర్టిఫికెట్లు ఇవ్వడంలో నిర్లక్ష్యంగా ఉంటున్నారని చెప్పారు. ప్రజలు నెలల తరబడి తిరగాల్సి వస్తున్నదన్నారు. లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ జుక్కల్‌లో సాగునీటిసమస్యలు అధికంగా ఉన్నాయని చెప్పారు. లెండి ప్రాజెక్టు చేపట్టి చాలా ఏండ్లు అవుతున్నా, సమస్య పరిష్కారం కాలేదన్నారు. భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ మాట్లాడుతూ కాళేశ్వరం ద్వారా మాకు సాగునీరు అందడం లేదని చెప్పారు. ఈ ప్రాజెక్టు ద్వారా నీళ్లు వస్తాయా ? రావా ? అనేది చెప్పాలని డిమాండ్ చేశారు. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ మాట్లాడుతూ డయాబెటిక్ పేషెంట్లు అధికమవుతున్న నేపథ్యంలో ఆస్పత్రుల్లో డయాలసిస్ యంత్రాలను అదనంగా ఏర్పాటు చేయాలని కోరారు. ఎంఐఎం ఎమ్మెల్యే జాఫర్ హుస్సేన్ మాట్లాడుతూ నగరంలో నీటికాలుష్యం పెరుగుతున్నదనీ, దీనిమూలంగా ప్రజలకు రోగాలు వస్తున్నాయని చెప్పారు. ఆసమస్యను పరిష్కరించాలని కోరారు. మరో ఎమ్మెల్యే మాజిద్ హుస్సేన్ నాంపల్లి నియోజకవర్గ సమస్యలను ప్రస్తావిస్తూ సర్కారీ అస్పత్రులకు పేదల ప్రజలు వస్తుంటారనీ, సౌకర్యాలు కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే ఎమ్మెల్యేలు కోవాలక్ష్మి, రాజమణి, ఆది శ్రీనివాస్, పాయం వెంకటేశ్వర్లు, తెల్లా వెంకట్‌రావు, కృష్ణమోహన్‌రెడ్డి, మాణిక్‌రావు, కౌసర్ మొయినోద్దీన్, పాయల్ శంకర్, అనిరుద్‌రెడ్డి, మీర్ జుల్పీకర్‌అలీ, మందుల సామేల్, కొత్త ప్రభాకర్‌రెడ్డి, రామారావు పటేల్, డాక్టర్ సంజయ్ తదితరులు జీరఅవర్‌లో మాట్లాడారు. సభ్యుల అడిగిన ప్రశ్నలకు మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, జూపల్లి కృష్ణారావు స్పందిస్తూ సభ్యులు సభ దృష్టికి తెచ్చిన సమస్యలను నోట్ చేసుకున్నామని చెప్పారు.

మోడీ అవినీతి విధానాలకు మరో నిదర్శనం : రాహుల్ గాంధీ

(మొదటి పేజీ తరువాయి)

"సుప్రీం ఇచ్చిన తీర్పు ప్రధాని నరేంద్ర మోడీ అవినీతి విధానాలకు మరో రుజువు, ముడుపులు, కమిషన్లు తీసుకోవడానికి ఎన్నికల బాండ్ల పథకాన్ని ఒక మార్గంగా తయారు చేసింది." అని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు.

"విరాళాలు అందుకున్న భారత, విదేశీ కంపెనీలకు ఇచ్చిన రాయితీలు, ప్రయోజనాలు ఏమిటో ఎవరికీ తెలియదు, అటువంటి అతిపెద్ద కుంభకోణం జరిగింది." అని రాజస్థాన్ మాజీ ముఖ్యమంత్రి అశోక్ గెహ్లాట్ విమర్శించారు.

"సమానత్వం, స్వచ్ఛత, సహేతుకత, ప్రజాస్వామ్యానికి సంబంధించిన ప్రతి సూత్రాన్నీ ఈ పథకం ఉల్లంఘించింది." అని మాజీ ఆర్థిక మంత్రి, సీనియర్ కాంగ్రెస్ నేత చిదంబరం విమర్శించారు.

ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధం



(మొదటి పేజీ తరువాయి)

కూడిన ఐదుగురు సభ్యుల ధర్మాసనం ఏకగ్రీవంగా తీర్పు ఇచ్చింది. ఆర్టికల్ 19(1) (ఎ) లోని వాక్ స్వాతంత్ర్యాన్ని, పౌరుల భావ ప్రకటనా స్వేచ్ఛ హక్కును కూడా ఈ పథకం ఉల్లంఘిస్తోందని న్యాయస్థానం తెలిపింది. జస్టిస్ చంద్రచూడ్, జస్టిస్ సంజీవ్ ఖన్నా వేర్వేరు అభిప్రాయాలు వ్యక్తం చేసినప్పటికీ ధర్మాసనం తీర్పు ఏకగ్రీవంగానే ఉంది. కారణాల విషయంలో మాత్రం స్వల్ప తేడా ఉన్నదని తీర్పును చదివిన జస్టిస్ చంద్రచూడ్ చెప్పారు.

ఎలాంటి వివరాలు లేకుండా ఎన్నికల బాండ్లను స్వీకరించడం సమాచార హక్కుకు భంగకరమని ధర్మాసనం అభిప్రాయపడింది. నల్లధనానికి అడ్డుకట్ట వేయాలనే ఉద్దేశంతో సమాచార చట్టాన్ని ఉల్లంఘించడం సమర్థనీయం కాదని స్పష్టం చేసింది. రాజకీయ పార్టీలకు అపరిమిత విరాళాలు అందజేయడాన్ని అనుమతిస్తూ కంపెనీల చట్టంలో చేసిన సవరణలు ఏకపక్షంగా, రాజ్యాంగ విరుద్ధంగా ఉన్నాయని సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. పార్టీలకు బాండ్ల రూపంలో విరాళాలు ఇవ్వడం క్విడ్‌ప్రోకోకు దారితీస్తుందని తెలిపింది. విరాళాలు అందించే వారి పేర్లు, వివరాలు రహస్యంగా ఉంచడం సరికాదని, ఇలా చేయడం ఆదాయపన్ను చట్టాన్ని కూడా ఉల్లంఘించడమే అవుతుందని పేర్కొంది. ఆదాయపు పన్ను చట్టంలోని సెక్షన్ 139తో సవరించిన సెక్షన్ 29(1)(సి), ఫైనాన్స్ యాక్ట్ సవరించిన సెక్షన్ 13(బి), ఆర్‌పిఎ, ఐటి చట్టంలో 29(1) సెక్షన్ సవరణ రాజ్యాంగ వ్యతిరేకం అవుతుందన్నారు.

2019 ఏప్రిల్ 12వ తేదీ నుంచి ఇప్పటి వరకూ విక్రయించిన ఎన్నికల బాండ్ల వివరాలను మార్చి 6వ తేదీలోగా కేంద్ర ఎన్నికల సంఘానికి అందజేయాలని ఎస్బీఐని సుప్రీంకోర్టు ఆదేశించింది. పార్టీలకు విరాళాలు ఇచ్చింది ఎవరు, ఏ పార్టీకి ఇచ్చారు, ఎంత మొత్తంలో అందించారు వంటి వివరాలను మార్చి 13వ తేదీలోగా వెబ్‌సైట్‌లో ఉంచాలని ఎన్నికల సంఘాన్ని ఆదేశించింది. రాజకీయ పార్టీలు తమకు అందిన ఎన్నికల బాండ్లను సొమ్ము చేసుకోని పక్షంలో వాటిని దాతలకు వాపసు చేయాలని కూడా సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఎన్నికల బాండ్ల పథకాన్ని మోడీ ప్రభుత్వం 2018 ప్రారంభంలో తీసుకొచ్చింది. ఈ పథకం ద్వారా వ్యక్తులు లేదా కంపెనీలు రాజకీయ పార్టీలకు అపరిమితంగా విరాళాలు అందజేయవచ్చు.

సుప్రీం కోర్టులో వాదించిన సీపీఐ(ఎం) తరఫు న్యాయవాది

సీపీఐ(ఎం) తరఫున షాదాన్ పరాసత్ సుప్రీంకోర్టులో వాదిస్తూ మేం జాతీయ పార్టీగా అధికారంలో ఉన్నప్పటికీ సూత్రబద్ధ వైఖరి తీసుకున్నాం. ఎలక్టోరల్ బాండ్స్‌ను ఈ ఐదున్నర సంవత్సరాల్లో ఒక రూపాయి కూడా తీసుకోలేదు. రాజ్యాంగంలోని ఆర్టికల్ 14లో పొందుపరచబడిన దానికి భిన్నంగా ఈ 2018 ఎలక్టోరల్ బాండ్స్ స్కీమ్ సాధారణ దాతలను అజ్ఞాత దాతలుగా మారుస్తుంది.

కార్పొరేట్ సంస్థలు, బహుళజాతి కంపెనీలు కాంట్రాక్టుల ద్వారా చేకూరిన లబ్ధికి ప్రతిఫలంగా చెల్లించే ముడుపులకు ఇదొక రాచమార్గంగా ఉంది. ప్రభుత్వం ద్వారా ఆయాచితంగా లబ్ధిపొందే క్రోనీ క్యాపిటలిస్టు, విదేశీ కంపెనీలు ఇండియాలోని తమ ఏజెంట్ల ద్వారా ఈ బాండ్లను కొనుగోలు చేసి అధికార పార్టీకి ఇచ్చేందుకు (క్విడ్ ప్రోకోకు) కూడా ఇది వీలు కల్పిస్తోంది. అంతేకాదు ప్రత్యర్థి పార్టీకి విరాళాలు అందకుండా అడ్డుకోవడానికి ఈ బాండ్ల విధానంలో నిబంధనలున్నాయి.

2018 నుంచి ఈ ఏడాది ప్రారంభం వరకూ రూ.16,518 కోట్ల విలువ కలిగిన ఎన్నికల బాండ్లను ఎస్బీఐ విక్రయించిందని ప్రభుత్వం ఇటీవల పార్లమెంటుకు తెలియజేసింది. తాజాగా జనవరి 2-11 తేదీల మధ్య రూ.570 కోట్ల విలువ కలిగిన ఎన్నికల బాండ్ల విక్రయం జరిగింది. ఎన్నికల బాండ్ల పథకాన్ని కాంగ్రెస్ నేత జయా ఠాకూర్, సీపీఐ (ఎం), ప్రజాస్వామ్య సంస్కరణల సంస్థ (ఏడీఆర్) సుప్రీంకోర్టులో సవాలు చేశాయి. ఈ కేసులో సుప్రీంకోర్టు గత సంవత్సరం మూడు రోజుల పాటు వాదనలు విన్నది. నవంబర్ 2న తీర్పును రిజర్వ్ చేసింది. కేంద్ర ఎన్నికల కమిషన్ అందజేసిన సమాచారం ప్రకారం 2016-2022 మధ్య రూ.16,437.63 కోట్ల విలువైన 28,030 ఎన్నికల బాండ్లను విక్రయించారు. వీటిలో అత్యధికంగా బీజేపీ రూ.10,122 కోట్ల విరాళం పొందింది. ప్రతిపక్ష కాంగ్రెస్‌కు రూ.1,547 కోట్లు, తృణమూల్ కాంగ్రెస్‌కు రూ.823 కోట్లు అందాయి. జాబితాలోని 30 పార్టీలకు కలిపి ఎంత విరాళం అందిందో దాని కంటే ఎక్కువ విరాళం బీజేపీకే అందడం గమనార్హం.

కాళేశ్వరంపై కాగ్ గరంగరం



(మొదటి పేజీ తరువాయి)

అన్నింటిలోనూ అవకతవకలు జరిగాయని అభిప్రాయపడింది. డీపీఆర్ లేకుండానే రూ. 25,049 కోట్ల పనులు కంపెనీలకు అప్పగించడాన్ని తన నివేదికలో కడిగేసింది. ఇష్టారాజ్యంగా అంచనా వ్యయాలు ఉన్నాయని అభిప్రాయపడింది. ప్రాజెక్టులకు చెందిన వార్షిక ఖర్చులనూ తక్కువ చూపి ప్రజాధనానికి విలువలేకుండా చేశారని విమర్శించింది. నీళ్ల అమ్మకం పేరుతో దాదాపు 15 బ్యాంకుల నుంచి రూ.87 వేల కోట్ల అప్పులు తెచ్చారని స్పష్టం చేసింది. చివరకు కాళేశ్వరం ప్రాజెక్టు పనులు ఇంకా పూర్తికాలేదని తెలియజేసింది. గురువారం కేంద్ర ప్రభుత్వ రంగ ఆడిట్ సంస్థ 'కాగ్' అసెంబ్లీలో తన నివేదికను ప్రవేశపెట్టింది. కాగ్ తెలంగాణ అకౌంటెంట్ జనరల్(ఆడిట్) పి.మాధవి, సీనియర్ డిప్యూటీ అకౌంటెంట్ జనరల్ జె. నిఖిల్‌చక్రవర్తి పేర ఈ నివేదిక విడుదలైంది. ఇందులో ప్రాణహిత-చేవెళ్ల సుజల స్రవంతి ప్రాజెక్టు(ఈసీసీసీపీ) నుంచి కాళేశ్వరం ప్రాజెక్టు దాకా ఆడిట్ చేసిన వివరాలను పొందుపరిచారు. ప్రధానంగా ప్రాణహిత అంచనాలను తప్పుబడుతూనే కాళేశ్వరం లోపాలపై కాగ్ అక్షింతలు వేసింది. ప్రాజెక్టు ద్వారా ప్రజలు, రైతులకు లాభం జరగకపోగా, 50 వేల ఎకరాల ఆయకట్టు తగ్గిందని గుర్తు చేసింది. డీపీఆర్‌లో రూ.63,352 కోట్లు ఖర్చవుతుందని చెప్పిన గత ప్రభుత్వం, దానిని ఎప్పటికిప్పుడు పెంచుకుంటూ పోయి చివరకు రూ.1,06,000 కోట్ల దాకా అంచనా వ్యయాన్ని తీసుకెళ్లిందని తెలిపింది. ప్రాజెక్టు మొత్తం పూర్తయ్యేనాటికి రూ.1,47,427 కోట్ల ఖర్చయ్యే అవకాశం ఉందని పేర్కొంది. ప్రాజెక్టు నిర్వహణకు సంబంధించి వార్షిక ఖర్చులను సైతం తక్కువగా చూపిందని రిపోర్టులో విమర్శించింది. ప్రపంచంలోనే ఎనిమిదో వింతగా ప్రచారం చేసుకున్న కాళేశ్వరం ప్రాజెక్టు లోగుట్టును కాగ్ నివేదిక రట్టుచేసింది. మాజీ సీఎం కేసీఆర్‌ను బీఆర్ఎస్ శ్రేణులు ఏకంగా కాళేశ్వర్‌రావు అనే సంబోధించేస్థాయికి చేరారు. ఇప్పుడు కాగ్ రిపోర్టుతో కాళేశ్వర్‌రావు పేరును ఉచ్ఛరించడానికి భయపడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. నదికే నడక నేర్పాడని డబ్బా కొంటుకున్న చరిత్రా ఉంది. అమెరికాలోని న్యూయార్క్ స్క్వేర్‌లో కాళేశ్వర్ ప్రాజెక్టు గురించి వీడియో వేశారంటూ అప్పట్లో మహాగొప్పలు చెప్పుకున్నారు. బీబీసీ సైతం ప్రత్యేకంగా ప్రశంసిస్తూ డాక్యుమెంటరి రూపొందించి ప్రసారం చేసింది. మేడిగడ్డ కూలాక గానీ అసలు సంగతి తెలిసిరావడం గమనార్హం.

నీళ్లు అమ్ముతామంటూ అప్పులు

కాళేశ్వరం ప్రాజెక్టు నీటిని అమ్మడం ద్వారా ప్రభుత్వం ప్రతియేటా రూ.1.019 కోట్ల ఆదాయం సమకూరు తుందని పేర్కొన్నారని నివేదిక తెలిపింది. అప్పుల రీపేమెంట్ కోసం పరిశ్రమలు, తాగునీరు, ఫిషరీస్ ద్వారా ఆదాయం వస్తుందని చెబుతూ, 15 బ్యాంకుల నుంచి రూ.87 వేల కోట్లను రుణంగా తీసుకునేందుకు ఒప్పందం కుదర్చుకుందని వివరించింది. ప్రస్తుతం ఈ అప్పులు, తీర్చేందుకు కొత్తగా అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని వ్యాఖ్యానించింది.

9 ఒప్పందాలు వాయిదా..నిధులు మళ్లింపు

కాళేశ్వరం రుణాల చెల్లింపు వాస్తవానికి 2020-21లో ప్రారంభం కావాల్సి ఉంది. వాటితో తొమ్మిది ఒప్పందాలు వాయిదా వేయాలని కోరిందని కాగ్ చెప్పింది. దీంతో వడ్డీల భారం రూ.8182 కోట్లు అదనంగా పడిందని తెలిపింది. కాళేశ్వరం పేరిట తెచ్చిన రూ.1690 కోట్ల అప్పును వేరే పథకాలకు మళ్లించిందని తెలిపింది. ఈ కారణంగా రూ.587 కోట్ల భారం పడిందని వివరించింది.

ప్రతియేటా రూ.14,462 కోట్ల వడ్డీ

కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్కారు రూ.97,449 కోట్లు అప్పుగా తీసుకుందని 'కాగ్' స్పష్టం చేసింది.డీపీఆర్ తర్వాత కూడా మార్పులు చేశారని చెప్పింది. ఒక్కో పనికి అనుమతి ఇస్తూ పోయిందనీ, కాళేశ్వరం ఇరిగేషన్ ప్రాజెక్టు కార్పొరేషన్ పేరుతో అప్పులు తెచ్చిందని వివరించింది. రూ.87,449 కోట్ల రుణాలు తెచ్చిన సర్కారు, బడ్జెట్ నుంచి కేవలం 27 శాతం మాత్రమే కేటాయింపులు చేసిందని గుర్తు చేసింది. ఒక టీఎంసీ నీటితో సాధారణంగా 10 వేల ఎకరాల్లో పంటసాగుచేయవచ్చనీ, కానీ కాళేశ్వరం నీటితో 17,666 ఎకరాల ఆయకట్టు వస్తుందని అప్పటి సర్కారు అంచనా వేసిందని వివరించింది. కాళేశ్వరం పనులకు సంబంధించి 56 పనుల్లో 33 పూర్తయ్యాయనీ, వీటిద్వారా 14 లక్షల ఎకరాల ఆయకట్టు వచ్చిందని చూపించినట్టు కాగ్ పేర్కొంది.

విద్యుత్ కోసం రూ. 10,374 కోట్లు

కాళేశ్వరానికి ప్రతియేటా విద్యుత్ ఛార్జీల కోసం రూ.10,474.56 కోట్ల మొత్తం అవసరమవుతుందని నివేదిక చెప్పింది. అదనంగా వార్షిక నిర్వహణా ఖర్చు కింద రూ.272.70 కోట్లు కావాలి. మొత్తం రూ.10,647.26 కోట్లు ఖర్చు చేయాల్సి ఉంటుంది. ఇది ఎకరాకు రూ.46,364గా అవుతుంది. ఆదాయం లేని నేపథ్యంలో ఇదంతా భారమేనని తెలిపింది.

రూ.14,462.15 కోట్ల వడ్డీ భారం

కాళేశ్వరం కోసం చేసిన అప్పులకు ప్రతియేటా రూ.14,462.15 కోట్ల మేర వడ్డీలు కట్టాల్సి ఉంటుంది. అప్పులు తీర్చడానికి వచ్చే 14 ఏండ్లల్లో సర్కారుకు లేదా కాళేశ్వరం కార్పొరేషన్‌కు రూ.1,41,544.59 కోట్ల నిధులు అవసరమవు తాయి. ప్రాజెక్టు కోసం రాష్ట్ర బడ్జెట్ ద్వారా, మార్కెట్ రుణాలతో సహా ఇతర వనరుల ద్వారా ఏ మేరకు నిధులు సమకూర్చనున్నారన్న ప్రణాళికకు సంబంధించి ప్రభుత్వం నుంచి ఎలాంటి ఉత్తర్వులూ లేకపోవడం గమనార్హం. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థపై తీవ్ర ప్రభావం పడే అవకాశముంటుంది. అప్పులు ఎలా తీరుస్తారనే విషయమై ఒక సమగ్ర ప్రణాళిక లేదని కాగ్ నివేదిక తప్పుబట్టింది. 2036 నాటికి అప్పులు తీరనున్నాయి.

రెండుగా విభజన

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల సుజల స్రవంతి ప్రాజెక్టును బీఆర్ఎస్ ప్రభుత్వం రెండుగా విభజించింది. ప్రాణహిత, గోదావరి నదుల నుంచి 180 టీఎంసీల నీటిని ఎత్తిపోసి తెలంగాణలోని 16.40 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టును సాగునీటిని అందించాలని ఈ ప్రాజెక్టు లక్ష్యం. కాగా ఈ ప్రాజెక్టును సైతం కేంద్ర జలసంఘం(సీడబ్ల్యూసీ) అనుమతులు లేకుండా కాంట్రాక్టర్లకు అప్పగించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత రీఇంజినీరింగ్ చేస్తూ ప్రాజెక్టును రెండుగా విభజించారు. అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల, కాళేశ్వరం ప్రాజెక్టుగా విభించింది. 2022 మార్చి చివరినాటికి ప్రాణహితకు రూ.1,727.44 కోట్లు, కాళేశ్వరం ప్రాజెక్టుకు రూ.86,788.06 కోటుల ఖర్చు చేసినట్టు నివేదికలో కాగ్ పేర్కొన్నది.

భూకంపజోన్‌లో మల్లన్నసాగర్

50 టీఎంసీల సామర్థ్యంతో నిర్మించిన మల్లన్నసాగర్ భూకంపజోన్‌లో ఉన్నట్టు కాగ్ నివేదిక స్పష్టం చేసింది. ఆ ప్రాంతంలో ఎన్‌జీఆర్ఐ ప్రాథమిక సర్వేలో డీప్ సీటెడ్ వర్టికల్ ఫాల్ట్(లోతులో నిటారు పగుళ్లు) ఉన్నట్టుగా తేలిందనీ, ఇక్కడ భూకంప ప్రభావంపై అధ్యయనం చేయకుండానే రూ.6,126.80 కోట్లు ఖర్చు చేసి ప్రాజెక్టును నిర్మించారని నివేదికలో ఆగ్రహం వ్యక్తం చేసింది.

2036 దాకా బాకీ కట్టాల్సిందే

కాళేశ్వరం ప్రాజెక్టు అంచనాలకు రూ.63,352 కోట్ల నుంచి రూ.1.06 లక్షల కోట్లకు పెంచారని కాగ్ చెప్పింది. ప్రాజెక్టు కోసం భారీగా అప్పులు తీసుకొన్నారన్న కాగ్, వీటిని తీర్చడానికి కొత్తగా అప్పులు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొంది. ఈ అప్పు 2036 సంవత్సరం దాకా కట్టాల్సి వస్తుంది. అప్పటిదాకా వడ్డీ చెల్లించాల్సిందేనని నివేదికలో స్పష్టం చేసింది.

రీఇంజినీరింగ్‌తో రూ.765 కోట్లు నష్టం

కాళేశ్వరం వ్యయం భారీగా పెరిగినా అదనపు ప్రయోజనం లేదని కాగ్ పేర్కొంది. రీఇంజినీరింగ్, మార్పుల కారణంగా అప్పటికే చేసిన కొన్ని పనులు నిరర్థకమయ్యాయనీ, దీంతో రూ.765 కోట్లు నష్టం వాటిల్లిందని తెలిపింది. పనుల అప్పగింతలో నీటిపారుదల శాఖ తొందరపాటు ప్రదర్శించింది. డీపీఆర్ ఆమోదానికి ముందే రూ.25 వేల కోట్ల విలువైన 17 పనులు కాంట్రాక్టర్లకు అప్పగించారు. అవసరం లేకున్నా మూడో టీఎంసీ పనులు చేపట్టారు. దీంతో రూ.25 వేల కోట్లు అదనంగా ఖర్చయింది. సాగునీటిపై మూలధన వ్యయం ఒక్కో ఎకరానికి రూ.6.42 లక్షలు కాగా, ప్రాజెక్టు ప్రయోజనం,వ్యయ నిష్పత్తి 1.51 శాతంగా అంచనావేశారు. కానీ, అది 0.75 శాతంగా చెబుతున్నది. అది మరింత తగ్గే అవకాశముందని వ్యాఖ్యానించింది.

కాంట్రాక్టర్లకు రూ.2684.73 కోట్ల లబ్ధి

కాళేశ్వరం ప్రాజెక్టులోని 21 ఒప్పందాల పనులకుగాను రూ.8338.04 మెగావాట్ల సామర్థ్యం గల లిఫ్టుల సరఫరా, పౌండేషన్ పనులు ఉన్నాయి. సాగునీటిశాఖ మార్కెట్ ధరలను అంచనా వేయకుండా ఈ పనుల అంచనాల్లో పంపులు,మోటార్లు, వాటి అనుబంధ పరికరాల కోసం రూ.17,653.71 కోట్ల మొత్తాలను చేర్చింది. అందులో నాలుగు పనుల్లో కాంట్రాక్టర్లు వాస్తవంగా పరికరాలను కోనుగోలు చేసిన బీహెచ్ఈఎల్ ధరలను ఆడిట్ చేయగా, ఈ పరికరాల కోసం అంచనా వ్యయం రూ.7,212.32 కోట్లు కాగా వాస్తవ ధర రూ.1,686.59కోట్ల కంటే రూ.5,525.75 కోట్లు అధికంగా ఉన్నట్టు తేలింది. బీహెచ్ఈఎల్ పరిధిలో లేని పరికరాల కోనుగోలు కోసం అంచనా విలువలో 30 శాతాన్నీ, కాంట్రాక్టర్లు ఇతర ఖర్చుల వ్యయం, లాభం కోసం ఊ. మరో 20 శాతన్ని అనుమతించినా కూడా ఈపనుల్లో కాంట్రాక్టర్లకు రూ.2,684.73 కోట్ల మేర అనుచిత లబ్ధి చేకూర్చినట్టు కాగ్ రిపోర్టులో విమర్శించింది.


సంపాదకీయం

'సుప్రీం' దెబ్బ!

ఎన్నికల బాండ్ల జారీ రాజ్యాంగ విరుద్ధమని ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్, న్యాయమూర్తులు సంజీవ్ ఖన్నా, బిఆర్ గవాయ్, జెబి పార్థీవాలా, మనోజ్ మిశ్రాలతో కూడిన ఐదుగురి ధర్మాసనం చారిత్రాత్మక ఏకగ్రీవ తీర్పు ఇచ్చింది. ఈ తీర్పు న్యాయ స్థానాల మీద నమ్మకాన్ని పెంచేదిగా ఉంది. బాండ్ల కొనుగోలుకు సంబంధించిన వివరాలన్నీ అందించాలని వాటిని జారీచేసిన ఎస్‌బిఐ, వెబ్‌సైట్‌లో వివరాలు ప్రచురించాలని కేంద్ర ఎన్నికల సంఘాన్ని సుప్రీంకోర్టు ఆదేశించింది. ఈ తీర్పును వమ్ము చేసేందుకు కేంద్రం మార్గాలు వెతుకుతుందా, లేదా మరింత విస్తృత ధర్మాసనం విచారణ కోరాలని నిర్ణయిస్తుందా అన్నది చూడాల్సి ఉంది. పారదర్శకత, విలువలు, వలువలు, ఆదర్శాలంటూ కబుర్లు చెప్పే బీజేపీ, బాండ్లను అందుకున్న ఇతర పార్టీలకు ఈ తీర్పు చెప్పుకోరాని చోట తగిలిన దెబ్బ అని చెప్పవచ్చు. కార్పొరేట్ల విరాళాలను స్వీకరించకూడదని నిర్ణయించిన సీపీఐ(ఎం) రాజకీయాల్లో ఒక నూతన ఒరవడికి శ్రీకారం చుట్టింది. దానిలో భాగంగానే ఈ పథకాన్ని వ్యతిరేకించిన ఆ పార్టీ, స్వచ్ఛంద సంస్థలైన ఎడిఆర్, కామన్ కాజ్ దాఖలు చేసిన పిటీషన్లపై నవంబరు రెండున రిజర్వు చేసిన తీర్పును గురువారం నాడు కోర్టు వెల్లడించింది.

వర్తమానంలో నీకది నాకిది అంటూ అధికారంలో ఉన్న పార్టీల పెద్దలు, కార్పొరేట్ సంస్థలు ప్రజల సంపదలను కొల్లగొట్టటం ఇటీవలి కాలంలో విచ్చలవిడిగా సాగుతోంది. ఈ అవినీతిని చట్టబద్ధం చేసేందుకు కార్పొరేట్లను కాపాడేందుకు తీసుకువచ్చిందే ఈ పథకం. ఇప్పటి వరకు జారీ చేసిన బాండ్లలో 94శాతం కోటి రూపాయలవే ఉన్నాయంటే సామాన్యులు వీటిని పార్టీలకు ఇచ్చారంటే జనం చెవుల్లో కమలం పువ్వులు పెట్టటం తప్ప మరొకటి కాదు.

బాండ్ల జారీ రాజ్యాంగంలోని ఆర్టికల్ 19(1) ఏ ప్రకారం రాజ్యాంగవిరుద్ధమని, తక్షణమే నిలిపివేయాలని, ఏ తేదీన ఎవరు ఎన్ని బాండ్లు కొనుగోలు చేసిందీ, ఏ పార్టీకి చెల్లించిందీ మార్చి ఆరవ తేదీలోగా బాండ్లను పొందిన పార్టీల వివరాలను ఎన్నికల సంఘానికి అందించాలని ఎస్‌బిఐని కోర్టు ఆదేశించింది. బాంకు ఇచ్చిన సమాచారాన్ని మార్చి 13వ తేదీనాటికి ఎన్నికల సంఘం వెబ్‌సైట్‌లో ఉంచాలని, ఇప్పటివరకు ఏ పార్టీ అయినా నిధులను స్వీకరించకపోతే జారీ చేసిన బాండ్లను కొనుగోలు చేసిన వారికి తిరిగి ఇచ్చివేయాలని కూడా తీర్పులో పేర్కొన్నది. ఈ అంశంపై ఇలాంటి తీర్పు వస్తుందని బహుశా ఎవరూ ఊహించి ఉండరు. సరిగ్గా ఎన్నికల ముందు వచ్చిన దీన్ని అమలు జరపటం తప్ప మరొక మార్గం లేదు. అలాగాక అమలు గాకుండా ఎవరైనా చట్టాలలో ఉన్న లోపాలను ఉపయోగించుకోవాలని చూస్తే వారు జనంలో గబ్బు పట్టటం ఖాయం. వర్తమానంలో నీకది నాకిది అంటూ అధికారంలో ఉన్న పార్టీల పెద్దలు, కార్పొరేట్ సంస్థలు ప్రజల సంపదలను కొల్లగొట్టటం ఇటీవలి కాలంలో విచ్చలవిడిగా సాగుతోంది. ఈ అవినీతిని చట్టబద్ధం చేసేందుకు కార్పొరేట్లను కాపాడేందుకు తీసుకువచ్చిందే ఈ పథకం. ఇప్పటివరకు జారీచేసిన బాండ్లలో 94శాతం కోటి రూపాయలవే ఉన్నాయంటే సామాన్యులు వీటిని పార్టీలకు ఇచ్చారంటే జనం చెవుల్లో కమలం పువ్వులు పెట్టటం తప్ప మరొకటి కాదు. జారీ చేసిన బాండ్ల వివరాలను వెల్లడిస్తే కొనుగోలు చేసిన వారి గోప్యతకు భంగం కలిగించినట్లవుతుందంటూ కేంద్ర ప్రభుత్వం దివాలాకోరు వాదనను వినిపించింది. నల్ల ధనాన్ని నిరోధించేందుకు తీసుకున్న చర్య అంటూ సమర్థించుకుంది.



బాండ్ల కొనుగోలు స్వచ్ఛందమే అయితే పేర్లు బయటకు రావటానికి కొన్నవారికి ఎలాంటి ఇబ్బంది ఉండనవసరం లేదు. ఏ సంస్థ ఎన్ని బాండ్లు కొనుగోలు చేసిందీ కావాలంటే కంపెనీల ఖాతాపుస్తకాలు బహిరంగమే గనుక తెలుసు కోవచ్చుని మరొక పసలేని వాదన కోర్టు ముందుకు వచ్చింది. అలాంటపుడు ఏ కంపెనీ అయినా ఎవరైనా సమాచార హక్కు చట్టం కింద కోరితే వివరాలివ్వటానికి వచ్చిన ఇబ్బందేమిటి? దేశంలో 23లక్షల నమోదైన కంపెనీలు ఉన్నాయని, వాటన్నింటి నుంచి వివరాలు తీసుకోవటం సామాన్యులకు, ఎవరికైనా కుదిరేపనేనా అని పిటీషనర్ల తరఫున వాదించి అడ్వకేట్ ప్రశాంతభూషణ్ వాదన ఎంత సముచితమైనదో కోర్టు తీర్పు వెల్లడించింది. ఈ పథకం అధికారంలో ఏ పార్టీ ఉంటే దానికి అనుకూలంగా ఉంటుంది తప్ప మరొకటి కాదు. ఎవరైనా ప్రతిపక్ష పార్టీలకు విరాళమిస్తే వారి వివరాలు కనుక్కొని వారిని వేధించటానికి, తమకు అనుకూలంగా సమర్పించుకున్నవారికి అవసరమైన అనుమతులు, విధానపరమైన మార్పులు చేసేందుకు అవకాశముందన్నది కూడా అందరికీ తెలిసిందే. ఒక కంపెనీ ఎవరికి విరాళమిచ్చేది నిర్ణయించేది కంపెనీ సారధులు తప్ప వాటాదార్ల నిర్ణయంతో పని ఉండదని, వారి పట్ల కంపెనీ బాధ్యతను ఉల్లంఘించినట్లు అవుతుందని, ఏ రాజకీయ పార్టీకి విరాళం ఇవ్వాలన్నది యజమానులు ఎలా నిర్ణయిస్తారని మరో న్యాయవాది కపిల్ సిబల్ చేసిన వాదన ఎంతో సముచితమైనదే. రాజకీయ పార్టీలకు విరాళాలు ఇవ్వటంలో ఓటర్లను ప్రభావితం చేసే అంశం కూడా ఇమిడి ఉంటుందని తెలిసిందే. అలాంటపుడు సమాచార హక్కు కింద ఓటర్లందరికీ తెలుసుకొనే హక్కు ఉంటుంది. ఒకవైపు కార్పొరేట్ల నుంచి విరాళాలు స్వీకరించే పార్టీలు వాటికి అనుకూలంగా వ్యవహరిస్తాయే తప్ప జనాల జేబులను కొల్లగొట్టటాన్ని నిరోధించలేవు.దేశ న్యాయవ్యవస్థలో ఒక చారిత్రాత్మక అంశంగా సుప్రీంకోర్టు మిగిలిపోతుందని వేరే చెప్పనవసరం లేదు.

మెయిల్ @ నవతెలంగాణ

వైద్య వ్యాపారానికి అడ్డుకట్ట వేయాలి

రాష్ట్రంలో స్కానింగ్ సెంటర్లు, వివిధ ఆరోగ్య పరీక్షలు నిర్వహించే ల్యాబ్‌లు రోగాల పేరుతో అమాయక ప్రజలను నిట్ట నిలువునా ముంచుతూ లక్షలాది రూపాయలను సంపాదిస్తూ బహిరంగ దోపిడీకి గురిచేస్తున్నారు. నగరాలు,పట్టణాలు,మండలాల్లో వీరి అవినీతికి అడ్డు అదుపులేకుండా పోతున్నా పట్టించుకునే నాథుడు లేడు. సీజన్‌లో వచ్చే మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్‌లకు సరైన వైద్యమందించాల్సిన డాక్టర్లు అనవసరమైన అపోహలు సృష్టిస్తున్నారు. దీంతో చిన్నసమస్యకు కూడా ప్రజలు పేరు పొందిన యం.డి డాక్టర్‌లను ఆశ్రయిస్తున్నారు. వారేమో ఆ రోగిని పరీక్షించి అన్ని రకాల పరీక్షలు చేయాలని తమకు అనుకూలంగా వున్న ప్రయివేటు ల్యాబ్‌లకు పంపుతున్నారు. ఇదే అదనుగా భావించి ల్యాబ్ నిర్వాహకులు నిబంధనలకు విరుద్ధంగా అధికంగా డబ్బులు వసూలు చేస్తున్నారు. అటు డాక్టర్లు ల్యాబ్‌ల నుండి కమీషన్ పొందుతున్నారు. పరీక్షలలో ఎలాంటి వ్యాధి లక్షణాలు లేకున్నా కనీసం రూ.5 వందల నుండి రూ.2వేల వరకు మందులు రాస్తూ అటు మెడికల్ షాపులలో ఆదాయాన్ని కూడా అర్జిస్తున్నారు. కొన్ని ల్యాబ్‌లలో వివిధ పరీక్షలు నిర్వహిస్తే రక్త కణాల సంఖ్య తక్కువగా ఉన్నట్లు, మరికొన్ని పెద్ద ఆసుపత్రులలో పరీక్షలు చేపిస్తే అధికంగా వున్నట్లు ల్యాబ్ రిపోర్టులు వస్తున్నాయంటే ఆయా ల్యాబ్‌లలో వ్యాధిని నిర్ధారించే పాథాలజీ డాక్టర్లు, ల్యాబ్ టెక్నీషియన్‌లు ప్రామాణికంగా నిర్ధారణ చేయకుండానే రిపోర్టులు ఇస్తున్నారని అర్థమవుతోంది. ఇంత జరుగుతున్నా సంబంధిత అధికార యంత్రాంగం జాడేలేదు. పర్యవేక్షించిన దాఖలాలు లేవు. వారంతా మామూళ్ల కు అలవాటుపడి ఎవరికీ ఏమైతే తమకేంటి, తమజేబులు నిండితే చాలన్నట్లుగా వ్యవహరిస్తున్నారని బాధితులు వాపోతున్నారు. ఇప్పటికైనా స్కానింగ్ సెంటర్స్, ప్రయివేటు ల్యాబ్స్, హాస్పిటల్స్‌లో జరుగుతున్న మోసాలపై కొత్త ప్రభుత్వం, సంబంధిత అధికార యంత్రాంగం నిఘా పెట్టి వైద్య వ్యాపారానికి అడ్డుకట్ట వేయాలి.

- కె. సతీశ్ రెడ్డి, 9848445134

ఉద్యోగులకు నగదు రహిత వైద్యమందించాలి

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్య శ్రీ పథకం కింద వైద్య ఖర్చులకు రూ.5 లక్షల నుండి 10 లక్షలకు పెంచింది. ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఇతర మంత్రులు అనేక సందర్భాల్లో తెలంగాణలో ఇందిరమ్మ పాలన తెస్తామని, విద్య, వైద్య రంగాలకు ప్రాధాన్యతనిస్తామని చెబుతున్నారు. అయితే రాష్ట్రంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, పదవీ విరమణ చేసిన రిటైర్డ్ ఉద్యోగులకు, వారిపై ఆధారపడిన కుటుంబ సభ్యుల కోసం నగదు రహిత వైద్యాన్ని అందించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఎన్నికలకు ముందు అన్ని ప్రభుత్వ, పంచాయతీ రాజ్ పాఠశాలల్లో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు, ఉద్యోగులకు, రిటైర్డ్ ఉద్యోగులకు నగదు రహిత వైద్యాన్ని అందించడానికి కృషి చేస్తామని చెప్పి ఇప్పుడు హెల్త్ కార్డులడిగితే స్పందించడం లేదంటే కొత్త ప్రభుత్వం ఆంతర్యమేమిటో అర్థం కావడం లేదు. తన సర్వీసులో ఎంతో కష్టపడి కూడబెట్టిన డబ్బులు చిన్నపాటి ఆరోగ్య సమస్యలకి మొత్తం ఖర్చవుతుందని రిటైర్డ్ ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగులు ఆరోగ్యవంతంగా ఉంటే ప్రభుత్వ పథకాలు ప్రజల వద్దకు తీసుకుపోవడానికి అవకాశం ఉంటుంది. అందుకు ఉద్యోగుల సంక్షేమం చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపైన ఉన్నది.కొన్ని రోగాలకు అధిక మొత్తాల్లో ఫీజులు చెల్లించాల్సి వస్తుంటంతో అప్పుల కోసం పర్సనల్ లోన్, బంగారం, ఆస్తులు తాకట్టు పెట్టాల్సి వస్తుంది. ఉద్యోగుల సంక్షేమార్థం నగదు రహిత వైద్యమందించాల్సిన అవసరముంది.

- ఎస్.విజయభాస్కర్, 9290826988

సమ్మక్క సారక్కలు దేవతలుకారు, గిరిజన వనితలు!



డాక్టర్ దేవరాజు మహారాజు



తెలంగాణ రాష్ట్రంలో వరంగల్ జిల్లా తాడ్వాయి మండలం మేడారం గ్రామంలో రెండు సంవత్సరాలకు ఒకసారి సమ్మక్క సారక్కల జాతర జరుగుతుంది. దీనికి చుట్టు పక్కల రాష్ట్రాల నుండి కూడా అధిక సంఖ్యలో జనం వస్తుంటారు. సమ్మక్క సారక్కలు గిరిజనులు కానట్టు 'దేవతలు'- అని చెప్పడం ఒక మోసం! సమ్మక్క సారక్కలు, పగిడిద్దరాజు, జంపన్నలు ఆదివాసీ గిరిజనులు, వీరు తమ హక్కుల కోసం పోరాడుతూ అమరులైన వారు. కేవలం గిరిజన వీరులు మాత్రమే!

వీరి చారిత్రక నేపథ్యం ఇలా ఉంది. సాధారణ శకం 12వ శతాబ్దం ఓరుగల్లును కాకతీయులు నిరంకుశంగా పాలిస్తున్న రోజులు. ఇతర ప్రాంతాలపై ఆధిపత్యం కోసం తాపత్రయపడిన ప్రతాపరుద్రుడు గిరిజనుల నాయకుడైన పగిడిద్ద రాజును ఆహ్వానించి, గిరిజనులతో తన పాలనలోకి రావాలని కోరాడు. అతను అందుకు సమ్మతించకపోవడంతో అనేక విధాలుగా ప్రయత్నించాడు. ఏ ప్రయత్నమూ ఫలించకపోవడంతో విపరీతంగా ఒత్తిడి పెంచాడు. పగిడిద్దరాజు నాయకత్వంలో ఉన్న గిరిజనులెవరూ లెక్కచేయలేదు - అసహనంతో రగిలిపోయిన ప్రతాపరుద్రుడు - "తన ఆజ్ఞను అతిక్రమించిన వారికి మరణ దండన తప్పదని" బెదిరించాడు. భయభ్రాంతులకు గురిచేశాడు. స్వేచ్ఛగా బతుకుతున్న ఆదివాసీ గిరిజనులు మరొకరి అదుపు ఆజ్ఞలతో ఉండడానికి ఇష్టపడలేదు. కాకతీయ రాజు ప్రతాపరుద్రుని మాట తిరస్కరించారు.

ప్రతాపరుద్రుడు గిరిజనులపై యుద్ధం ప్రకటించి, నానా బీభత్సం సృష్టించాడు. వారి జీవితాల్ని అతలాకుతలం చేశాడు. ఆ యుద్ధానికి సంబంధించిన పూర్వాపరాలు ఇలా ఉన్నాయి - గిరిజనుల రాజైన మేడరాజు, పెంపుడు కూతురు సమ్మక్కను తన మేనల్లుడైన పగిడిద్దరాజుకు ఇచ్చి వివాహం జరిపిస్తాడు.

గిరిజన సంస్కృతిని గిరిజన సంస్కృతిగా ఉండనీయక, నగరవాసులు దాన్నొక షాపింగ్ మాల్‌లాగా మార్చారు. అంతకుముందు చుట్టుపక్కల ఉన్న గ్రామాలన్నీ తాగునీటి కొరకు జంపన్న వాగుపై ఆధారపడేవి. జాతర వల్ల వాగు నీరు మురికై పోవడం వల్ల, అనేక గ్రామాలు తాగునీటికై ఇబ్బంది పడుతున్నాయి. కలరా, అతిసారా వంటి అంటు వ్యాధులు వ్యాపిస్తున్నాయి. తమ జీవనస్థితి గతుల గూర్చి ఆలోచించండని గిరిజనులు ఎన్నోసార్లు ప్రభుత్వానికి నివేదికలిచ్చారు. జన జీవితాన్ని అస్తవ్యస్తం చేసే జాతరలు అవసరమా? అంటే, ప్రభుత్వానికి వాటివల్ల వచ్చే ఆదాయం అవసరం! రెండేళ్ళకోసారి వారం పదిరోజులు జరిగే సమ్మక్క సారక్క జాతర అక్కడి ప్రజాజీవితాన్ని నాశనం చేస్తోంది. ఆదివాసీలను, వారి విశ్వాసాల్ని ప్రభుత్వ ఎండోమెంట్ శాఖ, చాకచాక్యంగా దోపిడీ చేస్తున్నట్టుగా ఉంది. మరీ ముఖ్యంగా వీరనారీ మణుల్ని "దేవతలుగా" ప్రచా రం చేయడంతో ప్రజల్ని అంధవిశ్వాసాల్లో ముంచి ఎదగకుండా చేస్తోంది. అది చాలా ప్రమాదం!

ఆ దంపతులకు సారలమ్మ, నాగులమ్మ, జంపన్న అనే ముగ్గురు- సంతానం. మేడారం పాలకుడైన పగిడిద్దరాజు కాకతీయులకు సామంతుడు. రాజ్యకాంక్షతో ప్రతాపరుద్రుడు, మేడరాజు పాలించే పొలవాసపై దండెత్తుతాడు. ఆ దాడి తట్టుకోలేక మేడరాజు తన కూతురు దగ్గరికి మేడారం పారిపోయి అక్కడ అజ్ఞాతవాసం గడుపుతుంటాడు. ఆ సమయంలో వచ్చిన కరువు కాటకాల వల్ల పగిడిద్దరాజు కాకతీయులకు కప్పం చెల్లించలేకపోతాడు. కప్పం చెల్లించకపోవడం ఒక కారణమైతే, తన మామగారైన మేడరాజుకు ఆశ్రయం కల్పించడం మరో కారణం. తనకు లొంగిపోనని చెప్పిన పగిడిద్దరాజును ఇక యుద్ధంతోనే లొంగదీసుకోవాలనుకుని, తన మంత్రి యుగంధరుడితో కలిసి, ప్రతాపరుద్రుడు మాఘశుద్ధ పౌర్ణమిరోజున పగిడిద్దరాజుపై యుద్ధం ప్రకటించాడు. పగిడిద్దరాజు తన కొడుకు జంపన్నను తీసుకుని, బలగాలను సమాయత్తం చేసి, కాకతీయసైన్యాలను ఎదుర్కొంటాడు. వీరోచితంగా పోరాడుతూ పగిడిద్దరాజు, గోవిందరాజులు ప్రాణాలు వదిలేస్తారు. దాంతో, సమస్య తీరిందని ప్రతాపరుద్రుడు సంబరపడ్డాడు. కానీ, ఆ సంతోషం ఎంతోసేపు నిలువలేదు.

గిరిజన మహిళలు సంఘటితమై మళ్లీ విజయదుందుభి మ్రోగించారు. ఈ సారి సమ్మక్క, తన కూతురు సారక్కతో కలిసి సారథ్యం వహించింది. అతి పెద్దదైన, సుశిక్షితులైన కాకతీయ సైనికులతో గిరిజన మహిళలు గెలవలేకపోయారు. సమ్మక్క, సారక్క, నాగమ్మ- అనేకమంది గిరిజనులు వీరమరణం పొందారు. ఓటమిని భరించలేక జంపన్న దగ్గరగా ఉన్న సంపెంగ వాగులో దూకి ఆత్మహత్య చేసుకుంటాడు. ఆనాటి నుండి సంపెంగ వాగు జంపన్నవాగుగా పిలవబడుతోంది. కాకతీయుల దృష్టిలో ఇది ఒక సంఘటన మాత్రమే. గిరిజన ప్రాంతాలు స్వాధీనం చేసుకోగలిగినందుకు విజయోత్సవాలు జరుపుకున్నారు. కానీ, గిరిజనుల దృష్టిలో ఇది ఒక మహోజ్వల చారిత్రక ఘట్టం! బలవంతుడైన కాకతీయ రాజును ఎదుర్కొని తమ గిరిజన అస్థిత్వాన్ని నిలుపుకోవడానికి వీరోచితంగా పోరాడిన సాహసోపేతమైన ఘనకార్యం!! అసువులు బాసిన గిరిజన అమర వీరుల్ని స్మరించుకోవడానికి ఏర్పడ్డ గొప్పఅవకాశం. దాన్ని వారు శతాబ్దాలుగా కొనసాగిస్తూ వస్తున్నారు. అదే కార్యక్రమంలో సమ్మక్క సారక్క జాతరగా స్థిరపడింది.

కాకతీయులతో పోరాడి వీరమరణం పొందిన పగిడిద్ద రాజు, సమ్మక్క, సారక్క, జంపన్నలను రెండేళ్లకు ఒకసారి గుర్తు చేసుకుంటారు. అదే మేడారంలో రెండేళ్ళకు ఒకసారి జరిగే జాతర.ఆ సందర్భానికి చుట్టు పక్కల ప్రాంతాల నుండి గిరిజనులు, ఆదివాసులు, కొంతమంది గ్రామస్తులు అక్కడికి చేరుకుంటారు. పల్లెల నుండి మాత్రమే కాకుండా, పట్టణాలు, నగరాల నుండి కూడా జనం అధిక సంఖ్యలో అక్కడికి చేరుతుండడంతో 1967లో అప్పటి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆ జాతరను తన పరిధిలోకి తీసుకుంది. ప్రభుత్వ ఎండోమెంట్‌శాఖ, వచ్చిపోయే వారికి రవాణా సౌకర్యం కల్పించింది. ఇంత వరకు బాగానే ఉంది. కానీ, తరువాత జరుగుతూ వచ్చిన ప్రచారం మూఢనమ్మకాల వ్యాప్తికి దారితీసింది. ఆ శతాబ్దంలో చైతన్యవంతులైన గిరిజన మహిళలు యుద్ధానికి దిగడం - చాలా గొప్ప విషయమే - కానీ ఆ మహిళలిద్దరూ దేవతలయినట్టూ, వారికి మహిమలున్నట్టు - వారికి మొక్కులు మొక్కితే తీరతాయన్నట్టూ ప్రచారం చేయడం-ఆ ప్రాంతాన్ని ఒక వ్యాపార కేంద్ర బిందువుగా మార్చి వైదిక మత ప్రభావంలోకి నెట్టేయడం తీవ్రంగా నిరసించదగింది. ఆదివాసీ, గిరిజన సంస్కృతిని ధ్వంసం చేసినట్టే కదా?

ప్రభుత్వ జోక్యంతో స్థాయి పెంచుకున్న ఈ జాతర, ఇతర రాష్ట్రాల నుండి కూడా జనాన్ని ఆకర్షిస్తోంది. వ్యాపారాలు వృద్ధి చెందాయి. ప్రభుత్వ ఆదాయం పెరిగింది. కానీ, వాస్తవంగా అనేక అకృత్యాలకు అది నిలయమవుతూ వచ్చింది. వాగులో ఆడా మగా కలిసి స్నానాలు చేయడంతో స్త్రీలపై అత్యాచారాలు ఎక్కువయ్యాయి. పరిసర ప్రాంతాలన్నీ మలమూత్రాలతో కలుషితమయ్యాయి. అధిక సంఖ్యలో వచ్చిపోయే వాహనాలతో అక్కడ కార్బన్ మొనాక్సైడ్ స్థాయి పెరిగి, శుభ్రమైన గాలి దొరక్కుండా పోయింది. గిరిజన సంస్కృతిని గిరిజన సంస్కృతిగా ఉండనీయక, నగరవాసులు దాన్నొక షాపింగ్ మాల్‌లాగా మార్చారు. అంతకుముందు చుట్టుపక్కల ఉన్న గ్రామాలన్నీ తాగునీటి కొరకు జంపన్న వాగుపై ఆధారపడేవి. జాతర వల్ల వాగు నీరు మురికై పోవడం వల్ల, అనేక గ్రామాలు తాగు నీటికై ఇబ్బందిపడుతున్నాయి. కలరా, అతిసారా వంటి అంటు వ్యాధులు వ్యాపిస్తున్నాయి. తమ జీవనస్థితిగతుల గూర్చి ఆలోచించండని గిరిజనులు ఎన్నోసార్లు ప్రభుత్వానికి నివేదికలిచ్చారు. జన జీవితాన్ని అస్తవ్యస్తం చేసే జాతరలు అవసరమా? అంటే, ప్రభుత్వానికి వాటివల్ల వచ్చే ఆదాయం అవసరం! రెండేళ్ళకోసారి వారం పదిరోజులు జరిగే సమ్మక్క సారక్క జాతర అక్కడి ప్రజాజీవితాన్ని నాశనం చేస్తోంది. ఆది వాసీలను, వారి విశ్వాసాల్ని ప్రభుత్వ ఎండోమెంట్ శాఖ, చాకచాక్యంగా దోపిడీ చేస్తున్నట్టుగా ఉంది. మరీ ముఖ్యంగా వీరనారీమణుల్ని "దేవతలుగా" ప్రచారం చేయడంతో ప్రజల్ని అంధవిశ్వాసాల్లో ముంచి ఎదగకుండా చేస్తోంది. అది చాలా ప్రమాదం! దేశ వ్యాప్తంగా వైదిక మతం ఆదివాసీ, గిరిజన, జానపద సంస్కృతులను ధ్వంసం చేస్తోందనడానికి ఇదొక మంచి ఉదాహరణ! దీనికి మనువాదులు ప్రభావంలో కొట్టుకు పోయిన ప్రభుత్వాధినేతలే కారణం - సమ్మక్క సారక్కలు వీరవనితలన్నది జనం మరిచిపోయారు. వారి కోరికలు తీర్చే దేవతలయినట్టు భావిస్తున్నారు. వారి సంస్కృతికి శ్రద్ధాంజలి ఘటిస్తున్నట్టు కాకుండా, ఆనందోత్సాహాలతో పండగ చేసుకుంటున్నారు.

ఇలాంటిదే మరొక విషయం చూద్దాం! తమిళనాడులోని ఇరళర్లే- తెలుగులో ఇరగాలోళ్లు అయ్యింది. వీరిది అడవిని ఆధారం చేసుకుని బతికే ఒక ప్రాచీన తెగ. నెల్లూరు ప్రాంతంలో వీరినే యానాదులు అని అంటున్నారు. వేటాడటం, పాములు పట్టడం వీరి వృత్తి. నెల్లూరు ఒక గ్రామంగా ఉన్నప్పుడు అక్కడ అధిక సంఖ్యాకులైన ఇరగాలోళ్లు నెల్లూరు చెరువుకి ఉత్తరం గట్టున నెలకొల్పనున్న గ్రామ దేవత - ఇరగాలమ్మ. కాలక్రమంలో వైదిక మతస్తుల ప్రభావంతో ఆ దేవత ఇరుకళల పరమేశ్వరి అమ్మగా రూపాంతరం చెందింది. గోపురం ధ్వజస్తంభం వెలసి, ధూప దీప నైవేద్యాలతో హిందూ దేవాలయమైపోయింది.

నెల్లూరి జిల్లా సుళ్ళూరిపేటలోని చెంగాలమ్మ గుడి కథ కూడా దాదాపు ఇలాంటిదే. యానాదులను కొన్ని ప్రాంతాల్లో చెంచోర్లు అని కూడా పిలిచేవారు. వారు నెలకొల్పుకున్న దేవత పేరు చెంచోరు లేదా చెంచోరమ్మ అని వ్యవహరించేవారు. ఆ పేరే కాలక్రమంలో చెంగాళమ్మ అయ్యింది. ప్రస్తుతం అమ్మ పేరు 'తెన్ కాళి అమ్మ'గా మారిపోయింది. అక్కడ ఇరుకళల పరమేశ్వరి అమ్మకు అమరిన హంగులన్నీ-ఇక్కడ తెన్‌కాళి అమ్మకు కూడా అమిరాయి. శ్రీశైలం గుడి చెంచులదే- అన్న విషయం అందరికీ తెలిసిపోయింది. అయినా, ఇప్పుడు ఈ గుడులేవీ చెంచులవి, యానాదులవి కావు. వైదిక మత ప్రభావంతో అవన్నీ ఆదివాసీ చేయి దాటిపోయాయి. అంతే కాదు ఒకప్పటి వాటి మూల సంస్కృతిని పోగొట్టుకున్నాయి.

గిరిజన మహిళలు సంఘటితమై మళ్లీ విజయదుందుభి మ్రోగించారు. ఈ సారి సమ్మక్క తన కూతురు సారక్కతో కలిసి సారథ్యం వహించింది. అతి పెద్దదైన, సుశిక్షితులైన కాకతీయ సైనికులతో గిరిజన మహిళలు గెలవలేకపోయారు. సమ్మక్క, సారక్క, నాగమ్మ - అనేక మంది గిరిజనులు వీరమరణం పొందారు. ఓటమిని భరించలేక జంపన్న దగ్గరగా ఉన్న సంపెంగవాగులో దూకి ఆత్మహత్య చేసుకుంటాడు. ఆనాటి నుండి సంపెంగవాగు జంపన్నవాగుగా పిలవబడుతోంది. కాకతీయుల దృష్టిలో ఇది ఒక సంఘటన మాత్రమే. గిరిజన ప్రాంతాలు స్వాధీనం చేసుకోగలిగినందుకు విజయోత్సవాలు జరుపు కున్నారు. కానీ, గిరిజనుల దృష్టిలో ఇది ఒక మహోజ్వల చారిత్రక ఘట్టం! బలవంతుడైన కాకతీయరాజును ఎదుర్కొని తమ గిరిజన అస్థిత్వాన్ని నిలుపుకోవడానికి వీరోచితంగా పోరాడిన సాహసోపేతమైన ఘనకార్యం!!

ఇకపోతే, గోదావరి జిల్లాల్లోని నూకాలమ్మ 'నూకాంబిక' అయ్యింది. తెలంగాణ గ్రామాల్లోని ఎట్టమ్మ- ఎల్లమాంబా దేవి అయ్యింది. ఆదివాసీల జానపదుల గుళ్లన్నీ హిందూ దేవాలయాలుగా మన కండ్లముందే రూపాంతరం చెందుతూ వచ్చాయి. పోలేరమ్మ జాతర, పంబాలోళ్ల వేడుకలు అన్ని మార్పునకు గురయ్యాయి. ఒక వైపు హైందవం, మరోవైపు క్రైస్తవం గిరిజనులు, దళితుల మూలాల్ని ఒక పథకం ప్రకారం ధ్వంసం చేస్తూ వచ్చాయి. ఒకప్పుడు బౌద్ధ,జైన ఆలయాల్ని ధ్వంసం చేసి హిందూ దేవాలయాలుగా మార్చుకున్నట్టు- తర్వాతకాలంలో గిరిజన, ఆదివాసీ, దళిత, శూద్రజాతులు నెలకొల్పుకున్న దేవుళ్లను, గుళ్లను హైందవం తీవ్రంగా దెబ్బతీసింది. ఆలయాల గోడలపై స్త్రీ పురుషుల నగ్నశిల్పాల్ని చెక్కుకుని ఆలయాల్ని కామకలాపాలకు వాడుకున్నది వైదికమతం. దేవదాసీ వ్యవస్థను ప్రోత్సహించి, బలవంతపు వ్యభిచారం నడిపించిన ఘనత సనాతనవాదులదే కదా? జనాన్ని బానిసత్వంలోకి తోసి, రక్త చరిత్ర సృష్టించిన చరిత్ర క్రైస్తవానిది. ఇప్పుడు ఆ మూలాల్ని, ఆ మూల సంస్కృతిని నిలుపుకోవడం మనవల్ల కాకపోవచ్చు. కానీ, సనాతనవాదుల అడ్డగోలు వాదనలు ఎదుర్కోవాలంటే, కనీసం మన మూలాల గూర్చి కొంతలోకొంతైనా తెలుసుకోవాలి కదా? గతం తెలుసుకున్న వారే భవిష్యత్తుకు దారులు వేయగలరు.

- సుప్రసిద్ధ సాహితీవేత్త, జీవశాస్త్ర వేత్త (మెల్బోర్న్‌నుంచి)



నిరసన గళం... ప్రజాస్వామ్యానికి ప్రాణం



జి. తిరుపతయ్య
9951300016

నేడు యావత్ భారత దేశంలో కార్మిక కర్షకులంతా స్వచ్ఛందంగా గ్రామీణ భారత్ బంద్, సెక్టోరల్ వారీగా సమ్మెలకు పిలుపునిచ్చి దాని దిగ్విజయానికి తీవ్ర కృషి చేస్తున్నారు. ఈ గ్రామీణ బంద్ పిలుపు సఫలం కాకూడదని కేంద్రం, అనేక రాష్ట్ర ప్రభుత్వాలు తీవ్ర ప్రయత్నాలు చేస్తూ, సమ్మెకు దిగుతున్న వారిని బెదిరిస్తూ ఆటంకాలు కలిగిస్తున్నారు. పంజాబ్ నుండి ఢిల్లీకి బయలుదేరిన రైతన్నలను అడ్డుకుంటున్న తీరు ఈ దేశ ప్రజాస్వామ్యాన్ని పరిహసించే విధంగా ఉన్నది. తమ నిరసనను తెలుపడానికి వస్తున్న రైతులను ముండ్ల కంచెలతో, పెద్దపెద్ద బారికేడ్లతో, రోడ్డుపైన మేకు లు కొట్టించి, మొలలు నాటి, కాంక్రిట్‌తో గోడలు నిర్మించి ఆటంకాలు సృష్టిస్తున్న తీరు ఇరుదేశాల మధ్య జరుగుతున్న యుద్ధ వాతావరణాన్ని తలపిస్తున్నది. నిరసన గళాన్ని ఇంతలా నొక్కి వేయాలనుకునే కేంద్రపు ఆలోచన గర్హనీయ మైనది. నిరసన గళమే లేకపోతే ప్రజాస్వామ్యం రాచరిక వ్యవస్థ కన్నా చాలా ప్రమాదకరంగా మారుతది. నిరసన గళాన్ని ఒక రకంగా తన వీపును తనకు స్పష్టంగా కనిపించేలా చేసే ఒక అవకాశంగా పాలకులు భావించాలి. అయితే 'ఎదురేలేదు' అని తమకు తాము భావిస్తున్న ఇదే ప్రభుత్వాన్ని దేశ రైతన్నలు మెడలు వంచి క్షమాపణలు చెప్పించి పార్లమెంటు చేత ఆమోదించబడిన బిల్లులను వెనక్కి రప్పించిన ఘనత రైతుల ఐక్యతా శక్తికి నిదర్శనంగా చరిత్రలో నిలిచిపోయింది.

ఈ దేశ జనాభాలో 60 శాతానికి పైగా ఉపాధి పొందుతున్నది వ్యవసాయరంగం. స్థూల జాతీయోత్పత్తిలో దాని 20శాతం కూడా లేదని తెలిసినా దిక్కుతోచని స్థితిలో వ్యవసాయాన్ని ఉపాధిగా ఎంచుకుంటున్న దుస్థితి ఉన్నది. దానిని లాభసాటిగా మార్చడం వల్ల మాత్రమే స్థూల జాతి ఉత్పత్తిలో దాని వాటా పెరుగుతుంది, వ్యవసాయ రంగంలో పాలుపంచుకుంటున్న వారందరికీ మెరుగైన జీవన విధానము ఏర్పడుతుంది. దీనిని పెడచెవిన పెడుతున్న దృష్ట్యా ప్రభుత్వాలను హెచ్చరిక చేయడం నేటి అవసరం. అందుకే ఫిబ్రవరి 16న జాతీయ స్థాయిలో గ్రామీణ బంద్ విజయవంతం కావడం సానుకూల ఫలితాలకు నాంది పడుతుంది. రైతు సంఘాలతో పాటు కేంద్ర కార్మిక సంఘాలన్నీ సెక్టార్లవారీగా అనేక రంగాల్లోని కార్మికులందరూ కూడా ఈ గ్రామీణబంద్‌లో ప్రత్యక్షంగా పరోక్షంగా పాలు పంచుకుంటున్నారు. దేశ ఆర్థిక వ్యవస్థలో సగానికి పైగా నిర్మాణ, సేవారంగానిదైతే, పారి శ్రామిక రంగానిది 30 శాతంపైనే. ఈ రెండు ప్రధాన రంగాలలో అభివృద్ధి సాధించాలంటే కార్మికులే కీలకం. కానీ అసంఘటితంగా ఉన్నటువంటి 96శాతం కార్మికులంతా అత్యంత తక్కువ వేతనాలతో, కొరగాని సౌకర్యాలతో జీవనాన్ని నెట్టుకొస్తున్నారు. ఏ సమాజంలోనైతే శతకోటీశ్వర్లు బిలియనీర్ల సంఖ్యకన్నా లక్షాధికారులు కోటీశ్వరుల సంఖ్య అత్యధిక శాతం పెరిగితే అది మెరుగైనదిగా భావించవచ్చు.

కానీ భారతదేశంలో బిలియనీర్ల సంఖ్య అమాంతం పెరిగిపోయి ఒక్క శాతం ప్రజల దగ్గర సంపద పోగౌతున్నది. ఈ బిలినియర్లనే మతాబులు వెలుగుతుంటే ఎంత మంది సామాన్యులు భూ చక్రాలై తుస్సుమంటున్నారో లెక్కింపలేము. ప్రసంగాల ద్వారా పొగడ్తల ద్వారా ప్రజల జీవితాలు మెరుగుపడవు. నిర్దిష్టమైన విధానాల ద్వారా మాత్రమే అది సాధ్యం. అందుకే కార్మిక వర్గం కన్నెర్ర జేసి గ్రామీణ భారత్‌బంద్‌లో భాగస్వాములై తమ బతుకులను బుగ్గిపాలు చేయవద్దని కేంద్ర ప్రభుత్వాన్ని దిక్కరిస్తున్నాయి. రెండేండ్లకు పైబడి దేశ రైతన్నలకు ఇచ్చిన హామీలను అమలు పరచకుండా తాత్సారం చేస్తూ వస్తున్నారు. విడ్డూరకరమైన అంశం ఏమంటే ఎంఎస్ స్వామినాథన్ ప్రతిపాదించిన సంస్కరణలను అమలు పరచడం లేదు కానీ వారికి మాత్రం భారతరత్న అవార్డు ప్రకటించారు. కర్పూరి ఠాకూర్, చరణ్‌సింగ్ వంటి ప్రముఖులకు కూడా భారతరత్నలు ప్రకటించి ఒక మానసిక తృప్తిని కల్పించారు. వీరికి భారతరత్నలు ఇవ్వడాన్ని విమర్శించాలనే ఉద్దేశం లేదు.కానీ ఈ పేరుతో రాజకీయాలు చేస్తూ మరోసారి గద్దెనెక్కాలనే ఆలోచన తప్ప నిరసన గళాన్ని వినిపించడానికి సిద్ధమవుతున్న భారత కార్మిక కార్షక వీరులను మాత్రం శాంతింపజేసే ప్రయత్నాలు ఏమీలేకపోవడం విచారకరం. అందుచేత రైతుల పోరాట విజయం అనివార్యం.

పార్లమెంటులో అధికారపక్షపు పెద్ద నాయకులు ప్రసంగాలు మొదలుపెట్టినప్పటి నుండి జవహర్‌లాల్ నెహ్రూను, కాంగ్రెస్‌ను విమర్శించడం ఒకపక్క చేస్తూ, మరోపక్క భావోద్వేగపు అంశాలైన మతం, అతి జాతీయ వాదం, మందిరం అంటూ వారు చేస్తున్న తప్పిదాలను కప్పిపుచ్చుకుంటున్నారు. ఈరోజు సుప్రీంకోర్టు ద్వారా ఎన్నికల బాండ్ల అంశంపై వెలువడిన తీర్పు ప్రభుత్వానికి ఒక చెంపపెట్టు లాంటిది. ఒక వారం రోజుల క్రితమే ఇదే సుప్రీం కోర్టు "ప్రజాస్వామ్యాన్ని హత్య చేస్తున్నారంటూ" చండీగఢ్ మేయర్ ఎన్నికల విధానాన్ని ఉటంకిస్తూ బీజేపీ ప్రభుత్వంపై వ్యాఖ్యలు చేసింది. ఈ రెండు అంశాలు ప్రతిపక్షాల విమర్శలు కావు. సాక్షాత్తు దేశ అత్యున్నత న్యాయస్థానం దేశ ప్రజలకు వివరించిన తీర్పు. దీనిపై ప్రభుత్వం ఎలా స్పందించాలి? నిజానికి నైతిక బాధ్యత వహిస్తూ రాజీనామా చేయాలి. ఇదే పాకిస్తాన్ లాంటి చోట అయి ఉంటే ఇప్పటికే ప్రధానమంత్రి స్థాయి లాంటి వాళ్లని కూడా జైలుకు పంపేవారేమో! ఈ అంశాలను ఎందుకు ప్రస్తావించాల్సి వస్తోంది అంటే కేంద్ర ప్రభుత్వం గురువిందగింజల కాకుండా తమ తప్పిదాలను గుర్తించాలి, దిద్దుబాటు చర్యలకు పూనుకోవాలి. ముగిసిన 17వ లోక్‌సభ పార్లమెంటు చివరి సెషన్ మొత్తం రామ మందిరం అంశంపైనే పరస్పర పొగడ్తలతో ముగిసింది.

నిజానికి దేశ కార్మిక కర్షక వర్గం ఎన్నో నెలల కిందనే ప్రకటించిన వారి డిమాండ్లపై చర్చించి ఒక విధానాన్ని ప్రకటించాల్సి ఉండే. ఎన్నో ఏండ్ల నుండి ఆనవాయితీగా నిర్వహింపబడుతున్న ఇండియన్ లేబర్ కాన్ఫరెన్స్‌ను ప్రస్తుత ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి అనగా 2015 నుండి అకారణంగా నిర్వహించడం లేదు. ఏకపక్షంగా లేబర్ కోడ్‌లను సిద్ధం చేసి అమలకు సిద్ధపడుతున్నారు. కేంద్ర కార్మిక సంఘాలతో సంప్రదింపుల వాతావరణాన్ని పూర్తిగా వదిలిపెట్టారు. కేవలం పార్లమెంట్‌లో తమకు నచ్చిన చట్టాలను తయారు చేసుకోవడం, రాజకీయ పార్టీలను కూటములుగా ఏర్పాటు చేసుకోవడం, రాష్ట్రాలలో ప్రభుత్వాలను ఏర్పాటు చేయడానికి శతవిధాల యుక్తి కుయుక్తులను ప్రదర్శించడం, ఎన్నికల సందర్భాల్లో ప్రసంగాలు చేయడం, అధికార పీఠాన్ని కైవసం చేసుకోవడం.... వంటి వాటిపై ఉన్న శ్రద్ధ ప్రజాస్వామ్య పద్ధతిలో ప్రతిస్పందనకు అవకాశం లేకుండా చేయబడిన నియంతృత్వపు పరిస్థితులు ఇప్పుడున్నవి. అందుచేత పరిణామాలకు వెరవకుండా నిరసన గళాన్ని వినిపించడమే కార్మిక కర్షకుల ముందున్న తక్షణ కర్తవ్యం. ఎప్పటికైనా పోరాటానిదే విజయం.

రెండేండ్లకు పైబడి దేశ రైతన్నలకు ఇచ్చిన హామీలను అమలు పరచకుండా తాత్సారం చేస్తూ వస్తున్నారు. విడ్డూరకరమైన అంశం ఏమంటే ఎంఎస్ స్వామినాథన్ ప్రతిపాదించిన సంస్కరణలను అమలు పరచడం లేదు కానీ వారికి మాత్రం భారతరత్న అవార్డు ప్రకటించారు. కర్పూరి ఠాకూర్, చరణ్ సింగ్ వంటి ప్రముఖులకు కూడా భారతరత్నలు ప్రకటించి ఒక మానసిక తృప్తిని కల్పించారు. వీరికి భారతరత్నలు ఇవ్వడాన్ని విమర్శించాలనే ఉద్దేశం లేదు.కానీ ఈ పేరుతో రాజకీయాలు చేస్తూ మరోసారి గద్దెనెక్కాలనే ఆలోచన తప్ప నిరసన గళాన్ని వినిపించడానికి సిద్ధమవుతున్న భారత కార్మిక కార్షక వీరులను మాత్రం శాంతింపజేసే ప్రయత్నాలు ఏమీలేకపోవడం విచారకరం. అందుచేత రైతుల పోరాట విజయం అనివార్యం.

నాగలి ఎగరేసిన ప్రశ్న

రాముడే జెండా అజెండా చేసే
ఊదరతో ఊరేగే పాలనలో
బతుకుకు మెతుకే అజెండాగా
ఎత్తినందుకేగా ఈ కర్కశత్వం
మీ పాలన కసిగా ఉసిగొలిపిన
కాఖీల లాఠీ దెబ్బల కాఠిన్యం
ఎంత కాలం ఈ మూర్ఖత్వం?

పచ్చని పొలం పంట సాక్షిగా
ఇప్పుడు గ్రామీణ భారతం
కదం తొక్కి కన్నెర్ర చేసింది
బురద మట్టిని మెతుకు చేసే
రైతు తపమా? రామ జపమా ?
దేశం దేనివైపుందని ప్రశ్నిస్తోంది
మద్దతు ధరే నాగలికి ఊపిరని
లేకుంటే మెతుకు చేతికి రాదని
తలపాగాలు ఘంటా కంఠంగా
చాటింపేసి చాటుతున్నాయి

ముండ్ల కంచెలు, నీటి ఫిరంగులు
లాఠీ దెబ్బల విషపు గాట్ల సాక్షిగా
ఇది దేశం అజెండా చేయకుంటే
రైతులేని బతుకు జనతకు లేదని
ఇప్పుడిక గుర్తించాల్సింది జనమని
నాగలి కేతనంగా ఎగరేసినపుడే
జనమే జయులై మన్నుతారని
మనుషులై దేశంలో మిగులుతారని

- ఉన్నం వెంకటేశ్వర్లు

బయోమెట్రిక్‌తో రూ.28.96 కోట్ల నిరర్థక వ్యయం

- పాఠశాల విద్యాశాఖపై కాగ్ అక్షింతలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో సాధ్యతను అధ్యయనం చేయకుండా సాంకేతిక డేటా ఆవశ్యకతను అంచనా వేయకుండా పాఠశాలల్లో ఉపాధ్యాయుడు-విద్యార్థి హాజరును సేకరించేందుకు ఆధార్ ఆధారిత బయోమెట్రిక్ హాజరు వ్యవస్థను అమలు చేసిన ఫలితంగా రూ.28.96 కోట్ల నిరర్థక వ్యయం అయ్యిందని పాఠశాల విద్యాశాఖ తీరుపై కాగ్ అక్షింతలు వేసింది. 2018-19 విద్యాసంవత్సరంలో సర్కారు బడుల్లో విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు కోసం బయోమెట్రిక్ విధానం అమల్లోకి తెచ్చిన విషయం తెలిసిందే.

విద్యా వైద్యానికి ప్రాధాన్యత కరువు

గత ప్రభుత్వ హయాంలో విద్యావైద్య రంగాలకు ప్రాధాన్యత కరువైందని కాగ్ నివేదికలో పేర్కొంది. గత ప్రభుత్వం విద్యావైద్య రంగాల మీద ఖర్చు విషయంలో వెనుకంజలో ఉందని తెలిపింది. మొత్తం వ్యయంలో విద్యపై ఎనిమిది శాతం, వైద్యంపై నాలుగు శాతం మాత్రమే ఖర్చు చేసిందని పేర్కొంది.

హరీష్‌రావు వ్యాఖ్యలు కేసీఆర్‌కు వెన్ను పోటు పొడిచేలా ఉన్నాయి

- కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

మాజీ మంత్రి టి హరీశ్‌రావు చేసిన వ్యాఖ్యలు మాజీ సీఎం కేసీఆర్‌కు వెన్నుపోటు పొడిచేలా ఉన్నాయని మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. గురువారం శాసనసభ లాబీల్లో ఆయన విలేకర్లతో ఇష్టాగోష్టిలో మాట్లాడారు. హరీశ్ సీఎం కావటానికి ప్లాన్‌లో ఉన్నట్టు అనుమానాలొస్తున్నాయని ఎద్దేవా చేశారు. ఆయన కేసిఆర్‌ను వ్యతిరేకించి తమ పార్టీలోకి వస్తే అందుకు సపోర్ట్ చేస్తామన్నారు. కవిత, హరీష్, కేటీఆర్‌ల పేర్ల మీద ఆ పార్టీ విడిపోనుందని చెప్పారు. బీఆర్ఎస్ నాలుగు ముక్కలవడం ఖాయమన్నారు. హరీష్ రావు పార్టీలో ఉంటే సీఎం కాదు కదా.. బీఆరెస్ ఎల్పీ లీడర్ కూడా కాలేదని వ్యాఖ్యానించారు. 20 మందితో ఆయన ఆ పార్టీకి లీడర్ కావాలని సూచించారు.

రైతులపై లాఠీచార్జీకి న్యూడెమోక్రసీ ఖండన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

న్యాయమైన చట్టబద్ధ డిమాండ్లను పరిష్కరించాలంటూ పాదయాత్రగా ఢిల్లీ చేరుకుంటున్న రైతులపై కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమానుషంగా లాఠీచార్జీ చేసి రక్తం చిందేలా దాడులు చేయడాన్ని సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ తీవ్రంగా ఖండించింది. ఈ మేరకు ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి చంద్రన్న గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. రైతుల సమస్యల పరిష్కారానికి మోడీ ప్రభుత్వం ఇప్పటికైనా ముందుకు రావాలని డిమాండ్ చేశారు.

IVRCL LIMITED

Regd.Off: "MIHIR", 8-2-350/5/A/24/1B, Road No.2 Panchavati Colony, Banjarahills Hyderabad. Website: www.ivrcl.com Email: info@ivrinfra.com
CIN: L45201TG1987PLC007959

31 డిసెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలలకు ఆడిట్‌చేయని స్టాండ్అలోన్ ఆర్థిక ఫలితాల నివేదిక

(రూ.లక్షల్లో షేర్ డాటా మినహా)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం Dec 31, 2023 ఆడిట్‌చేయనివి	Sep 30, 2023 ఆడిట్‌చేయనివి	Dec 31, 2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన తొమ్మిది నెలలకు Dec 31, 2023 ఆడిట్‌చేయనివి	Dec 31, 2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన సం॥నికి March 31, 2023 ఆడిట్‌చేసినవి
1.	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	1,809.17	1,899.14	4,167.26	6,606.05	6,273.94	8,814.12
2.	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	(69,940.14)	(64,866.46)	(57,692.70)	(196,938.93)	(167,954.83)	(230,201.26)
3.	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటం తరువాత)	(69,940.14)	(64,866.46)	(57,692.70)	(196,938.93)	(167,954.83)	(230,201.26)
4.	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు /లేదా అసాధారణ ఐటంల తరువాత)	(69,977.72)	(64,904.03)	(57,730.28)	(197,051.65)	(168,067.55)	(230,351.55)
5.	సంవత్సరం కొరకు పూర్తి సమగ్ర ఆదాయం	(69,958.67)	(64,884.98)	(57,703.42)	(196,994.50)	(167,986.97)	(230,275.35)
6.	ఈక్విటీ వాటా మూలధనం	15,657.95	15,657.95	15,657.95	15,657.95	15,657.95	15,657.95
7.	వాటా ఒక్కింటికి రాబడి (రూ.2/- చొప్పున) (త్రైమాసిక ఫలితాల కొరకు వార్షికం కానిది)	(8.94)	(8.29)	(7.37)	(25.16)	(21.46)	(29.41)

సెబీ (లిస్టింగ్ అండ్ అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజితో దాఖలుచేసిన త్రైమాసిక/ వార్షిక ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నవి. త్రైమాసికం/ వార్షిక ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజి(ల) వెబ్‌సైట్లు అనగా., www.nseindia.com; www.bseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్: www.ivrcl.com వద్ద కూడా అందుబాటులో ఉంటాయి.

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14 ఫిబ్రవరి, 2024

సుతాను సిన్హా
Liquidator for IVRCL LIMITED
IBBI/IPA-003/IP-N00020/2017-18/10167

Dr.Reddy's

NOTICE OF LOSS OF SHARE CERTIFICATES

Notice is hereby given that the following Share Certificates issued by the Company are reported to have been lost or misplaced and the registered Shareholders/Claimants thereto have applied to the Company for the issue of duplicate share certificates.

S No.	Folio No.	Name of the Shareholder	Certificate No(s).	No. of Shares	Distinctive Nos. From - To
1	M01165*	Madapu Chandra shekhar	22767	108	77789205-77789312
2	R00786*	Rajendra Umakant Rawal	20098	200	77190879-77191078
3	L00980**	Luxmi Devi Kejriwal jointly	216790	50	26379706-26379755
		with Sunil Kumar Kejriwal	216791	10	26379756-26379765

*Shares of Rs.5/- face value **Shares of Rs.10/- face value

The public is hereby cautioned against dealing in any manner with the above share certificates. Any person(s) who has/have any claim in respect of the said share certificate(s) should lodge claim(s) at the Company's **Regd. Office: 8-2-337, Road No.3, Banjara Hills, Hyderabad - 500 034** within 15 days of publication of this notice after which no claim(s) will be entertained and the Company will proceed to issue duplicate share certificate(s).

Place : Hyderabad
Date : 15-02-2024

For Dr. Reddy's Laboratories Limited
K Randhir Singh
Company Secretary , Compliance Officer and Head - CSR

Dr. REDDY'S LABORATORIES LIMITED
Regd. Office: 8-2-337, Road No.3, Banjara Hills, Hyderabad - 500 034
CIN: L85195TG1984PLC004507, Tel: 91 40 4900 2900; Fax: 91 40 4900 2999
email: shares@drreddys.com; website:www.drreddys.com

RAVILEELA GRANITES LIMITED

CIN: L14102TG1990PLC011909
Registered office.: 6-3-668/10/35, Durganagar Colony, Punjagutta, Hyderabad - 500 082.
Tel: (040) 23413733, Fax (040) 23413734. **Website : www.ravileelagranites.co**

31.12.2023తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలపరిమితికి సంబంధించి ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల సారాంశం

(రూ.లక్షల్లో)

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31.12.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.09.2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31.12.2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన 9నెలలు 31.12.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన 9 నెలలు 31.12.2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరానికి 31.03.2023 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి మొత్తం ఆదాయం మరియు ఇతర ఆదాయం	717.17	1289.43	426.93	2889.76	2319.04	3114.05
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	123.58	40.83	110.12	211.79	194.02	40.72
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు /లేదా అసాధారణ ఐటం తరువాత)	123.58	40.83	110.12	211.79	194.02	40.72
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	100.5	47.35	96.76	141.07	49.43	-164.62
5	కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం(పన్ను తరువాత)	100.5	47.35	96.76	141.07	49.43	-163.04
6	ఈక్విటీ వాటామూలధనం	1058.6	1058.6	1058.6	1058.6	1058.6	1058.6
7	గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్‌షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివ్యాల్యూవేషన్ రిజర్వు మినహాయించి)						537.71
8	వాటాఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్‌ల కొరకు) 1. బేసిక్:	0.95	0.45	0.91	1.33	0.47	-1.56
	2. డైల్యూటెడ్:	0.95	0.45	0.91	1.33	0.47	-1.56

గమనిక:
సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద బీఎస్ఇ లిమిటెడ్‌తో దాఖలుచేసిన ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల యొక్క వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. వివరణాత్మక ఆర్థిక ఫలితాలు మరియు వీటి సారాంశాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 14-02-2024 తేదీన నిర్వహించబడిన బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలో ఆమోదించబడినవి. ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల నివేదికల యొక్క పూర్తి వివరాలు కంపెనీ యొక్క వెబ్‌సైట్: (www.ravileelagranites.co) మరియు బీఎస్ఇ లిమిటెడ్ యొక్క వెబ్‌సైట్ (www.bseindia.com) పై అందుబాటులో ఉంటాయి.

For Ravileela Granites Limited,
సం/-
(పి. సమంత రెడ్డి)
పూర్తికాలిక డైరెక్టర్ మరియు సిఎఫ్ఓ.
DIN : 00141961

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14-02-2024

RICHIRICH INVENTURES LIMITED

Regd. Office: 15-31-S3/MMC/712, 7th Floor Manjeera Majestic Commercial, KPHB Colony, Hyderabad -500072, Telangana. Contact no.: 022-7966465, Email Id: richagro@yahoo.co.in, Website: www.richirichinventures.com

31 డిసెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం కొరకు స్టాండ్అలోన్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల నివేదిక

(రూ.లక్షల్లో)

క్ర. సం	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31.12.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 30.09.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31.12.2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన 9 నెలలకు 31.12.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన 9 నెలలకు 31.12.2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరానికి 31.03.2023 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	0.95	3.2	3.21	7.4	12.24	13.06
2	పూర్తి వ్యయాలు	5.93	4.49	3.81	14.03	10.03	13.52
3	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	-4.98	-1.29	-0.61	-6.63	2.21	-0.46
4	పన్ను ముందు కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	-4.98	-1.29	-0.61	-6.63	2.21	-0.46
5	పన్ను తరువాత కాలవ్యవధిలో నికర లాభం / నష్టం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటం తరువాత)	-4.98	-1.29	-0.61	-6.63	2.21	-0.46
6	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	-4.98	-1.29	-0.61	-6.63	2.21	-0.46
7	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ఈక్విటీ వాటాకు రూ.5/- చొప్పున)	440	440	240	440	240	240
8	వాటా ఒక్కింటికి రాబడి (కొనసాగుతున్న మరియు నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు) ఎ) బేసిక్:	-0.06	-0.01	-0.01	-0.08	0.05	-0.01
	బి) డైల్యూటెడ్:	-0.06	-0.01	-0.01	-0.08	0.05	-0.01

గమనిక:
1) పై ఆర్థిక ఫలితాలు ఆడిట్ కమిటీచే సిఫారసు చేయబడినవి మరియు ఆ తరువాత 14.02.2024 తేదీన నిర్వహించిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా ఆమోదించబడినవి.
2) పై ఫలితాలు చట్టబద్ధమైన ఆడిటర్లచే సమీక్షించబడినవి మరియు వారు అన్‌క్వాలిఫైడ్ రిపోర్టును జారీచేశారు. కంపెనీస్ (ఇండియన్ స్టాండర్డ్స్) రూల్స్, 2015 (ఐఎన్‌డి ఏఎస్)ను అనుసరించి సిద్ధం చేయబడినవి.
3) సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలుచేసిన 31 డిసెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికపు స్టాండ్అలోన్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ పైపేర్కొన్న సారాంశం. 31 డిసెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికపు స్టాండ్అలోన్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాలు స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్: (www.bseindia.com) మరియు కంపెనీ వెబ్‌సైట్: www.richirichinventuresc.com నందు అందుబాటులో ఉన్నాయి.

For Richirich Inventures Limited
సం/-
రజని నానావత్
మేనేజింగ్ డైరెక్టర్
DIN: 07889037

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14-02-2024

Canara Bank

A Government of India Undertaking
సిండికేట్ Syndicate

రికవరీ & లీగల్ సెక్షన్, రీజనల్ ఆఫీస్-2, హైదరాబాద్
E-mail : recrohyd@canarabank.com

స్వాధీనతా ప్రకటన (సెక్షన్ 13(4)) (స్థిరాస్తి కొరకు)

ఏదైతే,దిగువ పేర్కొన్న కెనరా బ్యాంక్ యొక్క అధీకృత అధికారి సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (యాక్ట్ 54 ఆఫ్ 2002) (ఇప్పటి నుంచి దీన్ని "ది యాక్ట్"గా పేర్కొనాలి) మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని సెక్షన్ 13(12)తో పాటు చదవదగిన రూల్ 3కు అనుగుణంగా రుణగ్రహీతయైన **1. సోమరౌతు శ్రీనివాస రావు, 2.టి.రజిత, భర్త: ఎస్.శ్రీనివాస రావు** వారికి నోటీసులో పేర్కొన్న మరియు బకాయి ఉన్న మొత్తం **రూ.18,62,805/- (రూపాయలు పద్దెనిమిది లక్షల అరవై రెండు వేల ఎనిమిది వందల ఐదు మాత్రమే)** నోటీసు ముట్టిన తేదీ నుంచి 60రోజుల్లోపు బకాయిలు తిరిగి చెల్లించాలని కోరుతూ **26-10-2023 తేదీన డిమాండ్ నోటీసు** జారీ చేయడం జరిగింది.

రుణగ్రహీత బకాయి మొత్తాన్ని తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు, ఇందుమూలంగా రుణగ్రహీతకు మరియు సాధారణ ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా దిగువపేర్కొన్న సంతకందారు దిగువ పేర్కొన్న ఆస్తిని సంబంధిత చట్టంలోని సెక్షన్ 13(4) మరియు దీనితో పాటు చదవదగిన **రూల్ 8 మరియు 9** ద్వారా అతడు/ఆమెకు సంక్రమించిన అధికారాలను వినియోగించుకొని **13,ఫిబ్రవరి,2024 తేదీన** (13-02-2024) తమ స్వాధీనంలోకి తీసుకోవడం జరిగింది.

ఇందుమూలంగా రుణగ్రహీతకు ప్రత్యేకించి మరియు సమస్త ప్రజానీకానికి హెచ్చరించడమేమనగా సదరు ఆస్తికి సంబంధించి ఎలాంటి లావాదేవీలను నిర్వహించొద్దు. ఎలాంటి లావాదేవీలు నిర్వహించినా కెనరా బ్యాంక్ వారి యొక్క ఛార్జ్‌కు లోబడి ఉంటుందని మరియు బకాయి ఉన్న మొత్తం **రూ.18,62,805/- (రూపాయలు పద్దెనిమిది లక్షల అరవై రెండు వేల ఎనిమిది వందల ఐదు మాత్రమే)** వడ్డీతో కలుపుకొని తిరిగి చెల్లించాల్సి ఉంటుంది.

రుణగ్రహీతకు తెలియజేయునది ఏమనగా పైన పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 13(8) ప్రకారం, సెక్యూర్డ్ ఆస్తులను తిరిగి విడిపించుకునేందుకు లభ్యమయ్యే కాలపరిమితి తదితర అంశాలను తెలుసుకోవచ్చును.

స్థిరాస్తి యొక్క వివరణ: ఆస్తికి సంబంధించిన ఫ్లాట్ నెం.302, అవిభాజ్యమైన స్థలం యొక్క విస్తీర్ణంలో వాటా 53చ.గ. మొత్తం విస్తీర్ణం 1335చ.గ. ప్రిమిసెస్ నెం.12-13-1282, మెహతాబ్ ఆర్కేడ్, సదాశివ నగర్, తార్నాకా క్రాస్ రోడ్స్, హైదరాబాద్, తెలంగాణ రాష్ట్రం మరియు హద్దులు: ఉత్తరం: ఫ్లాట్ నెం.303, తూర్పు: ఫ్లాట్ నెం.301, పడమర: ఓపెన్ టు స్కై, దక్షిణం: ఓపెన్ టు స్కై

తేది:13-02-2024, ప్రదేశం: హైదరాబాద్ — అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ బెంచ్, హైదరాబాద్-తెలంగాణవారి సమక్షంలో

కంపెనీ పిటిషన్ నెం: 26 ఆఫ్ 2023

రోటో సిలికాన్ ప్రైవేట్ లిమిటెడ్- అభ్యర్థించినవారు

నోటీస్ ప్రచురణ

నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ బెంచ్, హైదరాబాద్ వారికి 23, మే 2023న సమర్పించిన అభ్యర్థన తీసుకోబడినది. పైన పేర్కొన్న కంపెనీకి చెందిన సెక్యూరిటీస్ ప్రీమియం బ్యాలెన్స్‌ల నుంచి పాక్షికంగా మార్చి 31,2022న వినియోగించినందున షేర్ క్యాపిటల్‌ను ఆమేరకు తగ్గించుటను నిర్ధారించినది..అంటే ఏమనగా..లాభం& నష్టంకు సంబంధించిన డెబిట్ బ్యాలెన్స్ ఖాతాలోని రూ.135,35,33,029/- (నూటా ముప్పయి ఐదు కోట్ల, ముప్పయి ఐదు లక్షల, ముప్పయి మూడు వేల, ఇరవై తొమ్మిది రూపాయలు మాత్రమే) నుంచి రూ.117,86,98,600/- (నూటా పదిహేడు కోట్ల, ఎనభై ఆరు లక్షల, తొంభై ఎనిమిది వేల, ఆరు వందలు మాత్రమే) వినియోగించుకోబడినవి(అంటే ఏమనగా..సంవత్సరాలుగా పోగుపడిన నష్టాలు) మరియు 31,మార్చి 2022నాటికి పోగుపడిన నష్టాల 100 శాతం మొత్తం రూ.117,86,98,600/- (నూటా పదిహేడు కోట్ల, ఎనభై ఆరు లక్షల, తొంభై ఎనిమిది వేల, ఆరు వందలు మాత్రమే), 27,మార్చి 2023న బోర్డు ఆఫ్ డైరెక్టర్ల సమావేశంలోనూ మరియు 18,ఏప్రిల్ 2023న నిర్వహించిన ఈక్విటీ షేర్ హోల్డర్ల అసాధారణ సమావేశంలోనూ అది ఆమోదం పొందినది.

పైన పేర్కొన్న కంపెనీ పిటిషన్ నెం.26 ఆఫ్ 2023ని గౌరవనీయ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్ బెంచ్, హైదరాబాద్(గౌరవనీయ ఎన్‌సిఎల్‌టి) వారు పరిష్కరించారు. పైన పేర్కొన్న విధంగా షేర్ క్యాపిటల్‌ను తగ్గించుటకు ఆమోదం తెలిపారు. గౌరవనీయ ఎన్‌సిఎల్‌టి ఆమోదం తెలిపిన మినట్స్ పత్రాన్ని కింద ఇస్తున్నాం.

మినట్స్ పత్రం

"కంపెనీ యొక్క సెక్యూరిటీస్ ప్రీమియం ఖాతాను రూ.135,35,33,029/-(నూటా ముప్పయి ఐదు కోట్ల, ముప్పయి ఐదు లక్షల, ముప్పయి మూడు వేల, ఇరవై తొమ్మిది రూపాయలు మాత్రమే) నుంచి రూ.17,48,34,429/- (పదిహేడు కోట్ల, నలభై ఎనిమిది లక్షల, ముప్పయి నాలుగు వేల, నాలుగు వందల ఇరవై తొమ్మిది మాత్రమే) కు తగ్గించనైనది. ఆమేరకు వినియోగించిన, పోగుపడిన ఆ నష్టాల మొత్తం రూ.117,86,98,600/- (నూటా పదిహేడు కోట్ల, ఎనభై ఆరు లక్షల, తొంభై ఎనిమిది వేల, ఆరు వందలు మాత్రమే) ను మాఫీ కింద పరిగణించవలెనైనది."

గౌరవనీయ ఎన్‌సిఎల్‌టివారిచే 24,జనవరి 2024 జారీ అయిన ఆదేశాన్ని రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్-తెలంగాణ వద్ద రిజిస్టర్ చేయుటకు ఇ-ఫామ్ ఐఎన్‌సి-28ని కంపెనీ ఫైల్ చేసింది మరియు అది
9,ఫిబ్రవరి 2024న ఆమోదం పొందినది.

గౌరవనీయ ఎన్‌సిఎల్‌టి 4, జనవరి 2024న ఇచ్చిన ఆదేశం, మార్గదర్శకాల మేరకు కంపెనీ ఈ ప్రకటన ఇస్తున్నది.

సం/- (కృష్ణమోహన్ వేమవరపు),
డైరెక్టర్ మరియు సీఇఒ.

SRI KPR INDUSTRIES LIMITED

CIN: L20200TG1988PLC009157
5th Floor, V.K Towers (Formerly KPR House), Sardar Patel Road, Secunderabad – 500 003,
Phone: +91 40 27847121. E-mail: bwpl9@vahoo.com

31 డిసెంబర్, 2023తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలానికి స్టాండ్అలోన్ & కన్సాలిడేటెడ్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల నివేదిక

(రూ.లక్షల్లో)

వివరాలు	స్టాండ్అలోన్: ముగిసిన త్రైమాసికానికి 31.12.2023 (ఆడిట్‌చేయనివి)	30.09.2023 (ఆడిట్‌చేయనివి)	31.12.2022 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన అర్ధ సంవత్సరానికి 31.12.2023 (ఆడిట్‌చేయనివి)	31.12.2022 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన సంవత్సరానికి 31.3.2023 (ఆడిట్‌చేసినవి)	కన్సాలిడేటెడ్: ముగిసిన త్రైమాసికానికి 31.12.2023 (ఆడిట్‌చేయనివి)	30.09.2023 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన అర్ధ సంవత్సరానికి 31.12.2022 (ఆడిట్‌చేయనివి)	31.12.2023 (ఆడిట్‌చేయనివి)	31.12.2022 (ఆడిట్‌చేయనివి)	ముగిసిన సంవత్సరానికి 31.3.2023 (ఆడిట్‌చేసినవి)
1 ఆపరేషన్స్ నుండి పూర్తి ఆదాయం	213.19	145.27	54.25	448.09	319.81	497.52	537.27	613.93	159.02	1510.06	1257.80	1615.74
2 కాలవ్యవధి కొరకు నికర లాభం/ (నష్టం) (పన్ను, మినహాయింపు మరియు/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	148.59	55.45	-1.55	194.70	57.44	100.03	253.91	320.62	-90.86	660.07	403.43	391.16
3 పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	148.59	55.45	-1.55	194.70	57.44	100.03	253.91	320.62	-90.86	660.07	403.43	391.16
4 పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	142.95	43.41	-15.23	166.24	35.20	89.18	222.28	259.14	-84.92	538.25	322.67	329.20
5 కాలవ్యవధి కొరకు మొత్తం సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	142.95	43.41	-15.23	166.24	35.20	89.18	222.28	259.14	-84.92	538.25	322.67	329.20
6 ఈక్విటీ వాటా మూలధనం	2014.57	2014.57	2014.57	2014.57	2014.57	2014.57	2014.57	2014.57	2014.57	2014.57	2014.57	2014.57
7 గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్స్‌లో చూపినట్లుగా రిజర్వులు						5717.12						8944.44
8 వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- వాటా ఒక్కింటికి) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషనల్ కొరకు) 1. బేసిక్	0.71	0.21	-0.08	0.83	0.17	0.44	1.10	1.29	-0.42	2.67	1.60	1.63
2. డైల్యూటెడ్	0.71	0.21	-0.08	0.83	0.17	0.44	1.10	1.29	-0.42	2.67	1.60	1.63

1. పై పేర్కొన్న ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు 14 ఫిబ్రవరి, 2024న నిర్వహించబడిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి, పరిగణించబడినవి మరియు రికార్డుపై చేర్చబడినవి.
2. వర్తించునట్లుగా కంపెనీల చట్టం, 2013 యొక్క సెక్షన్ 133 & ఇతర గుర్తించిన అకౌంటింగ్ ప్రాక్టీసెస్ మరియు విధానాల క్రింద నిర్దేశించిన ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ (ఐఎన్‌డి ఏఎస్)తో అనుసరించి పై ఫలితాలు సిద్ధం చేయబడినవి.
3. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 (3) క్రింద అవసరమైన ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిదినెలలకు చట్టబద్ధమైన ఆడిటర్లచే పరిమిత సమీక్షకు స్వీకరించబడినవి.
4. ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలానికి ఐఎన్‌డి-ఏఎస్ 108 క్రింద వర్తించునట్లుగా సెగ్మెంట్ వారిగా రిపోర్టింగ్ వేరుగా ఇవ్వబడినది.
5. సెబీస్ సర్క్యులర్ నెం.సిఐఆర్/సిఎఫ్‌డి/సిఎండి/15/2015 తేది.30 సెప్టెంబర్, 2015లో పేర్కొన్న ఆడిట్‌చేయని త్రైమాసికం ఫలితాల ఫార్మాట్ అనునది ఐఎన్‌డి ఏఎస్‌తో అనుసరించి అవసరమైన కంపెనీలకు వర్తించు కంపెనీల చట్టం, 2013 యొక్క షెడ్యూల్ 3 (డివిజన్ 3)లో సెబీస్ సర్క్యులర్ తేది.5 జులై, 2016కు అవసరమైనట్లుగా మార్పులు చేయబడినవి.
6. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 ప్రకారం, సంవత్సరం చివరన కన్సాలిడేటెడ్ ఫలితాలు ప్రచురించుటకు మరియు త్రైమాసిక ఆడిట్‌చేయని స్టాండ్అలోన్ ఫలితాలను ప్రచురించుటకు కంపెనీ ఆమోదించింది.
7. అవసరమైనచోట పరిగణించుటకు గత సంవత్సరం/ కాలవ్యవధిలోని సంబంధిత అంకెలు రీగ్రూప్ చేయబడినవి.

for Sri KPR Industries Limited
సం/-
ఎస్. కిషన్ రెడ్డి
మేనేజింగ్ డైరెక్టర్
DIN:00038966

ప్రదేశం: సికింద్రాబాద్
తేది: 14-02-2024

CITI PORT FINANCIAL SERVICES LIMITED

CIN: L65991TG1992PLC065867
Registered Office: H.No. 64&71(O), 255 & 256 (N) FLAT NO 5C, 5th FLOOR, DOYEN HABITAT, SRINAGAR COLONY, Hyderabad-73

31, డిసెంబర్, 2023తో ముగిసిన మూడో త్రైమాసికానికి సంబంధించి ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాలు సెబీ (ఎల్ఓడిఆర్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 47(1)(బి)

(రూ.లక్షల్లో)

క్ర. సం	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31.12.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన 9 నెలలు 31.12.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31.12.2022 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి పూర్తి ఆదాయం	7.34	21.45	7.13
2	కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల &/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	0.90	2.80	0.60
3	పన్నుకు ముందు కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	0.90	2.80	0.60
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటం తరువాత)	0.68	2.10	0.45
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	0.68	2.10	0.45
6	ఈక్విటీ వాటా మూలధనం	310	310	310
7	గత సంవత్సరం యొక్క ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లు రిజర్వులు (రివ్యాల్యూవేషన్ రిజర్వు మినహాయించి)			
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/-ల చొప్పున) (కొనసాగుతున్న & నిలిచిపోయిన ఆపరేషన్ల కొరకు)- 1. బేసిక్:	0.020	0.070	0.010
	2. డైల్యూటెడ్:	0.020	0.070	0.010

గమనిక:
1) పై ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు సిఫారసు చేయబడినవి మరియు 14.ఫిబ్రవరి.2024 తేదీన నిర్వహించబడిన వారి సమావేశంలో కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.
2) సెబీ (లిస్టింగ్ & అదర్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజితో దాఖలు చేయబడిన త్రైమాసిక/వార్షిక ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్ యొక్క సారాంశం పై విధంగా ఉన్నది. త్రైమాసిక/ వార్షిక ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజ వెబ్‌సైట్ అనగా బిఎస్ఇ లిమిటెడ్: www.bseindia.com పై లభించును.

For CITI PORT FINANCIAL SERVICES LIMITED
సం/-
ఎంజమూరి పార్థ సారథి
మేనేజింగ్ డైరెక్టర్

ప్రదేశం: హైదరాబాద్
తేది:14-02-2024

RICH `N' RICH FINANCE AND HOLDINGS LIMITED

Registered Office: Flat No.403, Nirmal towers, Dwarakapuri Colony, Punjagutta, Hyderabad, 500082, Telangana, India. CIN: L65910TG1992PLC014708

31.12.2023తో ముగిసిన త్రైమాసికం మరియు తొమ్మిది నెలల కాలపరిమితి కోసం ఆడిట్‌చేసిన ఆర్థిక ఫలితాల యొక్క సారాంశం

(రూ.లక్షల్లో)

క్ర. సం	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31.12.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన 9 నెలలు 31.12.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31.12.2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన సంవత్సరానికి 31.03.2023 ఆడిట్‌చేసినవి
1	పూర్తి ఆదాయం	18.29	112.14	135.45	560.88
2	నికర లాభం (పన్ను, మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంలకు ముందు)	(2.36)	16.54	43.64	173.34
3	పన్నుకు ముందు నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటంల తరువాత)	(2.36)	16.54	43.64	173.34
4	పన్ను తరువాత నికర లాభం (మినహాయింపుగల మరియు/లేదా అసాధారణ ఐటం తరువాత)	(1.77)	12.38	32.66	129.11
5	పూర్తి సమగ్ర ఆదాయం (పన్ను తరువాత కంప్రైసింగ్ లాభం మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత)	-	-	-	-
6	చెల్లించిన ఈక్విటీ వాటా మూలధనం (ఈక్విటీ వాటాకు రూ.10/- చొప్పున)	500.00	500.00	500.00	500.00
7	రిజర్వులు (ముగిసిన గత సంవత్సరపు బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రివ్యాల్యూవేషన్ రిజర్వు మినహాయించి	-	-	-	281.15
8	వాటా ఒక్కింటికి రాబడి (రూ.10/- చొప్పున) (వార్షికం కానిది) ఎ) బేసిక్:	(0.04)	0.25	0.65	2.58
	బి) డైల్యూటెడ్:	(0.04)	0.25	0.65	2.58

గమనిక:
1. పై ఆర్థిక ఫలితాలు కమిటీచే సిఫారసు చేయబడినవి మరియు 14.ఫిబ్రవరి.2024 తేదీన నిర్వహించిన వారి సమావేశంలో బోర్డు ఆఫ్ డైరెక్టర్ల ద్వారా పరిగణించబడినవి మరియు ఆమోదించబడినవి.
2. గత ఏడాది అంకెలు/పీరియడ్స్ అవసరమైన చోట పోలిక కోసం రీగ్రూప్ చేయబడినవి.
3. సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ అండ్ డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలు చేయబడిన త్రైమాసిక ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. త్రైమాసిక ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు కంపెనీ వెబ్‌సైట్ www.rnrlimited.comపై మరియు స్టాక్ ఎక్స్ఛేంజ్(ల) వెబ్‌సైట్లు: www.msei.in నందు అందుబాటులో ఉంటాయి.

బోర్డు ఆఫ్ డైరెక్టర్ల తరఫున మరియు కొరకు
RICH FINANCE AND HOLDINGS LIMITED
సం/-
లక్ష్మి సత్యశ్రీ నెక్కంటి
చైర్‌పర్సన్
DIN: 07223878

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14-02-2024

G.R. CABLES LIMITED

Flat No:- 301, Madhava Apts, Hill Colony, Khairatabad - 500004.
CIN:L31300TG1992PLC013772, email: grcablesltd@gmail.com

31.12.2023తో ముగిసిన త్రైమాసికం& తొమ్మిది నెలలకు స్టాండ్అలోన్ ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల నివేదిక

పూర్తి మొత్తాలు భారతీయ రూపాయలు లక్షల్లో, షేర్ డాటా మినహా

క్ర. సం.	వివరాలు	ముగిసిన త్రైమాసికం 31.12.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన త్రైమాసికం 31.12.2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన 9 నెలలకు 31.12.2023 ఆడిట్‌చేయనివి	ముగిసిన 9 నెలలకు 31.12.2022 ఆడిట్‌చేయనివి	ముగిసిన సం॥నికి 31.03.2023 ఆడిట్‌చేసినవి
1	ఆపరేషన్ల నుండి రెవెన్యూ	0.10	-	3.43	-	-
2	కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (పన్ను, మినహాయింపుగల&/ లేదా అసాధారణ ఐటంలకు ముందు)	(7.48)	(1.52)	(6.15)	(1.77)	(4.28)
3	పన్నుకు ముందు కాలవ్యవధిలో నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల&/ లేదా అసాధారణ ఐటంల తరువాత)	(7.48)	(1.52)	(6.15)	(1.77)	(23.28)
4	పన్ను తరువాత కాలవ్యవధి కొరకు నికర లాభం/(నష్టం) (మినహాయింపుగల &/లేదా అసాధారణ ఐటంల తరువాత)	(7.48)	(1.52)	(6.15)	(1.77)	(23.28)
5	కాలవ్యవధి కొరకు పూర్తి సమగ్ర ఆదాయం (కాలవ్యవధి కొరకు కంప్రైసింగ్ లాభం/(నష్టం) (పన్ను తరువాత) & ఇతర సమగ్ర ఆదాయం(పన్ను తరువాత)	(7.48)	(1.52)	(6.15)	(1.77)	(23.28)
6	ఈక్విటీ వాటా మూలధనం	2,889.49	2,889.49	2,889.49	2,889.49	2,889.49
7	గత సంవత్సరపు ఆడిట్‌చేసిన బ్యాలెన్స్ షీట్‌లో చూపినట్లుగా రిజర్వులు (రివ్యాల్యూవేషన్ రిజర్వులు మినహాయించి)					
8	వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంలకు ముందు) (ముఖ విలువ రూ.10/-చొప్పున) 1) బేసిక్ :	(0.0259)	(0.0053)	(0.0213)	(0.0061)	(0.0806)
	2) డైల్యూటెడ్ :	(0.0259)	(0.0053)	(0.0213)	(0.0061)	(0.0806)
9	వాటా ఒక్కింటికి రాబడి (అసాధారణ ఐటంల తరువాత) (ముఖ విలువ రూ.10/-చొప్పున) 1) బేసిక్ :	(0.0259)	(0.0053)	(0.0213)	(0.0061)	(0.0806)
	2) డైల్యూటెడ్ :	(0.0259)	(0.0053)	(0.0213)	(0.0061)	(0.0806)

గమనికలు :
సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్&డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015లోని రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలతో దాఖలుచేసిన ఆర్థిక ఫలితాల వివరణాత్మక ఫార్మాట్‌కు పై పేర్కొన్నవి సారాంశం. ఆడిట్‌చేయని ఆర్థిక ఫలితాల పూర్తి వివరాలు స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్ నందు లభించును. (ఫైలింగ్స్ యూఆర్ఎల్: www.bseindia.com)
1) పై ఫలితాలు ఆడిట్ కమిటీచే సమీక్షించబడినవి మరియు సిఫారసు చేయబడినవి మరియు 14 ఫిబ్రవరి, 2024న నిర్వహించిన వారి సమావేశంలో కంపెనీ యొక్క బోర్డు ఆఫ్ డైరెక్టర్లచే ఆమోదించబడినవి.
2) వర్తించు విస్తృతమైన పాలసీలు మరియు కంపెనీల చట్టం, 2013లోని సెక్షన్ 133 మరియు ఇతర గుర్తించిన అకౌంటింగ్ ప్రాక్టీసెస్ క్రింద నిర్దేశించిన ఇండియన్ అకౌంటింగ్ స్టాండర్డ్స్ (ఐఎన్‌డి ఏఎస్)ను అనుసరించి ఈ ఫలితాలు సిద్ధం చేయబడినవి.
3) గత కాలవ్యవధి/ సంవత్సరపు అంకెలు అవసరమైనచోట రీగ్రూప్/ రీక్లాసిఫైడ్ చేయబడినవి.
4) కంపెనీ ఒక సెగ్మెంట్‌ను నిర్వహిస్తున్నది.

For G.R. Cables Limited
సం/-
నితిన్ కుమార్ మాథుర్
పూర్తికాలిక డైరెక్టర్
DIN #06451862

ప్రదేశం: హైదరాబాద్
తేది: 14-02-2024



సాహిత్య చరిత్ర వెనుకబడిన తరగతులదే..

- సాహిత్య విమర్శకు పరిశోధనే ప్రాణం
- శ్రీనివాస్‌తో ముఖాముఖి కార్యక్రమంలో వక్తలు

నవతెలంగాణ - ముషీరాబాద్

విస్తృత సాహిత్య చరిత్ర అంతా వెనుకబడిన దళిత, మైనారిటీ, బీసీ తరగతులదేనని, ఇందుకోసం కొత్త చరిత్ర రచనకు పరిశోధనలు కొనసాగిస్తున్నామని చరిత్ర పరిశోధకుడు శ్రీనివాస్ తెలిపారు. హైదరాబాద్ బుక్ ఫెయిర్ వేదికపై ప్రముఖ కవి వనపట్ల సుబ్బయ్య అధ్యక్షత ప్రముఖ సాహితీ విమర్శకుడు శ్రీనివాస్‌తో ముఖాముఖి కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. సాహిత్య విమర్శకు పరిశోధన ప్రాణమని, పరిశోధనల లోతు తెలియకపోతే సమర్థవంతమైన విమర్శ బయటకు రాదని తెలిపారు. ఆంధ్ర ప్రాంతానికి సంబంధించిన సాహిత్యాన్ని తెలంగాణ సాహితీవేత్తలే వెలుగులోకి తీసుకొస్తున్నారని చెప్పారు. త్వరలో బీసీ సాహిత్య చరిత్రను వెలుగులోకి తీసుకురావడానికి కృషి చేస్తున్నామన్నారు. హైదరాబాద్ బుక్ ఫెయిర్ అధ్యక్షులు జూలూరు గౌరీ శంకర్, ప్రొఫెసర్ కొండా నాగేశ్వర్, ప్రముఖ కవి ఉదారి నారాయణ, గుడిపల్లి నిరంజన్, రాపోలు సుదర్శన్ పాల్గొన్నారు.

కబ్జాలపై హైకోర్టు కమిషన్ సభ్యుల పర్యటన

- చెరువుల ప్రత్యక్ష పరిశీలన
- అన్యాక్రాంతంపై హైకోర్టుకు నివేదిక

నవతెలంగాణ-మియాపూర్

రంగారెడ్డి, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాల పరిధిలోని చెరువులు, కుంటల అన్యాక్రాంతంపై గతంలో నమోదైన కేసులకు సంబంధించి ఏర్పాటైన కమిషన్ సభ్యులు జస్టిస్ అలోక్ ఆరాధే, జస్టిస్ అనిల్ కుమార్ జూకంటి, రెవెన్యూ ప్రభుత్వ ప్లీడర్ టి.శ్రీకాంత్ రెడ్డి ఇతర సభ్యులు, అధికారులు గురువారం చెరువులను పరిశీలించారు.

రంగారెడ్డి జిల్లా శేరిలింగంపల్లి మండల పరిధిలోని దుర్గంచెరువు, సున్నం చెరువు, మేడికుంట, గోసాయి కుంట, పెద్ద చెరువు, గంగారం పెద్ద చెరువులను క్షేత్రస్థాయిలో పరిశీలిం చారు. చెరువుల ఆక్రమణలు, వాటి స్థితిగతులకు సంబంధించి మూడు వారాల వ్యవధిలో సీల్డ్ కవర్‌లో నివేదికను కోర్టుకు సమర్పించనున్నారు. కమిషన్ సభ్యుల వెంట రంగారెడ్డి జిల్లా భూ పరిరక్షణ తహసీల్దార్ డి.శ్రీనివాస్‌రెడ్డి, రాజేంద్రనగర్ తహసీల్దార్ రాములు, రాజేంద్రనగర్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వెంకటేష్, శేరిలింగంపల్లి డిప్యూటీ తహసీల్దార్ జి.శంకర్, శేరిలింగంపల్లి మండల సర్వేయర్ ఎస్.మహేష్, ఆర్ ఐలు శ్రీను, రాంబాబు, జీహెచ్ఎంసీ అదనపు కమిషనర్ లేక్స్ శివకుమార్ నాయుడు, నీటిపారుదల శాఖ సూపరింటెండెంట్ ఇంజినీర్ ఆనంద్, ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, నార్త్ ట్యాంక్ డివిజన్, నీటిపారుదల శాఖ నారాయణ, చందానగర్ డీసీ వంశీకృష్ణ, డీఈ నళిని, ఏఈ నాగరాజు, డైరెక్టరేట్ ఆఫ్ ఎన్‌ఫోర్స్‌మెంట్, విజిలెన్స్ అండ్ డిజాస్టర్, జీహెచ్ఎంసీ అధికారులు ఉన్నారు.

కేసీఆర్‌ను ఎన్నికల కమిషన్ బహిష్కరించాలి

సీఎంగా రేవంత్‌రెడ్డిని చూడలేకనే అసెంబ్లీకి రావట్లేదా..

- అహంభావం మంచిది కాదు : సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ




నవతెలంగాణ-హిమాయత్‌నగర్

ఎన్నికల్లో గెలిచి అసెంబ్లీకి హాజరుకాని మాజీ సీఎం కేసీఆర్ ఎందుకు పోటీ చేయాలని, అలాంటి వారిని ఎన్నికల కమిషన్ వెంటనే బహిష్కరించాలని సీపీఐ జాతీయ కార్యదర్శి డాక్టర్ కె.నారాయణ అన్నారు. హైదరాబాద్‌లోని మగ్దూంభవన్‌లో సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్‌రెడ్డి, జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్‌రెడ్డితో కలిసి గురువారం విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు.

శాసనసభకు ఎన్నికైన తరువాత ప్రతిపక్ష నేతగా కేసీఆర్ అసెంబ్లీ సమావేశాలకు హాజరు కాకపోవడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. గతంలో ప్రతిపక్షంలో ఉండగా శాసనసభ సమావేశాలను బహిష్కరించిన జయలలిత, జగన్, చంద్రబాబును కేసీఆర్ కాపీ కొడుతున్నారని ఎద్దేవా చేశారు. గతంలో అసెంబ్లీ నుంచి తాను గెంటేయించిన ఎ.రేవంత్‌రెడ్డి ఇప్పుడు ముఖ్యమంత్రి కావడం, తాను ప్రతిపక్ష నేతగా ఏ ముఖంతో ఆయనను చూడాలనే ఉద్దేశంతోనే కేసీఆర్ అసెంబ్లీకి హాజరు కావడం లేదేమోనన్నారు. అహంభావం పనికి రాదని, గతంలో అహంభావంతో వ్యవహరించిన ఫలితం ఇప్పుడు కాల్చేస్తున్నదన్నారు. కాళేశ్వరంలో కొన్ని పిల్లర్లు కుంగిపోతే ఏమవుతుందని కేసీఆర్ అనడం సరికాదని, మేడిగడ్డకు వెళ్లిన ఎమ్మెల్యేల బృందంతో కేసీఆర్ కూడా వెళ్లాల్సిం దని అన్నారు. రేవంత్‌రెడ్డి ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి రెండు నెలలు కాకముందే బీఆర్ఎస్ నేతలు శాపనార్థాలు పెట్టడం, రెచ్చగొట్టేలా మాట్లాడటం మంచిది కాదన్నారు. రేవంత్‌రెడ్డి రాజీనామా చేసి తమకు ప్రభుత్వం అప్పగించాలని ఎమ్మెల్యే టి.హరీశ్‌రావు చేసిన మాటలపై నారాయణ స్పందించారు. బీఆర్ఎస్ నేతలకు మైండ్ దొబ్బిందని, వెంటనే ముఖ్యమంత్రి కావాలనే తపన ఆ వ్యాఖ్యల్లో కనిపిస్తోందన్నారు. ఆ వ్యాఖ్యలు రాజకీయ దిగజారుడు తనానికి నిదర్శనమన్నారు.

నల్ల చొక్కాతో నారాయణ నిరసన

ఢిల్లీలో రైతులపై కేంద్ర ప్రభుత్వం అమానుష దౌర్జన్యాన్ని నిరసిస్తూ మీడియా సమావేశానికి నారాయణ నల్ల చొక్కా ధరించి హాజరయ్యారు. కేంద్రంలో ఉన్నది రైతు విద్రోహ ప్రభుత్వమని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతులేమైనా టెర్రరిస్టులా? వాళ్లపై డ్రోన్‌లతో బాష్పవాయువు చల్లడమేమిటని ప్రశ్నించారు. రైతులు ఉద్యమిస్తుంటే మోడీ విదేశా లకు వెళ్లి రామాలయాలు ప్రారంభిస్తున్నారని విమర్శించారు. ఎలక్టోరల్ బాండ్‌లను రద్దు చేయా లని సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతించారు. ఢిల్లీలో రైతుల ఉద్యమంపై కేంద్ర ప్రభుత్వ దమన కాండకు నిరసనగా తెలంగాణ శాసన సభ తీర్మానం చేయాలని సూచించారు. పదేండ్లుగా రెండు తెలుగు రాష్ట్రాలకు ఇచ్చిన విభజన హామీలను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ.. తుమ్మిడిహట్టి వద్ద చేపట్టాల్సిన ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్టును కాళేశ్వరం మేడిగడ్డ వద్దకు మార్చడంతో ఆదిలాబాద్‌కు అన్యాయం జరిగిందన్నారు. ఇప్పటికైనా సీఎం ఎ.రేవంత్‌రెడ్డి తుమ్మిడిహట్టి వద్ద బ్యారేజీ నిర్మించాలని, ప్రాణహిత చేవెళ్లకు జాతీయ హెూదా వచ్చేలా కృషి చేయాలని కోరారు. అనేక ప్రాజెక్టులను కేసీఆర్ పూర్తి చేయలేదని, ఎస్ఎల్‌బీ, గౌరెల్లి వంటివి పూర్తి చేయాలని కోరారు.



హైదరాబాద్‌లో.. బంగారం ధరలు
(10 గ్రాములకు రూ.లలో)

24 క్యారెట్లు	62,070	▼	110
22 క్యారెట్లు	56,900	▼	100
కిలో వెండి	76,000	▲	500



చికెన్ ధరలు
హైదరాబాద్
బ్రాయిలర్ చికెన్

ఫారం రేటు	రూ. 124
రిటైల్ (లైవ్)	రూ. 146
స్కిన్‌తో	రూ. 212
స్కిన్‌లెస్	రూ. 241

కూలీనాలోళ్లకు పెన్షన్‌పై ఆలోచన చేస్తాం

- మహిళలకు వడ్డీలేని రుణాలిస్తాం
- అంగన్‌వాడీలు, ఆశాలు, నర్సులు, మధ్యాహ్న భోజనం కార్మికులకు ప్రతినెలా జీతాలిస్తాం
- ప్రతిపక్ష సభ్యులు సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకుంటాం :డిప్యూటీ సీఎం భట్టి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

జీవితం మొత్తం కూలీనాలి చేసి వృద్ధాప్యంలో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొనే ప్రతి ఒక్కరికీ పెన్షన్ అందించాలని కూనంనేని లేవనెత్తిన డిమాండ్‌పై ఆలోచిస్తామనీ, అలాంటి పథకం అవసరమనీ, కార్యాచరణ కోసం కసరత్తు ప్రారంభిస్తామని చెప్పారు. మహిళలను తమ ప్రభుత్వం మహాలక్ష్మిలుగా చూస్తుందనీ, మహిళా సంఘాలకు వడ్డీ రుణాలిస్తామని డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. పేదలకు లబ్ధి చేకూర్చడం, న్యాయం చేయడమే ధ్యేయంగా తమ ప్రభుత్వం ముందుకు సాగుతుందని నొక్కి చెప్పారు. గురువారం అసెంబ్లీలో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌పై చర్చ సందర్భంగా ప్రతిపక్ష సభ్యులు లేవనెత్తిన పలు సందేహాలకు మంత్రి సమాధానాలిచ్చారు. అధికారం ఉంది కదా అని ఒంటెద్దు పోకడతో ముందుకెళ్లబోమనీ, తాము భేషజాలాలకు పోకుండా ప్రతిపక్షాల అభిప్రాయాలు, సూచనలను పరిగణనలోకి తీసుకుంటామని చెప్పారు. స్టేట్ ఫైనాన్స్ కమిషన్‌ను మళ్లీ అమలు చేయబోతున్నామనీ, అది చేసిన సిఫారసులను తూచ తప్పకుండా అమలు చేస్తామని ప్రకటించారు. ఎస్ఎఫ్‌సీ సూచన మేరకు స్థానిక సంస్థలకు 11 శాతం నిధులిస్తామన్నారు. అందులోనూ 61 శాతం నిధులను పంచాయతీలకు ఇస్తామని తెలిపారు. ప్రజలపై పన్నుల భారం పడకుండా అదనపు ఆదాయ వనరుల సమకూర్చుకుంటామన్నారు. కేంద్రం నుంచి వీలైనంత ఎక్కువ ఫండ్ తెచ్చుకునేందుకు తమ వంతు ప్రయత్నం చేస్తామన్నారు. గత ప్రభుత్వంలాగా అంగన్‌వాడీలు, ఆశాలు, మధ్యాహ్నభోజనం కార్మికులు, సెకండ్ ఏఎన్ఎంలకు నెలల తరబడి వేతనాలను పెండింగ్‌లో పెట్టబోమనీ, ఆ ఉద్యోగాలు చేసుకునే వారిలో పేదలే ఎక్కువ ఉంటారు కాబట్టి వారికి ప్రతినెలా సకాలంలో జీతం అందేలా చర్యలు తీసుకుంటామని భరోసానిచ్చారు. డీడీఆర్‌సీలను ఏర్పాటు చేస్తామన్నారు. బీసీ సబ్‌ప్లాన్‌పై తమ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉందన్నారు. టీఎస్‌పీఎస్‌సీని ప్రక్షాళన చేసి కొత్త ఉద్యోగులను నియమించే పని జరుగుతున్నదనీ, అది పూర్తికాగానే జాబ్‌క్యాలెండర్‌ను విడుదల చేసి ఏటా ఉద్యోగాలను భర్తీ చేసే పూచీకత్తు తమదని నొక్కి చెప్పారు. రైతులను విద్యుత్తు అధికారులు, డైరెక్టర్లు ఇబ్బంది పెట్టాలని చూస్తే సహించేది లేదని స్పష్టం చేశారు. కొంత మంది అధికారులు తమ ప్రభుత్వానికి చెడ్డ పేరు తీసుకురావడానికి ఉద్దేశ్యపూర్వకంగా ఇబ్బంది పెట్టాలని చూశారనీ, అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

వారి ఎన్నిక లాంఛనమే...

- రాజ్యసభకు రేణుకా చౌదరి, అనిల్‌కుమార్, వద్దిరాజు నామినేషన్ల దాఖలు

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

కాంగ్రెస్ నుంచి రేణుకాచౌదరి, అనిల్‌కుమార్ యాదవ్, బీఆర్ఎస్ నుంచి వద్దిరాజు రవిచంద్ర గురువారం నామినేషన్ దాఖలు చేశారు. వారి ప్రత్యర్థులుగా ఇంకెవరూ నామినేషన్ దాఖలు చేయకపోవడంతో ఆ ముగ్గురి ఎన్నిక లాంఛనమే కానుంది. శాసనసభ కార్యదర్శి కార్యాలయంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తదితరుల సమక్షంలో రేణుకా చౌదరి, అనిల్‌కుమార్ నామినేషన్ పత్రాలను గురువారం దాఖలుచేశారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తదితరులతో కలిసి వద్దిరాజు నామినేషన్ దాఖలుచేశారు. రాష్ట్రం నుంచి మూడు రాజ్యసభ స్థానాలు ఖాళీ అయిన విషయం తెలిసిందే. కాగా, వారి ఏకగ్రీవ ఎన్నికకు మార్గం సుగమమైంది.

గుండెపోటుతో ఆర్టీసీ డ్రైవర్ మృతి

నవతెలంగాణ-కల్లూరు

విధి నిర్వహణలో ఉన్న ఆర్టీసీ బస్సు డ్రైవర్ గుండెపోటుతో మృతి చెందారు. ఈ ఘటన ఖమ్మం జిల్లా కల్లూరు మండల కేంద్రంలో జరిగింది. స్థానికులు, ప్రయాణికులు తెలిపిన వివరాలు ప్రకారం.. వేంసూరు మండలం రామన్నపాలెం గ్రామానికి చెందిన కాకాని శ్రీనివాసరావు(45) గురువారం ఉదయం ఆర్టీసీ అద్దె బస్సు డ్రైవింగ్ చేస్తున్నారు. బస్సు సత్తుపల్లి నుంచి ఖమ్మం వెళ్తుండగా ఆయనకు గుండె నొప్పి వస్తుందని కల్లూరు పాత బస్టాండ్ వద్ద ఆపాడు. వెంటనే నడుచుకుంటూ స్థానిక ఆస్పత్రికి వెళ్లాడు. వైద్యులు పరీక్షిస్తున్న సమయంలో మృతి చెందాడు. అతనికి భార్య, కుమార్తె ఉన్నారు.

ఆర్టీసీకి బడ్జెట్‌లో నిధుల కేటాయింపులో సవరణలు చేయాలి

వారి సంక్షేమం కోసం తగిన కృషి జరగాలి

- కార్మికులకిచ్చిన హామీలు అమలు చేయాలి
- సీఎంకు ఎస్‌డబ్ల్యూఎఫ్ విజ్ఞప్తి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌లో కేటాయించిన నిధులను వార్షిక బడ్జెట్‌లో సవరించాలని టీఎస్ ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ (ఎస్‌డబ్ల్యూఎఫ్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వీరాంజనేయులు, వీఎస్ రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు గురువారం సీఎం రేవంత్‌రెడ్డికి వారు లేఖ రాశారు. ఆర్టీసీ అభివృద్ధి, ప్రజల సౌకర్యాలు, కార్మికుల సంక్షేమం కోసం తగిన విధంగా నిధులు కేటాయించాలని పేర్కొన్నారు. ఎన్నికల ప్రణాళికలో కార్మికులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆర్టీసీ కార్మికుల బాధలు, కష్టాల గురించి అసెంబ్లీలో ప్రస్తావిం చటం అభినందనీయమని తెలిపారు. 2013 వేతన ఒప్పందం సందర్భంగా ఏడేండ్ల కాలపరిమితితో ఇచ్చిన బాండ్ల చెల్లింపునకు రూ.281 కోట్లు విడు దల చేయటం హర్షణీయమని పేర్కొన్నారు.

మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలకు ఉచిత రవాణా కల్పించటంతో ప్రయాణీకుల సంఖ్య పెరిగిందని తెలిపారు. ప్రయాణికుల్లో 60 శాతంకు పైగా మహిళలు ఉంటున్నారని పేర్కొన్నారు 'మహాలక్ష్మికి ముందు మహాలక్ష్మి అమలు తర్వాత' అని చర్చించుకునేలా ఆర్టీసీ పరిస్థితి వుందని తెలిపారు. ఈ పథకం సంపూర్ణంగా అమలుకావాలంటే ప్రజల అవసరాల మేరకు సర్వీసులు విస్తరించాలని కోరారు. మహాలక్ష్మి పథకం ద్వారా ఆర్టీసీకి రకరకాల రూపాల్లో నెలకు రూ. 445 కోట్ల ఆదాయం కోల్పోతోందని తెలిపారు.

కానీ.. బడ్జెట్ ప్రసంగంలో నెలకు రూ. 300 కోట్లు ఇస్తామంటూ ప్రతిపాదించారని పేర్కొన్నారు. దీంతో నెలకు రూ. 145 కోట్లు ఆదాయం కోల్పోతుందని తెలిపారు. ఈ పథకానికి ఏడా దికి రూ.1,740 కోట్లు ఖర్చు ఉంటుందని పేర్కొన్నారు. ఈ మొత్తాన్ని బడ్జెట్ లో కేటాయించి రూ.445 కోట్లు విడుదల చేసేలా నిర్ణయం చేయాలని విజ్ఞప్తి చేశారు. మరో మూడు వేల బస్సులు కొనుగోలు చేయాలని కోరారు. ఇందుకు తగిన నిధులు కేటాయించాలని పేర్కొన్నారు. కాలం చెల్లిన బస్సుల స్థానంలో కొత్తవి కొనేందుకు బడ్జెట్ కేటాయింపులు చేయాలని కోరారు. కార్మికుల సామాజిక భద్రతా పథకాలకు భరోసా కల్పించాలని కోరారు. కార్మిక సంఘాలతో సమావేశా న్ని నిర్వహించి వారి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.

మతోన్మాదుల ప్రోద్బలంతోనే దళితులపై మూక దాడి

కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్‌బాబు

- బాధ్యులపై చర్యలు తీసుకోవాలి : సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి కాడిగళ్ల భాస్కర్
- జన్వాడలో బాధితులకు పరామర్శ



నవతెలంగాణ-శంకర్‌పల్లి

మతోన్మాదుల ప్రోద్బలంతోనే జన్వాడలో దళితులపై మూకదాడి జరిగింది.. బాధ్యులపై ఎస్సీ, ఎస్టీ, హత్య నేరం కేసు నమోదు చేసి, చర్యలు తీసుకోవాలని కేవీపీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్కైలాబ్‌బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి మండలంలోని జన్వాడ గ్రామాన్ని గురువారం ఆయన సందర్శించారు. అయితే గ్రామంలో 144సెక్షన్ అమల్లో ఉందని వారిని పోలీసులు అడ్డుకున్నారు. దాంతో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా స్కైలాబ్ బాబు మాట్లాడుతూ.. రహదారి విషయంలో అగ్గిరాజేసిన మతోన్మాదులు ఒక పథకం ప్రకారం దళితులపైకి బీసీలను ఉసిగొల్పి దాడి చేయించారన్నారు. తక్షణమే పెత్తందారులను అరెస్టు చేసి, కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కొంత కాలంగా భజరంగ్‌దళ్, ఆర్ఎస్ఎస్ వాళ్లు బీసీలలో హిందూత్వ విద్వేషాలు రెచ్చగొట్టిన ఫలితంగానే మూకుమ్మడిగా 'జైశ్రీరాం' అంటూ రాళ్లు, కర్రలతో దళిత వాడపై దాడి చేశారన్నారు.

ఈ దాడిలో 12మంది తీవ్రంగా గాయపడ్డారని తెలిపారు. దళిత వాడ చర్చి సమీపంలోని కాంపౌండ్ వాల్ విషయంలో పలు మార్లు గ్రామ సర్పంచ్‌కు మొరపెట్టుకున్నారని చెప్పారు. అయినా వినకుండా దాని మీదుగా రోడ్ వేస్తున్న క్రమంలో గ్రామ పెత్తందారులు గౌడిచర్ల నర్సింహ్మా, తలారి మైసయ్య కుమ్మరి శ్రీను, గోపాల్‌తోపాటు సుమారు 100మంది కలిసి దళితులపై దాడి చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. సర్పంచ్ తన భూమి కాపాడు కొని.. దళితుల భూమిని రోడ్డు కోసం వదిలిపెట్టాలని యత్నించారని, అందుకు దళితులు ఒప్పుకోకపోవడంతో ఈ దాడి జరిగిందన్నారు. బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి భాస్కర్ మాట్లాడుతూ.. దళితులపై హత్యాయత్నం చేశారని, తక్షణమే నిందితులపై కేసులు నమోదు చేయాలన్నారు. గ్రామంలో దళితులను పూర్తి రక్షణ కల్పించాలన్నారు. పోలీసు ఉన్నతాధికారులు నిష్పక్షపాత విచారణ జరిపించాలని కోరారు. గాయపడిన వారికి ప్రభుత్వం మెరుగైన వైద్యం అందించాలన్నారు. దాడి చేసిన వారిని వదిలేసి దళితులపై అక్రమకేసులు బనాయించారని, పరస్పర దాడులు చిత్రీకరించడం సరికాదని అన్నారు. తక్షణమే దళితులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలన్నారు. దాడిలో గాయపడిన బాధితులను పరామర్శించారు.

అత్యాశే కొంపముంచుతోంది

సైబర్ నేరస్థుల నుంచి అప్రమత్తతే ఆయుధం

- గోల్డెన్ అవర్‌లో ఫిర్యాదు చేస్తే ఉపయోగం
- కమీషన్లపై లక్షలాది బ్యాంక్ అకౌంట్లు సేకరిస్తున్న నేరస్థులు
- సైబర్‌క్రైమ్ నేరాలపై మీడియా ప్రతినిధులకు జాయింట్ సీపీ అవగాహన
- సూచనలు.. సలహాలందించిన జాయింట్ సీపీ ఏవీ రంగనాథ్, డీసీపీ కవిత



నవతెలంగాణ-సిటీబ్యూరో

పూర్వం గ్రామ శివార్లలో దారి దోపిడీలు జరిగేవి.. ఇండ్ల తాళాలు పగులగొట్టి నగదు, బంగారు, వెండి ఆభరణాలు, విలువై వస్తువులు ఎత్తుకెళ్లేవారు.. కానీ, హైటెక్ యుగంలో ఒకరికి తెలియ కుండా ఒకరు చేతులారా కోట్లాది రూపాయలు పోగొట్టుకుంటున్నారు. ఐటీ ఉద్యోగులు, ఉన్నత స్థానంలో ఉన్నవారితోపాటు వ్యాపారులు, సినీ ప్రముఖులు ఇలా వారు వీరనే తేడా లేకుండా సైబర్ నేరస్థులకు చిక్కి మోసపోతున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరుగుతోంది. సైబర్ నేరాలపై నగర సీసీఎస్‌లో ప్రతి రోజూ 15కుపైగా కేసులు నమోదవుతున్నాయి. బాధితులు కోట్లాది రూపాయలు పోగొట్టుకుంటున్నారు. సైబర్ నేరాల నివారణకు జాయింట్ సీపీ ఏవీ రంగనాథ్ ప్రతి ఒక్కరికీ సైబర్ నేరాలపై అవగాహన కల్పించేందుకు కసరత్తు మొదలు పెట్టారు. గురువారం బషీర్‌బాగ్‌లోని పాత పోలీస్ కమిషనరేట్‌లో సైబర్ క్రైమ్‌లపై మీడియాకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డీసీపీ కవితతో కలిసి ఏవీ రంగనాథ్ పలుసూచనలు సలహాలను అందించారు.చాలామంది అత్యాశకు పోయి సైబర్ నేరస్థుల భారిన పడుతున్నారని జాయింట్ సీపీ ఏవీ రంగనాథ్ తెలిపారు. ముందు జాగ్రతత్తోనే సైబర్ నేరాలను అరికట్టవచ్చని తెలిపారు. బాగా చదువు కున్న వారు సైతం మోసపోవడం ఆందోళనకర మన్నారు. కోరియర్, ట్రేడింగ్, ఇన్వెస్ట్‌మెంట్, బిట్‌కాయిన్ కొనుగోలు, కేవైసీ నింపాలని, గిఫ్ట్‌లు వచ్చాయని వాటిని తీసుకోవాలంటే పన్నులు చెల్లించాలంటూ సైబర్ నేరస్థులు అందినకాడికి దండుకుంటున్నారని తెలిపారు. నకిలీ వెబ్‌సైట్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్‌బుక్ లాంటి మోసాలు సైతం పెరిగాయన్నారు. ఇలాంటి మోసాలు గుజరాత్, హరియాణ, రాజస్థాన్ తదితర రాష్ట్రాల నుంచి అధిక సంఖ్యలో జరుగుతున్నాయని వివరించారు. మోసపోయినట్టు గుర్తిస్తే (రెండు మూడు గంటల్లోనే) వెంటనే '1930'కు కాల్ చేసి ఫిర్యాదు చేయాల న్నారు. ఎంత త్వరగా ఫిర్యాదు చేస్తే అంతమంచిదని అభిప్రాయపడ్డారు. గుర్తు తెలియని వ్యక్తులు పం పించే లింక్‌లను క్లిక్‌లు చేయొద్దని, ఫ్రెండ్ రిక్వెస్ట్‌లు, వాట్సాప్ చాటింగ్‌లు, వెబ్‌సైట్ల నుంచి డౌన్ లోడ్స్ చేయకపోవడమే మంచిదని చెప్పారు. వీడియోకాల్స్ లిఫ్ట్ చేయొద్దని కోరారు. సైబర్ ఫ్రాడ్స్‌ను అరికట్టేం దుకు దేశవ్యాప్తంగా అన్ని చర్యలు తీసుకుంటు న్నామని తెలిపారు. ప్రచార మాధ్యమాలు, సోషల్ మీడియా, సినిమాలు, వాల్‌పోస్టర్లు, సైన్‌బోర్డ్స్ తది తర మార్గాల ద్వారా సైబర్ నేరాలపై ప్రజలకు అవగహన కల్పిస్తామని తెలిపారు. అన్ని రాష్ట్రాలకు చెందిన ఐటీ నిపుణులు, బ్యాంక్ అధికారులు, ఏజెన్సీల ద్వారా క్యాంపెయినింగ్ చేస్తామన్నారు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ మూడు పోలీస్ కమిషనరేట్ల పరిధిల్లో ప్రతి రోజూ వేలాది కోట్లను కొళ్లగొడుతున్నారు. షాపింగ్‌మాల్స్, ఆన్‌లైన్ షాపింగ్, ఫేస్‌బుక్ ఇతరాత్ర మార్గాల నుంచి డేటా సేకరిస్తున్న సైబర్ నేరస్థులు మాయమాటలతో బోల్తా కొట్టిస్తున్నారు. ఏసీపీలు శివమారూతీ, చాంద్ పాషా, సీఐలు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క నోటిఫికేషన్ ఇవ్వలేదు.

- బీఆర్ఎస్వీ అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గత ప్రభుత్వం నోటిఫికేషన్లు ఇచ్చి నిర్వహించిన పరీక్షలకు నియామక పత్రాలను ఇచ్చి తమ ఘనతగా కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పుకుంటోందని బీఆర్ఎస్వీ అధ్యక్షులు గెల్లు శ్రీనివాస్ యాదవ్ విమర్శించారు. గురువారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎల్బీ స్టేడియంలో మీటింగ్‌లు పెట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఫొటోలకు పోజులిస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు వెంటనే నోటిఫికేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ తప్పించుకునే ప్రయత్నం చేస్తే నిరుద్యోగుల తరపున ఆందోళన చేస్తామని హెచ్చరించారు

జాబ్ క్యాలెండర్ ఎప్పుడేస్తారు

- బడ్జెట్‌పై చర్చలో కడియం శ్రీహరి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలోని నిరుద్యోగులు జాబ్ క్యాలెండర్ కోసం ఎదురు చేస్తున్నారనీ, అది దాన్ని ఎప్పుడేస్తారని బీఆర్ఎస్ సభ్యులు కడియం శ్రీహరి ప్రశ్నించారు. ఏడాదిలో ఎన్ని ఉద్యోగాలు భర్తీ చేస్తారో చెప్పాలని డిమాండ్ చేశారు. ఇప్పటికే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. గురువారం హైదరాబాద్ శాసనసభలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌పై ఆయన మాట్లాడారు. గత ప్రభుత్వం ఉద్యోగాల కోసం నోటిఫికేషన్లు ఇచ్చిందనీ, పరీక్షలు నిర్వహించిందనీ, ఎన్నికల నోటిఫికేషన్లు రావడంతో ఫలితాలు ఇవ్వడం సాధ్యం కాదన్నారు.

ఆ ఉద్యోగాలను కూడా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చినట్టు ప్రచారం చేసుకుంటున్నదని ఎద్దేవా చేశారు. వాటిని కూడా తన క్రెడిట్ బాక్స్‌లో వేసుకుంటున్నదని చెప్పారు.

నోటిఫికేషన్లు ఇచ్చామని చెప్పలేదు మంత్రి పొన్నం ప్రభాకర్

ఉద్యోగ నోటిపికేషన్లు ఇచ్చినట్టు కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పలేదని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం, ఆలసత్వం వల్లే ఉద్యోగులకు నియామకపత్రాలు ఇవ్వలేకపోయారని విమర్శించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక ఫలితాలు విడుదల చేయడంతోపాటు ఎల్బీస్టేడియంలో నియామకపత్రాలు ఇస్తున్నట్టు చెప్పారు. ఈ రకంగా కొలువులు సంబంధించిన సమస్యలను పరిష్కరిం చామన్నారు. టీఎస్‌పీఎస్సీని ప్రక్షాళన చేస్తున్నట్టు తెలిపారు. బీఆర్ఎస్ నేతలకు ఉద్యోగాలు పోవడంతో నిరుద్యోగుల ఉద్యోగాల గురించి మాట్లాడుతున్నారని ఎద్దేవా చేశారు.

ప్రతిపక్షం కాదు...ఫ్రస్టేషన్ పక్షం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

బీఆర్ఎస్ సభ్యులు అధికారంలోకి కోల్పోయి ప్రతిపక్షంగా వ్యవహరించకుండా ఫ్రస్టేషన్ పక్షంగా వ్యవహరిస్తున్నారని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎద్దేవా చేశారు. ఇక ముందు బీఆర్ఎస్ ఎవ్వరూ కాపాడలేరని చెప్పారు. వానలు లేక, తాగడానికి నీళ్లు లేక ప్రజలు ఇబ్బందులు పడుతుంటే, ఏపీ సీఎం జగన్మోహన్‌రెడ్డితో ఆ పార్టీ నేతలు బిర్యానీ తిన్నారని చెప్పారు. నల్లగొండ సందర్భంగా ఓ హోంగార్డు చనిపోతే, ఆ కుటుంబాన్ని ఆదుకుంటామని కేసీఆర్, కేటీఆర్ చెప్పలేదన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన నీలం మధు

- కండువా కప్పిన దీపాదాస్‌మున్షి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

బీఎస్పీ నేత నీలం మధు కాంగ్రెస్‌లో చేరారు. వందలాది మంది తమ అనుచరులతో కలిసి ఆయన గురువారం హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో ఆయన కాంగ్రెస్ కండువా కప్పుకున్నారు. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జి దీపాదాస్ మున్షి ఆయనకు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ కార్యనిర్వాహక అధ్యక్షులు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కో ఆర్డినేటర్ ఇందిరాశోభన్ పోశాల కూడా దీపాదాస్ మున్షి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరారు.

కాంగ్రెస్ గూటికి నేడు బీఆర్ఎస్ నేతలు

పలువురు బీఆర్ఎస్ నేతలు శుక్రవారం కాంగ్రెస్ గూటికి చేరనున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో జీహెచ్ఎంసీ ప్రస్తుత డిప్యూటీ మేయర్ మోతె శ్రీలతతోపాటు వికారాబాద్ జెడ్పీ చైర్‌పర్సన్ సునీతా మహేందర్ రెడ్డి, రంగారెడ్డి జెడ్పీ చైర్‌పర్సన్ అనితారెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మహేందర్ రెడ్డి, తీగల కృష్ణారెడ్డి మరికొందరు నేతలు కాంగ్రెస్ పార్టీలో చేరనున్నారు.

ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

- మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించనున్నట్టు మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. గురువారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆలయాలు, మసీదులు, చర్చిల్లో ప్రత్యేక పూజలు, ప్రార్థనలు జరపనున్నట్టు తెలిపారు. వికలాంగులకు వీల్ ఛైర్లు, ఆటో డ్రైవర్లకు ఇన్సూరెన్స్ పత్రాలు, రోగులకు పండ్ల పంపిణీ చేయడంతో పాటు వివిధ సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించనున్నట్టు వెల్లడించారు. 70వ జన్మదినం సందర్భంగా 70 కిలోల భారీ కేక్ కట్ చేయనున్నట్టు తెలిపారు. కేసీఆర్ రాజకీయ ప్రస్థానం, ఉద్యమ నేపథ్యంలో రూపొందించిన ప్రత్యేక డాక్యుమెంటరీని ఈ సందర్భంగా ప్రదర్శించనున్నట్టు వివరించారు. ఈ సమావేశంలో సికింద్రాబాద్ బీఆర్ఎస్ పార్లమెంట్ నియోజకవర్గ బాధ్యులు తలసాని సాయి కిరణ్‌యాదవ్, మాజీ ఎమ్మెల్సీ శ్రీనివాస్ రెడ్డి, సీనియర్ నాయకులు రావుల చంద్రశేఖర్ రెడ్డి, వికలాంగుల సంస్థ మాజీ చైర్మన్ వాసుదేవ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గత బడ్జెట్లు గాలిమేడలే..

(మొదటిపేజీ తరువాయి)

తెలిపారు. రాబడిపై సరైన అంచనాలు లేకపోవడంతో రూ 7 లక్షల కోట్లమేరకు అప్పులు చేశారని చెప్పారు. పాత అప్పులు తీర్చేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త అప్పులు చేయాల్సి వస్తోందని వివరణ ఇచ్చారు. బడ్జెట్లలో భారీ అంకెలు చూపించారనీ, రాబడి లేకపోవడంతో కేటాయించిన నిధులను ఖర్చు చేయలేని దుస్థితి ఏర్పడిందన్నారు. దీంతో గత బడ్జెట్లు అధికంగా వేతనాలకు, మౌలిక సదుపాయాలకు మాత్రమే సరిపోయాయని చెప్పారు. దళితబంధు, బీసీ బంధు తదితర పథకాలకు నిధుల కొరత ఏర్పడిందని చెప్పారు. గురువారం హైదరాబాద్ శాసనసభలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌పై జరిగిన చర్చకు గురువారం ఆయన సమాధానమిచ్చారు. కాంగ్రెస్ ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలు, హామీలను అమలు చేస్తామని భరోసా ఇచ్చారు. తాము ఆదాయానికి, ఖర్చుకు మధ్య పెద్ద తేడా లేకుండా ఓటాన్ అకౌంట్‌ను ప్రవేశ పెట్టామన్నారు. అందుకే గత బడ్జెట్ రూ. 2.90 లక్షల కోట్లు ఉంటే, తమ ప్రభుత్వం తగ్గించి రూ.2.75లక్షల కోట్లను మాత్రమే ప్రతిపాదించిందని తెలిపారు.

సమానత్వాన్ని సాధించేందుకే...

'డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రూపొందించిన రాజ్యాంగ స్ఫూర్తితో బడ్జెట్ ప్రవేశ పెట్టాం. భారత రాజ్యాంగ పీఠిక గుర్తుచేస్తూ...'పౌరులెల్లరకు సామాజిక, ఆర్థిక, రాజకీయ, న్యాయభావన, భావప్రకటన, విశ్వాసం, ధర్మం, ఆరాధన, స్వాతంత్ర్యం, అంతస్తుల్లోనూ, అవకాశాల్లోనూ, సమానత్వాన్ని చేకూర్చుటమనే స్ఫూర్తితో బడ్జెట్ రూపకల్పన చేసినట్టు' తెలిపారు. ఆదాయ, వ్యయాలను అంచనా వేసి వాస్తవిక బడ్జెట్ ప్రవేశ పెట్టామని తెలిపారు. ఇందులో తమకు తాము బేషజాలకు వెళ్లలేదన్నారు.గత పదేండ్లుగా వివిధ సంక్షేమ కార్యక్రమాలకు కేటాయించిన నిధులు ఖర్చు చేశారా? లేదా? అనే విషయాన్ని పట్టించుకోలేదని విమర్శించారు. 2014 నుంచి 2023 వరకు మొత్తం బడ్జెట్లన్నింటితో కలిపి రూ. 14,87,834 కోట్లను కేటాయిస్తే...ఖర్చు చేసింది మాత్రం రూ. 12,25,326 కోట్లేనని తెలిపారు. మిగతా రూ. 2,62,518 కోట్లు ఖర్చు చేయలేదని తెలిపారు. 2023-24 వార్షిక సంవత్సరంలో కూడ బడ్జెట్‌లో రూ.70వేల కోట్ల వ్యత్యాసం ఉందన్నారు. బడ్జెట్‌లో నిధులు కేటాయించి రాబడి లేకపోవడంతో ఎత్తేయడం వల్ల పేదలు, బడుగు బలహీన వర్గాల కోసం కేటాయించిన సంక్షేమ పథకాలకు కోతపడిందన్నారు. ఆదాయం బాగున్నా..రాష్ట్ర బడ్జెట్‌లో పెట్టిన ఖర్చు 79 శాతం మాత్రమేనని వివరించారు. గత దశాబ్ద కాలంలో డబుల్ బెడ్ రూం ఇండ్లు, దళితులకు మూడెకరాల భూమి తదితర వాగ్దానాలను బీఆర్ఎస్ ప్రభుత్వం విస్మరించిందన్నారు.

అంచనాలకు, ఖర్చుకు వ్యత్యాసం ఉండేది

ప్రతి బడ్జెట్‌లో 25 నుంచి 30శాతం వరకు బడ్జెట్ అంచనాలకు ఖర్చుకు వ్యత్యాసం ఉందన్నారు. బీఆర్ఎస్ సర్కారు బడ్జెట్‌ను పెంచి చూపడం వల్ల గతంలో ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్ల రుణాలు ఇవ్వలేదని భట్టి విమర్శించారు. ఇలాంటి పరిస్థితులను తీసుకరావద్దనే ఉద్దేశంతోనే బడ్జెట్‌ను క్రమపద్ధతిలో తయారు చేశామన్నారు. 'సత్యం కంప్యూటర్స్ సంస్థ లేని ఆదాయాన్ని, ఉన్నట్టుగా, పెరుగుతున్నట్టుగా చూపించింది. చివరకు అది కుప్పకూలింది' అని గుర్తు చేశారు. అదే రీతిలో గత బడ్జెట్లు ఉన్నాయని తెలిపారు. పదేండ్లుగా గ్రూప్ 1 ఉద్యోగం కోసం నిరుద్యోగులు ఎదురు చూసి గడ్డాలు, మీసాలు పెంచారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి తల్లిదండ్రులు కూలీ,నాలీ చేసి కష్టపడి కోచింగ్ సెంటర్లకు ఖర్చు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో కాంగ్రెస్ రాగానే ఉద్యోగాల భర్తీకి రూ.40 కోట్లు విడుదల చేశామన్నారు. ఉద్యోగులకు జీతాలివ్వలేని దుస్థితికి రాష్ట్రాన్ని తీసుకొచ్చిందని బీఆర్ఎస్ సర్కారుపై ఆగ్రహం వ్యక్తం చేశారు.

త్వరలో గ్రూప్ 1 ఉద్యోగాలకు నోటిఫికేషన్

జీఎస్‌జీడీపీకి అనుగుణంగానే రూ. 60వేలకోట్లు బడ్జెట్‌లో చూపించామన్నారు. టీఎస్‌పీఎస్సీ ప్రక్షాళన చేశామన్నారు. త్వరలో 563 గ్రూప్-1 ఉద్యోగాల కోసం నోటిఫికేషన్ వేయబోతున్నట్టు తెలిపారు. ఎల్బీస్టేడియంలో ఏడువేల మంది స్టాఫ్ నర్సులకు, సింగరేణిలో కారుణ్య నియామకాల కింద 441 మందికి, 13444 మంది కానిస్టేబుళ్ల, తాజాగా రెండువేల మందికి రెసిడెన్షియల్ పాఠశాలలకు సంబంధించిన ఉద్యోగ నియామక పత్రాలు ఇచ్చామని వివరించారు. ఈ రకంగా రాష్ట్రంలో ఉద్యోగాల జాతర నడుస్తోందన్నారు. రైతు భరోసాకు రూ. 15,175 కోట్లు కేటాయించామన్నారు. చేయూతకు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి నిధులు కేటాయించినట్టు తెలిపారు. మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీకి నెలకు రూ. 300 కోట్లు ఇస్తున్నట్టు చెప్పారు. ఇప్పటికే 15.50 కోట్ల మంది మహిళలు సద్వినియోగం చేసుకున్నారని వివరించారు. ప్రతి నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేస్తామన్నారు. 200 యూనిట్లు ఉచితంగా విద్యుత్తు ఇసామని వివరించారు.

వెబ్‌సైట్‌లో టీసీసీ పరీక్షల హాల్‌టికెట్లు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

టెక్నికల్ సర్టిఫికెట్ కోర్సు (టీసీసీ) పరీక్షలు ఈనెల 24 నుంచి 27 వరకు జరుగుతాయి. ఈ మేరకు ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు ఎ కృష్ణారావు గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. టీసీసీ పరీక్షలకు సంబంధించిన హాల్‌టికెట్లు www.bse.telangana.gov.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉన్నాయనీ, వాటిని డౌన్‌లోడ్ చేసుకోవాలని కోరారు. జిల్లా పేరు, ట్రేడ్ కోడ్, ట్రేడ్ పేరు, అభ్యర్థి పేరు, పుట్టిన తేదీ వివరాలతో రిజిస్టర్ చేసుకోవాలని సూచించారు. ఏమైనా సందేహాలుంటే జిల్లా విద్యాశాఖాధికారి (డీఈవో)లను సంప్రదించాలని కోరారు. ఈనెల 24 నుంచి 27 వరకు ఉదయం పది నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు, మధ్యాహ్నం రెండు నుంచి సాయంత్రం 4.30 గంటల వరకు డ్రాయింగ్ (లోయర్ గ్రేడ్) విద్యార్థులకు, డ్రాయింగ్ (హయ్యర్ గ్రేడ్) విద్యార్థులకు పరీక్షలను నిర్వహిస్తారు. ఈనెల 25న టైలరింగ్ అండ్ ఎంబ్రాయిడరీ (లోయర్‌గ్రేడ్) విద్యార్థులకు, 26,27 తేదీల్లో టైలరింగ్ అండ్ ఎంబ్రాయిడరీ (హయ్యర్ గ్రేడ్) విద్యార్థులకు పరీక్షలుంటాయి.

ఎమ్మెల్సీల కేసులో తీర్పు రిజర్వ్

హైదరాబాద్-నవతెలంగాణ

కేసీఆర్ క్యాబినెట్ చేసిన సిఫార్సులకు అనుగుణంగా తమను ఎమ్మెల్సీలుగా నియమించేందుకు గవర్నరు నిరాకరణ ఉత్తర్వులు జారీ చేయటాన్ని సవాలు చేస్తూ దాసోజు శ్రవణ్ కుమార్, కుర్ర సత్యనారాయణ దాఖలు చేసిన పిటిషన్లపై గురువారం వాదనలు ముగిశాయి. తీర్పును రిజర్వులో పెడుతున్నట్టు హైకోర్టు చీఫ్ జస్టిస్ అలోక్ అరథే ఆధ్వర్యంలోని ద్విసభ్య ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. ఇరుపక్షాలు తరుపు లాయర్లు తమ తమ రాతపూర్వక వాదనల అఫిడవిట్లను కోర్టుకు సమర్పించారు. కుర్ర తరఫు న్యాయవాది మయూర్‌రెడ్డి వాదిస్తూ, గవర్నర్ తీసుకున్న నిర్ణయం రాజ్యాంగ వ్యతిరేకమని తెలిపారు. క్యాబినెట్ తీసుకునే నిర్ణయాన్ని గవర్నర్ ఆమోదించాలనీ, వేరే మార్గం గవర్నరుకు లేదని చెప్పారు. క్యాబినెట్ నిర్ణయంపై మంచిచెడులను క్యాబినెట్టే భరిస్తుందని వివరించారు. ఆ నిర్ణయంపై అభ్యంతరాలు ఉన్నాయని భావిస్తే వాటిని సమీక్ష చేయాలని మాత్రమే గవర్నర్ కోరాలని తెలిపారు. క్యాబినెట్ నిర్ణయాలను తిరస్కరించే అధికారం రాజ్యాంగంలో గవర్నర్‌కు లేదన్నారు. రాజకీయపార్టీల నేతలని చెప్పి దాసోజును ఎమ్మెల్సీగా నామినేషన్ చేసేందుకు తిరస్కరించిన తర్వాత అలాంటి రాజకీయపార్టీకే చెందిన కోదండరాంను నియమించిన గవర్నర్ నిబంధనలకు తిలోదకాలిచ్చారని దాసోజు తరపున సీనియర్ అడ్వొకేట్ ఆదిత్య సోంది వాదించారు. గవర్నర్ పదవిలో నియమితులయ్యే వాళ్లకు కూడా అప్పటి వరకూ రాజకీయాలతో సంబంధాలు ఉంటాయన్నారు. గవర్నర్ పదవిని చేపట్టాక పిటిషనర్లను ఎమ్మెల్సీలుగా నియమించేందుకు నిరాకరించడానికి చెప్పిన రాజకీయ కారణంపై ఆమె నిలబడలేదని గుర్తు చేశారు.

మణికొండలో చెట్ల కొట్టివేతపై వివరణ ఇవ్వండి : ప్రభుత్వానికి హైకోర్టు నోటీసులు

హైదరాబాద్ మణికొండలో క్రికెట్ గ్రౌండ్‌కు అడ్డుగా ఉన్నాయని చెప్పి 40 చెట్లను కొట్టివేయటంపై వివరణ ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. చెట్ల నరికివేతపై పూర్తి వివరాలతో కౌంటర్ దాఖలు చేయాలని ప్రతివాదులైన అటవీ శాఖ ముఖ్య కార్యదర్శి, అటవీ ముఖ్యసంరక్షణాధికారి, జీహెచ్ఎంసీ కమిషనర్, మణికొండ మున్సిపల్ కమిషనర్, పురపాలక శాఖ డైరెక్టర్ ఫల్గుణ కుమార్, మణికొండ మాజీ సర్పంచ్ కె.నరేందర్ రెడ్డిలకు నోటీసులు జారీ చేసింది. అనుమతులు లేకుండానే చెట్లను నరికివేశారని పేర్కొంటూ వాటా ఫౌండేషన్ వ్యవస్థాపకుడు పి. ఉదయ్‌కృష్ణ పిల్ దాఖలు చేశారు. దీనిపై చీఫ్ జస్టిస్ ఆలోక్ ఆరాధే, జస్టిస్ జె అనిల్ కుమార్లతో కూడిన డివిజన్ బెంచ్ విచారించింది.

గురుకులాలన్నీ ఒకే గొడుగు కిందకు

(మొదటిపేజీ తరువాయి)

ఆచరణలోకి తీసుకొస్తాం. ఇందుకు కావాల్సిన స్థలాలను సేకరించాలని వేదికపై నుంచే అధికారులను ఆదేశిస్తున్నా' అని అన్నారు. కొత్తగా నియామకమైన ప్రభుత్వ గురుకులాల ఉపాధ్యాయులకు(పీజీటీలు, పీడీలు, లైబ్రేరియన్లు) నియామక పత్రాలను గురువారం హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ, సీఎస్ శాంతి కుమారితో కలిసి సీఎం అందజేశారు.



అనంతరం ముఖ్యమంత్రి మాట్లాడుతూ.. ఉద్యోగ నియామకాల విషయంలో పదేండ్లు బీఆర్ఎస్ నిర్లక్ష్యం వహించిందన్నారు. 30లక్షల మంది నిరుద్యోగులకు ఇచ్చిన మాట ప్రకారం నియామకాలు చేపడుతున్నామని చెప్పారు. యూపీఎస్సీ తరహాలో టీఎస్పీఎస్సీలో నియామకాలు చేపట్టాలని నిర్ణయించామన్నారు. "త్వరలోనే గ్రూప్-1 పరీక్ష నిర్వహిస్తాం. 3,650 రోజులు అధికారంలో ఉండి మీరు ఎందుకు ఉద్యోగాలు ఇవ్వలేదు. తమ ప్రభుత్వం ఏర్పడిన 70 రోజుల్లో 25వేల ఉద్యోగాల నియామకాలు చేపట్టాం.. మీరు ఉరితాళ్లు కట్టుకుని వేలాడినా.. ఇంకేం చేసినా.. ప్రజలు మీపై సానుభూతి చూపరని" అన్నారు. బీఆర్ఎస్ పాలనలో తండాలు, మారుమూల ప్రాంతాల్లో ఉన్న 6,450 పాఠశాలలను మూసేశారని, పేదలకు విద్యను దూరం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరలో మెగా డీఎస్సీ ద్వారా నియామకాలు చేపట్టి పేదలకు విద్య అందేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. తమ ప్రభుత్వం పేదల కోసం పని చేస్తుంటే.. మామా అల్లుళ్లు మమ్మల్ని తిట్టిన తిట్టు తిట్టకుండా తిడుతున్నారన్నారు. నువ్వు రాజీనామా చెయ్ నేను చేసి చూపిస్తా అని హరీశ్‌రావు అంటున్నారని, ఆయనను చూస్తుంటే.. మరో ఔరంగజేబులా కనిపిస్తున్నారని ఎద్దేవా చేశారు. పదేండ్లు మంత్రిగా ఉండి ఏం చేశారని ప్రశ్నించారు. మేడిగడ్డపై చర్చకు అసెంబ్లీకి రమ్మంటే రాకుండా పారిపోయింద్రని.. దశ బాగుంటే దిశతో పని లేదన్నారు. ప్రజలకు ఏం ద్రోహం చేశారో ఇప్పటికైనా కేసీఆర్ తెలుసుకోవాలని సూచించారు. రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. 1971లో మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రిగా పీవీ నరసింహారావు సర్వైల్‌లో గురుకుల పాఠశాలను ప్రారంభించారని, ఆ గురుకులంలో నుంచి వచ్చిన బుర్ర వెంకటేశం, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి రామకృష్ణ వంటి ఎంతోమంది ఐఏఎస్, ఐపీఎస్‌లతో పాటు విదేశాల్లోనూ ఎంతోమంది ఉన్నత స్థానాల్లో ఉన్నారని చెప్పారు. అప్పట్లో 32 ఉంటే.. ఇప్పుడు రాష్ట్రంలో 1022 ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ గురుకులాలు ఉన్నాయన్నారు. దాదాపు 6.85లక్షల మంది విద్యార్థులు చదివే సంస్థలుగా గురుకులాలు ఎదిగాయన్నారు. 2004-14 మధ్య మెస్ చార్జీలు అన్నీ గ్రీన్ చానల్ ద్వారా పేమెంట్ అయ్యేవని, 2014 తర్వాత రెండేండ్ల వరకు మెస్ చార్జీలు రాక నాణ్యత కొరవడిందన్నారు. సీఎం నాయకత్వంలో విప్లవాత్మక నిర్ణయాలు తీసుకున్నామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ గురుకులాల ప్రతి మెస్ చార్జీలను గ్రీన్ ఛానల్ ద్వారా ఏర్పాటు చేసేలా ప్రణాళికలు రూపొందిస్తున్నామన్నారు. ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేస్తామన్నారు. తమ ప్రభుత్వానికి అండగా ఉండాలని, కొత్తగా నియామక పత్రాలు అందుకున్న ఉపాధ్యాయులు పిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్దాలని సూచించారు.

ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండు నెలల్లోనే 25వేల ఉద్యోగాలు భర్తీ చేసిందన్నారు. తమ ప్రభుత్వం మాటల ప్రభుత్వం కాదు.. పనిచేసే ప్రభుత్వం అని తెలిపారు.

రాజ్యాంగ రక్షణకై 29న ర్యాలీ

- యువజన సంఘాల పిలుపు

నవతెలంగాణ -న్యూఢిల్లీ బ్యూరో

ఉపాధి హామీ, రాజ్యాంగాన్ని పరిరక్షించాలనే డిమాండ్లను లేవనెత్తుతూ ఫిబ్రవరి 29న ఢిల్లీలో ర్యాలీ నిర్వహించాలని 11 యువజన సంఘాల సంయుక్త సమావేశం నిర్ణయించింది. మార్చి 3న హర్యానాలోనూ భారీ ర్యాలీ నిర్వహించనున్నారు. అనంతరం ప్రాంతీయ స్థాయిలో దేశవ్యాప్తంగా ర్యాలీలు నిర్వహించనున్నారు. గురువారం నాడిక్కడ కాన్‌స్టిట్యూషన్ క్లబ్‌లో జరిగిన సమావేశంలో స్థానికంలో పనిచేసే మరిన్ని యువజన సంఘాలను చేర్చడం ద్వారా అసోసియేషన్‌ను విస్తరించాలని నిర్ణయించారు. డీవైఎఫ్ఐ అఖిల భారత అధ్యక్షుడు, రాజ్యసభ ఎంపీ ఎఎ రహీమ్, ప్రధాన కార్యదర్శి హిమగ్నరాజ్ భట్టాచార్య, యూత్ కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు బివి శ్రీనివాస్, ఏఐవైఎఫ్ జాతీయ అధ్యక్షుడు సుఖ్జీందర్, ప్రధాన కార్యదర్శి ఆర్.తిరుమలై, నేషనలిస్ట్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు ధీరజ్ శర్మ మాట్లాడారు. ఆమ్ ఆద్మీ పార్టీ, సమాజ్ వాదీ పార్టీ, ఆర్జేడీ, ముస్లిం లీగ్, సీపీఐ ఎంఎల్, ఆర్ఎస్పీ, ఫార్వర్డ్ బ్లాక్ పార్టీల యువజన విభాగం బాధ్యులు పాల్గొన్నారు.

చర్చల్లో కేంద్ర ప్రతికూల వైఖరి

- సుప్రీంకోర్టులో కేసును సాకుగా చూపిన కేంద్రం
- రుణ పరిమితిని మార్చేందుకు సుముఖంగా లేదు : కేరళ ఆర్థిక మంత్రి కెఎన్ బాలగోపాల్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

కేరళ రుణ పరిమితి తగ్గింపు తదితర అంశాలపై సుప్రీంకోర్టు సూచనల మేరకు రాష్ట్ర ప్రభుత్వంతో జరిగిన చర్చలో కేంద్ర ప్రభుత్వం ప్రతికూల వైఖరిని అవలంబించింది. చర్చల సందర్భంగా రుణ పరిమితిని మార్చేందుకు, కోత విధించిన కేటాయింపులను పునరుద్ధరించేందుకు కేంద్ర ప్రభుత్వం సుముఖంగా లేదు. సుప్రీంకోర్టులో కేసు అనేక అంశాలకు అడ్డుగా నిలుస్తోందన్న చర్చలో కేంద్ర ప్రభుత్వం విచిత్రమైన వైఖరి తీసుకుంది. ఆర్థికంగా కేరళతో కేంద్ర ప్రభుత్వం చర్చలు జరపలేదు. అణచివేతకు వ్యతిరేకంగా రాష్ట్ర ప్రభుత్వం దాఖలు చేసిన పిటిషన్‌ను సుప్రీంకోర్టు సోమవారం మరోసారి విచారించనున్నది.

చర్చలో కేరళ తరపున ఆర్థిక మంత్రి కెఎన్ బాలగోపాల్, ముఖ్యమంత్రి ముఖ్య కార్యదర్శి కెఎం అబ్రహం, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి రవీంద్ర కుమార్ అగర్వాల్, అడ్వకేట్ జనరల్ కె గోపాలకృష్ణ కురుప్ పాల్గొన్నారు. కేంద్రం తరపున ఆర్థిక శాఖ కార్యదర్శి టివి సోమనాథన్ నేతృత్వంలోని అధికారుల బృందం హాజరైంది. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, సహాయ మంత్రులు చర్చలకు రాలేదు.

సమావేశ అనంతరం కేరళ హౌస్‌లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆర్థిక మంత్రి కెఎన్ బాలగోపాల్ మాట్లాడారు. 'అన్ని అంశాలపై కూలంకషంగా చర్చ జరిగింది. అయితే సుప్రీంకోర్టులో కేసే సమస్య అని కేంద్ర బృందం అభిప్రాయపడింది. లెక్కల విషయంలోనూ భిన్నాభిప్రాయాలు వచ్చాయి. రానున్న రోజుల్లో విధానపరమైన అంశాల్లో కేంద్రం వైఖరిలో మార్పు వస్తుందేమో చూడాలి. తక్షణ ఉపశమనంగా మంజూరు చేయగల అత్యంత సహేతుకమైన విషయాలపై ప్రత్యేక పిటిషన్ వేయబడింది. ఆ విషయంలోనూ అనుకూల పరిస్థితి లేదు. కోర్టును ఆశ్రయించినందుకు కేంద్రం కేరళపై ద్వేషం పెంచుకోవాల్సిన అవసరం లేదు. ఇది ఇగో సమస్య కాదు. కేంద్రం, రాష్ట్రాలు సోదరభావంతో మెలగాలి. అదే కోఆపరేటివ్ ఫెడరలిజం. ఈ అంశం కోర్టు పరిశీలనలో ఉన్నందున ఎక్కువ చెప్పదలచుకోలేదు" అని కెఎన్ బాలగోపాల్ అన్నారు.

నేడు గ్రామీణ బంద్

నవతెలంగాణ-న్యూఢిల్లీ బ్యూరో

దేశ వ్యాప్తంగా మోడీ విధానాలకు వ్యతిరేకంగా ఎన్ని నిర్బంధాలు కల్పించినా గ్రామీణ భారత్ బంద్ విజయవంతం చేయాలని జాతీయ కిసాన్ సభ నేత హన్నన్ మొల్లా, ఆలిండియా అగ్రికల్చర్ వర్కర్స్ యూనియన్ జనరల్ సెక్రెటరీ బి.వెంకట్ పిలుపునిచ్చారు. రైతులు, వ్యవసాయ కార్మికులు నేడు చేపట్టనున్న గ్రామీణ భారత్ బంద్, సెక్టోరియల్ సమ్మెకు ట్రేడ్ యూనియన్లు కలిశాయని ఈ సమ్మెతో మోడీని , వారి కార్పొరేట్, మతోన్మాద విధానాలపై పోరాటం కొనసాగిస్తామని అన్నారు. 21 డిమాండ్ల కోసం సమిష్టిగా పోరాడుతున్నారని తెలిపారు.

రైతుల్ని దేశద్రోహులుగా చిత్రీకరిస్తున్న మోడీ

రైతులకు బీజేపీ ప్రభుత్వం పదేండ్ల క్రితం నుంచి ఇచ్చిన హామీలను అమలు చేయమంటే రైతులను పోలీసు, పారా మిలటరీ దళాలు పెట్టి, రోడ్లపై మేకులు తెచ్చి, కంచెలు వేసి అడ్డుకుంటోందని, ఇంటర్నెట్ బంద్ చేసి, రైతులపై లాఠీచార్జీ చేయిస్తోందని, వారిని దేశద్రోహులుగా చిత్రీకరిస్తోందని వారు అన్నారు. ఢిల్లీ సరిహద్దుల్లో న్యాయ సమ్మతమైన డిమాండ్స్ కోసం ఆందోళన చేస్తున్న రైతులపై మోడీ ప్రభుత్వం నిరంకుశత్వం ప్రదర్శిస్తూ కాశ్మీరీలపై వాడిన పెలెట్స్ రైతులపై వాడుతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. ఉపాధి హామీ బడ్జెట్ రూ. 2 లక్షల కోట్లకు పెంచాలని, ఉపాధి హామీ పని దినాలు 200 రోజులకు పెంచాలని, లేబర్ కోడ్లను రద్దు చేయాలనే డిమాండ్స్ ఈ బంద్‌లో ఉన్నాయని చెప్పారు.

స్వామినాథన్ కమిషన్ చేసిన సిఫారసులను అమలు చేయకుండా ఆయనకు భారతరత్న ప్రకటించడం వెనుక కేవలం రాజకీయ కారణాలు ఉన్నాయని అన్నారు. ఆయన కుమార్తె ఆర్థిక వేత్త మధుర స్వామినాథన్ రైతులకు సి2 మద్దతు ధర, రైతుబీమా లాంటి పథకాల ద్వారా రైతుల ఆర్థిక పరిస్థితులు మెరుగుపర్చాలని అలా చేసినప్పుడు మాత్రమే ఆయనకిచ్చిన భారతరత్న లక్ష్యం నెరవేరుతుందని తెలిపారు. శుక్రవారం తలపెట్టిన బంద్ విచ్ఛిన్నం చేయడానికి బీజేపీ చర్చల పేరుతో మంత్రుల కమిటీ పేరుతో కాలయాపన చేస్తుందని, ఎన్ని ప్రయత్నాలు చేసినా భారత్ బంద్ విజయవంతం చేసి తీరుతామని హెచ్చరించారు. ఈ మీడియా సమావేశంలో కిసాన్ సభ జాతీయ కమిటీ సభ్యులు మనోజ్ వీరితో పాటు పాల్గొన్నారు.

ఎన్నికల బాండ్లపై సుప్రీం తీర్పును స్వాగతిస్తున్నాం

దేశంలో నల్లధనాన్ని నివారించే పేరుతో కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం ఎన్నికల బాండ్లు సేకరించాలని తెచ్చిన విధానం పై సర్వోన్నత న్యాయస్థానం తీసుకున్న చారిత్రాత్మక తీర్పును స్వాగతిస్తున్నామని .గురువారం నాడిక్కడ ఏపీ, తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ సుప్రీం కోర్టు తీర్పు ప్రజాస్వామ్యానికి ఊపిరినిచ్చినట్లుగా ఉందని అన్నారు. సర్వోన్నత న్యాయస్థానమే రాజ్యాంగానికి విరుద్ధంగా ఈ నిర్ణయం కేంద్రం చేసిందని వ్యాఖ్యానించడం అంటేనే బీజేపీ కార్పొరేట్ల పార్టీ అని తేలిందని తెలిపారు. మోడీ ప్రభుత్వాన్ని కార్పొరేట్లు నడిపిస్తున్నారని, సాధారణ ప్రజానీకం ఓట్లను కొనుగోలు చేయడానికి లక్షల కోట్ల రూపాయలు ఎన్నికల బాండ్ల పేరుతో బీజేపీ నిధులను సిద్ధం చేసిందని అన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల ప్రజాకోర్టులోనూ మోడీ ప్రభుత్వాన్ని ఓడిస్తామని అన్నారు.

2018లో బీజేపీ ప్రభుత్వం ఎన్నికలకు రాజకీయ పార్టీలకు విరాళాలిచ్చే ముందు పారదర్శకంగా ఉండాలనే పేరుతో ఈ బాండ్లు తెచ్చి పారదర్శకంగా లేకుండా మోడీ ప్రభుత్వం నిధులు సేకరించుకుందని అన్నారు. కమిషన్లు తీసుకుని విరాళాలు ఇచ్చిన, ఇస్తున్న కార్పొరేట్ల సేవలు చేసేందుకు మోడీ ఉన్నారని సుప్రీం సంచలన తీర్పు వల్ల ప్రజాస్వామ్యం, పారదర్శకత ఉంటుందని తెలిపారు.

హరీశ్‌రావు అధ్యక్షుడైతేనే బీఆర్ఎస్‌కు మనుగడ

- ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి

నవతెలంగాణబ్యూరో-హైదరాబాద్

తన్నీరు హరీశ్‌రావు బీఆర్ఎస్‌కు అధ్యక్షుడైతేనే ఆ పార్టీ బతుకుతుందని కాంగ్రెస్ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ పార్టీ పేరు మారిస్తే మంచిదని సూచించారు. మాజీ మంత్రి కేటీఆర్ బీఆర్ఎస్ అధ్యక్షుడైతే పార్టీలో ఒక్కరు కూడా ఉండరని ఎద్దేవా చేశారు. గురువారం అసెంబ్లీ మీడియాపాయింట్‌లో ఆయన విలేకర్లతో మాట్లా డారు.కేటీఆర్ పొలిటీషియన్ కాదు హైటెక్ పొలిటీషియన్ అని ఎద్దేవా చేశారు.బీఆర్ఎస్‌లో చాలా మంది నేతలు అవమానానికి గురైనా ఆ పార్టీలోనే ఉన్నారని తెలిపారు. అవినీతి మరక లేని నేతలను మాత్రమే కాంగ్రెస్‌లోకి తీసుకుంటామని తేల్చి చెప్పారు.ఐదేండ్లు కాంగ్రెస్ ప్రభుత్వానికి ఎలాంటి ధోకా లేదన్నారు. మాజీ మంత్రి ఈటల రాజేందర్‌ను ఓడించేందుకు దళిత బంధు తెచ్చారు తప్ప ప్రేమతో కాదని చెప్పారు. భవిష్యత్తులో కాంగ్రెస్, బీజేపీ మధ్యే పోటీ ఉంటుందని తెలిపారు.

బీజేపీ, బీఆర్ఎస్ పొత్తు పెట్టుకుంటే ఆ రెండు పార్టీలు మునిగినట్టేనని హెచ్చరించారు. కాంగ్రెస్‌కు రాష్ట్రంలో 12 నుంచి 14 ఎంపీ సీట్లు గెలుచు కుంటామని ఆశాభావం వ్యక్తం చేశారు.ఎంఐఎం తమతోనే ఉందనీ, ఆ పార్టీ సభ్యులతో కలిపి తమకు 72 సీట్లు ఉంటాయని చెప్పారు. భువనగిరి నుంచి బీసీకి టికెట్ ఇస్తే గెలిపించే బాధ్యత తనదని తెలిపారు.

మే 17న పాలిసెట్

- దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం
- సమర్పణకు చివరి తేది ఏప్రిల్ 22

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో పాలిటెక్నిక్, డిప్లొమా, వ్యవసాయ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించే పాలిసెట్-2024 షెడ్యూల్‌ను రాష్ట్ర సాంకేతిక విద్యా శిక్షణా మండలి (ఎస్‌బీటీఈటీ) కార్యదర్శి, పాలిసెట్ కన్వీనర్ పుల్లయ్య గురువారం విడుదల చేశారు. పదో తరగతి, తత్సమాన పరీక్షల్లో ఉత్తీర్ణులైన విద్యార్థులు పాలిసెట్‌కు దరఖాస్తు చేసేందుకు అర్హులని తెలిపారు. గురువారం నుంచి ఆన్‌లైన్‌లో రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభమైందని పేర్కొన్నారు. ఆలస్య రుసుం లేకుండా దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ ఏప్రిల్ 22 వరకు ఉందని పేర్కొన్నారు. ఆలస్య రుసుం రూ.100తో అదేనెల 24 వరకు, రూ.300తో 26 వరకు సమర్పణకు అవకాశముందని వివరించారు. పాలిసెట్ దరఖాస్తు ఫీజు ఎస్సీ, ఎస్టీలు రూ.250, ఇతరులు రూ.500 చెల్లించాలని కోరారు. పాలిసెట్ రాతపరీక్షను మే 17న నిర్వహిస్తామని తెలిపారు. పరీక్ష నిర్వహించిన తర్వాత 12 రోజులకు ఫలితాలను ప్రకటిస్తామని పేర్కొన్నారు. ఇతర వివరాల కోసం అభ్యర్థులు polycet.sbtet.telangana.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాలని సూచించారు. సందేహాల కోసం 040-23222192 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

అసలు కాదు... వడ్డీకే రూ.2.52 లక్షల కోట్లు

2032-33 నాటికి మనపైబడే భారం ఇది

- 2.02 లక్షల మంది అనర్హులకు ఆసరా పింఛన్లు
- రూ.1,175 కోట్ల అక్రమ చెల్లింపులు
- డబుల్ బెడ్‌రూం ఇండ్ల పథకంతో రూ. 4 వేల కోట్ల నష్టం
- ఇసుక తవ్వకాల్లో భారీగా అవకతవకలు
- గొర్రెల పంపిణీ పథకంలోనూ అనుమానిత మోసాలు
- దస్తావేజుల విలువ తగ్గించి రిజిస్ట్రేషన్లు
- గత ప్రభుత్వానికి కాగ్ వాతలు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గత బీఆర్ఎస్ ప్రభుత్వ నిర్వాకంతో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి ఆందోళన కరంగా ఉందని గురువారం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) తన నివేదికలో పేర్కొంది. ఆర్థిక క్రమ శిక్షణ పాటించకుండా ఇష్టారీతిన అప్పులు చేయడం వల్ల భవిష్యత్‌లో రాష్ట్రంపై పెను ప్రభావం పడనుందని వెల్లడించింది. రూ.1.18 లక్షల కోట్ల బడ్జెట్ వెలుపలి అప్పులను వార్షిక పద్దుల్లో చూపించలేదని కాగ్ అభ్యంతరం వ్యక్తం చేసింది. అప్పుల వడ్డీల కోసం తిరిగి అప్పులు చేయడం వల్ల అవి మోయలేని భారంగా మారాయని తెలిపింది. అప్పుల ద్వారానే లోటును భర్తీ చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని వెల్లడించింది. ఇప్పటివరకు తీసుకున్న రుణాలకుగాను 2032-33 వరకు రూ.2.52 లక్షల కోట్లు వడ్డీల కోసం చెల్లించాల్సి వస్తుందని పేర్కొంది. ఈ భారం దీర్ఘ కాలంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితిపై తీవ్ర ప్రభావం చూపిస్తుందని కాగ్ ఆందోళన వ్యక్తం చేసింది. ఆసరా పింఛన్ల పంపిణీలోనూ అనేక అక్రమాలు జరిగాయని కాగ్ నివేదిక వెల్లడించింది. 2018-21 ఆర్థిక సంవత్సరాల మధ్య ఆడిట్ ఆధారంగా ఈ నివేదికను రూపొందించారు. సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా ఆసరా పింఛన్లను పంపిణీ చేశారు. అసరా, సమగ్ర కుటుంబ సర్వేల మధ్య 16 శాతం వ్యత్యాసం ఉన్నట్టు గుర్తించారు. దరఖాస్తుల పరిశీలన, ఆమోదానికి సంబంధించి సరైన విధానాన్ని పాటించలేదు. వికలాంగులు, ఒంటరి మహిళలు, బీడీ కార్మికులు పింఛన్లలో రూ.535 కోట్ల అక్రమ చెల్లింపులు జరిగాయని కాగ్ ఈ సందర్భంగా తేల్చింది. మృతి చెందిన 367 మంది పేర్లను జాబితా నుంచి తొలగించ కుండా అనేక నెలల పాటు పింఛన్లు అందించారు. భూస్వాములు, కార్లు ఉన్నవారికి కూడా చెల్లింపులు చేశారు. మొత్తంగా చూస్తే 2.02 లక్షల మందికి రూ.1,175 కోట్ల మేర అక్రమంగా చెల్లింపులు చేశారని పేర్కొంది.

డబుల్‌లో నిధుల దారి మళ్లింపు

గత ప్రభుత్వం డబుల్ బెడ్రూం నిధులను దారి మళ్లించిందని, ఈ పథకం అమలు, ఆర్థిక నిర్వహణలోనే లోపం ఉందని స్పష్టం చేసింది. పట్టణ, గ్రామీణ పేదవారికి గౌరవప్రదమైన ఇండ్లను అందించేందుకు 100 శాతం రాయితీతో కూడిన రెండు పడకల గదుల పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం 2015లో ప్రారంభించింది. అయితే ఈ పథకంలో లోటుపాట్లు ఉన్నాయని కాగ్ నివేదిక వెల్లడించింది. తీసుకున్న రుణ మొత్తాన్ని కొంత కాలం పాటు నిరర్థకంగా డిపాజిట్లలో ఉంచడంతోపాటు, నిధులను ఇతర పథకాలకు, సంస్థలకు దారి మళ్లించినట్లు తెలిపింది. దీంతో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పథకానికి సంబంధం లేని ఇతర రుణాలను రాష్ట్ర గృహ నిర్మాణ సంస్థ తిరిగి చెల్లించాల్సిన పరిస్థితి వచ్చిందని ఆక్షేపించింది. జీహెచ్ఎంసీ పరిధిలో నిర్మించిన ఇండ్ల వల్ల రూ.4 వేల కోట్ల నష్టం జరిగినట్టు తేల్చింది. మంజూరు చేసిన లక్ష ఇండ్లకు గాను 48,178 ఇండ్లు పూర్తయ్యాయి. పథకం కోసం లబ్ధిదారులను గుర్తించకపోవడంతో, పూర్తయిన ఇండ్లల్లో 96 శాతం (46,442) ఇండ్లు లబ్ధిదారులకు కేటాయించకుండా నిర్లక్ష్యం చేసిందనీ, నిర్మాణం పూర్తయిన ఇండ్లు ఖాళీగా ఉంచడం వల్ల ఇప్పటి వరకు ఖర్చుచేసిన రూ.3,983.68 కోట్లు వృథా అయ్యాయని తెలిపింది. ఈ రకంగా పేదలకు డబుల్ బెడ్రూం ఇండ్లను అందించే లక్ష్యం నెరవేరలేదని కాగ్ తన రిపోర్ట్ లో పేర్కొంది.

ఇసుక తవ్వకాలపై కాగ్ అక్షింతలు

ఇసుక తవ్వకాలపై కూడా కాగ్ బీఆర్ఎస్ ప్రభుత్వంపై మొట్టికాయలు వేసింది. పేరుకే గిరిజన సంఘాలకు ఇసుక తవ్వకాల కాంట్రాక్టు ఇచ్చారనీ, కానీ నిబంధనలకు విరుద్ధంగా ఇతరులకు కాంట్రాక్టులు బదలాయించారని పేర్కొంది. సర్కార్ ఇసుక అక్రమాలను అడ్డుకోలేక పోయిందని తెలిపింది. ఇసుక తవ్వకాల ప్రాంతాల్లో సీసీ కెమెరాలు లేవన్నారు. అధిక లోడ్‌లు వేసి ప్రజాధనానికి నష్టం చేశారని కాగ్ పేర్కొంది. ఇసుక రవాణా వాహనాలకు జీపీఎస్ లేదని వెల్లడించింది. అనుమతులు లేకుండా అధిక ఇసుక తవ్వకం, అక్రమ రవాణా జరిగిందన్నారు. పర్యావరణ రక్షణ కోసం ఎలాంటి చర్యలు లేవని కాగ్ తెలిపింది.

గొర్రెల పంపిణీ సక్రమంగా జరగలేదు

గొర్రెల పంపిణీ పథకం సక్రమంగా అమలు జరగలేదని కాగ్ తెలిపింది. కింది స్థాయి నుంచి పై వరకు అనేక అనుమానిత మోసాలు జరిగాయని వివరించింది. రాష్ట్రంలోని ఏడు జిల్లాల్లో తనిఖీ చేయగా రూ. 253.93 కోట్ల మేర అక్రమాలు జరిగాయిని గుర్తించింది. కొన్నవాటినే తిరిగి కొనడం, నకిలీ ఇన్‌వాయిస్ సృష్టించడం లాంటి చర్యలకు పాల్పడ్డారని పేర్కొంది.

రిజిస్ట్రేషన్లలో అక్రమాలు

రిజిస్ట్రేషన్ శాఖ తీరును కాగ్ తప్పు పట్టింది. దస్తావేజుల రిజిస్ట్రేషన్లలో అనేక అవకతవకలు జరిగాయని తేల్చింది. కార్డ్ సెంట్రల్ ఆర్కిటెక్చర్ (సీసీఏ) అనే డిజిటల్ విధానం తీసకొచ్చినప్పటికి అనేక లోపాలుండటం వల్ల అక్రమాలు చోటు చేసుకున్నాయని తెలిపింది. మార్కెట్ విలువను తగ్గించి ఎడాపెడా రిజిస్ట్రేషన్లు చేశారని వివరించింది. రాష్ట్ర వ్యాప్తంగా 1,456 దస్తావేజులను పరిశీలించగా 375 దస్తావేజుల్లో రూ.3.44 కోట్ల మేర తక్కువ లెక్కలు కట్టినట్టు తేల్చింది. ఒకే కంపెనీ తమ ఆస్తులను తనఖా పెట్టి ఒకటి కంటె ఎక్కువ ఆర్థిక సంస్థలనుంచి రుణాలు తీసుకున్నారు. ఒక సంస్థ తీసుకున్న రుణం రూ.673.46 కోట్లపై 0.5 శాతం కాకుండా ఒక్కొక్క దానిపై రూ.10,000 ఫీజును మాత్రమే వసూలు చేసినట్టు గుర్తించారు. దీని వల్ల మూడు కేసుల్లో రూ.3.36 కోట్లు తక్కువగా ఫీజు వసూలైనట్టు పేర్కొంది. రాష్ట్ర వ్యాప్తంగా 11 రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో చేసిన తనిఖీల్లో 28 దస్తావేజుల్లో రూ.1.46 కోట్ల తక్కువ సుంకం విధించినట్టు గుర్తించారు. ఇలాంటి అనేక సంఘటనలు చోటు చేసుకున్నాయని నివేదికలో పేర్కొన్నారు.

స్థానిక సంస్థలకు అన్యాయం

రాష్ట్రంలో ఒక్క జిల్లాలో కూడా ప్రణాళికా సంఘాలుఏర్పాటు కాలేదని, స్థానిక అవసరాలు, ఉమ్మడి ప్రయోజనాలను పరిగణలోకి తీసుకోవడంలో విఫలమైందంటూ గత సర్కార్ విధానాలను తప్పు పట్టింది. రాజ్యాంగ సవరణ ప్రకారం పట్టణ ప్రాంత స్థానిక సంస్థలకు విధులు బదిలీని ఉదహరించినప్పటికీ చాలా వరకు విధులను ప్రభుత్వం వివిధ శాఖలు, అనుబంధ సంస్థల ద్వారానే నిర్వహిస్తుందని తప్పు పట్టింది. రాష్ట్ర ఆర్థిక సంఘం నిధులను ఇవ్వడం లేదని గత ప్రభుత్వ విధానాలను కాగ్ ఎత్తి చూపించింది. 2017 నుంచి 2020 వరకు ఆయా సంస్థలకు నిధుల విడుదల 50 శాతం తగ్గిపోయిందని, దీంతో పట్టణ ప్రాంత ఆర్థిక స్థితి అధ్వాన్నమైనట్టు గుర్తించింది.

అంతకు ముందు 14వ ఆర్థిక సంఘం గ్రాంట్లు కూడా రూ. 647 కోట్లు తగ్గాయనీ, 2020-21 ఆర్థిక సంవత్సరంలో రిజిస్ట్రేషన్ల శాఖ ద్వారా ఆస్తుల బదిలీపై వసూలు చేసిన స్టాంపు డ్యూటీ సర్ చార్జ్ మొత్తం రూ.1,822 కోట్లు పట్టణ ప్రాంత స్థానిక సంస్థలకు బదిలీ చేయలేదని వెల్లడించింది. విద్యావైద్యంలో వెనక బడ్డామని 2022 మార్చి నాటికి ఆర్థిక పరిస్థితులను కాగ్ నివేదిక వెల్లడించింది. రెవెన్యూ రాబడి ఎక్కువగా చూపి, రెవెన్యూ లోటును తక్కువ చూపించారనీ, ప్రధానంగా విద్య వైద్యం మీద అతి తక్కువ ఖర్చు చేశారని కాగ్ తప్పు పట్టింది. మొత్తం వ్యయంలో విద్య మీద కేవలం 8 శాతం, ఆరోగ్యం మీద 4 శాతం మాత్రమే ఖర్చు చేశారని నివేదికల్లో పేర్కొన్నారు.



మురుగు పరుగు...



నవతెలంగాణ- మలక్‌పేట్

మూసారాంబాగ్ నుండి అంబర్‌పేట్ వెళ్ళే రహదారి పక్కన, స్వామి వివేకానంద సెంటినరీ ప్రాథమిక ఉన్నత పాఠశాల పక్కన డ్రైనేజీ మురుగు పొంగిపొర్లుతుంది. దీనికి తోడు ఆ ప్రాంత వాసులు చెత్తా చెదారం అక్కడే పడేస్తున్నారు. దీంతో అక్కడ దుర్వాసన వెదజల్లుతోంది. ఈ దుర్వాసనను భరించలేకపోతున్నామని విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సబంధిత అధికారులు స్పందించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

పేదింటి అమ్మాయి పెండ్లికి చేయూత



నవతెలంగాణ -నాగోల్

పేదింటి అమ్మాయి పెండ్లికి ఉప్పల ఫౌండేషన్ చేయూతనిచ్చింది. హైదరాబాద్‌లోని నాగోల్‌లో తెలంగాణ రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ మాజీ చైర్మన్, ఉప్పల ఫౌండేషన్ చైర్మన్ ఉప్పల శ్రీనివాస్ గుప్తను ఆయన నివాసంలో గురువారం రంగారెడ్డి జిల్లా, మొయినాబాద్, మేడిపల్లి గ్రామానికి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన పల్లవి తల్లీదండ్రులు కలిశారు. ఈ సందర్భంగా వారు తమ కూతురి పెండ్లికి సాయం చేయాలని శ్రీనివాస్ గుప్తను కోరారు. స్పందించిన శ్రీనివాస్ గుప్త ఉప్పల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉప్పల ఫౌండేషన్ కో-చైర్ పర్సన్ ఉప్పల స్వప్న చేతుల మీదుగా మంగళ సూత్రం, మెట్టెలు, చీర, గాజులను విరాళంగా అందజేశారు. ఈ కార్యక్రమంలో పెండ్లి కూతురు వారి కుటుంబ సభ్యులు, రాములు పాల్గొన్నారు.





విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి

- మేయర్ పారిజాత నర్సింహారెడ్డి

నవతెలంగాణ - బడంగ్‌పేట్

విద్యార్థులు కృషి, పట్టుదలతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి అన్నారు. మహేశ్వరం నియోజకవర్గ పరిధిలోని బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని న్యూ మాస్టర్ మైండ్ జూనియర్ కళాశాలలో జేఈఈ మెయిన్స్‌కు ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను గురువారం సీఐ కాశీ విశ్వనాథం, కార్పొరేటర్ పెద్దబావి సుదర్శన్ రెడ్డి, యాజమాన్యం జగన్మోహన్ రావు, పాండులతో కలిసి మేయర్ పూలమాలలు వేసి, శాలువాలతో ఘనంగా సన్మానించారు. తర్వాత విద్యార్థులకు అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ పాఠశాల ఉపాధ్యాయులు సమయ పాలన పాటించి, విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని కోరారు. విద్యార్థులకు విద్యతోనే సమాజంలో మంచి గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా రఘు





నవతెలంగాణ-బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా జి.రఘు గురువారం పదవి భాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన సుమన్‌రావు బదిలీపై శంషాబాద్ కమిషనర్‌గా బదిలీపై వెళ్లారు. ఖమ్మం జిల్లా కొత్తగూడం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా పనిచేస్తున్న జి.రఘు బదిలీపై బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా భాధ్యతలు స్వీకరించారు.

సుమన్‌రావుకు సన్మానం..

ఇక్కడ కమిషనర్‌గా విశేష సేవలందించిన సుమన్‌రావును టీపీసీసీ ప్రధాన కార్యదర్శి, మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి దంపతులు పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో డీఈఈ జ్యోతి రెడ్డి, ఏఈఈ వినీల్ గౌడ్, మేనేజర్ నగేష్ బాబు, ఆర్వో చంద్ర శేఖర్ రెడ్డి, శానిటరీ ఇనిస్పెక్టర్ యాదగిరి, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కేఎల్ఆర్‌కు దళితుల వినతి



నవతెలంగాణ - బడంగ్‌పేట్

మహేశ్వరం నియోజకవర్గం బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని దావూద్ ఖాన్ గూడ సర్వే నెంబర్ 2కు సంబంధించిన దళితుల భూములను దళితులకు ఇచ్చి న్యాయం చేయాలని కోరుతూ దళిత నాయకులు గుడ్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డికి గురువారం ఆయన నివాసంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎంతో కాలంగా మా దళితుల భూములను మాకే ఇవ్వాలని కోరుతూ కొన్ని నెలల పాటు రిలే దీక్షలు చేసినట్టు గుర్తుచేశారు. అంతేకాదు ఈ విషయంపై మాజీ మంత్రి, ప్రస్తుత ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డికి, జిల్లా కలెక్టర్, ఉన్నత అధికారులకు వినతి పత్రాలను సమర్పించినట్లు పేర్కొన్నారు. అయినా మా సమస్య పరిష్కారం కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మీరైనా ఈ సమస్యను పరిష్కరించాలని కేఎల్ఆర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో దళిత నాయకులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి



- సీఐటీయూ మున్సిపల్ యూనియన్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి కిషన్

నవతెలంగాణ - మీర్ పేట్

నేడు నిర్వహించే దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ మున్సిపల్ యూనియన్ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి డి. కిషన్ కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం సమ్మెను జయప్రదం చేయాలని కోరుతూ సమ్మె నోటీసును మున్సిపల్ మేనేజర్ వెంకట్ రెడ్డికి అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్‌లో గత కొన్నేండ్ల నుండి పని చేస్తున్న కార్మికులకు వేతనాలు పెంచి, పర్మినెంట్ చేయాలని, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేస్తూ దేశవ్యాప్తంగా సమ్మె నిర్వహిస్తున్నట్టు పేర్కొన్నారు. రాష్ట్రంలో 146 మున్సిపాలిటీల్లో 60 వేల మంది కార్మికులు పనిచేస్తున్నారని అన్నారు. వీరు కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్, ఎన్ ఎమ్ ఆర్, ఫిక్స్ పే తదితర పద్ధతుల్లో ఉద్యోగాలు చేస్తున్నారని చెప్పారు. వీరి పనికి భద్రత లేదని, కనీస వేతనాలు అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మున్సిపల్ కార్మికులకు రూ.21000 చెల్లిస్తున్నారని తెలంగాణలో కూడా దాన్ని అమలు చేయాలని కోరారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం రెండు దఫాలుగా పెంచిన 2000 రూపాయలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. మున్సిపల్ కార్మికుల సమస్యలతో పాటు కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా ఉద్యోగ, కార్మిక సంఘాలు ఇచ్చిన పిలుపులో భాగంగా నేడు జరిగే దేశవ్యాప్త సమ్మె, బంద్‌ను జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కార్మికుల యూనియన్ యాదగిరి, భారతమ్మ, లలిత, స్వరూప, అరుణ, కమలమ్మ తదితరులు పాల్గొన్నారు.

హయత్ నగర్ డిప్యూటీ కమిషనర్‌గా తిప్పర్తి యాదయ్య గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన రవి కుమార్ బదిలీపై వెళ్లారు. అభివృద్ధి పనులను వేగవంతంగా చేయడం, ఉదయం శానిటేషన్ పనుల పర్యవేక్షణ చేయడంలో యాదయ్యకు మంచి పేరు ఉంది. యూనియన్ నాయకులుగా ఉద్యోగుల సమస్యల పట్ల అవగాహన కూడా ఉంది. అనంతరం యాదయ్య మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఎల్లప్పుడూ ప్రజలకు అందు బాటులో ఉంటానని హామీ ఇచ్చారు.

నవతెలంగాణ - ఎల్బీనగర్



పలు చోట్ల సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు



నవతెలంగాణ -నాగోల్

సమాజ శ్రేయస్సు కోసం జంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గం ఆదర్శనీయమని ఎల్బీనగర్ శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్ రెడ్డి అన్నారు. సంత్ సేవాలాల్ జయంతిని పురస్కరించుకొని ఎల్బీనగర్ ఫ్లైఓవర్ కింద బంజారా నాయకులు గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఎమ్మెల్యే హాజరై సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో నాగోల్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తూర్పాటి చిరంజీవి, నాయకులు రమావత్ రవి నాయక్, లింగం గౌడ్, రామావత్ రాములు నాయక్, అంగోత్ శ్రీనివాస్, కేతావత్ గోపాల్ నాయక్, సభావత్ కృష్ణ నాయక్, చౌహాన్, కేతావత్ జగన్, శ్రీశైలం, ఇస్లావత్ లక్ష్మణ్, ఇస్లావత్ గోపి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ - సంతోష్‌నగర్

ఐఎస్‌సదన్ డివిజన్ పరిధిలోని నీలం రాజశేఖర్ రెడ్డి నగర్ కాలనీ చింతల్ బస్తీలో గురువారం సేవాలాల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐఎస్‌సదన్ డివిజన్ కార్పొరేటర్ జంగం శ్వేత మధుకర్ రెడ్డి, భాగ్యనగర్ జిల్లా ఉపాధ్యక్షులు జంగం మధుకర్ రెడ్డిలు హాజరై సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రఘుపతి నాయక్, సోమ్లా నాయక్, కృష్ణ, దేవలాల్ నాయక్, మాల్యా భీమ్లా నాయక్, సోను నాయక్, సక్రిభాయి, తుల్చి భాయి, జకోలీ భాయి, కమలి, బుజ్జి భాయి తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ- సంతోషనగర్

సేవాలాల్ మహారాజ్ 285వ జయంతిని సింగరేణి కాలనీలో గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వద్యా వెంకటేష్ నాయక్ సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ వేడుకలలో కాంగ్రెస్ పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి నేనావత్ శంకర్ నాయక్, సీపీఐ పార్టీ సీనియర్ నాయకులు రాత్లావత్ శంకర్ నాయక్, పవన్ రాథోడ్, గజానాయక్, విజయ్ నాయక్, దశరథ్ నాయక్, రాజు నాయక్, లక్ష్మణ్ నాయక్, దేవి, సరోజ, చిట్టి తదితరులు పాల్గొన్నారు.



నవతెలంగాణ- హస్తినాపురం

హస్తినాపురం డివిజన్ పరిధిలోని నందనవనం, ఆదర్శ నగర్ కాలనీలల్లో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలను గురువారం గిరిజన నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక కార్పొరేటర్ సుజాత నాయక్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ తన బోధనల ద్వారా గిరిజనుల జీవన విధానాలలో అనేక మార్పులు తీసుకువచ్చిన మహనీయుడు అని కొనియాడారు. ఈ వేడుకలలో స్థానిక నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, రామచందర్ నాయక్, భీంలాల్ నాయక్ పాల్గొన్నారు.





నవతెలంగాణ-బడంగ్ పేట్

మహేశ్వరం నియోజకవర్గం జల్‌పల్లి మున్సిపల్ పరిధిలోని సబితా ఇంద్రారెడ్డి కాలనీలో సద్గురు సేవాలాల్ జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు పి.కార్తీక్‌రెడ్డి, కౌన్సిలర్లు, కే.లక్ష్మీనారాయణ, నాయకులు అర్జున్, కాలనీవాసులు వెంకటేష్ నాయక్, బాబు నాయక్, రవి నాయక్, సిద్ధు, శివ నాయక్, తిమ్మారెడ్డి, సూరెడ్డి సత్తిరెడ్డి, సైదు పటేల్ తదితరులు పాల్గొన్నారు.



మార్చ్ 9న జాతీయ లోక్ అదాలత్



ప్రధాన న్యాయమూర్తి శశిధర్ రెడ్డి

నవతెలంగాణ - చైతన్యపురి

మార్చ్ 9న జరిగే జాతీయ లోక్ అదాలత్‌ను అందరు సద్వినియోగం చేసుకోవాలని రంగారెడ్డి జిల్లా కోర్ట్ ప్రధాన న్యాయమూర్తి శశిధర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు గురువారం ఆయన మాట్లాడుతూ జాతీయ న్యాయ సేవాధికార సంస్థ, న్యూ ఢిల్లీ, తెలంగాణ న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు మార్చ్ 9న రంగారెడ్డి జిల్లాలోని అన్ని కోర్ట్‌లలో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించడం జరుగుతుంది అని తెలిపారు. కోర్ట్ లందు పెండింగ్‌లో ఉన్న కేసులు కానీ, ఇది వరకు కోర్ట్ ముందుకు రాని కేసులను పరిష్కరించుకొని రాజీ చేసుకోవడానికి ఈ లోక్ అదాలత్ ఓ వేదిక అని అన్నారు. ఈ లోక్ అదాలత్‌లో కేసు దాఖలు చేసినప్పుడు కోర్టు రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. లోక్ అదాలత్ ద్వారా ఇరు వర్గాలు తక్షణ పరిష్కారం పొందవచ్చు అని, దీంతో ఇరు వర్గాలు గెలిచినట్టే అని అన్నారు. ఈ జాతీయ లోక్ అదాలత్ లో రాజీకి పడదగ్గ క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, కుటుంబ తగాదా కేసులు, డబ్బు రికవరీకి సంబంధించిన కేసులు, మోటార్ వెహికల్ యాక్సిడెంట్ కేసులు, చిట్ ఫండ్ కేసులు, ఎలక్ట్రిసిటీ కేసులు, చెక్కు బౌన్స్ కేసులు, ఇతర రాజీకి వీలున్న కేసులు సులభంగా పరిష్కరించుకోవచ్చు అని వివరించారు.ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలి సూచించారు.

మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా చంద్రశేఖర్ బాధ్యతలు



నవతెలంగాణ - మీర్ పేట్

మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా చంద్రశేఖర్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. చంద్రశేఖర్ జీహెచ్ఎంసీలో మెహదీపట్నం జోన్ డిప్యూటీ కమిషనర్‌గా పనిచేశారు. ఇక్కడ పనిచేసిన వాణిరెడ్డి తుర్కయాంజల్ మున్సిపల్ కమిషనర్‌గా బదిలీపై వెళ్లారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు పద్మా రెడ్డి

నవతెలంగాణ - మీర్‌పేట్

మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ బీఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలు పద్మా రెడ్డి గురువారం తన అనుచరులతో కలిసి మహేశ్వరం నియోజకవర్గ ఇంచార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆయన వారికి కాంగ్రెస్ పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. అనంతరం కేఎల్ఆర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దళితులకు ఇచ్చిన భూములను బీఆర్ఎస్ పార్టీ నాయకులు లాక్కున్నారని ఆరోపించారు. ప్రభుత్వ స్థలాలు, చెరువులు, కుంటలను తన అనుచరులకు దోచిపెట్టారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆడపడుచులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో సురేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు భాస్కర్ రెడ్డి, తీగల సతీష్, దివ్యరెడ్డి, పద్మ, శిరీష, మాధవరెడ్డి, సాయికృష్ణ గుప్తా, గౌతమి, భార్గవి, రజిత, సుధారాణి, శ్రీలత, ప్రవీణ్, శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.



భయాన్ని పారద్రోలాలి : నాగేశ్వరరావు



నవతెలంగాణ - అబ్దుల్లాపూర్ మెట్

భయపడితే సక్సెస్ అనేది సాధ్యం కాదని, ఏదైనా సాధించాలంటే మొదటగా భయాన్ని పారద్రోలాలని ప్రముఖ మోటివేటర్ గంప నాగేశ్వరరావు అన్నారు. రంగారెడ్డి జిల్లా అబ్దుల్లాపూర్ మెట్ మండలం, పెద్ద అంబర్‌పేటలోని ఇందిరా గార్డెన్‌లో డీడీఎల్ (దాచపల్లి ధన లక్ష్మీ)చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో హయత్‌నగర్, అబ్దుల్లాపూర్‌మెట్ మండలాలకు చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు గురువారం పదో తరగతి పరీక్షలపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ మోటివేటర్ గంప నాగేశ్వరరావు హాజరై మాట్లాడారు. విద్యార్థులు భయం, ఆందోళనను వీడి పరీక్షలపై దృష్టి కేంద్రీకరించినట్లయితే ఫలితాలు మెరుగ్గా వస్తాయన్నారు. ఎలా చదువు కోవాలి, ఎలా గుర్తుంచుకోవాలనే దానిపై ప్రసంగించారు. విద్యార్థులను మరింత ప్రేరణ చేస్తే వారు పరీక్షల్లో మంచి రిజల్ట్ తీసుకొస్తారని చెప్పారు. ఈ రోజు జరిగిన మోటివేషన్ తో విద్యార్థులలో మార్పులు వస్తాయని, తప్పకుండా 40 నుంచి 50 మంది విద్యార్థులు 10/10 గ్రేడ్‌ను సాధిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో డీడీఎల్ (దాచపల్లి ధలలక్ష్మీ) చారిటబుల్ ట్రస్టు ఇలాంటి కార్యక్రమాలు చేపట్టడం వలన విద్యార్థుల్లో నైపుణ్యత పెరుగుతుందన్నారు.

తర్వాత రంగారెడ్డి జిల్లా డీఓ సుశీందర్ రావు, పలువురు ఎక్స్‌పర్ట్స్‌ల ప్రసంగాలను విద్యార్థులు క్షుణ్ణంగా ఆలకించారు. అనంతరం 10వ తరగతి పరీక్షలలో వచ్చిన ప్రశ్నలను పలువురు ఎక్స్ పర్ట్స్ బుక్‌లో ప్రచురించి, సుమరుగా 3,000 పుస్తకాలను విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీడీఎల్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ శరత్ బాబు, వైస్ చైర్మన్ కిషోర్, జనరల్ సెక్రెటరీ రామరాజు, కమిటీ సభ్యులు శ్రీధర్, అభిషేక్, అభిరామ్ శాంతారాం ప్రసాద్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, వివిధ పాఠశాలలకు చెందిన 1200 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ధర్మ బిక్షం జయంతి



నవతెలంగాణ -నాగోల్

స్వాతంత్ర సమరయోధులు, అఖిల భారతీయ గీతా కార్మిక సంఘం నాయకులు, కమ్యూనిస్టు యోధులు, నల్గొండ మాజీ పార్లమెంటు సభ్యులు బొమ్మగాని ధర్మ బిక్షం 102వ జయంతిని గురువారం నాగోలు చౌరస్తాలోని గాంధీ సెంటర్లో రాష్ట్ర చేతి వృత్తిదారుల సంఘం నాయకులు బొడ్డుపల్లి కృష్ణ అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర గీతా కార్మిక సంఘం సెంట్రల్ కోఆర్డినేటర్ సెక్రెటరీ బొమ్మగాని నాగభూషణం ధర్మ బిక్షం చిత్రపటానికి పూలమాలలు వేసి, ఘన నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రపంచ మానవాళికి నాగరికత నేర్పిన తొలి ఇంజనీర్లు చేతి వృత్తిదారులేనని గుర్తించి, పోరాటం చేసిన నాయకుడు ధర్మ బిక్షం అని కొనియాడారు. రాష్ట్రంలోని చేతివృత్తిదారులను ఆదుకోవాల్సిన బాధ్యత నేటి ప్రభుత్వాలకు ఎంతైనా ఉందన్నారు. చేతివృత్తుల రక్షణ, వృత్తి నైపుణ్యం కోసం రాష్ట్ర బడ్జెట్‌లో నిధులను కేటాయించి, అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాల నాయకులు, చేతి వృత్తిదారుల సంఘాల నాయకులు, మహ్మద్ బషీర్, ఎండి ఇస్మాయిల్, ఉడతల మల్లేష్ గౌడ్, హుస్సేన్, కే.శ్రీనివాస్, జి. రాజు మల్లయ్య, పి మల్లేష్, కృష్ణ, ఏ. నరసింహ పాల్గొన్నారు.

మీర్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ వార్షిక బడ్జెట్ రూ 56.67 కోట్లు



నవతెలంగాణ - మీర్‌పేట్

మీర్ పేట్ మున్సిపల్ కార్పోరేషన్ మేయర్ యం దుర్గా దీప్ లాల్ చౌహాన్ అధ్యక్షతన నగర పాలక సంస్థ కమిషనర్ బి చంద్రశేఖర్ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్యాలయంలో బడ్జెట్ సమావేశం గురువారం జరిగింది. ఈ సమావేశంలో వివిధ అభివృద్ధి పనులకు, పాలన పరమైన చర్యలు తీసుకోవటానికి సంబంధించి 56.67 కోట్ల రూపాయలతో రాబోయే 2024-25 ఆర్థిక వార్షిక సాధారణ అంచనా బడ్జెట్‌ను ప్రవేశపెట్టి ఆమోదం పొందడం జరిగింది. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, ఫ్లోర్ లీడర్లు అర్కల భూపాల్ రెడ్డి గారు, కార్పొరేటర్లు, కో ఆప్షన్ సభ్యులు, నగరపాలక సంస్థ అధికారులు మేనేజర్ యన్ వెంకట్ రెడ్డి, ఆర్ఓ ఆంజన్ రెడ్డి, టిపిఓ దేవానంద్, ఎస్ఈ ఆంజనేయులు, ఏఈ తదితరులు అన్ని విభాగాల సిబ్బంది పాల్గొన్నారు.

కామ్రేడ్ బొమ్మగాని ధర్మబిక్షం జయంతి వేడుకలు



నవతెలంగాణ-హాయత్ నగర్

తెలంగాణ రైతాంగం సాయుధ పోరాట యోధులు కామ్రేడ్ బొమ్మ గాని ధర్మ బిక్షం 102వ జయంతి ని పురస్కరించుకొని హాయత్ నగర్ మండల సీపీఐ కార్యదర్శి సామిడి శేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో హాయత్ నగర్ పార్టీ కార్యా లయంలో గురువారం ఏర్పాటుచేసిన కార్యక్రమానికి విచ్చేసి పూలమాలవేసి నివాళులర్పించిన సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆందోజు రవింద్రాచారి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధర్మ బిక్షం చిన్ననాటి నుండి విప్లవ భావజాలం కలిగి ఉండి దేశ స్వాతంత్రతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న అనేక సమస్యల మీద పోరాటాలు చేసిన ఘన చరిత్ర ధర్మ బిక్షంది అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ సీనియర్ నాయకులు సోమన్న,మండల సహాయ కార్యదర్శి శ్రీదేవి,మహిళా సమాఖ్య మండల కార్యదర్శి సరిత, సౌజన్య,అరుణ,సుజాత,అనిత సౌజన్య,అనిల్,అశోక్ సుజాత,ఉమారాణి వేంకట్,నాగరాజు, సురేందర్ తో పార్టీ శ్రేణులు ప్రజాసంఘాల నాయకులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ రాజ్యసభ అభ్యర్థిగా వద్దిరాజు రవిచంద్ర



నవతెలంగాణ- కాప్రా

తెలంగాణలో రాజ్య సభ ఎన్నికల హడావుడి ప్రారంభమైంది. రాజ్యసభ అభ్యర్థిగా వద్దిరాజు రవిచంద్రను బీఆర్ఎస్ పార్టీ నేత కేసీఆర్ ప్రకటించారు. ఈ మేరకు గురువారం వద్దిరాజు రవి చంద్రను గురువారం ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మా రెడ్డి, మల్కాజగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిలతో పాటు బీఆర్ఎస్ నాయకులు పుట్టం పురుషోత్తం, గంథం నాగేశ్వరావు, బన్నాల ప్రవీణ్ తదితరులు కలిశారు. తర్వాత పుష్పగుచ్ఛం అందజేస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.

అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక



నవతెలంగాణ- కాప్రా

కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని గురువారం ఎన్నుకున్నారు. కుషాయిగూడ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడిగా సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా పనగట్ల చక్రపాణిగౌడ్, కోశాధికారిగా చిత్తుల కిషోర్ గౌడ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే సీనియర్ సిటిజన్ కమిటీ కన్వీనర్‌గా చల్లా విరేశంను ఎన్నుకున్నారు. అనంతరం నూతనంగా ఎన్నికైన వారిని కమిటీ సభ్యులు శాలువాలతో ఘనంగా సత్కరించి, అభినందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ సభ్యులు, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

మౌలాలి రైల్వే స్టేషన్ సందర్శన



నవతెలంగాణ- కాప్రా

మౌలాలి రైల్వేస్టేషన్‌ను రైల్వేబోర్డు మెంబర్స్ ఎం. లక్ష్మణ్‌గౌడ్, డి.నాదం, చల్ల ప్రభాకర్, కొమ్ము నర్సింగరావులు గురువారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు రైల్వే చీఫ్ కమర్షియల్ ఇనిస్పెక్టర్ ఏకే సిన్హా తో సమావేశమయ్యారు. రైల్వే స్టేషన్‌లో జరుగుతున్న ఏర్పాట్లపై చర్చించారు. వారితో బీజేపీ సీనియర్ నాయకుడు రేగొండ వెంకటేశ్వర్లు, బీజేవైఎం డివిజన్ నాయకుడు బండారు అనిల్ తదితరులు ఉన్నారు.

ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

- దమ్మాయిగూడ మున్సిపల్ చైర్‌పర్సన్ ప్రణీత శ్రీకాంత్ గౌడ్



నవతెలంగాణ-కీసర

ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని దమ్మాయిగూడ మున్సిపల్ చైర్‌పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్ అన్నారు. దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధిలోని 8వ వార్డులో చేపట్టిన సీసీ రోడ్డు నిర్మాణ పనులను గురువారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దశల వారీగా ఆయా కాలనీలల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజ మల్లయ్య, డీఈఈ చిరంజీవులు, కౌన్సిలర్ సంపన్ బోల్ స్వప్న, నాయకులు సంపన్ బోల్ హరిగౌడ్, మహ్మద్ ఖాజామియా తదితరులు పాల్గొన్నారు.

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్‌గా త్రిలేశ్వర్ రావు బాధ్యతలు



నవతెలంగాణ-బోడుప్పల్

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్‌గా త్రిలేశ్వర్ రావు గురువారం పదవీ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి నూతన కమిషనర్‌ను శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సుభాష్ నాయక్, కొడే పోచయ్య, దొంతిరి హరిశంకర్ రెడ్డి, నాయకులు బైటింటి ఈశ్వర్ రెడ్డి, చెరుకు పెంటయ్య, జావీద్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

హ్యాండ్ పంప్‌లను రిపేర్ చేయాలి

● **కార్పొరేటర్ కళ్లెం!**

నవతెలంగాణ-హాయత్‌నగర్

బస్తీ వాసులు విజ్ఞప్తి మెరకు రానున్న వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని హయత్ నగర్ డివిజన్ కార్పొరేటర్ కళ్లెం నవ జీవన్ రెడ్డి హయత్ నగర్ పాత గ్రామంలోనిచాకలిబస్తీలో ఉన్నటువంటి హ్యాండ్ పంప్‌ను గురువారం పరిశీలించారు.రానున్నది వేసవి కాలం కనుక, బస్తీ లో ఉన్న టువంటి హ్యాండ్ పంప్ రిపేర్ చేయించాలని కోరగా, కార్పొరేటర్ వెంటనే సంబంధించిన అధికారులకు ఫోన్ చేసి వేసవి కాలంలో హయత్‌నగర్ వాసు లకి ఎలాంటి నీటి సమస్యలు రాకుండా ముఖ్యంగా పాత గ్రామంలో ఉన్నటువంటి హ్యాండ్‌పంప్‌లు, బోర్లురిపేర్ చేయాలని అధికారులకి విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు.

విస్తృత సాహిత్య చరిత్ర అంతా వెనుకబడిన దళిత, మైనారిటీ, బీసీ వర్గాలదే

● **సంగిశెట్టి శ్రీనివాస్‌తో ముఖాముఖి కార్యక్రమంలో వక్తలు**



నవతెలంగాణ-ముషీరాబాద్

విస్తృత సాహిత్య చరిత్ర అంతా వెనుకబడిన దళిత, మైనారిటీ, బీసీ వర్గాలదేనని ఇందుకోసం కొత్త చరిత్ర రచనకు పరిశోధనలు ఉద్యమంగా కొనసాగి స్తున్నామని చరిత్ర పరిశోధకుడు సంఘటి శ్రీనివాస్ తెలిపారు. హైదరాబాద్ బుక్ ఫెయిర్ వేదికపై ప్రముఖ కవి వనపట్ల సుబ్బయ్య అధ్యక్షత ప్రముఖ సాహితీ విమర్శకుడు శ్రీనివాస్‌తో ముఖాముఖి కార్యక్రమం జరిగింది. ఈ ముఖాముఖీ కార్యక్రమా నికి హైదరాబాద్ బుక్ ఫెయిర్ అధ్యక్షులు జూలూరు గౌరీ శంకర్, ప్రొఫెసర్ కొండా నాగేశ్వర్, ప్రముఖ కవి ఉడారి నారాయణ, గుడిపల్లి నిరంజన్, రాపోలు సుదర్శన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాహిత్య విమర్శకు పరిశోధన అనే ప్రాణమని, పరిశోధనల లోతు తెలియకపోతే సమర్థవంతమైన విమర్శ బయటకు రాదని తెలిపారు. ఆంధ్ర ప్రాంతానికి సంబంధించిన సాహిత్యాన్ని తెలంగాణ సాహితీవేత్తలే వెలుగులోకి చేస్తున్నారని తెలిపారు. త్వరలో బీసీ సాహిత్య చరిత్రను వెలుగులోకి తీసుకురావడానికి కృషి చేస్తున్నామన్నారు.

సేవాలాల్ స్ఫూర్తితో హక్కుల కోసం పోరాడాలి

- పీర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి



నవతెలంగాణ-బోడుప్పల్

పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని సేవాలాల్ బంజారా వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గురువారం సంత్ సేవాలాల్ మహరాజ్ 285వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మేయర్ జక్క వెంకట్ రెడ్డి హాజరై ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ యావత్ భారతదేశం గర్వించదగ్గ ఆధ్యాత్మికవేత్త సేవాలాల్ మహరాజ్ అని కొనియాడారు. నాగరిక సమాజానికి దూరంగా ఉంటూ, అటవీ ప్రాంతాల్లో జీవిస్తున్న గిరిజనులకు దిశా నిర్దేశం చేసిన మహనీయుడు సేవాలాల్ అని అన్నారు. సేవాలాల్ స్ఫూర్తితో బంజారాలు తమ హక్కుల కోసం పోరాడాలని సూచించారు. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను అధికారికంగా నిర్వహించడంతో పాటు, తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి అభివృద్ధి చేశారని గుర్తుచేశారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సుభాష్ నాయక్, బైటింటి శారదా ఈశ్వర్ రెడ్డి, దొంతిరి హరిశంకర్ రెడ్డి, నాయకులు ఈశ్వర్ రెడ్డి, పాశం బుచ్చియాదవ్, అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి



- కార్పొరేటర్ బన్నాల గీత

నవతెలంగాణ- ఉప్పల్

పైప్‌లైన్ నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలు పాటించాలని కార్పొరేటర్ బన్నాల గీత కాంట్రాక్టర్‌కు సూచించారు. చిల్కానగర్ డివిజన్‌లోని బీరప్ప గడ్డలో చేపట్టిన నూతన సివరేజ్ పైప్ లైన్ నిర్మాణ పనులను గురువారం వాటర్ వర్క్స్, జీహెచ్ఎంసీ అధికారులతో కలిసి కార్పొరేటర్ పరిశీలించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ఎన్నో ఏండ్ల నుండి సీవరేజ్ పైప్ లైన్ లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదు ర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా త్వరగా పనులు పూర్తిచేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకొని రావాలని అధికారులను కోరారు. ఈ కార్యక్రమంలో ఏఈ రాజకుమార్, వా టర్ బోర్డ్ ఏఈ సత్యనారాయణ, వర్క్ ఇనిస్పెక్టర్లు కేదార్, శేఖర్, బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, ఏదుల కొండలరెడ్డి, కోకొండ జగన్, బాలు, శ్యామ్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలి

- సీఐటీయూ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ఎర్ర అశోక్



నవతెలంగాణ- మేడ్చల్

నేడు దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న గ్రామీణ భారత్ బంద్‌ను విజయవంతం చేయాలని సీఐటీయూ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు ఎర్ర అశోక్ గురువారం ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. దేశంలో పెట్టుబడిదారీ విధానం తీవ్ర సంక్షోభంలోకి వెళ్ళిందన్నారు. దీని నుండి బయ టపడడం కోసం ప్రజలపై పన్ను లు వేయడం, ఉద్యోగుల జీతభత్యాల్లో కోత లు విధించడం తప్ప ప్రభుత్వాలకు మరో మార్గం లేదని పేర్కొన్నారు. దీం ట్లో భాగంగానే కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వంపెట్రోల్, డీజిల్‌తో పాటు నిత్యవసర వస్తువుల ధరలను పెంచి, జీఎస్టీ వసూలు చేస్తూ ప్రైవేటీకరణను వేగవంతం చేస్తూ కార్మికుల శ్రమను దోచుకుంటుందని ఆరోపించారు. ఈ పరిస్థితుల్లో ఉద్యోగ, రైతు, కార్మికవర్గాలకు ప్రతిఘటన పోరాటం తప్ప వేరే మార్గం లేదని అన్నారు. అందు కోసమే నేడు దేశవ్యాప్త సమ్మె భారత గ్రామీణ బంద్ చేపడుతున్నట్లు వెల్లడించారు. దేశంలో ఉన్న కార్మికులు, ఉద్యోగ సంఘాల ఫెడరేషన్లు, రైతు వ్యవసాయ కార్మికులు సమ్మెలో భాగస్వాములు అవుతున్నారని చెప్పారు. దేశవ్యాప్తలో ఉత్పత్తి రంగంలో పనిచేసే కార్మికులతో పాటు రాష్ట్ర రంగాల్లో పని చేసే కార్మి కులందరూ అధిక సంఖ్యలో పాల్గొని విజయం చేయాలని కోరారు.

సోక్రటీస్, గెలీలియోల జయంతి వేడుకలు



నవతెలంగాణ- కాప్రా

తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం స్ఫూర్తి గ్రూప్ ఆధ్వర్యంలో ఎన్వి భాస్కరరావు భవన్ కమలానగర్ ఆఫీసులో గురువారం ప్రముఖ శాస్త్రవేత్తలు సోక్రటీస్, గెలీలియోల జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షులుగా గొడుగు యాదగిరిరావు వ్యవహరించారు. ముందుగా శాస్త్రవేత్తల చిత్రపటాలకు ప్రముఖ విద్యావేత్త జయప్రకాష్, ప్రముఖ సమాచార హక్కు చట్ట సాధన నాయకులు గగన్ కుమార్‌లు పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సామాజిక ఉద్యమ నాయకులు జయరాజు మాట్లాడుతూ సోక్రటీస్ తాను నమ్మిన సిద్ధాంతంపై చివరి వరకూ గట్టిగా నిలబడి పోరాడారని గుర్తుచేశారు. తర్వాత జయప్రకాష్ మాట్లాడుతూ సోక్రటీస్ అతీత శక్తులు లేవని, సమాజ పురోగాభివృద్ధికి విజ్ఞానం ఎంతో అవసరమని బోధించారన్నారు. గెలీలియో బైబిల్ రూపొందించిన సిద్ధాంతాలకు భిన్నంగా కోపర్నికస్ భావాలకు అనుగుణంగా భూమి కేంద్రం కాదు సూర్యుడు, విశ్వం అనంతంగా ఉందని చెప్పడమే కాకుండా టెలిస్కోప్ నిర్మాణం చేసి ప్రజలకు విశ్వ రహస్యాలను బహిర్గత పరిచారని చెప్పారు. ఈసీఐఎల్ రిటైర్డ్ ఏజీఎం నాగయ్య, శ్రీమన్నారాయణ, రుక్కయ్య శివన్నారాయణ, శివ ప్రసాద్ తదితరులు ప్రసం గించారు. ప్రముఖ విజ్ఞాన వేత్త జన విజ్ఞాన వేదిక రాష్ట్ర మాజీ అధ్యక్షులు ఆదినారాయణ విజ్ఞాన దృక్పథ కార్యక్రమంలో పాల్గొంటూ కొద్ది రోజుల కిందట అంతిమ శ్వాస విడిచారు. వారికి ఈ సందర్భంగా సంతాపం ప్రకటిస్తూ మౌనం పాటించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, గౌసియా, శోభ, శారద, జయరాజ్, రుక్కయ్య, రాజమల్లు, గగన్ కుమార్, శివరామకృష్ణ, శివప్రసాద్, జయప్రకాష్, ఆర్ఎస్ఆర్ ప్రసాద్, శివన్నారాయణ, ఉనికిష్ట, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

అదనపు కట్నం వేధింపులకు ఓ గృహిణి ఆత్మహత్య



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

అదనపు కట్నం కోసం భర్త, అత్తమామల వేధింపులు భరించలేక ఓ గృహిణి ఆత్మహత్య చేసుకున్న సంఘటన సూరారం పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. గాజుల రామారానికి చెందిన అభిలాష్ , అరుంధతి (28) వివాహం 2019 నవంబర్ 22న జరిగింది. ఆమె పుట్టింటి వారు 55 తులాల బంగారం, రెండు కేజీల వెండి ఆభరణాలు, 10 లక్షల నగదు పెళ్ళికానుకగా ఇచ్చారు. అయినా అదనపు కట్నం కోసం వేధించడంతో భరించలేక అరుంధతి బుధవారం రాత్రి ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. కట్నం కోసం భర్త, అత్తమామలు వేధించారని తన మరణానికి వారే కారణమని సూసైడ్ నోట్ రాసి తను చాలించింది. మృతురాలి కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు సూరారం పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

ఉద్యోగ వ్యతిరేక విధానాలను కేంద్రం మానుకోవాలి

● **డాక్టర్ ముజీబ్**

● **నేడు కలెక్టరేట్ ఆవరణలో టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో నిరసన**



నవతెలంగాణ-సిటీబ్యూరో

కేంద్ర ప్రభుత్వం ఉద్యోగుల వ్యతిరేక విధానాలను మానుకోవాలని టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షులు, డాక్టర్ ఎస్.ఎం.హుస్సేని(ముజీబ్) కోరారు. శుక్రవారం జిల్లా టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో హైదరాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయ ప్రాంగ ణంలో జిల్లా ఉద్యోగులతో కలిసి నిరసన కార్య క్రమం చేపట్టనున్నారు. ఈ మేరకు గురు వా రం టీఎన్జీవోస్ జిల్లా సభ్యులు కె.ఆర్. రాజ్ కుమార్, బొల్లిగిద్ద శంకర్, ముఖీమ్ ఖురే షితో కలిసి ఆయన హైదరాబాద్ జిల్లా కల ెక్టర్ అనుదీప్ దురిశెట్టిని కలిశారు. ఆల్ ఇండి యా స్టేట్ గవర్నమెంట్ ఎంప్లాయిస్ ఫెడరే షన్, టీఎన్జీవోస్ యూనియన్ కేంద్ర సంఘం పిలుపుమేరకు శుక్రవారం మధ్యాహ్నం జిల్లాలోని ఉద్యోగులతో కలిసి కలెక్టర్ ఆవరణలో ఒంటిగంట నుంచి 2గంటల వరకు చేపట్ట నున్న నిరసన కార్యక్రమానికి కలెక్టర్‌ను అను మతి కోరగా.. అందుకు ఆయన సానుకూల ంగా స్పందిం చారని ముజీబ్ తెలిపారు. ప్రభుత్వ సంస్థలను ప్రయి వేట్‌పరం చేసే ఆలోచన, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల పట్ల కేంద్రం మొండి వైఖరి, సీపీఎస్ విధా నం రద్దు చేసి పాత పెన్షన్ విధానం అమలు చేయాలని డిమాండ్ చేశారు. హైదరాబాద్ జిల్లాల్లోని ఉద్యోగు లందరూ నేడు మధ్యాహ్నం నల్ల బ్యాడ్జీలతో భోజన విరామ సమయంలో కలెక్టర్ కార్యాలయంలో నిర్వ హించే నిరసనకు పెద్దసంఖ్యలో హాజరై.. విజ య వంతం చేయాలని ముజీబ్ పిలుపునిచ్చారు.

కలెక్టర్ ప్రోత్సహంతోనే..

హైదరాబాద్ జిల్లా టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో ప్రతి యేటా ఉద్యోగులకు స్పోర్ట్ మీట్స్, ఇతర పోటీలు నిర్వహిస్తోంది. ఈ ఏడాది స్పోర్ట్స్, ఇతర ఆటలను జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి ప్రోత్సహా బలంతోనే సాఫీగా నిర్వహించామని డాక్టర్ ముజీబ్ తెలిపారు. ఈ శుభ సందర్భంగా గురువారం కలెక్టర్ ఛాంబర్‌లో ఆయన్ను

సంత్ సేవాలాల్ జయంతి



నవతెలంగాణ-అల్వాల్

సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను లంబాడ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఖానాజిగూడలో ఇందిరా గాంధీ విగ్రహం వద్ద గురువారం ఘనంగా నిర్వహి ంచారు. మల్కాజిగిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, స్థానిక అనిల్ కిషోర్ గౌడ్, కల్లేపల్లి సంప త్‌లతో కలిసి సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు వేసినివాళులర్పించారు. మున్యా నాయక్, రవి నాయక్, గోపాల్ నాయక్, రాజు నాయక్, హరి నాయక్, బాలు నాయక్, బాలరాజు నాయక్, లక్ష్మణ్ నాయక్, హరి నాయక్, స్థానిక నాయకులు సయ్యద్ మోసిన్ ప్రభాకర్, పాల్గొన్నారు.

నవతెలంగాణ-కీసర



నాగారం మున్సిపాలిటీ పరిధిలోని ఇందిరా ప్రియదర్శిని కాలనీలో గురువారం సేవాలాల్ మహరాజు జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ చంద్ర రెడ్డి, కౌన్సిలర్ శ్రీనివాస్ గౌడ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.


డ్రైయినేజీ పైప్‌లైన్ వేయాలని వినతి



నవతెలంగాణ- అల్వాల్

అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారం 134 డివిజన్ పరిధిలోని చంద్రానగర్ కాలనీలో కొత్త డ్రైనేజీ పైప్‌లైన్లు వేయాలని ఆ కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు కోరారు. ఈ మేరకు గురువారం ఫాదర్ బాలయ్య నగర్‌లోని జలమండలి కార్యాలయంలో డిప్యూటీ జనరల్ మేనేజర్ సాంబయ్యను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ సభ్యులు కే యాదగిరి, నాగభూషణం చారి, సదాశివరావు, ఎంఏ ఉస్మాన్ పాషా, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన తుంకుంట నూతన కమిషనర్



నవతెలంగాణ- శామీర్‌పేట

తుంకుంటమున్సిపల్ నూతన కమిషనర్‌గా ఆర్.వెంకట్ గోపాల్ బాధ్యతలు చేపట్టారు. గురువారం ఆయన మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ గౌతం పొట్రును, జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) విజేం దర్ రెడ్డిలను మర్యాదపూర్వకంగా కలిసి, మొక్కను బహుకరించారు.

నవతెలంగాణ - ఉప్పల్



సేవాలాల్ జయంతి వేడుకలను హబ్సిగూడ వెలుగుట్ట వద్ద గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి తుళ్ల వీరేందర్‌గౌడ్ ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వెలుగుట్ట ఆలయ కమిటీ చైర్మన్, మాజీ కౌన్సిలర్ బానోత్ గోవర్ధన్ నాయక్, ఆలయ కమిటీ సభ్యులు బి.పద్దియ నాయక్, దేశా నాయక్, బానోత్ రమేష్ నాయక్, రాము నాయక్, ధర్మేందర్ నాయక్, శంకర్, బీజేపీ నాయకులు రఘుపతిగౌడ్, ఎల్లాచారీ, ఆలే నరేంద్ర, కే.రవి తేజ, కే.రాజు, తదితరులు పాల్గొన్నారు.

బాలల మరణాలపై సమీక్ష



నవతెలంగాణ-సిటీబ్యూరో

మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ రఘునాథ స్వామి, డిప్యూటీ జిల్లా వైద్య అధికారులు డాక్టర్ ఎన్.నారాయణరావు, డాక్టర్ ఆనంద్, డిఐఓ డాక్టర్ సరస్వతి, పిటిఈపి పిఓ డాక్టర్ సంధ్య, డాక్టర్ గీతా ప్రసాద్, పీఓ ఎంసీహెచ్ డాక్టర్ పద్మావతి, పిఓ టీడీ మినీ హబ్‌లు (జిల్లా ప్రోగ్రామ్ ఆఫీసర్లు) పిఎహెచ్‌సి, యూపీహెచ్‌సి జవహర్ నగర్, కీసర, ఉప్పల్, దుండిగల్, జగద్గిరిగుట్టల వైద్యాధికారులతో బాలల మరణ సమీక్ష(సిడిఆర్) నిర్వహించారు. పిల్లల మరణాలకు గల కారణాలలో భౌగోళిక వైవిధ్యాన్ని అర్థం చేసుకోవడానికి, తద్వారా నిర్దిష్ట శిశు ఆరోగ్య జోక్యాలను ప్రారంభించడానికి, ప్రసూతి సంరక్షణ నాణ్యతను మెరుగుపరచడానికి మాతాశిశు మరణాలు, అనారోగ్యాలను తగ్గించడానికి సమావేశం నిర్వహించారు.

సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు



వతెలంగాణ-దుండిగల్

సంత్ సేవాలాల్ మహారాజ్ 285 వ జయంతి సందర్భంగా బంజారా సేవా సంఘం సభ్యుల ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేసిన సేవాలాల్ జయంతి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొలన్ శ్రీనివాస రెడ్డి పాల్గొన్నారు. బంజారా కమిటీ సభ్యులు రామచంద్రనాయక్ మాట్లాడుతూ కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా ఆప్షనల్ సెలవు దినంగా ప్రకటించడం బంజారాలకు ఎంతో సంతోషం కలిగించిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలుపంచుకున్న కొలన్ శ్రీనివాస్ రెడ్డికి ప్రత్యేక ధన్యవాదములు తెలిపారు.

దళితులపై అల్లరి మూక దాడి



- పెత్తందారులపై హత్యానేరం, ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలి
- కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు నాగనిగళ్ళల బాలపీరు

నవతెలంగాణ-దుండిగల్

ముమ్మాటికి మతోన్మాదుల ప్రోద్భలంతోనే జన్వాడ దళితులపై అల్లరి మూక దాడి జరిగిందని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులునాగనిగళ్ళల బాలపీరు అన్నారు. దళితుల రహదారి విషయంలో అగ్గిరాజేసిన మతోన్మాదులు ఒక పథకం ప్రకారం.. దళితులపైకి బీసీలను ఉసిగొల్పి, దాడి చేసి గాయపరిచారని తక్షణమే పెత్తందారులను అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని కేవీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులునాగనిగళ్ళల బాలపీరు పోలీసులను, ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా జన్వాడ గ్రామములో గత కొంత కాలంగా బజరంగ్ దళ్, ఆర్ఎస్ఎస్, బీసీలలో హిందుత్వ విద్వేషాలు రెచ్చగొట్టిన ఫలితంగానే మూకుమ్మడిగా జైశ్రీరాం అంటూ రాళ్లతో కర్రలతో దళిత వాడపై దాడి జరిగిందన్నారు. 12మంది దళితులకు తలలు పగలడం, తీవ్ర గాయాలయ్యాయన్నారు. దళిత వాడ చర్చి సమీపంలోని కాంపౌండ్ వాల్ విషయంలో పలుమార్లు గ్రామ సర్పంచ్‌కు మొరపెట్టుకున్నారని, అయిన వినకుండా దాని మీదుగా రోడ్డు వేస్తున్న క్రమములో గ్రామపెత్తం దారులు గవిచర్ల నర్సిహ్మా, తలారి మైసయ్య, కుమ్మరి శ్రీను, గోపాల్ వెనుక సుమారు 100మంది దాడికి పాల్పడ్డారు. సర్పంచ్ భూమి కాపాడుకొని, దళితుల భూమిని రోడ్డు కోసం వదిలి పెట్టాలని సర్పంచ్ యత్నాలను దళితులు అడ్డుకోవడంతో ఈ దాడి జరిగిందన్నారు. ఈ దాడిలో దళితులు రాజ్ కుమార్, కృష్ణ భిక్షపతి తలలకు బలమైన గాయాలయ్యాయి.. దళితులపై హత్యాయత్నం చేశారని, తక్షణమే హత్యాయత్నం కేసుతో పాటు ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గ్రామములో దళితులకు పూర్తిస్థాయి రక్షణ కల్పించాలని, పోలీసు ఉన్నతాధికారులు నిష్పక్షపాత విచారణ జరిపించాలని తెలిపారు. గాయాలపాలైన వారికి ప్రభుత్వం వైద్యం అందించాలన్నారు.

క్యాన్సర్ ఇమ్యూనో థెరపీపై సెమినార్

- కాంటినెంటల్ ఆస్పత్రిలో అంతర్జాతీయ పరిశోధకులు
- ఇమ్యునోథెరపీ అపోహలను తొలగించడమే లక్ష్యం



నవతెలంగాణ-సిటీబ్యూరో

క్యాన్సర్ అవేర్‌నెస్ నెలలో భాగంగా కాంటినెంటల్ ఆసుపత్రులో గురువారం ఇమ్యునో ఆంకాలజీలో అడ్వాన్సెస్‌పై ఇంటరాక్టివ్ సెషన్‌ను నిర్వహించింది. క్యాన్సర్ పరిశోధన రంగంలో తాజా అంతర్దృష్టులను అందించడం, వినూత్నమైన వాటి గురించి అవగాహన కల్పించడం. చికిత్స విధానాల సెమినార్‌కు ప్రముఖ క్యాన్సర్ పరిశోధకులు డాక్టర్ కీత్ ఫ్లాహెర్టీ మరియు డాక్టర్ రమీ ఇబ్రహీం ముఖ్య అతిధులుగా హజరయ్యారు. కాంటినెంటల్ హాస్పిటల్‌కు చెందిన సీనియర్ మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ఎవిఎస్ సురేష్, హాస్పిటల్ క్యాన్సర్ అవగాహన చొరవలో భాగంగా వ్యక్తిగత ఇమ్యునోథెరపీ, టార్గెట్ ఇమ్యునోథెరపీపై తన అధ్యయనాలను సమర్పించారు. ఇన్ఫర్మేటివ్ సెషన్ వివిధ రకాల క్యాన్సర్ మెకానిజమ్‌లను, చికిత్సకు వాటి నిరోధకతను అర్థం చేసుకోవడంలో కొనసాగుతున్న పరిశోధన, పురోగతులపై వెలుగునిస్తుంది అన్నారు. ప్రముఖ వక్తలలో ఒకరైన డాక్టర్ కీత్ ఫ్లాహెర్టీ, మసాచుసెట్స్ జనరల్ హాస్పిటల్ క్యాన్సర్ సెంటర్‌లో క్లినికల్ రీసెర్చ్ డైరెక్టర్, హార్వర్డ్ మెడికల్ స్కూల్‌లో మెడిసిన్ ప్రొఫెసర్, ఈ రంగానికి తన విశేష కృషిని పంచుకున్నారు. మెలనోమా చికిత్సను నిర్వచించడంలో అతని పని, జన్యు-ఆధారిత చికిత్సల అభివృద్ధి, చికిత్స నిరోధకతను పరిష్కరించడానికి వ్యూహాలు, వ్యక్తిగతీకరించిన చికిత్సను అభివృద్ధి చేయడంలో కీలకపాత్ర పోషించాయని వివరించారు. డాక్టర్ రమీ ఇబ్రహీం ఇమ్యునోథెరపీలో క్లినికల్ డెవలప్‌మెంట్‌లో గుర్తింపు పొందిన నాయకుడు, ఊపిరితిత్తుల క్యాన్సర్, మూత్రాశయ క్యాన్సర్, మెదడు క్యాన్సర్, బ్రెస్ట్ క్యాన్సర్, అనేక ఇతర సూచనలలో పురోగతి చికిత్సలను అభివృద్ధి చేయడంలో తన విస్తృత అనుభవాన్ని చర్చించారు. ఈ సెమినార్‌లో మల్టీడిసిప్లినరీ బోర్డ్‌లో రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఆంకాలజిస్ట్‌ల ద్వారా క్యాన్సర్ కేసుల కఠినమైన చికిత్స నిజ-జీవిత దృశ్యాలపై చర్చలు కూడా ఉన్నాయి. సీనియర్ ఆంకాలజిస్ట్, కాంటినెంటల్ క్యాన్సర్ సెంటర్ డైరెక్టర్ డాక్టర్ జగన్నాథ్, డాక్టర్ గురు ఎన్ రెడ్డి విశిష్ట హాజరైన వారిలో ఉన్నారు. ప్రముఖ ఆరోగ్య సంరక్షణ సంస్థ కర్కినోస్ హెల్త్ ప్రతినిధులు కూడా హాజరయ్యారు. కాంటినెంటల్ హాస్పిటల్‌లోని సీనియర్ మెడికల్ ఆంకాలజిస్ట్ డాక్టర్ ఎవిఎస్ సురేష్ ఈ సమావేశాన్ని నైపుణ్యంగా మోడరేట్ చేశారు. డాక్టర్. జగన్నాథ్ సెమినార్ సమాచార, పురాణాల-విధ్వంసక స్వభావం గురించి తన ఆశావాదాన్ని వ్యక్తం చేశారు, ఇది రోగనిరోధక చికిత్స యొక్క న్యాయబద్ధమైన ఉపయోగానికి దోహదపడుతుందని పేర్కొంది, అతను సరైన సూచనలలో ఉపయోగించినప్పుడు ఉత్తమ ఫలితాలను ఇచ్చే శక్తివంతమైన మరియు ఖరీదైన ఆయుధంతో పోల్చాడు. తగిన క్యాన్సర్లకు సరైన సమయంలో ఆసుపత్రి అవగాహన సదస్సులో పాల్గొనే అవకాశం కల్పించినందుకు డాక్టర్ సురేష్ కృతజ్ఞతలు తెలిపారు. క్యాన్సర్ వల్ల కలిగే బాధలను నివారించడం, తగ్గించడం తమ ప్రాథమిక లక్ష్యమని, ఈ సెమినార్ వంటి కార్యక్రమాల ద్వారా ఇమ్యునోథెరపీకి సంబంధించిన అపోహలను తొలగించడమే తమ లక్ష్యం అని ఆయన పంచుకున్నారు.

భూ సమస్యలు పరిష్కరించాలని వినతి



నవతెలంగాణ-కూకట్‌పల్లి

అపరిష్కృతంగా ఉన్న ఆల్విన్ కాలని భూముల సమస్యలను పరిష్కరించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిను ఐఎన్‌టీయూసీ నాయకులు కోరారు. గురువారం తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ముఖ్యమంత్రి చాంబర్‌లో, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని పూర్వ ఆల్విన్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి వి.భాస్కర్ రెడ్డి, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకులు ఆర్డీ చంద్రశేఖర్, ఎరగాని నాగన్న గౌడ్, లు కలిశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రికి వారు ఆల్విన్ కాలని భూముల విషయంలో గత కొన్ని సంవత్సరాలుగా అపరిష్కృతంగా ఉన్నటువంటి కార్మికుల ఇండ్ల స్థలాల సమస్యలను పరిష్కరించాలని తెలియజేశారు. ఆయన సానుకూలంగా స్పందించి, అదేవిధంగా రెవిన్యూ శాఖ మాంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో, డాక్టర్ జి.సంజీవరెడ్డి ఫోన్లో సంభాషించి, ఆల్విన్ కార్మికుల ఇండ్ల స్థలాల సమస్యలను పరిష్కరించాలని కోరారు. అందుకు మంత్రి స్పందించి కార్మికుల యొక్క సమస్యల కోసం ఎల్లప్పుడూ ప్రభుత్వం వెన్నంటి ఉంటుందని తెలియజేశారు.

గృహజ్యోతికి భారీ స్పందన



- వివరాలు సేకరించిన విద్యుత్ అధికారులు, సిబ్బంది

నవతెలంగాణ-సిటీబ్యూరో

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన ఆరు గ్యారంటీల్లో ఒకటి 'గృహజ్యోతి' పథకం కింద 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్తు దరఖాస్తుల వివరాల నమోదు ప్రక్రియకు భారీ స్పందన లభించింది. గృహజ్యోతి పథకంలో భాగంగా రామంతాపూర్‌లో విద్యుత్ అధికారులు, సిబ్బంది స్థానికుల నుంచి వివరాలు సేకరించారు. భారీస్థాయిలో తరలివచ్చిన వినియోగదారులు వివరాలను అధికారులకు, సిబ్బందికి అందించారు. ఉప్పల్ ఏఈ రాములు ఆదేశాలతో గురువారం ఓల్డ్‌రామంతాపూర్‌లో నిర్వహించిన కార్యక్రమంలో విద్యుత్ ఆర్టిజన్ చైతన్య వినియోగ దారులు నివాసముంటున్న కరెంట్ బిల్లు, రేషన్‌కార్డు, ఆధార్‌తోపాటు, ప్రజాపాలన రిస్టిప్ ప్రకారం వివరాలను నమోదు చేశారు.

మాదిగల జోడో యాత్రను విజయవంతం చేయండి



- డాక్టర్ పిడమర్తి రవి, జాతీయ దళిత సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు బూదాల బాబూరావు

నవతెలంగాణ-బాలానగర్

తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కోసం ఈనెల 21 నుంచి మాదిగల జోడో యాత్ర తొలి విడత ప్రారంభమవుతుందని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. ఈ నెల 21న అమీర్ పేట్ హైదరాబాదులో మాదిగల జోడోయాత్ర ప్రారంభమై ఫిబ్రవరి 29న వరంగల్ జిల్లాలో మొదటి విడత మాదిగల జోడోయాత్ర ముగింపు ఉంటుందన్నారు. ప్రధానంగా తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని, వర్గీకరణ బిల్లు పార్లమెంటులో బీజేపీ ప్రభుత్వం ప్రవేశ పెట్టినందుకు తెలంగాణ రాష్ట్రంలో బీజేపీని ఆనవాళ్లు లేకుండా చేయడం కోసం ప్రతి జిల్లాలో మాదిగలను ఐక్యం చేయడానికి మాదిగల జోడోయాత్ర చేస్తున్నామన్నారు. బీజేపీ ప్రభుత్వానికి రామాలయం మీద ఉన్న ప్రేమ సబండ వర్గాలపై లేదన్నారు. కింది కులాలకు ఉపయోగపడని ఎన్నో చట్టాలను పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదింప చేశారని, కానీ మూడు దశాబ్దాల మాదిగల ఉద్యమాన్ని మాదిగల కోరికను నీరుగారుస్తూ కమిటీలతో కాలయాపన చేస్తున్నారన్నారు. తెలంగాణ రాష్ట్రంలో మాదిగల పంతం - బీజేపీ అంతం అనే నినాదంతో ముందుకు వెళ్తామన్నారు. ఈ కార్యక్రమంలో నేషనల్ దళిత సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షుడు బూదాల బాబురావు, మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షులు గద్ద యాదయ్య, దళిత బహుజన సంఘం అధ్యక్షులు గజ్జల మల్లికార్జున్, మహా ఎమ్మార్పీ ఎస్ అధ్యక్షులు నర్సింగరావు, బీఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బొరెల్లి సురేష్, మాదిగ శక్తి అధ్యక్షులు సురేందర్ సన్నీ, మాదిగ జేఏసీ రాష్ట్ర నాయకులు కరణ్, గణేష్, కార్తీక్, రమేష్, బుర్ర సురేష్ తదితరులు పాల్గొన్నారు.

దొరరాజును అభినందించిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-కూకట్‌పల్లి

ఆలివ్ స్వీట్స్ అధినేత దొర రాజును ఎమ్మెల్యే మధవరం కృష్ణారావు అభినందించారు. ఆలివ్ స్వీట్స్ అధినేత విద్యార్థులకు ఇచ్చిన మిషన్ 10/10 కార్యక్రమంలో భాగంగా, కూకట్ పల్లి నియోజకవర్గంలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పదవ తరగతిలో అత్యుత్తమ ప్రతిభ గల విద్యార్థులను 15 మందిని ఎంపిక చేసి, వారినీ ప్రోత్సహించారు. అతిపెద్ద సాఫ్ట్‌వేర్ కంపెనీలను, టీహబ్, ఇండియన్ బిజినెస్ స్కూల్ సందర్శించేందుకు తీసుకు వెళ్లారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కృష్ణారావు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇటువంటి మంచి కార్యక్రమం నిర్వహించినందుకు ఎంతో సంతోషకరంగా ఉందని, ఇందుకు కూకట్‌పల్లి నియోజకవర్గ పిల్లలను ఎంపిక చేసుకుని వారికి తోడ్పాటున అందిస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. విద్యార్థులకు ఈ విధంగా ఒక మోటివేషన్ అందించడం వల్ల వాళ్ల భవిష్యత్తులో ఏదో సాధించాలన్న తపన పెరుగుతుందని, ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులు కూడా నేడు అత్యున్నత శిఖరాలకు చేరిన సందర్భాలు ఉన్నాయని అన్నారు. తల్లిదండ్రులు కూడా పిల్లలకు ఏ రంగంలో ఆసక్తి ఉంటే అందులో రాణించేటట్లు చూడాలని, వారికి నచ్చిన సబ్జెక్టును ఎంపిక చేసుకునేలా ప్రోత్సహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, ఆలివ్ స్వీట్స్ అధినేత రాజు, ఎంఈఓ ఆంజనేయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న డా.సి.హెచ్. భద్రరెడ్డి



నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

ప్రజలతో మమేకమవుతూ.. గురువారం జరిగిన పలు వివాహ వేడుకలలో డాక్టర్. సిహెచ్. భద్ర రెడ్డి పాల్గొన్నారు. నూతన వధూవరులను అక్షంతలు వేసి, ఆశీర్వదించారు. ఆయన వెంట స్థానిక బీఆర్ఎస్ నాయకులు, అభిమానులు తదితరులు ఉన్నారు.

హైదర్ నగర్ డివిజన్ పరిధిలోని సెవెన్ హిల్స్‌లో వెలసిన శ్రీ పద్మావతి గోదా సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వార్ల నవదశ (19వ) వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో శ్రీ సుదర్శన హెూమం తదితర పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ వేడుకలకు హైదర్ నగర్ డివిజన్ కార్పొరేటర్ నార్నె శ్రీనివాస రావు సతీసమేతంగా పాల్గొని శ్రీ సుదర్శన హెూమం నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండ ఆలయ కమిటీ నిర్వాహకులు అన్ని ఏర్పాట్లు చేశారన్నారు. స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని కోరారు.



నవతెలంగాణ-కేపీహెచ్‌బీ

దశలవారీగా సమస్యలు పరిష్కారం



- కార్పొరేటర్ రావుల శేషగిరి

నవతెలంగాణ-జగద్గిరిగుట్ట

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, గాజులరామారం డివిజన్‌లోని ఆయా ప్రాంతాల ప్రజల సహాయ సహకారాలతో దశలవారీగా సమస్యలు పరిష్కరిస్తానని గ్రేటర్ స్టాండింగ్ కమిటీ సభ్యులు, స్థానిక కార్పొరేటర్ రావుల శేషగిరి అన్నారు. గురువారం డివిజన్ పరిధి భవాని నగర్‌లో సీసీ రోడ్డు పనులను కాలనీవాసులతో కలిసి, ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు దశాబ్దాల కాలంగా రాజకీయాలకతీతంగా గాజులరామారం డివిజన్‌ను ఆదర్శవంతంగా అభివృద్ధి చేస్తున్నానన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా పరిష్కరిస్తున్నామన్నారు.ఏ సమస్య ఉన్న తన దృష్టికి తీసుకువస్తే వీలైనంత త్వరగా పూర్తి చేయిస్తానని కాలనీవాసులకు హామీ ఇచ్చారు. అనంతరం రోడ్డు పనులు మంజూరు చేయించినందుకు కాలనీ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. కాలనీ అధ్యక్షులు డి.వి. గోపాలకృష్ణ, కమిటీ సభ్యులు ప్రతాప్ రెడ్డి, చంద్రశేఖర్, వెంకట్ కళ్యాణ్, ఆదిశేషు, వెంకట స్వామి, ప్రసాద్, రాజు, సాయికుమార్, కమిటీ సభ్యులు స్థానికులు పాల్గొన్నారు.

భవన కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్ కల్పించాలి



- సీపీఐ నియోజకవర్గ కార్యదర్శి ఉమా మహేశ్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

షాపూర్ నగర్‌లో భవన నిర్మాణ కార్మికుల అడ్డా వద్ద గురువారం ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ప్రభుత్వ గుర్తింపు కార్డులను కార్మికులకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సీపీఐ కార్యదర్శి ఉమా.మహేష్, ఏఐటీయూసీ అధ్యక్షకార్యదర్శి స్వామి, శ్రీనివాస్‌లు పాల్గొని గుర్తింపు కార్డులను ఇచ్చి కార్మికులను ఉదేశించి మాట్లాడారు. భవనం కట్టే సమయంలో ప్రతి భవన యజమాని కంటే 2 శాతం పన్ను భవన నిర్మాణ కార్మికులకు చెందాలని కమ్యూనిస్టులు పోరాడితే సంక్షేమ బోర్డును ఏర్పాటు చేశారు. ప్రభుత్వం పన్నులు వసూలు చేస్తున్నాయి కానీ అందరూ గుర్తింపు కార్డులను కలిగి ఉన్నారా లేదా అని తెలుసుకో కపోవడం వల్ల కార్మికులు గుర్తింపు కార్డుల ను పొందట్లేదని అందరికి గుర్తింపు కార్డులు పొందాలని దాని కొరకు సీపీఐ, ఏఐటీయూసీ సహకరిస్తుందని అన్నారు. గుర్తింపు కార్డు వల్ల కార్మికులు ప్రమాద భీమా,పెండ్లిలకు ఆర్థిక సహాయం, కాన్పులకు సహాయం, అంగవైకల్యంకు, వృద్ధులకు పెన్షన్ వంటివి పొందవచ్చు. కావున అందరు గుర్తింపు కార్డులను కలిగి ఉండాలని కార్మికులను కోరారు. ఈ కార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి రాము, భవన నిర్మాణ కార్మికుల నాయకులు ప్రభాకర్, కనకయ్య, చంద్రమౌళి, వెంకన్న, ప్రమీల, చంద్రమ్మ, బాలమని, మల్లన్న తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ భారత్‌బంద్‌ను జయప్రదం చేయండి



- సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకానీ లక్ష్మణ్

నవతెలంగాణ-కుత్బుల్లాపూర్

తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్ సీఐటీయూ షాపూర్ నగర్ మార్కెట్ స్టాండ్ డ్రైవర్స్ జనరల్ బాడీ సమావేశం సందర్భంగా సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల కన్వీనర్ కీలుకాని లక్ష్మణ్ మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న, రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక, మతోన్మాద విధానాలకు వ్యతి రేకంగా ప్రభుత్వ రంగ పరిరక్షణ కోసం అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా ఫిబ్రవరి 16న నిర్వహించే గ్రామీణ భారత్ బంద్‌ను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. గురువారం ఉదయం షాపూర్ నగర్ సీఐటీయూ కార్యాల యంలో ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం పది సంవత్సరాల పాలనలో ప్రభుత్వ రంగ సంస్థలన్నింటినీ కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ వ్యవసాయ, సహకార పారిశ్రామిక రంగాలను కార్పొరేట్ శక్తులకు అప్పగించడానికి పెద్ద కుట్రలు చేస్తుందని విమర్శించారు. కేంద్ర రంగాలైన రైల్వే, రక్షణ, విద్యుత్తు, పబ్లిక్ సర్వీస్‌లను ప్రయివేటు పరం చేయాలని ఆలోచనలను రోజురోజుకు తీవ్రతం చేస్తూ వాటిలో అధిక పెట్టుబడులను ప్రయివేటు వ్యక్తులకు, కార్పొరేట్ శక్తులకు ఇస్తుందని దీనికి వ్యతిరేకంగా ప్రజలు తిరుగుబాటు చేయాలని కోరారు. పెట్రోల్, డీజిల్, వంట గ్యాస్‌లపై ఎక్సైజ్ సుంకం కూడా తగ్గించాలని, ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం, రైతాంగ పోరాట ఫలితంగా కేంద్ర ప్రభుత్వం మూడు వ్యవసాయ చట్టాలను ఉపసంహరి స్తూ రైతులకు రాతపూర్వకంగా ఇచ్చిన హామీలను అమలు చేయాలని, నాలుగు లేబర్ కోడులను రద్దు చేయాలని, 2022 విద్యుత్ సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని కోరుతూ నేడు (ఫిబ్రవరి 16న) దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న గ్రామీణ బంద్ సమ్మెను ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని అన్నారు. ఈరోజు పారిశ్రామిక సమ్మెలో భాగంగా షాపూర్ నగర్ రైతు బజార్ దగ్గర నుంచి పారిశ్రామిక వాడమీదుగా సీఐటీయూ, ఏఐటీయూసీ ఐఎఫ్‌టీయూఐ ఎస్‌టీయూసీ బీఆర్‌టీయూ సంఘాల ఆధ్వర్యంలో జరిగే ర్యాలీలో కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొని పారిశ్రామిక సమ్మెను జయప్రదం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖలీల్, శ్రీనివాస్, స్వాతి, వినయ్ పాల్గొన్నారు.

జగద్గిరిగుట్ట: దేశ ప్రధాని మోడీ నల్ల చట్టాలను తిప్పి కొట్టాలని ఈనెల 16 న శుక్రవారం జరగనున్న జాతీయ కార్మిక సమ్మెను జయప్రదం చేయాలని ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గూడ ఐలయ్య గౌడ్ పిలుపు నిచ్చారు. ఈ మేరకు గురువారం ఐఎన్‌టీయూసీ ఆధ్వర్యంలో కుత్బుల్లాపూర్ నియోజక వర్గం రంగారెడ్డి నగర్ డివిజన్ పరిధిలోని గాంధీనగర్, రంగారెడ్డినగర్, పారిశ్రామిక ప్రాంతంలో కాంగ్రెస్ శ్రేణులతో కలిసి ప్రచారం నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడు తూ కేంద్రంలో ప్రధాని మోడీ ప్రభుత్వం కార్మిక రైతువ్యతిరేక, ప్రజావ్యతిరేక, నల్ల చట్టాలను తెచ్చి కార్మికులు సాధించుకున్న హక్కులను కార్పొరేట్ సంస్థలకు తాకట్టు పెట్టి గ్రామీణ, ఉపాధి వ్యవసాయ, కార్మికుల కడుపు కొట్టడానికి చూస్తున్న మోడీకి కార్మిక వర్గం తగిన బుద్ధి చెప్పాలని వ్యాఖ్యానించారు. శుక్రవారం ఐ.ఎన్.టి.యు.సి. ఆధ్వర్యంలో ఐడీపీఎల్ చౌరస్తా నుంచి జీడిమెట్ల పరిశ్రమల వరకు బైక్ ర్యాలీ ఉంటుందని కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ బైక్ ర్యాలీకి తెలంగాణ రాష్ట్ర ఐఎన్‌టియుసి కమిటీ ఇన్‌చార్జి చింతల నాగరాజు, రాష్ట్ర అధ్యక్షులు గుంజా శ్రీనివాస్, జాతీయ కార్యదర్శి భుదల అమర్ బాబు, మాజీ కౌన్సిలర్ గూడవరమ్మ నడిమింటి నాగరాజు, పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, ఐఎన్‌టీయూసీ శ్రేణులు పాల్గొన్నారు.





దుండిగల్ : కార్మిక రైతు వ్యవసాయ కార్మిక సంఘాల నేతృత్వంలో నిర్వహిస్తున్న దేశవ్యాప్త సమ్మె ప్రచారంలో భాగంగా బాచుపల్లి ఇండస్ట్రియల్ ఏరియా కమిటీ ఆధ్వర్యంలో బాచుపల్లి ప్రాంతంలో మున్సిపల్ వార్డు ఆఫీస్ వద్ద ఇండస్ట్రియల్ ఏరియాలో సమావేశాలు నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐటీయూ మేడ్చల్ జిల్లా నాయకులు ఎం.చంద్రశేఖర్ మాట్లాడుతూ దేశంలో కార్మిక వర్గం రైతాంగం వ్యవసాయ శ్రామిక వర్గం జీవన ప్రమాణాలు దిగజారి అత్యంత దయనీయమైన జీవితాలను గడుపుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర బీజేపీ ప్రభుత్వం ప్రజా సమస్యలను పక్కనపెట్టి పరిష్కరించకుండా భారతజాతిని మత ప్రాతిపదికన విభజించాలని చూస్తున్నది అన్నారు. మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించితేనే శ్రామిక వర్గం మనుగడ సాగిస్తుందని, దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకోగలమని వివరించారు. కనీస వేతనాలు రూ.26000 అమలు చేయాలని ఈఎస్ఐపిఎఫ్ సౌకర్యాలను మెరుగుపరచాలని పాత పెన్షన్ విధానాన్ని పునరు ద్ధరించాలని సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దేశభక్తి యుత సమ్మెలో కార్మికులందరూ పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వ కార్మిక రైతు ప్రజా వ్యతిరేక విధానాలను త్రిప్పి కొటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు ఎస్.ఎల్లమ్మ, శ్రీను, ప్రవీణ్, యాదగిరి, మాణిక్యం, ఐఎన్టీయూసీ నాయకులు వి.కోటేశ్వరరావు, నారాయణరావు పాల్గొన్నారు.



మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్‌యాదవ్‌కు బేగంపేట ఎయిర్ పోర్టులో పలువురు నాయకులు ఘన స్వాగతం పలి కారు. ఈ సం దర్భంగా తెలం గాణ రాష్ట్ర యువ మోర్చా నాయ కుడు మర్రి పురురవరెడ్డి పుష్ప గుచ్చాలతో ఆయనకు స్వాగతం పలికారు.

నవతెలంగాణ-బేగంపేట



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ అడ్వైజర్ మాజీమంత్రి షబ్బీర్ అలీని ఖైరతాబాద్ టీపీసీసీ ప్రధాన కార్యదర్శి విజయరెడ్డి,ఆ పార్టీ సీనియర్ నాయకులు మోహన్ యాదవులు గురు వారం ఆయన కార్యాలయంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

నవతెలంగాణ-బంజారాహిల్స్

దళిత క్రైస్తవుల మత గణన చేపట్టాలి

- సీఎంకి బహిరంగ లేఖ
- దళిత క్రైస్తవ దండోరా జాతీయ కన్వీనర్ ప్రొ.గాలి వినోద్ కుమార్ డిమాండ్



నవతెలంగాణ-ఓయూ

తెలంగాణ రాష్ట్రములో సుమారు కోటిమంది దళిత క్రైస్త వులు ఉన్నారని వారిని క్రైస్తవులు గా గుర్తించాలని దళిత క్రైస్తవ దండోరా జాతీయ కన్వీనర్ ప్రొఫెసర్ డాక్టర్ గాలి వినోద్ కుమార్ డిమాండ్ చేశారు. గురువారం ఉస్మానియా విశ్వవిద్యాలయం అర్ట్స్ కాలేజీ ఎదుట సీఎం రేవంత్ రెడ్డికికు భాహిరంగ లేఖ విడుదల చేశారు. ఆయన మాట్లాడుతూ. జనాభా లెక్కల్లో హిందువులుగా భారత రాజ్యాంగం అధికరణ 25 మత స్వేచకుకు విరుద్ధంగా బలవంతంగా పరిగనిస్తున్న కారణంగా తక్కువ సంఖ్య లో క్రైస్తవులు ఉన్నారని తెలంగాణ ప్రభుత్వం కులగణ తో పాటు మా మతం క్రైస్తవమతం గా అగ్ర కులాలు బీసీ,ఎస్ టీ క్రైస్తవులకు రిజర్వేషన్ తొలిగించనట్లే మాకు రిజర్వేషన్ తొలి గించకుండా మమ్మల్ని క్రైస్తవాలుగా మా మతాన్ని గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో దళిత క్రైస్తవ దండోరా రాష్ట్ర కన్వీనర్ కాశీ సతీష్ కుమార్ మాదిగ, కో కోనస్వీనర్ కుమాదొడ్డి యిర్మీయా, మీదిదొడ్డి ప్రభాకర్ జూపక వేణు పాల్గొన్నారు.

ఫ్యాషన్ ప్రపంచంలో చేనేతలే బ్రాండ్ అంబాసిడర్





- శైలేష్ సింఘానియా

నవతెలంగాణ-బంజారాహిల్స్

ఫ్యాషన్ ప్రపంచంలో వారసత్వాన్ని నిలబెట్టుకోవడం చాలా అరుదుగా కనిపిస్తాయని, అందులో చేనేత బ్రాండ్తో నిర్వహించే ఫ్యాషన్ ప్రపంచంలో నిలదొక్కుకవడం అసాధ్య మైన దని తెలిసిన సుసాధ్యమైన లక్ష్యాలను చేరడానికి సింఘానియాస్ ఎప్పుడు ముందుం టుం దని శైలేష్ సింఘనియా తెలిపారు. గురువారం ప్రతిష్టాత్మకమైన సింఘానియాస్ నూతన వస్త్రాలయ షోరూంను బంజారాహిల్స్ లో తారల సందడితో ఘనంగా ప్రారంభమైంది.దారలతో కలిసి మాట్లాడిన శైలేష్ సింఘానియా దేశవ్యాప్తంగా చేతివృత్తుల నైపుణ్యాలు హస్తకళను ప్రోత్సహిస్తున్నామని, నాణ్యత ప్రామాణికత పట్ల మానిబద్ధతతో, ప్రింటింగ్ యూనిట్లు, ఎంబ్రాయిడరీ యూనిట్లు, సిల్క్ స్పిన్నింగ్ యూనిట్లు, మరిన్నింటిని జాగ్రత్తగా నిర్మించామని, స్థానిక సమాజాలను శక్తివంతం చేస్తూ ఫాబ్రిక్ ఉత్పత్తికి అత్యున్నత ప్రమా ణాలను నిర్ధారిస్తామని తెలిపారు. చాలా కాలంగా భారతదేశం యొక్క గొప్ప నేత సంప్రదా యాలకు సంరక్షకులుగా ఉన్నామని, బంజారా హిల్స్ షోరూవమ్‌లో అన్ని రకాల వస్త్రాలు ప్రత్యేక కుర్తీలు ముఖ్యంగా పెళ్లి పేరంటాలు ఇతర సాంప్రదాయ కార్యక్రమాలకు మారు పేరుగా నిలుస్తుందని, నగరవాసులతోపాటు దేశ ప్రజలకు రెండు తెలుగు రాష్ట్ర ప్రజ లకు ఇప్పుడు అందుబాటు ధరల్లో వారి జీవనశైలికి అనుగుణమైన అన్ని రకాల వస్త్రాలను అందించడమే లక్ష్యంగా సింఘానియాస్ పనిచేస్తుందని ఈ సందర్భంగా వివరించారు.

ఓయూ ఏసీపీగా బాధ్యతలు స్వీకరించిన జగన్

- జగన్‌కు శుభాకాంక్షలు తెలిపిన ఓయూ సీఐటీయూ నేతలు




నవతెలంగాణ-ఓయూ

ఓయూ ఏసీపీగా గ్యార జగన్ గురువారం తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు పోలీసులు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు ఆయనకు శుభాకాంక్షలు తెలియజేశారు. అందరి సహకారంతో శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేస్తా నని చెప్పారు. ఉస్మానియా యూనివర్సిటీ కాంట్రాక్టు ఔట్ సోర్సింగ్ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) ఆధ్వర్యంలో ఓయూ పోలీస్ స్టేషన్ ఏసీపీగా నియ మితులై జగన్ కలిసి పుష్పగుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఓయూ కాంట్రాక్టర్ ఔట్ సోర్సింగ్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు టి.మహేందర్ మాట్లా డుతూ ఓయూ పరిధిలో శాంతిభద్రతలను కాపాడడంతో పాటు పేదల,కార్మికుల సమస్యలు పరిష్కరించడం లో సానుకులంగా ఉండాలని కోరారు.పోలీస్ స్టేషన్ లు అంటే పేదలు ఇంకా భయపడుతున్నారు,ప్రెండ్లీ పోలీసింగ్‌ను ప్రజల్లో ఇంకా అవగాహన తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీనాథ్, యూనియన్ ప్రధాన కార్యదర్శి సీతారాం, వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీధర్ రావు, ఉపాధ్యక్షులు నాగరాజు, నరేష్, శివ, తదితరులు పాల్గొన్నారు.

ఎన్ఐఎన్ ఆధ్వర్యంలో న్యూట్రీ ఎయిడ్ యాప్ ప్రారంభం

- డైరెక్టర్ డా.ఆర్.హేమలత



నవతెలంగాణ-ఓయూ

తార్నాకలోని జాతీయ పోషకాహార సంస్థ (ఎన్ఐఎన్), రూపొందించిన న్యూట్రీ ఎయిడ్ మొబైల్ యాప్‌ను గురువారం ఎన్ఐఎన్ కాన్ఫిరెన్స్ హాల్లో ఎన్ ఐఎన్ డైరెక్టర్ డా.ఆర్.హేమలత విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ యాప్‌తో ఉన్న ఆరోగ్యానికి పోషక పదార్థాలు, వాటి పరిమితము, అందులో ఉన్న పోషక విలువలు, ఇలాంటి అనేక అంశాలపై ఈ యాప్‌ను రూపొందించినట్లు ఆమె చెప్పారు. రెండు సంవత్సరాల పాటుగా పరిశీలించిన తరువాత ఈ యాప్ ను అందుబాటులో తెచ్చామ న్నారు. ఈ కార్యక్రమంలో జర్మనీకి చెందిన ఆగ్సబర్గ్ యూనివర్సిటీ ప్రొపెసర్ ప్రో.మార్క్స్ కేక్, ఎన్ ఐ ఎన్ సైంటిస్టు ఎఫ్, యచ్ ఒ డి డా.సుబ్బారావు, లిన హేన్స్, వినీట్ సింగ్, సీనియర్ ఎన్ ఐ ఎన్ సైంటిస్టు ప్రో. భాను ప్రకాష్ రెడ్డి, మెర్లే ముల్లర్ హన్సెన్ తదితరులు పాల్గొన్నారు.

ప్రీ లాంచింగ్ పేరుతో రూ.15 లక్షలు మోసం

నవతెలంగాణ-బంజారాహిల్స్

ప్రీ లాంచింగ్ ఆఫర్ పేరుతో బురిడీ కొట్టించి రూ.15 లక్షలు తీసుకుని మోసం చేసిన ఘటన పంజాగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. భువన తేజ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ సంస్థ ఎండీ చెక్కా సుబ్రమణ్యం రూ.15 లక్షలు తీసుకుని మోసం చేశాడని బాధితురాలు చంద్రమణి గురువారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. తనకు న్యాయం చేయాలని కోరారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు. గతంలో ఈ సంస్థ చేసిన మోసాలపై పలువురు ఫిర్యాదు చేయడంతో సీసీ ఎస్ పోలీసులు అరెస్టు చేసినట్లు సమాచారం.

క్యాన్సర్ వ్యాధి భవిష్యత్తుకు భారం కాదు

- ఇండియన్ క్యాన్సర్ సొసైటీ, జాయింట్ మేనేజింగ్ ట్రస్టీ మెంబర్ డాపూర్ణ కుర్కురే, ఆస్పత్రి సీఈఓ డా కె.కృష్ణయ్య





నవతెలంగాణ-బంజారాహిల్స్

క్యాన్సర్ వ్యాధిని విజయవంతంగా జయించిన సర్వైవర్స్ భవిష్యత్తు జీవితాన్ని ఇబ్బం దులు లేకుండా గడపడానికి వీలుగా (ఆఫ్టర్ కాంప్లికేషన్ ఆఫ్ థెరపీ క్లినిక్)యాక్ట్‌ను బం జారాహిల్స్ బసవతారకం ఇండో అమెరికన్ క్యాన్సర్ ఆస్పత్రి రీసెర్చి ఇనిస్టిట్యూట్‌లో ఏర్పా టు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా గురువారం అంతర్జాతీయ చైల్డ్ హుడ్ క్యాన్సర్ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఇండియన్ క్యాన్సర్ సొసైటీ, జాయింట్ మేనేజింగ్ ట్రస్టీ మెంబర్ డా.పూర్ణ కుర్కురే, ఆస్పత్రి సీఈఓ డా కె.కృష్ణయ్యతో కలిసి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు తెలిపారు. ఈ సంద ర్భంగా సీఈవో డా కె కృష్ణయ్య మాట్లాడుతూ వినూత్నమైన ఐడియాతో చికిత్స పూర్తి చేసిన రోగుల బాగోగులనూ కూడా తీర్చాలనే ఉద్దే శ్యంతో మెడికల్ ఆంకాలజీ విభాగం వారు క్లినిక్‌ను ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఈ క్లినిక్ ద్వారా క్యాన్సర్‌ను జయి ంచిన వారు చికిత్స పూర్తి చేసుకొన్న, జీవితాంతం సాధారణ జీవనాన్ని సాగించడానికి కావాల్సిన సలహాలు, సూచన లతో పాటూ ఎంతో కఠినమైన క్యాన్సర్ చికిత్స కారణంగా ఏర్పడే ఇతరత్రా ఇబ్బందులను దూరం చేసు కుంటూ సాగడానికి అవసరమైన చికిత్సను అందుకోవాలన్నారు. అనంతరం కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన డా. పూర్ణ కుర్కు రే మాట్లాడుతూ వైద్య శాస్త్రంలో పెరుగుతున్న శాస్త్ర, సాంకేతిక విజ్ఞానం కారణంగా ఇపుడు క్యాన్సర్‌ను జయించిన వారి సంఖ్య పెరు గుతోందని చెప్పారు. ముఖ్యంగా చిన్నారులు, యు వకులలో వస్తున్న క్యాన్సర్‌ను ఎక్కువ మందిలో నయం చేయగలుగుతున్నామన్నారు. అయినప్పటికీ వీరికి జీవి తాంతం వైద్యుల సలహాలు ఎంతో అవసరమని, అలాంటి వారికి ప్రత్యేక క్లినిక్‌ను ప్రారం భించడం పట్ల వారికి అభినందనలు తెలియజేశారు. అంతకు ముందు ఈ ప్రత్యేకమైన క్లినిక్‌ను స్థాపిం చడానికి గల ముఖ్య ఉద్దేశ్యాలను సీనియర్ మెడికల ఆంకాలజిస్టు, డా.ఎంవీటీ.కృష్ణ మోహన్ వివరిస్తూ క్యాన్సర్ నిర్ధారించిన నాటి నుండి మొదలయ్యే క్యాన్సర్‌పై పోరాటం వ్యాధి ఉన్నంత కాలం లేదా తగ్గిన తర్వాత కూడా జీవితాంతం కొనసాగు తూనే ఉం టుం దన్నారు. ఈ కార్యక్రమంలో చివరగా పలువురు క్యాన్సర్ విజే తలు తమ అనుభవాలను పంచుకోగా వారు లేవనెత్తిన సందేహాలకు వైద్యులు సమాధానమిచ్చి సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డైరెక్టర్, అకడమిక్స్, యాడ్ లైఫ్, డా.కల్పనా రఘు నాథ్‌తో పాటు మెడికల్ ఆంకాలజీ విభాగపు వైద్యులు డా.యం. వి.టి.కృష్ణ మోహన్, డా.వీరేంద్ర పాటిల్, డా పల్లవి ఆస్పత్రికి చెందిన ఇతర వైద్యులు, వైద్యోతర సిబ్బంది పాల్గొన్నారు.

మేడ్చల్ మున్సిపల్ కమిషనర్ నాగిరెడ్డిని కలిసిన మున్సిపల్ బీజేపీ నాయకులు



నవతెలంగాణ- మేడ్చల్

మేడ్చల్ మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా బాధ్యతలు చేపట్టిన నాగిరెడ్డిని మున్సిపల్ బీజేపీ నాయకులు గురువారం మున్సిపల్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి స్వాగతం తెలిపారు.అనంతరం మున్సిపల్ పరిధిలోని పలు సమస్యలను కమిషనర్‌కు వివరించారు. కలిసిన వారిలో బీజేపీ మున్సిపల్ అధ్యక్షుడు కొండం ఆంజనేయులు ముదిరాజ్,ప్రధాన కార్యదర్శి జకట ప్రేమ్ దాస్, ఉపాధ్యక్షుడు చేరుకొమ్ము శ్రీనివాస్ గౌడ్, మైసరిరాజు,నాయకులు లవంగము శ్రీకాంత్,నాగ రాజు,ఒగ్గు వినోద్,పి.సుదాకర్ రెడ్డి,వంశీధర్ రెడ్డి,జిల్లా నాయకులు రాఘవరెడ్డి,రతన్ రాథోడ్,జి. మహేష్,బిక్షపతి గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

నేటి దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలి

- బీఆర్టీయూ మేడ్చల్ జిల్లా అధ్యక్షుడు సంబు ప్రభాకర్



నవ తెలంగాణ-మేడ్చల్

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా నేడు దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె గ్రామీణ బంద్ ను విజయవంతం చేయాలని బీఆర్టీయూ మేడ్చల్ జిల్లా అధ్యక్షులు సంబు ప్రభాకర్ పిలుపునిచ్చారు.గురువారం మేడ్చల్ పారిశ్రామిక వాడలోని పలు పరిశ్రమల కార్మికులను కలిసి దేశ వ్యాప్తబంద్ కు సంబంధించిన కర పత్రాన్ని విడుదల చేశారు.సంబు ప్రభాకర్ మాట్లాడుతూ ఎన్నో పోరాటాలు చేసి తెచ్చుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం కార్పోరేట్ శక్తులకు ఉపయోగపడేలా సవరణలు చేసి కార్మికులను,రైతులను మోసం చేస్తుందని ఆరోపించారు.నేడు జరగబోయే బంద్ లో అన్ని కార్మిక సంఘాలు పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని కోరారు.కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు భీమ్ నాయుడు,శ్రీనాథ్,స్మరణ్,నరేష్, మున్నా నవీన్,కిరణ్,వినయ్,సాయి రెడ్డి,ఆనంద్, చైతన్య,అబిత్ ఖాన్,సంతోష్,బాలు,కార్మికులు పాల్గొన్నారు.

21 న జరిగే మాదిగల జోడో యాత్ర తరలిరండి

- డాక్టర్ పిడమర్తి రవి



నవతెలంగాణ-బంజారాహిల్స్

తెలంగాణ రాష్ట్రంలో మాదిగలకు 12శాతం రిజర్వేషన్ కోసం 21వ తేదీన నుంచి మాదిగల జోడయాత్ర తొలి విడత ప్రారంభ్రమవుతుందని ఎస్సీ కార్పొరేషన్ మాజీ చైర్మెన్ మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు డాక్టర్ పిడమర్తి రవి అన్నారు. గురువారం సోమాజిగూడ ప్రెస్ క్లబ్‌లో విలేకర్ల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హైదరాబాద్ అమీర్‌పేటలో 21వ తేదీన మాదిగల జోడోయాత్ర ప్రారంభమై 29న వరంగల్ జిల్లాలో మొదటి విడత మాదిగల జోడోయాత్ర ముగింపు ఉంటుందన్నారు. ప్రధానంగా తెలం గాణ రాష్ట్రంలో మాదిగలకు 12 శాతం రిజర్వేషన్ కల్పించాలని, వర్గీకరణ బిల్లు కోసం ప్రతి జిల్లాలో మాదిగలను ఐక్యం చేయడానికి మాదిగల జోడోయాత్ర చేస్తున్నామన్నారు. బీజేపీ ప్రభుత్వానికి రామాలయం మీద ఉన్న ప్రేమ సబండ వర్గాలపై లేదని ఉంటే విద్య,వైద్యం, ఉద్యోగాలపై వారి చిత్త శుద్ధి నిరూపించుకోవాలన్నారు. కింది కులాలకు ఉపయోగపడని ఎన్నో చట్టాలను పార్లమెంటులో ప్రవేశపెట్టి ఆమోదింప చేశారని కానీ, మూడు దశాబ్దాల మాదిగ ఉద్యమాన్ని మాదిగల కోరికను నీరుగారుస్తూ కమిటీలతో కాలయాపన చేస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్రంలో"మాదిగల పంతం- బీజేపీ అంతం" అనే నినాదంతో ముందుకు వెళ్తామని ప్రకటించారు. ఈ కార్యక్రమంలో నేషనల్ దళిత సంక్షేమ సంఘం జాతీయ ఉప అధ్యక్షులు బూదాల బాబురావు,మాదిగ సంక్షేమ సంఘం అధ్యక్షులు గడ్డ యాదయ్య, దళిత బహుజన సంఘం అధ్యక్షులు గజ్జల మల్లికార్జున్,మహా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు నర్సింగరావు, బిఎస్ఎఫ్, రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్, మాదిగ శక్తి అధ్యక్షులు సురేందర్ సన్నీ, తెలంగాణ దళిత దండు అధ్యక్షులు మొగులయ్య, మాదిగ జేసీ రాష్ట్ర నాయకులు కరణ్, గోపాలకృష్ణ, బుర్ర సురేష్, యాదయ్య, గద్దల రమేష్, నక్క మహేష్ దేవరకొండ నరేష్ జోగు గణేష్ కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

బీజేపీలో చేరిక పీఎల్ శ్రీనివాస్



నవతెలంగాణ-కంటోన్మెంట్

విద్యాసంస్థల అధిపతి పీఎల్ శ్రీనివాస్ గురువారం బీజేపీ తీర్థం పుచ్చుకున్నారు. స్థానిక ఎస్వీటీ ఆధ్వర్యంలో కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి సమక్షంలో బీజేపీలో చేరారు. ఆయ నతో పాటు విద్య సంస్థ అధిపతి శ్రీనివాస్ కుమార్తె అలేఖ్య కూడా బీజేపీలో చేరినట్లు తెలిపారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కిషన్‌రెడ్డి ఆ పార్టీ కండువా కప్పి వారిని పార్టీలోకి స్వాగతించారు. ఈ సందర్భంగా కిషన్ రెడ్డి మాట్లాడుతూ దేశాన్ని నీతి బద్దంగా పరిపాలిస్తున్న మోడీకి అందరూ మద్దతు ఇవ్వాలని ముఖ్యంగా యువతరం బీజేపీపై ఆసక్తి చూపాలని ఆయన పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాజ్యసభ సభ్యుడు లక్ష్మణ్, మహంకాళి జిల్లా అధ్యక్షుడు శ్యాం సుందర్‌గౌడ్ కార్యదర్శి మేకల సారంగపాణి కార్పొరేటర్‌దీపిక పాల్గొన్నారు. ఈ సందర్భంగా పీఎల్‌శ్రీనివాస్, తదితరులు మాట్లాడారు.

మహ్మద్‌గూడలో కార్పొరేటర్ పర్యటన



నవతెలంగాణ-ఓయూ

మహ్మద్‌గూడ ప్రాంతంలో గురువారం సీతాఫల్ మండి కార్పొరేటర్ సామల హేమ పర్యటించారు. గురువారం పలు ప్రాం తంలో అధికారులతో కలిసి ప ర్యటించారు. అనంతరం పలు వురు స్థానికుల ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సివరేజి ఓవర్ ఫ్లో కాకుండా నూతన లైన్ ప్రపోజల్ పెట్టాలని అధికారులను ఆదేశించారు. త్వరగా సమస్య పరిష్కారం అయ్యేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అనం తరం స్థానికులతో మాట్లాడుతూ వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఏదైనా సమస్య ఉంటే మా దృష్టికి తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వాటర్ వర్క్స్ మేనేజర్ నవ్య జీహెచ్‌ఎంసీ ఏఈ కౌశిక్, బీఆర్ ఎస్ నాయకులు కరాటే రాజు, జాకీర్, పాల్గొన్నారు.

ఘనంగా సేవాలాల్ జయంతి





నవతెలంగాణ-ఓయూ

సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవ వేడుకలు మహాభోగ్ భండారో కార్యక్రమన్ని గురువారం ఉస్మానియా యూనివర్సిటీలో ఎస్సీ ఎస్టీ సెల్ డైరెక్టర్ ప్రొఫెసర్ మంగు నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వేడుకల్లో భాగంగా ఓయూలో ఎన్ సీసీగేట్ నుండి ఆర్ట్స్ కళాశాల వరకు బంజారా నృత్య ప్రదర్శనలతో భారీ ఎత్తున ర్యాలీ నిర్వ హిం చారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంపీ సీతారామ్ నాయక్, సింగరేణి సీఅండ్ ఎండి బలరాం నాయక్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సేవాలాల్ మహారాజ్ జయంతిని అధికారికంగా నిర్వహించడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. సంత్‌సేవాలాల్ జయంతిని అప్షనల్ హాలిడే గా కాకుండా సాధారణ సెలవు దినం గా ప్రకటించాలచి, దేశ వ్యాప్తంగా ఆయన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని సంత్ సేవాలాల్ జీవిత చరిత్రను ఒక పుస్తక రూపంలో రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓయూ వీసీ ప్రొ.డి.రవీందర్,హయ్యర్‌ఎడ్యుకేషన్ చైర్మెన్ ప్రొ.ఆర్. లింబాద్రి,రిజిస్ట్రార్ ప్రొ. లక్ష్మీనారాయణ, ప్రొ.రెడ్యానా యక్, ప్రొ.రాజేందర్‌నాయక్ ఇరిగేషన్ డిపార్ట్మెంట్ రాములు నాయక్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొ. గణేష్, హెడ్ డా. చంద్రునాయక్, బీసీసెల్ డైరెక్టర్ సిహెచ్‌వెంకటేశ్వ ర్లు, ప్రొపెసర్స్,విద్యార్థులు, ఉద్యోగులు భారీగా పాల్గొన్నారు.

గిరిజన ఆరాధ్య దైవం సంత్ శ్రీశ్రీశ్రీ సేవాలాల్ మహరాజ్ 285వ జయంతి ఉత్సవాలు గురువారం ఉప్పల్ హబ్సిగూడా డివిజన్‌లో భోగబండారాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హబ్సిగూడాలో భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మేడ్చల్-మల్కాజిగిరి జిల్లా యూవజన కాంగ్రెస్ అధ్యక్షులు కంది శ్రవణ్‌రెడ్డి, హబ్సిగూడా మాజీ కౌన్సలర్ గోవర్ధన్ నాయక్, హబ్సిగూడా డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్-సెక్రటరీ ధర్మేందర్ నాయక్(ధర్మా) కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అన్ని యూనివర్సిటీల్లో జెనెటిక్, బయోటెక్నాలజీని పీజీ కోర్సులో ప్రవేశపెట్టాలి

- డా.ప్రేమ్ కుమార్



నవతెలంగాణ-ఓయూ

అన్ని యూనివర్సిటీలలో జెనెటిక్, బయోటెక్నాలజీని పీజీ కోర్సుల్లో ప్రవేశపె ట్టాలని తెలంగాణ రీసెర్చ్ స్కాలర్స్ ప్రెసిడెంట్ డాక్టర్ ప్రేమ్ కుమార్ కోరారు. తెలంగాణలో ఉన్న యూనివ ర్సిటీలో చాలావరకు జెనెటిక్స్ బయోటెక్నాలజీ కోర్సు లేవని వాటి ప్రాముఖ్య తను గురించి వెంటనే ప్రతి యూనివర్సిటీ ఈ రెండు కోర్సులను ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. కరోనా సమయంలో ను ఈ కోర్సు చదివిన విద్యార్థులు ఆయా హాస్పిటల్లో చేసిన కృషి మరువలేనిదని, ప్రపంచ దేశాల్లో వ్యాక్సిన్ ప్రిపరేషన్ పరిశోధన వంటి విభాగాల్లో అభివృద్ధి చెందడంలోఇవి ఎంతగానో ఉపయో గపడ్డాయని డాక్టర్ ప్రేమ్ కుమార్ డిమాండ్ చేశారు. ఈ విషయంపై త్వరలో అన్ని యూనివర్సిటీ వీసీలకు రిప్రజెంటేషన్ ఇవ్వబోతున్నట్లు ఆయన తెలిపారు.



ద సౌత్, వెస్ట్‌జోన్ డీసీపీగా గురువారం బాధ్యతలు చేపట్టిన డీ.ఉదయ్‌కుమార్‌రెడ్డి.

నవతెలంగాణ-సిటీబ్యూరో

ఫ్రెండ్స్ కామెడీ క్లబ్ నవ్వుల విందు

నవతెలంగాణ-కల్చరల్

అర్.టీ.సీబస్‌పై ఎన్నో కార్టూన్స్ జోకులు గతంలో వచ్చాయి. ఫ్రెండ్స్ కామెడీ క్లబ్ నిర్వహణలో జరిగిన సరదాగా నవ్వుకుందాం రండిలో సరికొత్త జోకులు స్కిట్స్ లో కళాకా రులు పేల్చారు. శ్రీ త్యాగరాయ గానసభ లోని కళా లలిత కళా వేదిక పై ఫ్రెండ్స్ కామెడీ క్లబ్ నిర్వహణలో అర్‌టీ.సీతో పాటు ఇంటర్వ్యూ,పేకాట రాదు, బెంగుళూర్ బావమరిది సంభాషణ వంటి స్కిట్స్ ను జే.ఎల్. నరసింహం, చమత్కార కవి కామేశ్వర రావు తో పాటు రమణ, ఎల్.ఎస్.అర్. కె. మూర్తి చలపతి నటులు మల్లాది భాస్కర్ నిట్టల శ్రీరామ మూర్తి తదితరులు ప్రదర్శించి ప్రేక్షకులకు నవ్వుల విందు చేశారు.

సాహిత్యమే ప్రాణంగా కృషి సాహిత్య సంస్థల గురించి తప్పక తెలుసుకోవాలి

- హైదరాబాద్ నేషనల్ బుక్ ఫెయిర్‌లో వక్తలు



నవతెలంగాణ-ముషీరాబాద్

ఆధునిక తెలుగు సాహిత్యాన్ని అంచనా వేయాలంటే శతాబ్ద కాలం నుంచి ఈ నేలపై సాహిత్యమే ప్రాణంగా కృషి చేసిన సాహిత్య సంస్థల గురించి తెలుసుకోవాలని పలువురు ఆచార్యులు, సంపాదకులు తెలిపారు. హైదరాబాద్ బుక్ ఫెయిర్ రవ్వా శ్రీహరి వేదికపై సీనియర్ జర్నలిస్ట్ టీవీఆర్ కృష్ణ పరిశోధన చేసిన గ్రంథం 'ఆధునిక తెలుగు సాహిత్య సంస్థలు' గ్రంథాన్ని ప్రముఖ సాహితీవేత్త నరహరి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ఆంధ్రజ్యోతి దినపత్రిక సంపాదకుడు కే. శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ సాహిత్య చరిత్ర తెలుసుకోవాలంటే విజ్ఞాన చంద్రిక గ్రంథం నుంచి విరసం వరకు, శ్రీకృష్ణ భాషాంధ్ర నిలయం నుంచి అరసం వరకు, తెలంగాణ రచయితల సంఘం వరకు తెలుసుకోవాలన్నారు. శతాబ్ద కాలంలో తెలంగాణ నేలలో వందలాది సంస్థలు సామాజిక వికాసానికి ఎంతో కృషి చేశాయన్నారు. డి. చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ సాహితి సంస్థలు కొన్ని రాజకీయ సిద్ధాంతాలతో, కొన్ని సాధారణ సంస్థలుగా, కొన్ని ఉద్యమ నేపథ్యాలతో కృషి చేశాయని తెలిపారు. ప్రముఖ కవి నాళేశ్వరం శంకర్ మాట్లాడుతూ. కవి సమాజానికి వంతెన లాంటి వాడని, సాహితీ సంస్థలు నది లాంటి వారని తెలిపారు. ఈ సభకు ప్రొఫెసర్ లలితా దేవి, హైదరాబాద్ బుక్ ఫెయిర్ అధ్యక్షులు జూలూరు గౌరీ శంకర్, ప్రొఫెసర్ రజిని, రాపోలు సుదర్శన్, గ్రంథ రచయిత టీవీఆర్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

దళిత తాత్వికతకు కేంద్రం పద్మారావు కవిత్వం..

- పద్మశ్రీ కొలకలూరి ఇనాక్,
హైదరాబాద్ బుక్ ఫేర్ అధ్యక్షులు జూలూరు గౌరీ శంకర్



నవతెలంగాణ-ముషీరాబాద్


ఐదు దశాబ్దాలుగా సమాజ, సాహిత్యాలపై కత్తి పద్మారావు చెరగని ముద్ర వేశారని పద్మశ్రీ కొలకలూరి ఇనాక్ అన్నారు. లోకాయిత ప్రచురణ ఆధ్వర్యంలో హైదరాబాద్ బుక్ ఫెయిర్ రవ్వా శ్రీహరి వేదికపై డా.కత్తి పద్మారావు రచించిన "ఈ దేశం మాది" కవితా సంపుటి ఆవిష్కరణ సభ జరిగింది. ఈ సభలో ముఖ్య అతిథిగా ఆచార్య కొలకలూరి ఇనాక్ హాజరై మాట్లాడుతూ కత్తి పద్మారావు రాయడానికే పుట్టినట్లు నిరంతరం సృజనలో మునిగి తేలుతూ సమాజాన్ని చైతన్యవంతం చేస్తుంటాడన్నారు. సుప్రసిద్ధ సాహితీవేత్త జూలూరు గౌరీ శంకర్ మాట్లాడుతూ ఈ దేశం మాది కవితా సంపుటి దళిత తాత్త్విక చింతనకు మార్గదర్శకంగా నిలుస్తుందన్నారు. పద్మారావు కవిత్వం విశ్వ వీధుల్లోకి ప్రయాణించే స్ఫూర్తిని అందిస్తుందన్నారు. ఈ దేశం మాది దళిత సాహిత్యానికి బైబిల్ లాంటిదని తెలిపారు. సమకాలీన పరిస్థితుల్లో తాడిత, పీడిత శక్తులు 'ఈదేశం మాది' అని గర్జించాల్సిన అవసరాన్ని పద్మారావు తన కవిత్వంలో గుర్తు చేశారని అన్నారు. సభకు అధ్యక్షత వహించిన ప్రభుత్వ సిటీ కళాశాల తెలుగు శాఖ అధ్యక్షులు డా.కోయి కోటేశ్వరరావు మాట్లాడుతూ బుద్ధుడు, మహాత్మా పూలే డా.అంబేద్కర్ లాంటి భారత దేశ వైతాళికుల దృక్పథాన్ని తన వక్తృత్వం, కర్తృత్వం , నేతృత్వం ద్వారా ప్రపంచానికి చాటి చెబుతున్నారని అన్నారు. కేంద్ర సాహిత్య యువ పురస్కార గ్రహీత డా.పసునూరి రవీందర్ మాట్లాడుతూ పద్మారావు కవిత్వంలో ప్రత్యామ్నాయ అలంకార శాస్త్రం కనబడుతుందన్నారు. ఉర్దూ విశ్వవిద్యాలయం హిందీ శాఖ అధ్యక్షులు ఆచార్య జి.వి రత్నాకర్, గడ్డం విజయ రావు, కత్తుల కిషోర్ తదితరులు సభలో పాల్గొన్నారు.

ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ రవికి సన్మానం



నవతెలంగాణ-ముషీరాబాద్

ముషీరాబాద్ పోలీస్ స్టేషన్ కొత్తగా నియమితులైన సర్కిల్ ఇన్‌స్పెక్టర్ రవిను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు. బీఆర్ఎస్ నాయకుడు పూస గోరఖ్నాథ్ గంగపుత్ర, నగర నాయకుడు గాండ్ల మీసాల ప్రసాద్, గంగపుత్ర శాలువాలతో సత్కరించారు.



మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి మోహన్ యాదవ్‌ని మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన మాజీ మంత్రి సి.కృష్ణయాదవ్
నవతెలంగాణ-అంబర్‌పేట

చిన్నారులను ఆకట్టుకున్న వెంట్రిలాక్విస్ట్ ప్రదర్శన



నవతెలంగాణ-ముషీరాబాద్

ఎన్టీఆర్ స్టేడియంలో జరుగుతున్న హైదరాబాద్ నేషనల్ బుక్ ఫెయిర్‌లో యుద్ధనౌక గద్దర్ ప్రాంగణం రవ్వ శ్రీహరి వేదికపై ప్రముఖ వెంట్రిలాక్విస్ట్(మాట్లాడే బొమ్మ ప్రదర్శన) నిపుణులు ప్రతీక్ తన అద్భుత ప్రదర్శనతో చిన్నారులను ఆకట్టుకున్నారు. కాసేపు ప్రాంగణాన్ని చిన్నారుల చిరునవ్వులతో ముంచేస్తారు. హైదరాబాద్ బుక్ ఫెయిర్ కేవలం పుస్తకాలకు మాత్రమే నిలయం కాకుండా ఇటువంటి కళాకారులకు కూడా ఎంతోమందిని ప్రపంచానికి పరిచయం చేస్తూ వారిలోని ప్రతిభను వెలికి తీస్తూ నూతన ఉత్తేజాన్ని నింపుతుంది.



IN THE HIGH COURT JUDICATURE FOR THE STATE OF TELANGANA AT HYDERABAD
CRP No. 3650/2023

Between:
Smt K.Aruna Kumari ..Petitioner
Vs.
M/s. Amulya Dwellings Pvt.Ltd., Hyderabad Rep - by Managing Director, P. Ritesh Reddy,S/o. P. Rameshwar Reddy Off: 81A/F, MLA's Colony, Road No 12, Banjara Hills, Hyderabad . ...Respondent

The above mentioned Civil Revision Petition is filed in the High Court for the State of Telangana challenging the order passed by the First Additional Jr .Civil Judge at Vikarabad , in I A No. 478/2022 OS No. 90/2021. The Honourable High Court directed the service of notice in the Respondent however the notices sent were returned unserved . The Hon'ble High Court therefore permitted the petitioner to take out Notice through Newspaper Publication. The matter stands posted to 23/02/2024 for appearance of the Respondent. Hence this notice

(By order of the Honourable High Court for State of Telangana at Hyderabad)
Ch. Samson Babu
Counsel for the Petitioner
Victoria Chambers, J N Road, ABIDS
Hyderabad 500001

IN THE COURT OF THE HON'BLE I ADDNL. JUNIOR CIVIL JUDGE, CUM XII AMM MEDCHAL, MALKAJGIRI DISTRICT AT : KUKATPALLY
O.S.No.831 of 2022

Between: Canara Bank, Balanagar Branch, # 6-3-144,1st floor, Jahanara Kareem Complex, Balanagar, Telangana-500037 ...Plaintiff
AND
1. M/s MYR Travels, Represented by its Proprietor Smt. B. Nagalaxmi W/o B. Anandam H.No. 1-9-35/5/1, Plot no.120, Ravindranagar colony, Habsiguda, Uppal, Medchal Malkajgiri District Telangana State - 500007
2. Smt. B. Nagalaxmi W/o B. Anandam aged about 35 years Occ: Business, R/o H.No.3-5-99, Plot No. 804/1, Vivekanandanagar Colony, Kukatpally Village and Mandal Medchal Malkajiri District, Telangana State - 500072 ...Defendants

The above named plaintiff filed the above suit against you for recovery of money before the Hon'ble Court. The summons/notice sent to you were returned unserved. Therefore the Hon'ble Court ordered substituted service of summons to you by way of publication.
Therefore take notice the above case is posted to 28th March, 2024 for your appearance either personally or through an Advocate at 10.30 AM, failing which ex-parte orders will be pronounced against you by the Hon'ble Court

(BY THE ORDER OF THE COURT)
Sd/- DARAM SRINIVASULU, Advocate
Flat No.206, Krishna Towers, H.No. 6-4-32, Balanagar X Road, Hyderabad
Cell:9391174262

PUBLIC NOTICE

General Public are hereby informed that my client Smt. M. Ramadevi, W/o. M. Mahendhar Reddy, R/o. Sy. No. 57, Plot No. 253/G, Samshiguda, Kukatpally Mandal erstwhile Balanagar Mandal, Medchal-Malkajgiri District is the absolute possessor and owner of the said Survey Number as per Mandal Revenue Officers Proc. No. B/2091/98, Dt: -05-1999. My client & 9 others have equal shares as per the office record.

In the aforesaid circumstances my clients are giving public notice at large to whom so ever it may concern not to enter into any type of transactions of the said property if so, they are held responsible for their illegal activities / transactions on the other hand. My clients will initiate civil and criminal proceedings against any such third parties.

Sd/- MANGU RAJ KUMAR
Advocate
C/o. H.No. 4-7-273,
Esamia Bazar,
Hyderabad- 500027,
Cell: 7993366100
Date : 16-02-2024

IN THE COURT OF THE HON-BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, AT: MEDCHAL
E.P.NO. 21 OF 2023

Between:
M/s. Sri Tirumala Mess,
Represented by its Proprietor
N.Shailaja ...... Decree Holder
A N D
Sri. Balaji Hospitality Services
Rep.by. its Proprietor
Kulari Srinivasulu ...... Judgement Debtor

NOTICE

To,
Sri. Balaji Hospitality Services Rep.by. its Proprietor Kulari Srinivasulu S/o. Venkata Subbaih, Age about 33 years Occ: Proprietor of Sri Balaji Hospitality Services R/o.H.No : 33-121/A/5, R.G.Nagar, IDA Jeedimetla Qutbullapur Mandal, Medchal-Malkajgiri district - Judgement Debtor

That the Decree Holder filed suit for Recovery of Money before Hon'ble court and that as notice through court is not served on you (Judgment Debtor) the Hon'ble court was pleased to order notice to you on 29-01-2024 and posted the matter for your appearance on 28-02-2024 at 10.30 either personally or through advocate to answer the claim of the plaintiff falling of which the case will be heard and decided in your absence in accordance with law basing on record.
Given under my hand and seal of the court on this day 29-01-2024 at Medchal

Sd/-
PRL. JUNIOR CIVIL JUDGE
AT MEDCHAL

IN THE COURT OF THE HON'BLE PRINCIPLE SENIOR CIVIL JUDGE, RANGA REDDY DISTRICT AT L.B NAGAR
O. S. NO. 67 OF 2024

BETWEEN:
Ch.Krishna & others. ...Plaintiff/s
AND
1.The Thasildar, Saroor Nagar, Ranga Reddy district
2. All concerned. ...Defendant/s

NOTICE

To
All concerned
The Plaintiffs had filed the above suit against defendants for declaration of plaintiffs as legal heirs of late Smt.Ch.Anitha, who died on **1-9-2018** for the suit schedule property A-G before the Hon'ble Principle Senior Civil Judge, Ranga Reddy District Court at L B Nagar and posted to **20-3-2024 at 10.30 a.m.**
Any person having any claim or objection they may appear either in person or through counsel before the Hon'ble Principle Senior Civil Judge, Ranga Reddy District Court at L B Nagar and posted to **20-3-2024 at 10.30 a.m.** failing which the matter will be decided in your absence as per law.

//BY ORDER OF THE HON'BLE COURT//
CH. LAKSHMINARAYANA
MD. HABIB, D.PADMA
B.SAI SUJITH
ADVOCATES
502, Swarna Palace Green Hills colony, Road no 4g, Kothapet Hyderabad - 500 102
Cell: 76758 29699,94404 76239

IN THE COURT OF HON'BLE XIV ADDL. JUNIOR CIVIL JUDGE CUM XIV ADDL.METROPOLITAN MAGISTRATE: R.R.DISTRICT: AT: L.B.NAGAR
O.S.NO. 73 OF 2024

BETWEEN:
N.Yadhamma & others ...Plaintiffs
AND
All concern & another ...Defendants
TO
All concern (Defendant No.1)

NOTICE

Take notice that the Plaintiffs filed the above Suit against you and Defendant No.2 before the above Hon'ble Court to declare them as legal heirs of deceased Nukala Peddulu to succeed his Suit Schedule Property bearing Plot No.431/C admeasuring 200.sq. Yards in Survey Nos.58 part and 59, situated at Ganesh Nagar II, Gunthapally Revenue Village, Majidpur Grampanchayath, the then Hayathnagar Mandal, at present Abdullapurmet Mandal, R.R. District, bounded by: **NORTH:** 30 feet wide Road; **SOUTH:**Plot No.410/C; **EAST:**30 feet wide road; **WEST:** plotNo.431/B and the above case is posted to **05/03/2024** for your appearance. Make it convenient to appear on **05/03/2024 at 10.30 AM** before the above Hon'ble Court either in person or through Advocate, otherwise, the matter will be decided in your absence.

//BY ORDER OF THE HON'BLE COURT//
K.BHOOPATHI RAO
SMT.P.SARASWATHI
ADVOCATES
Flat No.201, II Floor, Archies Metro, Shivaganga Colony, L.B. Nagar, Hyderabad
COUNSEL FOR PLAINTIFFS
Cell No.9246370475

IN THE COURT OF THE HON-BLE XVII SENIOR CIVIL JUDGE CITY CIVIL COURT AT : HYDERABAD
E.P.No. 135 of 2023
IN
O.S No 2149 OF 2009

BETWEEN:
P. Laxman Rao ... Decree-Holder
AND
Y. Chandrasekhar and another ....Judgment-Debtor
To the Public at large

Notice is hereby given to the general public that the attached immovable property the portion of House No. 17-1-30/1/D, Edi Bazaar, Hyderabad will be sold in public auction by the Court Bailiff of the above said Honorable court on 28-03-2024 at 2.30PM in the court hall of the Hon'ble XVII SENIOR CIVIL JUDGE, CITY CIVIL COURT, HYDERABAD.

SCHEDULE OF PROPERTY

All that the portion of House No. 17-1-30/1/D, Edi Bazaar, Hyderabad admeasuring 43.47 Sq. Yards or 36.34 Sq. Mts bounded by:North: Portion of House
South: House of Somaiah
East: 60' wide Road
West: Portion of House
The terms and conditions with regard to the above said public auction may be ascertain from the Bailiff of the Court.

// BY ORDER OF THE COURT //
S. AMARENDER REDDY
ADVOCATE
#H. No. 4-9-776/AR/P9, Plot. No.9, Road No.1, Anjali Residency, Bagh Hayath Nagar, Near Veeranna Gutta, Hayath Nagar, R.R. Dist. 501505
Cell No: 9849418837

IN THE COURT OF THE HON'BLE I Addl JUNIOR CIVIL JUDGE :: AT SANGAREDDY
I.A.No. 691 of 2023
In
O.S.No 524 of 2023

Between:-
Smt.Eti.Sridevi ...Plaintiff
A N D
R.Radha and others ...Respondents
To,
1. Smt.R.Radha w/o Late Ramali Rama Rao, Age;major, Occ; Household, R/o plot No.893,(S.P.) Sri Krishna Devaya Nagar, behind DSP School Vanastalipuram, Hayathnagar, K.V.Rangareddy District 500070. ...Respondent No.1

Notice

Take notice that, the plaintiff filed the civil suit,suit for declarationagainst youand others and the same is stands posted to 29-02-2024at 10.30 a.m., for your appearance before the Hon'blel Addl Junior Civil Judge at Sangareddy, hence you are hereby directed to appeareither in person or through an advocate. In default of your appearance on that day the matter will be decided on merits.

//BY ORDER OF THE COURT//
M.Chandana
Jasbeer singh
M.Maheshwari
Advocates/HYD

IN THE COURT OF THE HON'BLE PRL. JUNIOR CIVIL JUDGE: RANGA REDDY DISTRICT AT: HAYATHNAGAR
O.S.NO. 648 OF 2022

BETWEEN:
Yerra Masaiah ...Plaintiff
And
Putluri Krishna Chaitanya &others ...Defendants
To,
D-2. Chavan Narender, S/o.late Chavan Pandurangam, R/o.H.No. 13-2-267/A/43, Shivalai Nagar, Puranapool, Hyd-500006
D-3. Chavan Madhu, S/o.late Chavan Pandurangam R/o.H.No. 13-2-267/A/43, Shivalai Nagar, Puranapool, Hyd-500006
D-4. Katta Manoj, S/o.K.Sai Reddy, R/o.Dwarakamainagar Colony, Vanasthalipuram, Hyd-500070

Take notice that the Plaintiff herein filed a suit for Perpetual Injunction and declaration of the reistered sale deeds vide Doct.No.2719/ 2000 dt.20-04-2000, 8284/2002 dt.09-11-2022 and 8285/2002 dt. 09-11-2002 as null and void. The above suit is posted **on26-02-2024 at 10:30 A.M.** for your appearance. You may appear in person or through Advocate, otherwise the proceedings may proceed in your absence.

SCHEDULE OF PROPERTY

All that the Open Plot No.45 admeasuring an area of 200 Sq. yards equivalent to 167.23 Sq. Mtrs., in Sy.No.196, Near Doctors Colony situated at Bagh Hayath nagar Village, Hayathnagar Rev. Mandal, Ranga Reddy District, under Ward No.4, Block No.9 of GHMC Hayathnagar Circle and bounded by: **NORTH :** Plot No.46, **SOUTH :** Plot No.44, **EAST :** 25 ft. wide road, **WEST :** Plot No.36

//BY ORDER OF THE COURT//
AKKINEPALLY RAM GOPALRAO
ADVOCATE,
H.No.11-8-92/11, Kranthinagar, Saroornagar, Hyderabad-500 035.
Counsel for Plaintiff

LOST OF PASSPORT

I Relangi Sravya D/o R L Sudharsan R/O H NO 83 (N) Street no 4 Gandhi nagar south vanastalipuram ,Hyderabad 70 Have lost my pass port no **HY2070609448917** while traveling in Bus if find any body please call 9063020563.

మహారాజశ్రీ ఒకటవ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో,ఒంగోలు
OS.No.No.21/2023
కటారు మోహన్ రాజు ... ప్లెయింటిఫ్
Vs
గొట్టిపాటి చంద్రశేఖర్ బాబు ...డిఫెండెంట్
To,
...ప్రతి వాది-
గొట్టిపాటి చంద్రశేఖర్, తండ్రి వీరయ్య, వయస్సు 40 సంవత్సరాలు,హిందు, వ్యాపారం,వ్యవసాయం, R/o వైజారిపూరు గ్రామం(పోస్టు) కొలకపాడు మండలం, బాపట్ల జిల్లా, పాత ప్రకాశం జిల్లా.
పై నెంబర్ దావా లో శ్రీ కోర్టు వారు మీకు అనేక పర్యాయములు నోటీసులు పంపగా మీరు తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టు వారు మీకు నోటీసు నిమిత్తం 11-03-2024 నకు వాయిదా వేసి యున్నారు. కావున ఆ రోజు ఉదయం 10 గంటల 30 నిమిషాలకు పై తెలిపిన కోర్టు లో మీరు స్వయంగా గాని లేదా లాయర్ గారి ద్వారా గాని హాజరై మీకు గల అక్షేపణలు తెలుపుకొనవలెను లేని యెడల మీ పరోక్షముగ తీర్మానించ బడును అని తెలుపుటైనది.
// కోర్ట్ వారి అనుమతి మేరకు //
ఇట్లు,
సిహెచ్.నాగేంద్రం
యంయస్సి
అడ్వకేట్,
ఒంగోలు.
సెల్.9247125145.

IN THE COURT OF THE HON'BLE PRL.JUNIOR CIVIL JUDGE-CUM-XIV ADDL. METROPOLITAN MAGISTRATE RANGA REDDY DISTRICT AT: HAYATHNAGAR
O.S.NO.77 OF 2024

BETWEEN:
Bodakar Sarvamangala & Others ...Plaintiffs
AND
1.P.Sekhar
2.All concerned ...Defendants

You are hereby informed that Plaintiffs in the above suit had filed in the above said Hon'ble Court seeking for the relief of declaration of legal heir status pertaining to the property of late Bodakar Venkat Rao @ B.Venkat Rao i.e., house bearing door No.4-12-407(New) H.No.4-12-14/3 (old), PTI No. 1030401133 constructed on the middle part of Plot No.34, admeasuring 133.3 Sq. Yards, equivalent to 111.45 Sq.Meters, in Sy.No. 227(Part) situated at Bagh Hayathnagar Village, Hayathnagar Revenue Mandal, Ranga Reddy District bounded by, **North:** Plot No.34 (Northern Part); **South:** Plot No.34 (Southern Part); **East:** High Court Employees Housing Society **& West:** 30' Wide Road and the same is stood posted **to 05.03.2024.** If any person(s) had any objection to it, he/they may approach the above said Hon'ble Court by **10.30a.m., on 05.03.2024** either in person or through their counsel duly instructed. Otherwise, the matter will be decided exparte.

//BY ORDER OF THE COURT//
GAJJALA VENKATA REDDY
ADVOCATE
Chamber of Lawyers' Collective Plot No.80/B, H.No.11-13-177/1 Road.No.3, Green Hills Colony, Kothapet, Hyd.-500102
Mobile No: 9989286688

IN THE COURT OF HON'BLE PRINCIPAL JUNIOR CIVIL JUDGE, RANGA REDDY (DIST) AT: RAJENDRANAGAR
O.S.NO.78 OF 2024

BETWEEN:
1.Sri.Jonnavittula Narasimha Sastry S/o.J.Krishna Murthy Aged about: 62 years, Occ: Pvt Service,
2.Ms.Mythri Jonnavittula D/o.Sri. Jonnavittula Narasimha Sastry Aged about: 30 years, Occ: Pvt Employee, R/o.15671, Rennyson Way, San Diego, CA-92127, USA. (The plaintiff No.2 is being represented by her father and SPA holder Mr.Narasimha Sastry Jonnavittula S/o.J.Krishna Murthy Aged about: 62 years, Occ: Pvt Service, R/o Flat No.802, Bock -B, Muppe Akshaja Crown Apartment, Sai Baba Temple Road, Narsingi, Ranga Reddy (Dist))
3.Ms.Mounika Jonnavittula D/o.Sri. Jonnavittula Narasimha Sastry Aged about: 27 years, Occ: Doctor All R/o.Flat No.802, Block-B, Muppe Akshaja Crown Apartment, Sai Baba Temple Road, Narsingi, Ranga Reddy (Dist) ...Plaintiffs
And
1.The Tahasildhar, Gandipet Mandal, Ranga Reddy (Dist).
2. All Concerned ...Defendants

Please take notice that the above Plaintiffs have filed above suit against you for status declaration that they are the legal heirs of deceased Late Smt Jonnavittula Sailaja W/o Jonnavittula Narasimha Sastry died on **27-08-2020** and the said case is stands posted on **07-03-2024** for your appearance. So if anybody have any objection for the same may appear before above Hon'ble Court on **07-03 -2024 by 10.30 A.M** by person or through advocate otherwise the matter will be decided exparte.

(BY ORDER OF THE COURT)
BAVANDLA SATYANARAYANA
M.SHEKAR, LAVANYA
ADVOCATES
Off Flat No.110, H.No.11-1580, Street No.8, Classic Residency, Mylargadda, Chilkalguda, Secunderabad 9848070554.

IN THE COURT OF THE I ADDITIONAL JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT: AT: MALKAJGIRI
O.S.NO.30 OF 2024

BETWEEN:
1.Goteti Sai Lakshmi
2. Goteti Sudhamayee ...Plaintiffs
AND
Mandal Revenue Officer, Malkajgiri Mandal and another ...Defendants
TO,
1.The Mandal Revenue Office, Malkajgiri Mandal, FGMP + HH 7, Defence Colony Road Saptagiri Colony, Defence Colony,Neredmet, Secunderabad-500 056
2.All Concerned. ...Defendants.

It is hereby informed that the plaintiffs above named have filed O.S.No.30 of 2024 declaring them i.e., Goleti Sa Lakshmi and Goleti Sudhamayee are the legal heirs of late Goteti Venkatadri Sailesh who expired **on 31.10.2020** in Vivekanandapuram, Sainikpuri, Malkajgiri, Hyderabad, and for other reliefs.
Any person or persons, having any objection may cause their appearance before the Hon'ble I Additional Junior Civil Judge, Medchal-Malkajgiri District: at Kushaiguda, **on 11.03.2024 at 10.30 a.m.** failing which the Hon'ble Court may pass appropriate orders.

RASHEEDA THABASSUM
ADVOCATE
flat No.102, Narven's Vaishno Sudham 6-3-1089 & 1089/A, Gulmohar Avenue Somajiguda, Hyderabad-500 082 Mobile No:9391317675

PUBLIC NOTICE

The General public are hereby informed that **Sri.Gudla Jeevan Kumar S/o.Gudla Veerabhadraiah,** has approached M/s Shriram Finance Ltd, Basheerbagh Branch, Hyderabad, for depositing her title deeds vide Registered Sale Deed **Doct. No.51 of 2024, dated 03-01-2024,** by way of equitable mortgage in respect of schedule property for securing her future liability towards the loan amount. If any person or persons are having any objections, right, claim, title, interest over the schedule property they shall approach the undersigned with certified copies of documents in support of their claim within **(7) days** from today, failing which the loan amount will be sanctioned to **Sri. Gudla Jeevan Kumar S/o Gudla Veerabhadraiah,** and no claim or no objection of any nature thereafter will be entertained thereafter. Hence the notice.

SCHEDULE OF THE PROPERTY

All that the Eastern part of the Open Land in Survey No:64A, admeasuring in 230 Sq. Yds, or is equivalent to 192.28 Sq. Mtrs, Situated at Hydernagar Village, Kukatpally Mandal, Under GHMC Kukatpally Circle, Medchal-Malkajgiri District, Telangana State and Bounded as follows: **NORTH** : Survey No:172
SOUTH : High Tension Line With Road,**EAST** : Survey No:64/A/Part
WEST : Western Part of Open Land in Sy.No.64/A

FOR NOMOSVISTAS, THE LAWYERS, GOVARDHAN VENU, ADVOCATE & CEO
C-701 Skyline & Sterling Residency, Basheerbagh, Hyderabad 29.Mob:-9849091266

PUBLIC NOTICE

The General public are hereby informed **Sri. Totakura Srinivasa Rao S/o Totakura Babu Rao** aged about 54 years, Occ: Business. R/o 3-195, Suraram Colony, Quthubullapur Mondal, Medchal-Malkajgiri District approched my clint M/S. Shriram Finance Ltd, Himayathnagar Branch, Hyderabad to obtain Loan by way of creating mortgage the below mentioned property.by way of deposit of original title deed No.24886/2019, dated 24.10.2029 And 33648/2022, Dated.16.12.2022 regd, by S.R.O Quthubullapur in the faviour with my clint towards secure the loan amount If any persons or Financial institutions have any objection claim or intrest or Right in below mentioned property approch the undersigned within seven days from the date of this publication, otherwise my clint will proceed with the transaction

SCHEDULE OF THE PROPERTY
(As Per Sale Deed No: 24886/2019)

All that the Residential H No.03-043 (PTIN No: 1150200747) Admeasuring 142.00 Sq. Yards, or Equivalent to 118.71 Sq.Mtrs With Plinth Area 400 Sft., Of CC, Covered Under Block No.03 And Ward No.01 Survey No. 108, Situated at Suraram Colony And Suraram Village, Quthubullapur Mandal Under the GHMC Limit Medchal-Malkajgiri District, under S.R.O. Quthubullapur and Bounded by
NORTH : House. No. 03-037,
SOUTH : 20-0" Wide Road,
EAST House. No. 03-44,
WEST : 20-0" Wide Road.

SCHEDULE OF THE PROPERTY
(As Per Sale Deed No: 33648/2022)

All that the House Bearing No. 03/043/A (PTIN No: 1250113922), Old House No. 03-043/Part),on Plot No. 811/part (eastern Side) Admeasuring 71.00 Sq. Yards... or 59.35 Sq.Mtrs.. With Plinth Area Of 1680.0 Sft of RCC. (G+2),(560.0 Sft.., in Ground Floor + 560.0 Sft., In First Floor + 560.0 Sft., in Secound Floor)., In Survey No 107., Situated at Suraram Colony of Suraram Village. Quthubullapur Mandal,Under GHMC Limit, Medchal-Malkajgiri District, Telangana State., And Bounded As Fallows,NORTH: Plot No. 806,
SOUTH : 20'-0" Wide Road
EAST :: Plot No. 810,
WEST :: House No. 3-43/Part On Plot No.811/part (west part).

N.V.RAMANA MURTHY,
B.COM., LL.B.,
ADVOCATE
PHONE: 9440142424
1-2-215/15/2,
DOMALGUDA,

IN THE COURT OF THE HON'BLE II ADDL DISTRICT JUDGE SANGAREDDY
M.V.O.P.NO.: 405 OF 2018

Between
Chakali Sailu ...Claimant
And
Chakal Subhash and another ... Respondents
To
Chakali Subhash S/o Ch. Vittal, aged 26 years Occ: Owner-cum-Driver of Toofan Cruiser bearing No AP-28-TD-6076 R/o H No. 9-98/1, Ram Nagar Colony Medchal village & District.

WHEREAS the claimant filed the above case, claiming compensation for the injuries sustained by him in motor vehicle accident involving your vehicle against you and another. The case is posted to 29-02-2024 for your appearance. You are hereby required to appear on that day at 10.30 am either in person or through pleader, failing which the matter will be decided as per Law.

// BY ORDER OF THE COURT //
B SUR REDDY
Advocate
Sangareddy
Cell: 9849567421

IN THE COURT OF THE II ADDL.JUNIOR CIVIL JUDGE, MEDCHAL-MALKAJGIRI DISTRICT AT: L.B.NAGAR
O.S.NO. 2454 OF 2022

BETWEEN:-
D.Sreeramulu ...Plaintiff
AND
P.Dasaratha & another ...Defendants
To.
1.P.Dasaratha, S/o.Venkataiah, aged about 48 years, Occ: Business,
2.M.Dasaratham, S/o.M.Nagoji, aged about 52 years, Occ: Advocate, Both are R/o.h.no.7-455 /26/27, S.P.Nagar Makala Mandi, Gowlipura, Hyderabad-500053

That the Plaintiff filed the above suit against you seeking for the relief of recovery of money and the summons could not be served in the above suit even though summons were sent several times from the above said Hon'ble Court. Hence you are here by informed that please take the notice of this paper publication and appear before the above Hon'ble Court **on 04.03.2024 at 10.30 A.M.,** either by yourself in person or through your Counsel duly instructed by you. Otherwise the matter will be decided at your absence.

//BY COURT ORDER//
K.ARUN KUMAR
ADVOCATE
H.No.2-46/1 Sri Sri Nagar Colony, Turkayamjal X Road, Abdulla purmet Mandal. Ranga Reddy District, Mobile: 9912118569

డెట్స్ రికవరీ అప్పిలేట్ ట్రిబ్యునల్, కోల్‌కత్తా వారి సమక్షంలో పాత పోస్టు ఆఫీస్ స్ట్రీట్, 7వ అంతస్తు, కోల్‌కతా-700001,
డైరీ నెం.666 ఆఫ్ 2023
(అరైజింగ్ ఔట్ ఆఫ్ ఎస్.ఎ.నెం.177 ఆఫ్ 2022)
డా॥ ఎ.అనుపమ .....అప్పీల్‌దారు
వర్సెస్
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు ఇతరులు ...ప్రతివాదులు
వీరికి..
పట్టపర్ల కిరణ్‌గౌడ్ తండ్రి శ్రీ పి.కృష్ణయ్యగౌడ్, ఫ్లాట్ నెం. 304, 3వ బ్లాక్, సిలికాన్ రిడ్జ్, హైదర్‌గూడ, రాజేంద్రనగర్, అత్తాపూర్, హైదరాబాద్-500048.
(ప్రతివాది నెం.2)
శ్రీమతి పట్టపర్ల కవిత ఎన్‌కె గౌడ్ భర్త పట్టపర్ల కిరణ్‌గౌడ్,ఫ్లాట్ నెం. 304, 3వ బ్లాక్, సిలికాన్ రిడ్జ్,హైదర్‌గూడ, రాజేంద్రనగర్, అత్తాపూర్, హైదరాబాద్-500048. (ప్రతివాది నెం.3)
సమన్లు
1. ఏదైతే, ఎస్.ఎ.నెం.177 ఆఫ్ 2022 తేది మరియు ఆర్డర్ రిలీఫ్‌లో లెర్నెడ్ ప్రిసైడింగ్ ఆఫీసర్, డిఆర్‌టి-2 హైదరాబాద్, తేది.16.08.2022చే జారీచేసిన ఉత్తర్వు మరియు జడ్జిమెంట్‌పై సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002యొక్క సెక్షన్ 18 క్రింద అప్పీల్‌ను అప్పిలెంట్ దాఖలుచేశారు. క్లెయింకు జవాబు ఇవ్వడానికి 20.03.2024న ట్రిబ్యునల్ కన్వీనియన్స్ ప్రకారం ఉ .10.30గం.లకు లేదా ఆ తరువాత సదరు సమయానికి ఈ ట్రిబ్యునల్ సమక్షంలో వ్రాతపూర్వక స్టేట్‌మెంట్‌ను హాజరై దాఖలు చేయుటకు ఇందుమూలంగా మీకు సమన్లు ఇవ్వబడుతున్నవి.
2. ఒకవేళ మీరు ఏదైనా పత్రాలను సమర్పించుటకు ఉద్దేశిస్తే, మీరు వ్రాతపూర్వక స్టేట్‌మెంట్‌తోసహా లిస్ట్‌తో నాటిని మీరు దాఖలు చేయవచ్చును.
3. మీరు నేరుగా లేదా సముచితంగా సూచించిన ప్లీడర్/అడ్వకేట్ ద్వారాగానీ ట్రిబ్యునల్ సమక్షంలో మీరు హాజరైనప్పుడు మీ రిజిష్టర్డు చిరునామా మరియు మెమోను మీరు సమర్పించాలి.
4. మీరు గమనించాల్సిందేమనగా ఇక్కడ పేర్కొన్న తేదిన మీరు హాజరు అగుటలో డిఫాల్ట్ చెందిన విషయంలో, విచారించి మీకు పరోక్షముగా తీర్మానించబడును. తేది.31 జనవరి, 2024న ఈ ట్రిబ్యునల్ యొక్క సీలువేసి నా స్వహస్తాలతో ఇవ్వబడినది.
సం./-
సమన్లు
జారీచేయు అధీకృత అధికారి
రిజిష్ట్రార్
డెట్స్
రికవరీ అప్పిలేట్ ట్రిబ్యునల్, కోల్‌కతా

IN THE COURT OF THE PRL, JUNIOR CIVIL JUDGE, MEDCHAL MALKAJGIRI DISTRICT. AT: MEDCHAL
O.S. No.120 of 2018

Between:-
Smt. Kavalolla Bharathamma & another .. Plaintiffs
And
Akula Venkatesh &others ...Defendants
To,
Sri. Gurram Shanker Reddy S/o. G Sathi Reddy. aged about 63 yrs. Occ: Agril., R/o. H. No. 12-12-588/1, Tarnaka, Secunderabad

Take notice that the above named plaintiffs have filed the above suit for partition and separate possession against the defendants. The said suit is posted on 29-02-2024 for the appearance of Sri. Gurram Shankar Reddy S/o. G Sathi Reddy (Defendant No. 2).
Therefore, the concerned herein summoned to appear before the Hon'ble Junior Civil Judge. Medchal on 29-02-2024 at 10-30 A.M., failing which the above matter will be decided exparte.

// by Order of Court //
M/s. D. RAGHU RAMULU
Advocate
#2-23, Aliabad Village. Shameerpet Mandal, Medchal Malkajgiri District
Ph: 9848282765

IN THE COURT OF I ADDL. JUNIOR CIVIL JUDGE CUM XII JUNIOR CIVIL JUJDGE MEDCHAL MALKAJGIRI DISRICT AT: KUIKAPALLY
O.S.NO. 552 OF 2023

BETWEEN:
Y.Usha W/o.late Y.Chandrasekhar Asged: 65 years Occ: Housewife
Y.Bharath S/o.lateY.Chandrasekhar Aged: 36 years Occ :Business
Y.Annapurnaa W/o.late Y.Venkata Narasimha Rao, Aged: 75 years Occ: Housewife, All are R/o.Plot no.948, Vasanthnagar Kukatpally, HYderabd-500 072 ...Plaintiffs
And
1.The Tahsildar, Kukatpally Medchal Malkajgiri District
2.ALL CONCERNED ...Defendants

NOTICE

This is inform the general public that the plaintiffs have filed the above suit for declaration to declare them as legal heirs of fate Y Chandrasekhar. The suit stands posted to **22-02-2024 at 10,30 am.** If any body has any objections, they may appear before the above said court at Kukatpally **on 22-02-2024 at 10.30 a.m.** either in person or through an Advocate failing which the matter will be decided in your absence as per law.

(ISSUED BY ORDER OF THE HON'BLE I ADDL. JUNIOR CIVIL JUDGE CUM XII JUNIOR CIVIL JUJDGE: MEDCHAL MALKAJGIRI DISRICT AT KUIKAPALLY)
V.S.SOMAYAJULU,
ADVOCATE
C-102, Ashvita Mahindra KPHB Phase 9, KPHB Colony HYD-85
Phn :9849042306/8309117248

IN THE COURT OF THE XII ADDITIONAL DISTRICT JUDGE, RANGA REDDY DISTRICT AT: L.B. NAGAR
O.S.No. 608 of 2023
with
I.A.No. 458/2023 &
I.A.No. 459/2023

Between:
G.Karunakar Reddy ....Plaintiff
and
C.Laxma Reddy and others ....Defendants
To
1. C.Laxma Reddy, S/o. late Venkat Reddy, aged 71 years, Occ.: Business, r/o. 3-6-130/A/30, Sai Ratna Deep, Hyderguda, Himayat Nagar, Hyd - 500 029
2. Kunta Uma, W/o. K.Mohan Reddy, aged 52 years, House hold, r/o. 8-1-99/10, Kattarampur, Karimnagar
3. P. Venkateswara Rao, S/o. P.Bhagwan Rao, aged 58 years, Business, r/o. Plot No. 309/A, Flat G-1, Nirmitee Homes, Road No. 12, MLA Colony, Road No.12, Banjara Hills, Hyd - 500 034
4. E.Srinivasa Rao, S/o. Bhoom Rao, 54 years, Occ.: Service, R/o. USA, rep. by GPA P.Ranga Rao, S/o. late Muralidhar Rao, aged 73 years, agriculture, R/o. 2-10-1179, Flat No.301, Kamala Heavens, Jyothi Nagar, Karimnagar -505001

Please take notice that the above Plaintiff has filed O.S. No. 608 of 2023 against you for Partition along with I.A.Nos. 458/2023 & 459/2023 for ad-interim injunction not to alienate and not to alter the nature of petition schedule property, in which you are arrayed as Respondents/ Defendants 1, 5, 7 & 8. The above suit & IAs. stand posted to 1-03-2024 for your appearance. If you fail to attend the Hon'ble Court on the said date either personally or through Advocate, the same will be decided on merits by setting you ex parte.

// BY THE ORDER OF THE HON'BLE COURT //
M/s. A. ANASUYA, B.Sc., B.L., ADVOCATE
#202, Sai Sudha Residency, H.No. 1-1-336/39/A/3, Vivek Nagar, Chikkadpally, Hyderabad-500 020
Mobile No. 9246106664

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
హైదరాబాద్
శుక్రవారం | ఫిబ్రవరి 16, 2024 | www.navatelangana.com



హైదరాబాద్ నేషనల్ బుక్ ఫేర్‌ను నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం, ఎమ్మెల్యే క్రాంతి కిరణ్ తో కలిసి సందర్శించారు. పుస్తక పఠనం ద్వారా పరిపూర్ణమైన జ్ఞానం సంపాదించుకోవచ్చునని ప్రతి ఒక్కరు పుస్తక పఠనం చేయాలని తెలిపారు. నవతెలంగాణ-ముషీరాబాద్

చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్ బాండ్‌పై ఏర్పాటు చేయాలి



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

తెలంగాణ తల్లి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్ బండ్‌పై ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని విజ్ఞప్తి చేస్తున్నామని ఎంబీసీ జాతీయ కన్వీనర్ కొండూరు సత్యనారాయణ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహాన్ని హైదరాబాద్‌లోని ట్యాంక్‌బండ్‌పై ఏర్పాటు చేయాలని ఎంబీసీ జాతీయ సంఘాల సమితి రాష్ట్ర కమిటీ తరపున సీఎం రేవంత్ రెడ్డికి, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్కకు, రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖా మాత్యులు పొన్నం ప్రభాకర్‌కు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి లేఖలు రాసినట్టు తెలిపారు. మాజీ సీఎం, ఎమ్మెల్యే ప్రతిపక్ష నాయకులు కేసీఆర్ ఐలమ్మ ఉద్యమస్ఫూర్తిని వెలుగులోకి తెచ్చేవిధంగా ఆమె ఉద్యమ చరిత్రను 5వ తరగతి పాఠ్యాంశాల్లో చేర్చడం జరిగిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ తల్లి అంటే చాకలి ఐలమ్మ లాగా ఉండాలని నిండు అసెంబ్లీలో మాట్లాడిన సీఎంకు కృతజ్ఞతలు తెలిపారు.

ప్రభుత్వం ఆర్‌టీసీ డ్రైవర్ల నియామకాల్లో అద్దె బస్సు డ్రైవర్లకు ప్రాధాన్యత ఇవ్వాలి



- రాష్ట్ర అధ్యక్షుడు రేంక రవి

నవతెలంగాణ-సుల్తాన్‌బజార్

ప్రభుత్వం ఆర్‌టీసీ బస్ డ్రైవర్ల నియామకాల్లో అద్దె బస్సు డ్రైవర్లకు ప్రాధాన్యత ఇచ్చి డ్రైవర్ ఉద్యోగాలు ఇవ్వాలని తెలంగాణ ఆర్‌టీసీ అద్దె బస్ డ్రైవర్స్, యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు రేంక రవి అన్నారు. గురువారం కోఠి హనుమాన్ టెక్డి బీసీ సాధి .కారత భవన్‌లో సమావేశం నిర్వహించారు. రాష్ట్ర వ్యాప్తంగా అద్దె బస్సులు నడిపే డ్రైవర్లకు ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వాలన్నారు. గత 15 ఏళ్లుగా ఆర్‌టీసీలో బస్ డ్రైవర్లుగా పని చేస్తున్నామన్నారు. ప్రభుత్వం బస్సు పాస్ సౌకర్యం కల్పించాలన్నారు. సుప్రీంకోర్టు గైడ్ లైన్స్ ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలన్నారు. రాష్ట్రవ్యాప్తం గా వేలాదిమంది డ్రైవర్లను ప్రభుత్వం నియమించే ఆర్‌టీసీ నియమకాల్లో తమను తమకు డ్రైవర్ల ఉద్యోగాలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డికి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు, మంత్రి సీతక్కకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి వంగాల రాజు, కోశాధికారి గొల్లపల్లి రాజు, వర్కింగ్ ప్రెసిడెంట్ దేవేందర్ రెడ్డి, రాష్ట్ర ఇన్చార్జి గడ్డం శ్రావణ్ కుమార్, సహాయ కార్యదర్శి రవీందర్, శ్రీనివాస్, బట్ట శ్యాం, ప్రచార కార్య దర్శి బూడిద నరేష్, ఆర్గనైజ్ సెక్రెటరీ ఏ ఆర్ ప్రసాద్, ఎద్దు ప్రశాంత్, గౌరవ సలహాదారులు కాగితాల బిక్షపతి, శ్రీనివాస్ రెడ్డి ,ఎస్ బాలరాజు ,ఓ రమేష్ ,పాషా, వివిధ జిల్లాల డ్రైవర్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

శాసనాలు లేకపోతే చరిత్రకు శ్వాస లేదు

- డాక్టర్ దామరాజు సూర్యకుమార్
- తెలంగాణ శాసనాలు పుస్తకావిష్కరణ



నవతెలంగాణ-ముషీరాబాద్

శాసనాలు లేకపోతే చరిత్రకు శ్వాస లేదని డాక్టర్ దామరాజు సూర్య కుమార్ పేర్కొన్నారు. కొత్త తెలంగాణ శాసనాలు అనే పుస్తకం ఆవిష్కరణ సభ గురువారం సాయంత్రం హైదరాబాద్ బుక్స్ ఫెయిర్‌లోని రవ్వ శ్రీహరి వేదికపై రామోజీ హర గోపాల్ రచించిన కొత్త తెలంగాణ శాసనాలు పుస్తకం ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పురాతన కాలం నాటి చరిత్ర విషయాలను చెప్పే శాసనాల పరిశోధన బ్రిటిష్ ప్రాంతంలోనే ఆంధ్రలో జరిగినంత తెలంగాణ ప్రాంతంలో జరగలేదని తెలిపారు. తెలంగాణలో చరిత్రను తెలిపే శాసనాలను తెలంగాణలో పుట్టి పెరిగిన వ్యక్తిగా మొదటిసారి వాటిని చదివి సమాజానికి అందించిన వ్యక్తి బిఎన్ శాస్త్రీ అని.. రామోజు హరగోపాల్ అని పేర్కొన్నారు. ఇంతక ముందు కు పరిశోధకులు శాసనలకు సంబంధించిన అంశాలను ఎవరు కూడా పుస్తకాల రూపంలోకి తేలేదని.. హరగోపాల్ మాత్రం ముద్రణ రూపంలోకి తేవడం ముందజలో ఉందన్నారు. ఈ పుస్తకంలో మొత్తం 93 శాసనాలకు సంబంధించిన విషయాలలో పుస్తక రూపంలో వెలుగులోకి తేవడం అద్భుతమన్నారు. హైదరాబాద్ బుక్ హౌస్ అధ్యక్షులు గౌరీ శంకర్ మాట్లాడుతూ శాసనాలను ఈ కాలానికి అందిస్తున్న చిరునామా ఈ పుస్తకమని ఈ ప్రయత్నం చేసిన రచయితను మెచ్చుకున్నారు. వేముల గంటి మురళి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్ర మంలో వేద కుమార్, శివనాగిరెడ్డి, పాండు రంగారావు, భద్ర గిరీష్ తదితరులు పాల్గొన్నారు.

కురుగంటి కళాక్షేత్రం నృత్యం ప్రత్యేక ఆకర్షణ



నవతెలంగాణ-ముషీరాబాద్

హైదరాబాద్ నేషనల్ బుక్ ఫెయిర్‌లో కురుగంటి కళా క్షేత్రం బాలలు నృత్య గురు రాధిక ఆధ్వర్యంలోని బృంద నృత్యాల ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. సోలో నృత్య పోటీలలో మొదటి బహుమతి: అపూర్వ, రెండో బహుమతి: ఆద్య, మూడో బహుమతి: నివేదిత, కన్సోలేషన్ బహుమతి: అభిజిత గెలుచుకున్నారు. విజేతలకు బహుమతులను సర్టిఫికెట్స్ ను హైదరాబాద్ బుక్ ఫెయిర్ అధ్యక్షులు జూలూరు గౌరీశంకర్, ఉపాధ్యక్షులు పి నారాయణ రెడ్డి, కోయా చంద్రమోహన్, బాల సాహితీవేత్త చొక్కాపు వెంకట రమణ, సూరిబాబు అందజేశారు.

తేజావత్ సుకన్యకు ఘన సన్మానం



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి సందర్భంగా పవర్ లిఫ్టింగ్ జాతీయ బెంచ్ ప్రెస్ ఛాంపియన్ తేజావత్ సుకన్యకు జ్ఞాపిక అందజేసి సన్మానించిన సీఎం రేవంత్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తదితరులు

మధ్యప్రదేశ్ సీఎం మోహన్ యాదవ్‌కు స్వాగతం పలికిన గౌతమ్ రావు



నవతెలంగాణ-అంబర్‌పేట

మధ్యప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ యాదవ్‌ను బేగంపేట్ విమానాశ్రయంలో హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావు స్వాగతం పలికి శుభాకాంక్షలు తెలియజేశారు.

సేవాలాల్ సేవలు మరువలేనివి



నవతెలంగాణ-అంబర్‌పేట:

సమాజం అభివృద్ధి చెందడం కోసం సంత్ సేవాలాల్ మహారాజ్ ఏంతో కృషి చేశారని హైదరాబాద్ సెంట్రల్ జిల్లా అధ్యక్షులు డా. ఎన్. గౌతమ్ రావు అన్నారు. అనంతరం బీజేపీనగర కార్యాలయంలో సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గౌతమ్ రావు మాట్లాడుతూ గిరిజనుల కోసం సేవాలాల్ ఎంతో కష్టపడ్డారని గుర్తు చేశారు. సేవాలాల్ చేసిన సేవలను ప్రభుత్వం గుర్తించి ఆయనను గౌరవించాలని సూచించారు. గిరిజనుల అభివృద్ధి కోసం కేంద్రంలోని నరేంద్రమోదీ ప్రభుత్వం పెద్దపీట వేసిందని పేర్కోన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు గంధమాల ఆనంద్ గౌడ్, కృష్ణగౌడ్, శ్యామ్ రాజ్, గోవర్ధన్ రెడ్డి, క్రాంతి తదితరులు పాల్గొన్నారు.

యువత తప్పనిసరిగా ఓటర్ నమోదు చేసుకోవాలి

- బీఆర్‌ఎస్ రాష్ట్ర యువ నాయకులు ముఠా జై సింహ



నవతెలంగాణ-ముషీరాబాద్

యువత తప్పనిసరిగా ఓటర్ నమోదు చేసుకొని తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని బీఆర్‌ఎస్ రాష్ట్ర యువ నాయకులు ముఠా జై సింహ అన్నారు. గురువారం ముషీరాబాద్ డివిజన్‌లోని బీఆర్‌ఎస్ పార్టీ కార్యాలయంలో ఓటరు నమోదు సవరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యువ నాయకుల ముఠా జై సింహ హాజరై యువత పెద్ద ఎత్తున ఓటర్ నమోదు కార్యాలయాలను సందర్శించి ఓటరు నమోదు చేసుకుని తమ ఓటు హక్కును వినియోగించుకొని సమర్థవంతమైన నాయ కులను ఎన్నుకోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో డివిజన్ అధ్యక్షులు కొండా శ్రీధర్ రెడ్డి, శ్రీధర్ చారీ, తల్లారి శ్రీకాంత్ ముదిరాజ్, భీమార్తి అశోక్,దీన్ దయాల్ రెడ్డి,వెంకటేష్, ఇమ్రాన్ కురేషి, జావీద్ ఖాన్,భాస్కర్, శ్రీని వాస్, బుజ్జి వెంకటేష్, శ్రీధర్ గౌడ్,కత్తి నర్సింగ్ రావు, సత్యనారాయణ బాబు, అనిల్ కుమార్, బలవంత్ రాజు, వీరేష్ ,రవీందర్ గౌడ్, కనక మహాలక్ష్మి, అస్మా బేగం, రాణి తదితరులు పాల్గొన్నారు.

బాస్ సేవలు ఇతర స్వచ్ఛంద సంస్థ సేవలకు ఆదర్శం

- ఇన్కమ్ టాక్స్ కమిషనర్ బి.బాలకృష్ణ



నవతెలంగాణ-ధూల్ పేట్

బాస్ సేవలు ఇతర స్వచ్ఛంద సంస్థ సేవలకు ఆదర్శంగా నిలుస్తాయని ఇన్కమ్ టాక్స్ కమిషనర్ బి.బాలకృష్ణ అన్నారు. ఈ మేరకు గురువారం ఉస్మాన్ గంజ్‌లోని భాగ్యనగర్ అయ్యప్ప సేవ సమితి ప్రధాన కార్యాలయం నుండి అయోధ్యకు తరలివెళ్లే నిత్యవసర సరుకుల లారీని వారు జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా మట్ మందిర్ అధ్యక్షులు ఎం. రామరాజు, వీహెచ్‌పీ తెలంగాణ జాయింట్ సెక్రటరీ డాక్టర్.రావినూతల శశిధర్, విరించి ఆసుపత్రి చైర్‌పర్సన్, లతమ్మ ఫౌండేషన్ చైర్మెన్ మాధవి లతలు మాట్లాడుతూ.. అయోధ్యలోని రామమందిరం తిలకించడానికి వచ్చే భక్తులకు భాగ్యనగర్ అయ్యప్ప సేవ సమితి ఆధ్వర్యంలో అన్న ప్రసాద కార్యక్రమం నిర్వహించడం గొప్ప విషయమన్నారు. బాస్ సంస్థ ప్రతినిధులు వివిధ కారణాలతో తల్లిదండ్రులను కోల్పోయిన అనాథ చిన్నారులను విద్య బోధనలు, పేదలకు సేవలను అందించడం అభినందనీయమన్నారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు భవిష్యత్తులో మరిన్ని చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బాస్ అధ్యక్షులు క్యాతం రాధాకృష్ణ , ప్రధాన కార్యదర్శి విజయ భాస్కర్ , కోశాధికారి మేడిశెట్టి రాకేష్, వెంకటేష్ గురు స్వామి, విజేందర్ రెడ్డి, నర్సింగ్ రావు, వై.అశోక్, ఎస్.జగదీష్, సంతోష్, బిక్షపతి, దేవేందర్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

'స్ఫూర్తి ప్రదాత ధర్మభిక్షం'

- మగ్దూంభవన్‌లో ధర్మభిక్షం102వ జయంతి
- హాజరైన సీపీఐ నేతలు కూనంనేని, చాడ, పల్లా



నవతెలంగాణ-హిమాయత్ నగర్

స్వాతంత్ర సమరయోధులు, లోక్ సభ మాజీ సభ్యులు బొమ్మగాని ధర్మభిక్షం చేసిన ఉద్యమాలు, వాటి ఫలితాల కారణంగా ఇప్పటికీ ప్రజల్లో సజీవంగా ఉన్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావు అన్నారు. గురువారం హైదరాబాద్ మగ్దూం భవన్‌లో ధర్మభిక్షం 102వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి కూనంనేని, సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు చాడ వెంకట్ రెడ్డి, జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకట్ రెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మగాని ప్రభాకర్ అధ్యక్షతన జరిగిన సభలో కూనంనేని సాంబ శివరావు మాట్లా డుతూ స్వాతంత్రానికి పూర్వమే పాఠశాలలు, హాస్టల్‌లు ఏర్పాటు చేసి విద్యార్థు లను నిజాం వ్యతిరేకోద్యమంలోకి రప్పించారని గుర్తు చేశారు. అనంతరం చాడ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ అమరజీవి ధర్మభిక్షం శత జయంతిని రవీంద్ర భారతిలో ఘనంగా నిర్వ హించామని తెలిపారు. పల్లా వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ధర్మభిక్షం సాయుధ పోరాట వీరుడిగానే కాకుండా కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాణంలో కీలక పాత్ర పోషించార న్నారు. నల్లగొండ జిల్లాలో మూడు పర్యాయాలు మూడు వేర్వేరు శాసన సభ్యుడిగా గెలుపొందారని, రెండు సార్లు నల్లగొండ లోక్‌సభ సభ్యులుగా రెండు సార్లు గెలుపొందారని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎస్‌టీయూ రాష్ట్ర అధ్యక్షులు సదానందం, గీత పనివారల సంఘం రాష్ట్ర సమన్వయ కార్యదర్శి బి. నాగభూషణం, ఏఐటియూసీ నాయకుడు ప్రవీణ్ కుమార్, టీచర్స్ యూనియన్ నాయ కులు కోటిరెడ్డి, అయిప్సో నాయకులు కెవిఎల్, టిజెఎస్ నాయకులు పల్లె వినయ్ కుమార్, రాజు, శ్రీధర్, కె. రామ్మూర్తి (ఐఎఎల్) తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలి



నవతెలంగాణ-ధూల్ పేట్

బీజేపీ ప్రజా వ్యతిరేక విధానాలను తిప్పికొట్టాలని సీఐటీయు చాంద్రాయణ గుట్ట జోన్ కార్యదర్శి ఎస్ కిషన్ అన్నారు. సీఐటీయు చాంద్రాయణ గుట్ట జోన్ కమిటీ ఆధ్వర్యంలో 2024 16న జరిగే భారత్ బందులో స్వచ్ఛందంగా ప్రజలు పాల్గొనాలని జహంగీరాబాద్ ఉడిపి హెూటల్ నుండి రాయల సీమ హెూటల్ బండ్లగూడ వరకు షాప్‌లలో కర పత్రాలు పంచుతూ ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బీజేపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక, కార్మిక వ్యతిరేక విధానాలకు పాల్పడుతూ ప్రజలను మోసం చేస్తుందన్నారు. దేశంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలో వచ్చినప్పటి నుండి మతోన్మాద కార్పోరేట్ విధానాలు అలంబిస్తుందన్నారు. దీనికి వ్యతిరేకంగా ప్రజా సమస్యలు, కార్మిక సమస్యలు పరిష్కరించాలని అన్ని కార్మిక సంఘాల ఆధ్వర్యంలో దేశవ్యాప్త సెక్టోరియల్ ఇండస్ట్రియల్ భారత్ బంద్ నిర్వహిస్తున్నారన్నారు. ఈ బందులో ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొని మోడీ ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నిలబడాలన్నారు. ఈ కార్యక్రమంలో జోన్ కమిటీ సభ్యులు గౌస్, అహ్మద్, హనీఫ్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

'దళిత క్రైస్తవులపై దాడి చేసిన గుండాలను అరెస్ట్ చేయాలి'

- దళిత బహుజన పార్టీ జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

దళిత క్రైస్తవులు, చర్చిలపై దాడి చేసి హత్యాయత్నానికి పాల్పడిన ఆర్‌ఎస్‌ఎస్, భజరంగ్ దళ్ గుండాలను వెంటనే అరెస్ట్ చేయాలని దళిత బహుజన పార్టీ (డీబీపీ) జాతీయ అధ్యక్షులు వడ్లమూరి కృష్ణ స్వరూప్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం హిమాయత్‌నగర్‌లోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ చేవెళ్ల నియోజక వర్గంలోని శంకరపల్లి మండలం, జొన్నాడ గ్రామంలో చర్చిని తొలగించడానికి ఆర్‌ఎస్‌ఎస్, భజరంగ్ దళ్ గుండాలు ఉద్దేశపూర్వకంగా దళిత క్రైస్తవులు, అక్కడి చర్చిలపై ఆయుధాలతో తీవ్రంగా దాడి చేసి బహిరంగంగా హత్య చేయడానికి ప్రయత్నం చేశారని ఆరోపించారు. దళిత క్రైస్తవులపై దాడులు జరిగినా నేటి వరకు నిందితులపై కేసులు నమోదు చేయలేదని, దాడికి బాధ్యులైన నిందితులను ఇంత వరకు అరెస్టు చేయకపోవడం శోచనీయమన్నారు. ప్రభుత్వ యంత్రాంగం, పోలీసులు, అధికార పార్టీ నేతలు, బీజేపీ నేతలతో కుమ్మక్కై దళితలకు వ్యతిరేకంగా పని చేస్తున్నారని ఆరోపించారు.ఇంత దారుణం జరిగిన రాష్ట్ర సీఎం ఎ.రేవంత్ రెడ్డి, డీజీపీల నుంచి ఇంత వరకు స్పందన రాకపోవడమంటే అది ముమ్మాటికి దళితుల పట్ల వివక్షతేనేనని ఆయన ఆరోపించారు.బాధితులకు న్యాయం జరిగేంత వరకు రక్షణ కల్పించాలని కోరారు.తెలంగాణలో ఉన్న కోటి మందికి పైగా దళిత క్రైస్తవులు తిరగబడితే ఆర్‌ఎస్ఎస్ గుండాలు ముక్కలు ముక్కలుగా అయిపోతారని ఆయన హెచ్చరించారు.ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీరం సతీష్ కుమార్, గ్రేటర్ వర్కింగ్ ప్రెసిడెంట్ చిప్పరి సుబ్బారావు, దళిత బహుజన స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కో-ఆర్డినేటర్ ఇటికాల గణేష్, డిప్యూటీ కో-ఆర్డినేటర్ ఎం.రవి తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతోనే యువతలో చైతన్యం

- కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి



నవతెలంగాణ-అంబర్‌పేట

యువతలో క్రీడాస్ఫూర్తిని నింపి మరింత చైతన్యవంతంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఉందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. వరల్డ్ హిందూ లయన్స్ ఆధ్వర్యంలో చేపడుతున్న క్రీడా పోటీల పోస్టర్‌ను కేంద్రమంత్రి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ నేటి యువతరం విద్యతో పాటు క్రీడల్లో రాణించాల్సిన అవసరం ఉందన్నారు. వరల్డ్ హిందూ లయన్స్ వ్యవస్థాపకులు, బీజేపీ ఓబీసీ మోర్చా నేషనల్ మెంబర్ పెరిక సురేష్ మాట్లాడుతూ యువతలో క్రీడాస్ఫూర్తిని నింపేందుకు ఖేలో ఇండియా జీతో క్రికెట్, సెపక్ తక్రా క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ నెల 22 నుంచి 26 వరకు ఐదు రోజుల పాటు ఈ క్రీడా పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. క్రికెట్ పోటీలు ఈ నెల 23 నుంచి 26 వరకు మొదటి దశలో నియోజకవర్గ స్థాయిలో మండలాలు, రెండవ దశలో పార్లమెంట్ స్థాయిలో నియోజకవర్గాల మధ్య పోటీలను నిర్వహిస్తామని తెలిపారు. పార్లమెంట్ స్థాయిలో విజేత నిలిచిన జట్టుకు నగదు బహుమతితో పాటు ట్రోఫీలను కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి చేతుల మీదుగా అందిస్తామని తెలిపారు. ఈ నెల 18లోగా మండలాల వారిగా పేర్లను 934 777 7794, 7013720903నంబర్లకు ఫోన్ చేసి నమోదు చేసుకోవాలని సూచించారు.

ఈనెల 24 నుంచి 25 వరకు సెపక్ తక్రా పోటీలు

గ్రామీణ ప్రాంతాల్లో సెపక్ తక్రాను ప్రమోట్ చేయడానికి తెలంగాణ, నల్గొండ సెపక్ తక్రా అసోసియేషన్, వరల్డ్ హిందూ లయన్స్ ఆధ్వర్యంలో 9వ సబ్ జూనియర్, జూనియర్ ఇంటర్ డిస్ట్రిక్ట్ ఛాంపియన్ షిప్ పోటీలను ఈ నెల 24, 25 తేదీల్లో నల్గొండ కాలేజీ మైదానంలో నిర్వహిస్తున్నామని తెలిపారు. యువత ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవాలని పెరికె సురేష్ కోరారు.

రోడ్డు పనులు ప్రారంభం..



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

గన్ ఫౌండ్రి డివిజన్‌లోని గుజరాతీ గల్లీ వద్ద రోడ్డు పనులు ప్రారంభిస్తున్న కార్పొరేటర్ డాక్టర్ సురేఖ ఓం ప్రకాష్ , నాయ కులు ఓం ప్రకాష్, రాకేష్ తదితరులు

18న ధర్నాచౌక్‌లో మహాధర్నా

నవతెలంగాణ-ధూల్‌పేట్

డాక్టర్ బీఆర్ అంబేద్కర్ నేషనల్ ఎస్సీ, ఎస్టీ ఫెడరేషన్ ఆధ్వర్యంలో 18న ఇందిరా పార్కు ధర్నాచౌక్ వద్ద జరగనున్న మహాధర్నాను జయప్రదం చేయాలని మూవ్మెంట్ ఫర్ పీస్ అండ్ జస్టిస్ (ఎంపీజె) తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సలీమ్ అల్ హిందీ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ మహాధర్నాకు ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ ఫ్రంట్, ఎంపీజేతోపాటు పలు సామాజిక సంస్థలు మద్దతు తెలుపుతున్నాయన్నారు.

'నేటి రవాణా రంగ కార్మికుల సమ్మెకు ఐఎన్‌టీయూసీ ఆటో విభాగం సంపూర్ణ మద్దతు'

- ఆటో విభాగం నాయకుడు ఎస్.దయానంద్



నవతెలంగాణ-హిమాయత్ నగర్

గత పార్లమెంట్ సమావేశాల్లో కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన భారత న్యాయ సంహిత-2023 చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని, తదితర డిమాండ్ల పరిష్కారం కోసం నేడు దేశవ్యాప్తంగా జరిగే రవాణా రంగ కార్మిక సమ్మెకు ఐఎన్‌టీయూసీ ఆటో విభాగం సంపూర్ణ మద్దతు ప్రకటించింది. ఈ బంద్‌లో ఆటో డ్రైవర్లు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఆటో విభాగం నాయకుడు ఎస్.దయానంద్ పిలుపునిచ్చారు. ఈ మేరకు గురువారం నారాయణగూడలో బంద్‌కు సంబంధించిన వాల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఎస్. దయానంద్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన హిట్ అండ్ రన్ కేసులో అనుకోకుండా ప్రమాదాలు జరిగినప్పుడు డ్రైవర్లకు 10 సంవత్సరాల జైలు శిక్ష, రూ.7 లక్షలు జరిమానా విధిస్తూ పార్లమెంట్‌లో కేంద్రం తీసుకు వచ్చిన చట్టాన్ని రద్దు చేయాలని దేశవ్యాప్తంగా రవాణా రంగ కార్మికులు ఉద్యమించడంతో ప్రభుత్వం దిగివచ్చిందని తెలిపారు. వెంటనే హిట్ అండ్ రన్ చట్టాన్ని రద్దు చేయాల ని, రవాణా రంగ కార్మికులకు సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని, ఎంవి యాక్ట్ 2019 సవరణ చట్టాన్ని రాష్ట్రంలో అమలు చేయరాదని, తెలంగాణ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్ ప్రయాణం కల్పించడంతో ఆటో డ్రైవర్లు తీవ్రంగా నష్టపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.గీత, నేత, బీడి కార్మికులకు ఇస్తున్న మాదిరిగానే ఆటో కార్మికులకు నెలకు రూ.4,500 జీవన భృతి చెల్లించాలని ఆయన డిమా ండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆటో విభాగం నాయకులు లచ్చినారాయణ, సత్తయ్య, నర్సింహులు, జహంగీర్, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ మహారాజ్ జయంతిని సాధారణ సెలవు దినంగా ప్రకటించాలి



నవతెలంగాణ-సుల్తాన్ బజార్

సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతిని రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఫిబ్రవరి 15న సాధారణ సెలవుదినంగా ప్రకటించాలని తెలంగాణ ట్రైబల్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు పాండు బి.నాయక్ అన్నారు. గురువారం కోఠి డిఎంహెచ్ఎస్ క్యాంపస్ ఆవరణలో గల రాష్ట్ర కార్యాలయంలో సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ జయంతి నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మలేరియా అడిషనల్ డైరెక్టర్ అమర్ సింగ్ పాల్గొని పూజలు నిర్వహించారు. అనంతరం రాష్ట్ర అధ్యక్షుడు పాండు నాయక్ మాట్లాడుతూ.. భారతదేశంలో 15 కోట్ల బంజారాల ఆరాధ్య దైవం జగద్గురు సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ అని అన్నారు. గిరిజన ఉద్యోగులకు ప్రాధాన్యత గల పోస్టులు ఇవ్వాలన్నారు. గిరిజన ఉద్యోగులకు ప్రమోషన్ లలో రిజర్వేషన్ పాటించాలన్నారు. సంతు శ్రీ రామ్ రావ్ మహారాజుకు భారతరత్న అవార్డు ప్రకటించాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ జాయింట్ డైరెక్టర్ ప్రేమ్ కుమార్, డిప్యూటీ డైరెక్టర్ మంజునాథ్ నాయక్, ఉస్మానియా ఆసుపత్రి నర్సింగ్ సూపరెంటెంట్ సుజాత రాథోడ్, రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏ మోతిలాల్, ప్రధాన కార్యదర్శి వి తిరుపతి నాయక్, కోశాధికారి కే జగన్, డి ఎం హెచ్ఎస్‌టీ ఎన్జీవో యూనిట్ అధ్యక్షుడు ప్రభాకర్, ఐఎన్‌టీసీ వెంకటేశ్వర రెడ్డి, బీసీ శ్రీనివాస్, ఉద్ధవ్, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ట్రాన్స్ జెండర్‌కు ఆర్థిక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

- ఆల్ ఇండియా ట్రాన్స్ జెండర్ అసోసియేషన్ అధ్యక్షులు రచన ముద్రబొయిన



నవతెలంగాణ-ముషీరాబాద్

ట్రాన్స్ జెండర్‌కు ఆర్థిక కార్పొరేషన్ వెంటనే ఏర్పాటు చేయాలని అల్ ఇండియా ట్రాన్స్ జెండర్ అసోసియేషన్ అధ్యక్షులు రచన ముద్రబొయిన డిమాండ్ చేశారు. గురువారం బాగ్‌లింగంపల్లిలోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం ఆధ్వర్యంలో ట్రాన్స్ జెండర్స్ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో సిబ్బా, గరిమ, సంక్షేమ సంస్థల సహకారంతో 300 మంది ట్రాన్స్ జెండర్ వారికి నిత్యావసర సరుకులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా ట్రాన్స్ జెండర్ అసోసియేషన్ అధ్యక్షులు రచన ముద్రబొయిన మాట్లాడుతూ సమాజంలో ట్రాన్స్ జెండర్ కు సరైన గుర్తింపు లేదని వివక్ష వేధింపులు హింస గురవుతూ డిస్మోరియాతో బాధపడుతున్నారని ఈ మధ్యకాలంలో అమెరికన్ సైకలాజికల్ అసోసియేషన్ కూడా పేర్కొందన్నారు. ఉపాధి అవకాశాలు సంక్షేమ పథకా లు ట్రాన్స్ జెండర్‌కు ప్రత్యేకమైన ఒక ఆర్థిక కార్పొరేషన్ కావాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు. ట్రాన్స్ జెండర్ కు తక్షణమే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించాలి, ప్రత్యేకమైన ఆర్థిక కార్పొరేషన్ వెంటనే అమలు చేయాలని ఈ సదస్సులో తీర్మానం చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ప్రజా సాంస్కృతిక కేంద్రం రాష్ట్ర అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు, కొండవీటి సత్యవతి, ముకుంద మాల ,తదితరులు పాల్గొన్నారు.

చర్చి, పాస్టర్లపై దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలి



నవతెలంగాణ-అంబర్‌పేట:

చర్చిపై దాడి చేసి పాస్టర్లను దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించాలని క్రిస్టియన్ జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షులు ఎం సల్మాన్ రాజ్ సైబరాబాద్ సీపీకీ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లిలో అమాయక పాస్టర్లపై చర్చి పై దాడి చేసిన వ్యక్తులను కఠినంగా శిక్షించి భవిష్య త్తులో ఇలాంటి సంఘటనలు జరగకుండా పోలీసులు చూసుకోవాలని విజ్ఞప్తి చేశారు. గాయపడిన వారికి ప్రభుత్వం తరపున మెరుగైన వైద్యం కల్పించి వారిని ఆర్థికంగా ఆదుకోవాలని డిమాండ్ చేశారు. పోలీసులు కావాలనే బాధితులపై కేసులు పెట్టడం తీవ్ర అన్యాయమని మరోసారి పునరాలకు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కెవియస్ జాకబ్ జనరల్ సెక్రెటరీ డి రాజేష్ వైస్ ప్రెసిడెంట్ శ్రీని సుందర్, క్లిష్ట పౌరు, సుమంత తదితరులు పాల్గొన్నారు.





మీరు నిషాను కలవాల్సిందే..

సమాజంలో అమ్మాయిలకు తమ ఇష్టాలను చెప్పే ధైర్యం లేదు. తమ కంటూ ఓ చాయిస్ ఉండదు. చాలా మంది జీవితంలో ఏదో సాధించాలని కలలు కంటుంటారు. కానీ రకరకాల కారణాల వల్ల తమ కలలను కలలుగానే మిగుల్చుకుంటున్నారు. అటువంటి అమ్మాయిల్లో స్ఫూర్తి నింపే గేమ్ షో గో నిషా గో. నిషా అనే ఓ కల్పిత పాత్రతో రూపొందించిన ఈ గేమ్ ఇప్పుడు దేశ వ్యాప్తంగా ఎంతో మంది అమ్మాయిల్లో ధైర్యం నింపుతుంది. ఇంతకీ ఆ గేమ్ ఏంటో, దాన్ని ఎవరు రూపొందించారో తెలుసుకుందాం...

ఢిల్లీలోని దిగువ మధ్యతరగతి కుటుంబానికి చెందిన నిషా అనే 19 ఏళ్ల అమ్మాయి టీచర్ కోర్స్ చేస్తోంది. ఆమెకు కొన్ని కలలు, ఆశయాలు ఉన్నాయి. కానీ ఆమె జీవిత ప్రయాణం అంత సులభం కాదు. ఆమె కుటుంబ నేపథ్యం అలాంటిది. తను ఏం చేయాలనుకున్నా కొన్ని పరిమితులు తప్పవు. కుటుంబ పరిస్థితి ఎలా ఉన్నా నిషా ఇప్పుడు మొబైల్ గేమ్ అయిన గో నిషా గోలో భాగమయింది. భారతదేశంలోని 116 మిలియన్ల మంది యుక్తవయసులో ఉన్న బాలికల్లో ఆమె కూడా ఒకటైపోయింది. ఈ వయసులోని అమ్మాయిలకు చాలా వరకు సామాజిక పరమైన విషయాలపై అవగాహన ఉండదు. వారికి ఏం కావాలో అర్థం చేసుకోలేకపోతున్నారు. అలాంటి అమ్మాయిలను ఈ గేమ్ సరైన పద్ధతిలో సన్నద్ధం చేస్తుంది. తద్వారా వారి పునరుత్పత్తి ఆరోగ్యం గురించి మెరుగైన నిర్ణయాలు తీసుకోగలరు. అలాగే వారి కుటుంబ నిర్మాణాలలో మరింత సమాచారం ఇవ్వగలరు.

గో నిషా గో

గో నిషా గో అనేది 70 ఏండ్ల కిందట సుసాన్ హోవార్డ్ తల్లి కృషికి ఫలితం. హోవార్డ్ డెలాఫీల్డ్ ఇంటర్నేషనల్ (HDI) సహ వ్యవస్థాపకురాలు. ఇది సామాజిక, పర్యావరణ, ఆరోగ్య సవాళ్లను పరిష్కరించే సంస్థ. దీన్ని మహిళల బృందం నిర్వహిస్తుంది.

హెచ్‌డిఐ అనేది 'గేమ్ ఆఫ్ చాయిస్, నాట్ ఛాన్స్' నినాదంతో దేశంలో USAID నిధుల ద్వారా నడుస్తున్న సామాజిక ప్రాజెక్ట్. 15 నుండి 19 ఏండ్ల మధ్య వయసు గల బాలికల కోసం గో నిషా గోను ప్రారంభించింది. 'మా అమ్మకు యువతిగా స్పష్టమైన లక్ష్యాలు ఉన్నాయి. పెద్ద చదువులు చేయడమే కాకుండా యుఎస్‌లో చదవాలనే ఆశయం ఉంది. తన చదువు కోసం పెండ్లిని వాయిదా వేసింది. గ్రాడ్యుయేషన్ తర్వాత పెండ్లి చేసుకుంటానని తల్లిదండ్రులను ఒప్పించింది. ఆమె తన ఆశయాలకు అనుగుణంగా తన ప్రయాణాన్ని ప్లాన్ చేసుకోకపోతే ఆమె జీవితం ఎలా ఉండేదో అని నాకు అనిపిస్తుండేది' అని హోవార్డ్ చెప్పారు.

అనేక ప్రశ్నలు అడిగాము

Go Nisha Go Google Play Storeలో ఉచితంగా లభిస్తుంది. ప్రస్తుతం దీనికి 4.4 రేటింగ్ ఉంది. మొబైల్ గేమ్ వినియోగదారుని ఐదు వేర్వేరు స్థాయిల ద్వారా ఇది తీసుకువెళుతుంది. నిషా తన పాత్ర ద్వారా ద్వారా నైపుణ్యాలను అన్వేషించడానికి, నేర్చుకోవడానికి, అభివృద్ధి చెందేందుకు అమ్మాయిలకు సహాయం చేస్తుంది. గేమ్ ఆఫ్ చాయిస్, నాట్ ఛాన్స్‌లో కంట్రీ డైరెక్టర్, ఇండియా టీమ్ లీడ్ అయిన కవితా అయ్యగారి మాట్లాడుతూ 'ఇదంతా ఒక చిన్న ఖూరాక్మీణ గ్రాంట్‌తో ప్రారంభమైంది. తర్వాత మేము గర్ల్ ఎఫెక్ట్ అనే సంస్థతో కలిసి ఢిల్లీ, రాజస్థాన్, బీహార్‌లలో 200 మంది అమ్మాయిలపై పరిశోధన చేశాము. కౌమారదశలో వారు ఎదుర్కొనే సమస్యలపై అనేక ప్రశ్నలు అడిగాము. గుర్తింపు, కదలిక, లైంగిక పునరుత్పత్తి ఆరోగ్యం, రుతుక్రమంపై సవాళ్లు ఎదురైనప్పుడు మీరు ఎవరికి చెప్పుకుంటారనే ప్రశ్నలు అడిగాము' అని పంచుకున్నారు. ఏ సలహా దొరకక, ఏ దారి కనిపించక అయోమయంలో ఉన్న అమ్మాయిలకు నిషా గేమ్ ఒక దారి చూపుతుంది. వారిలో ధైర్యాన్ని నింపుతుంది. ఈ గేమ్ మెన్‌స్ట్రువల్ హెల్త్ హెల్ప్‌లైన్‌తో సహా రకరకాల ఆరోగ్య అంశాలకు సంబంధించిన ఉత్పాదనలు, సేవలు, మహిళల సమస్యలపై పని చేసే స్వచ్ఛంధ సంస్థలకు సంబంధించిన వీడియో లింక్‌లను అందిస్తుంది.



నిర్ణయాలు, ఎంపికలు

నిషా ఇప్పుడు తన స్మార్ట్ డైరీతో తన హృదయాన్ని పంచుకుంటుంది. తన జీవితం అడుగడుగునా కొత్త మలుపులు తిరుగుతున్నప్పుడు వచ్చే చిన్న చిన్న సందేహాలను పరిష్కరించుకోగలుగుతుంది. వినియోగదారులు 15 ఏండ్లు పైబడి ఉన్నారని యాప్ నిర్ధారించిన తర్వాత గేమ్ లెవెల్ 1తో మొదలవుతుంది. నిషా తాను ధరించే బట్టల విషయంలో తరచూ తండ్రితో గొడవ పడుతుండేది. ఇవి ఇంగ్లీష్, హిందీ (హింగ్లీష్) కలగలిపిన భాషలో ఉంటాయి. ఈ సీరిస్ మొత్తం గో నిషా గో, జీ లే అప్నీ జిందగీ అనే ట్యాగ్‌లైన్‌తో ప్రారంభమవుతాయి.

నిర్ణయాధికారం...

లెవెల్ 2లో నిషా డాక్టర్ ఘోష్‌తో కలిసి సిక్కింకు వెళుతుంది. అక్కడ వారు పీరియడ్ ఉత్పత్తులను చేసే ఇంక్యుబేషన్ సెంటర్‌ను నడుపుతున్న డాక్టర్ అరుణను కలుసుకుంటారు. ఈ లెవల్ రుతు ఆరోగ్యంపై దృష్టి పెడుతుంది. లెవెల్ 3లో నిషా షిరీన్ మిస్త్రీ అనే యూట్యూబ్ ఇన్‌ఫ్లుయెన్సర్‌ని కలుసుకుంటుంది. ఆమె తన ఇష్టాలు ఏమిటో చెప్పడం గురించి మాట్లాడుతుంది. 'ఆ వీడియోలో ఆమె ఆయుష్‌తో ప్రేమలో పడుతుంది. అతను ఆమెను ముద్దు అడుగుతాడు. ఆమె సమాధానం ఏంటి అనేది ఆమె ఇష్టం. ఆమెకు ఆ ఎంపిక ఉంది. ఆమె తీసుకునే నిర్ణయాలు, దాని వల్ల వచ్చే ఫలితాలను ఎదుర్కొనే శక్తి కూడా ఆమెకు ఉంటుంది' అని అయ్యగారి చెప్పారు.

డైనమిక్ ముగింపు

ఈ యాప్ టెక్‌సాఖి, రతీ ఫౌండేషన్, ప్రాజెక్ట్ న్యాయరీ వంటి మహిళలు నడిపే ఎన్‌జీఓల హెల్ప్‌లైన్‌లకు లింక్‌లను కూడా అందిస్తుంది. నాల్గవ ఎపిసోడ్‌లో నిషా నర్సు-ఆంట్రప్రెన్యూర్‌గా కనిపిస్తుంది. సంభాషణ అసురక్షిత సెక్స్, గర్భ నిరోధకం, వైద్యుడిని సంప్రదించడం, సంబంధంలో అవును లేదా కాదు అని చెప్పే ఎంపికపై కేంద్రీకృతమై ఉంటుంది. నిషా తల్లిదండ్రులు ఆమెకు పెండ్లి చేయడానికి అబ్బాయిని చూస్తారు. ఆమె ఆయుష్ గురించి తన తల్లిదండ్రులకు చెబుతుందా, లేదా, ఇప్పుడే పెండ్లి చేసుకోవడం తనకు ఇష్టం లేదని చెప్పి జర్నలిస్ట్ కావాలనే తన ఆశయాన్ని కొనసాగిస్తుందా? లేదా అనే విషయాన్ని ఈ ఎపిసోడ్ డైలమాలో ఉంచుతుంది.



నిధులు అవసరం

Go Nisha Go ఇప్పటివరకు 3 లక్షల డౌన్‌లోడ్‌లను కలిగి ఉంది. గేమ్ ప్రచారానికి ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌లను ఉపయోగించుకున్నారు. 'దీన్ని ప్రారంభించిన మొదటి నెలలో మూడు రాష్ట్రాల్లో (ఢిల్లీ, రాజస్థాన్, బీహార్) ఇన్‌ఫ్లుయెన్సర్‌లతో టైఅప్ చేసాము. నిషా సే మిలే క్యా (మీరు నిషాను కలిశారా?) అనే ప్రచారాన్ని కూడా నిర్వహించాము. నిర్దిష్ట విషయాల గురించి మాట్లాడటానికి, ఆటను ప్రోత్సహించడానికి అమ్మాయిలకు శిక్షణ ఇవ్వడానికి ఒక భాగస్వామితో కలిసి పని చేస్తున్నాము' అని ఆమె జతచేశారు. గేమ్ ఆఫ్ చాయిస్, నాట్ ఛాన్స్‌ను ఇతర భాషల్లో డెవలప్ చేయడానికి నిధుల కోసం చూస్తున్నాయని, అన్ని రాష్ట్రాల్లో డౌన్‌లోడ్ చేస్తున్నారని అయ్యగారి చెప్పారు. నేపాల్‌లోని బాలికల కోసం ఒక గేమ్‌ను అభివృద్ధి చేయడానికి ఇటీవల ఇది గ్రాంట్‌ను కూడా పొందింది.

- సలీమ

రైతుల ఆందోళన ఉధృతం

(మొదటిపేజీ తరువాయి)

కల్పించడంతో పాటు ఇతర డిమాండ్లను నెరవేర్చాలని కోరుతూ రైతులు పంజాబ్, హర్యానాలో ఆందోళనను తీవ్రతరం చేశారు. వీరి నిరసనలతో పంజాబ్ సరిహద్దు సహా రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో ఫిబ్రవరి 16 రాత్రి వరకూ హర్యానా ప్రభుత్వం ఇంటర్‌నెట్ సేవలను నిలిపివేసింది. కాగా 'చలో ఢిల్లీ' ప్రదర్శనలో భాగంగా రైతులు ఎక్కడికక్కడ ఏర్పాటు చేసిన బారికేడ్లను నెట్టుకుంటు ముందుకు సాగుతున్నారు.

రైతుల్ని అడ్డుకునేందుకు.. 30 వేల టియర్ గ్యాస్ షెల్స్ కోసం ఆర్డర్

'చలో ఢిల్లీ' కార్యక్రమాన్ని అడ్డుకునేందుకు పోలీసులు భారీ ఎత్తున సిద్ధమయ్యారు. పంజాబీ రైతుల్ని అడ్డుకునేందుకు ఢిల్లీ పోలీసులు సుమారు 30 వేల టియర్ గ్యాస్ షెల్స్‌ను ఆర్డర్ చేసినట్లు తెలుస్తోంది. పంజాబ్ నుంచి వస్తున్న వేలాది మంది రైతుల్ని.. హర్యానా బోర్డర్ వద్ద ఆపేశారు. ఢిల్లీకి 200 కిలోమీటర్ల దూరంలో ఆ రైతుల్ని అడ్డుకున్నారు. వారిని చెదరగొట్టేందుకు సెక్యూరిటీ టియర్ గ్యాస్‌ను ప్రయోగించింది. ఎట్టి పరిస్థితుల్లోనూ నిరసనకారుల్ని అడ్డుకోవాలన్న ఉద్దేశంతోనే ఢిల్లీ పోలీసులు ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే భారీ మొత్తంలో టియర్ గ్యాస్ షెల్స్‌ను తెచ్చిన పోలీసులు.. మరో 30వేల షెల్స్ కోసం ఆర్డర్ పెట్టారు. మధ్యప్రదేశ్‌లోని టెక్నాపూర్‌లో ఉన్న టియర్ స్మోక్ యూనిట్ నుంచి ఆ షెల్స్‌ను కొనుగోలు చేయనున్నారు. గ్వాలియర్ నుంచి ఢిల్లీకి ఆ షెల్స్ తీసుకువస్తున్నారు.

నేడు గ్రామీణ బంద్..పారిశ్రామిక సమ్మె

కనీస మద్దతు ధర (ఎంఎస్పీ)కి చట్టబద్ధతతోపాటు పలు డిమాండ్ల సాధన కోసం దేశ రాజధాని ఢిల్లీని ముట్టడించిన రైతులు తమ ఉద్యమాన్ని మరింత ఉధతం చేస్తున్నారు. నేడు గ్రామీణ భారత్ బంద్‌కు పిలుపునిచ్చారు. తమ సమస్యలను ప్రజలకు వివరించి, కేంద్ర ప్రభుత్వ తీరును ఎండగట్టేందుకే భారత్ బంద్‌కు పిలుపునిచ్చినట్టు సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్కేఎం) ప్రకటించింది. ఈ బంద్‌కు పలు కేంద్ర కార్మిక సంఘాలు మద్దతు ప్రకటించాయి. కార్మికులు సమ్మె చేయనున్నారు. 16న ఉదయం 6 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు బంద్ కొనసాగుతుందని రైతు సంఘాల నేతలు ప్రకటించారు. ఆ రోజు మధ్యాహ్నం 12 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు జాతీయ రహదారులను స్తంభింపజేస్తామని తెలిపారు. గ్రామీణ భారత్ బంద్‌లో విద్యార్థి, యువత, మహిళ, ఉద్యోగులు పాల్గొన్నారు.

రైతులు పొలాలకు వెళ్లి పని చేయకూడదు: రాకేశ్ తికాయత్

ఫిబ్రవరి 16న "భారత్ బంద్'కు పిలుపునిచ్చిన సందర్భంగా భారతీయ కిసాన్ యూనియన్ (బీకేయూ) నాయకుడు రాకేశ్ తికాయత్ మాట్లాడుతూ "మేము గ్రామీణ భారత్ బంద్‌కు పిలుపునిచ్చాము. రైతులు నేడు తమ పొలాలకు వెళ్లి పని చేయకూడదు. దీని నుండి కొత్త ఆలోచనా విధానం బయటపడుతుంది. కార్మికులు కూడా సమ్మెకు దిగుతున్నారు. ఉద్యమంలో ఎంత మంది పాల్గొంటున్నారో దీన్ని బట్టి తెలుస్తుంది" అని అన్నారు.

చారిత్రాత్మక తీర్పు : సీపీఐ(ఎం)

(మొదటిపేజీ తరువాయి)

వ్యాఖ్యానించింది. పారదర్శకతకు, ఎలాంటి కళంకం లేని రీతిలో నిధులు అందించేందుకు, అందరికీ సమాన అవకాశాలు వుండేలా చూసేందుకు హామీ కల్పిస్తూ రాజకీయ, ఎన్నికల నిధులకు ఇప్పుడు సంస్కరణలు తీసుకురావాల్సిన అవసరం వుందని పొలిట్‌బ్యూరో పేర్కొంది.

నేడు గ్రామీణ బంద్ - సమ్మె

- ఇందిరాపార్క్ వద్ద ధర్నా, ప్రదర్శన

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపులో భాగంగా శుక్రవారం గ్రామీణ బంద్ - సమ్మెను నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా శుక్రవారం ఉదయం 11 గంటలకు హైదరాబాద్‌లోని ఇందిరాపార్క్ వద్ద ప్రదర్శన, ధర్నా చేపట్టనున్నారు. ఈ నిరసన కార్యక్రమంలో రైతు , వ్యవసాయ కార్మిక, విద్యార్థి, యువజన, మహిళ, సామాజిక, గిరిజన, మైనార్టీ సంఘాలు భాగస్వాములవుతున్నాయి. కాంగ్రెస్, సీపీఐ, సీపీఐ(ఎం)లతో పాటు వామపక్ష పార్టీల నాయకులు కూడా పాల్గొంటారు.

ఎన్నికల బాండ్లపై పార్టీల అభిప్రాయాలు

న్యూఢిల్లీ : ఎన్నికల బాండ్లు రాజ్యాంగ విరుద్ధమంటూ సుప్రీం కోర్టు చారిత్రక తీర్పునిచ్చిన నేపథ్యంలో ప్రతిపక్షాలు ఆ తీర్పును స్వాగతించగా పాలక పక్షం బీజేపీ ఆ తీర్పును గౌరవిస్తామని పేర్కొంది.

మా వైఖరి సరైందే : కాంగ్రెస్

"ఈ తీర్పును స్వాగతిస్తున్నాం. ఒక దేశంగా మనం మరింత బలోపేతమయ్యాం. ఈనాడు మా వైఖరి సరైందేనని రుజువైంది." అని కాంగ్రెస్ ప్రతినిధి పవన్ ఖెరా వ్యాఖ్యానించారు. ఏడేండ్లుగా ఈ అంశంపై కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ లోపల, వెలుపల పోరాడుతోందన్నారు. తాజాగా సుప్రీం ఇచ్చిన తీర్పుతో తాము తీసుకున్న వైఖరి సరైందేనని రుజువైందన్నారు. దాపరికానికి, రాజకీయ జవాబుదారీతనాన్ని ఎగవేయడానికి ఈ పథకం సరైన సాధనమని ఆయన విమర్శించారు.

తీర్పును గౌరవిస్తాం : బీజేపీ

'ఎన్నికల బాండ్లపై సుప్రీం ఇచ్చిన తీర్పును బీజేపీ గౌరవిస్తుంది.' అని బీజేపీ నేత రవి శంకర్ ప్రసాద్ చెప్పారు. ఎన్నికల నిధుల వ్యవహారంలో పారదర్శకతను తీసుకురావడమే ఎన్నికల బాండ్ల లక్ష్యమని ఆయన వ్యాఖ్యానించారు.

స్వాగతిస్తున్నాం
తమిళనాడు సీఎం స్టాలిన్

'రాజ్యాంగ విరుద్ధమని ఎన్నికల బాండ్ల పథకాన్ని కొట్టివేస్తూ సుప్రీం ఇచ్చిన తీర్పు స్వాగతిస్తున్నాం" అని తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె.స్టాలిన్ పేర్కొన్నారు.

ప్రజాస్వామ్యాన్ని పటిష్టం చేసింది : ఆర్జేడీ

"ఈ తీర్పు ప్రజాస్వామ్యాన్ని పటిష్టపరిచింది." అని ఆర్జేడీ వ్యాఖ్యానించింది. కేంద్రంలోని పాలక బీజేపీకి లబ్ది చేకూరేందుకే ఈ పథకాన్ని తీసుకువచ్చారని ఆర్జేడీ బీహార్ ప్రతినిధి తివారీ వ్యాఖ్యానించారు.

బాండ్లను ప్రవేశపెట్టిన పార్టీకి ఎదురు దెబ్బ : తృణమూల్

'ఎన్నికల బాండ్లను ప్రవేశపెట్టిన రాజకీయ పార్టీకి ఈ తీర్పు పెద్ద ఎదురు దెబ్బ' అని తృణమూల్ కాంగ్రెస్ వ్యాఖ్యానించింది. పార్టీ ప్రతినిధి కునాల్ ఘోష్ మాట్లాడుతూ, రాజకీయ పార్టీలకు ఇచ్చే విరాళాల మూలాన్ని తెలుసుకునే హక్కు ప్రజలకుందని అన్నారు. ఈ తీర్పును స్వాగతిస్తున్నామన్నారు. నిధుల విషయంలో పారదర్శకత వుండాలనే తమ పార్టీ ఎప్పుడూ చెబుతూ వస్తోందన్నారు.

చారిత్రకం : మాజీ సీఈసీ కృష్ణమూర్తి

'సుప్రీం తీర్పు చారిత్రకం' పరిశుద్ధమైన ప్రజాస్వామ్య ప్రయోజనాల రీత్యా ఇది చాలా కీలకమైన తీర్పు. ఈ తీర్పుతో పూర్తిగా ఏకీభవిస్తున్నా. రాజకీయ పార్టీలు దీన్నుండి పాఠాలు నేర్చుకోవాలి" అని మాజీ చీఫ్ ఎన్నికల కమిషనర్ టి.ఎస్.కృష్ణమూర్తి వ్యాఖ్యానించారు.

ఎలా గుర్తిస్తారు ?

రాజకీయ నిధుల వ్యవహారంలో పారదర్శకతను తీసుకురావడానికి ఈ ఎన్నికల బాండ్ల పతకం సరైనది కాదంటూ తాను గతంలో బహిరంగంగానే ప్రకటనలు చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. బ్యాంక్ ద్వారా వస్తోంది కాబట్టి ఇది పారదర్శకతను పెంపొందిస్తుందని చెబుతున్నప్పటికీ ఈ పథకం ఎంత మాత్రమూ సరైన పద్ధతి కాదన్నారు. ఎందుకంటే ఈ విరాళమిచ్చిన దాత పేరు, నిధులు మూలం తెలియనపుడు ఇది సక్రమమైన డబ్బా లేక అవినీతి డబ్బా అనేది ఎలా గుర్తిస్తారని ఆయన ప్రశ్నించారు.

స్వాగతించిన అన్నాడీఎంకే

అన్నాడీఎంకే చీఫ్ కె.పళనిసామి సుప్రీం తీర్పును స్వాగతించారు. "బాండ్ల ద్వారా భారీ మొత్తాలు అందుకున్న పార్టీలు మమ్మల్ని నొక్కేశాయి. వారి ధన బలంతో మమ్మల్ని ధ్వంసం చేయడానికి ప్రయత్నించారు. కచ్చితంగా ఈ తీర్పును స్వాగతిస్తున్నాం." అని పేర్కొన్నారు.

ఈ పథకం ద్వారా తమ పార్టీ నిధులు స్వీకరించలేదని చెప్పారు. ఎన్నికల బాండ్ల ద్వారా భారీ మొత్తాలు విరాళంగా అందుకున్న పార్టీల వివరాలను మీడియా బయటపెట్టాలని కోరారు. అసెంబ్లీ హౌస్ వెలుపల ఆయన విలేకర్లతో మాట్లాడారు.

గత ప్రభుత్వంలో ఒక్క ప్రశ్నకూ సమాధానం రాలేదు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

శాసనమండలిలో గత ఐదేండ్ల నుంచి అనేక సమస్యలను ప్రభుత్వ దృష్టికి తెచ్చాననీ, ప్రత్యేక ప్రస్తావన, పిటీషన్ తదితర రూపాల్లో కోరినా గత బీఆర్ఎస్ ప్రభుత్వం నుంచి సమాధానం రాలేదని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి తెలిపారు. గురువారం శాసనమండలిలో ప్రత్యేక ప్రస్తావన సమయంలో ఆయన ఈ అంశాన్ని లేవనెత్తారు. ఐదేండ్ల తర్వాత మండలి ప్రజాస్వామిక పద్ధతుల్లో నడుస్తున్నదని తెలిపారు. సభ్యులు కోరినంత సమయం ఇస్తున్నారని హర్షం వ్యక్తం చేశారు. మన ఊరు - మన బడి పథకం కింద గత బీఆర్ఎస్ ప్రభుత్వం పాఠశాలల ఎంపిక సరిగ్గా చేయలేదని తెలిపారు. ఈ విషయాన్ని అప్పట్లోనే తాను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ ఫలితం లేకపోయిందని వాపోయారు. హైస్కూళ్లలో భోజనశాలల నిర్మాణాలు మధ్యలో ఆగాయనీ. పిల్లలున్న బడుల్లో భోజనశాలల నిర్మాణం పూర్తి చేయలేదని చెప్పారు. వీటి నిర్మాణాన్ని మధ్యలో ఆపితే అవి నిరుపయోగం అవుతాయని చెప్పారు. ఇప్పటికే ప్రభుత్వం ఒక్కో నియోజకవర్గానికి రూ.10 కోట్లు కేటాయించి, అందులో రూ.2 కోట్లను విద్య కోసం వినియోగించాలని నిర్దేశించినట్టు తెలిసిందన్నారు. పాఠశాలల్లో పారిశుధ్య పనులు గ్రామ పంచాయతీ, మున్సిపల్ శాఖల ద్వారా సాధ్యం కావడం లేదనీ, ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పనుల కోసం పాఠశాలల్లో ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయాలని సూచించారు.

వారి డిమాండ్లను తీర్చండి

కాంట్రాక్ట్ టీచర్లు, గెస్ట్ లెక్చరర్లు తదితర తమ సమస్యల పరిష్కారం కోరుతూ తన దృష్టికి వచ్చిన అంశాలను నర్సిరెడ్డి పిటిషన్ రూపంలో ప్రభుత్వానికి సమర్పించారు.

ఇండోనేషియా అధ్యక్ష ఎన్నికల్లో ప్రబౌ సుబియాంటోకు తిరుగులేని ఆధిక్యం

జకార్తా : అధ్యక్ష ఎన్నికల్లో ఇండోనేషియా రక్షణ మంత్రి ప్రబౌ సుబియాంటో ఆధిక్యంలో కొనసాగుతు న్నారు. అనధికారిక ఫలితాల మేరకు ప్రత్యర్థులపై ఆయన గణనీయమైన ఆధిక్యాన్ని చూపుతున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. శీఘ్రగణన బ్యాలెట్ల ఆధారంగా ప్రబౌ సుబియాంటోకు దాదాపుగా 58 శాతం ఓట్లు పోలైనట్లు స్వతంత్ర పోస్టలర్స్ తెలిపారు. ఎన్నికల సంఘం ప్రాథమిక లెక్కింపు నెమ్మదిగా కొనసాగుతోందని, ప్రబౌకు 57.7 శాతం ఓట్లు నమోదు కాగా, ప్రత్యర్థులు అనిస్ బస్వెదన్, గంజర్ ప్రనోవ్‌లు వరుసగా 25 శాతం మరియు 17 శాతంతో వెనుకబడినట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా పోలింగ్ కేంద్రాల్లో నమూనా ఓట్ల ఆధారంగా శీఘ్రగణన జరుగుతుంది. ఇండోనేషియాలో ఓట్ల లెక్కింపు అనేది సుదీర్ఘ ప్రక్రియ. అధికారిక ఫలితాల వెల్లడికి దాదాపు నెల రోజుల వరకు సమయం పట్టొచ్చు. 2004 నుంచి జరిగిన ప్రతి అధ్యక్ష ఎన్నికలోనూ శీఘ్రగణన అంచనాల ఆధారంగానే తుది ఫలితాలొచ్చాయి. కాగా, అధ్యక్ష ఎన్నికల్లో తాను విజయం సాధించినట్లు ప్రబౌ సుబియాంటో ప్రకటించారు. జకార్తాలోని ఓ స్టేడియంలో మద్దతుదారులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. విజయం పట్ల గర్వం, అహంకారం కూడదని, వినయంతో ఉండాలని వ్యాఖ్యానించారు. అత్యుత్సాహం కూడదని ఈ విజయం దేశ ప్రజలందరి విజయం కావాలని అన్నారు. శీఘ్రగణన ఫలితాలకు కృతజ్ఞతలు తెలిపారు. ఆయనతో పాటు మాజీ అధ్యక్షుడు జోకొ విడొడొ కుమారుడు జిబ్రన్ రకబుమింగ్ రాకా కూడా ఉన్నారు.



22 వరకూ హేమంత్ సోరెన్‌కు కస్టడీ పొడిగింపు

రాంచీ : మనీలాండరింగ్ కేసులో ఈడీ అరెస్టు చేసిన జార్ఖండ్ మాజీ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్‌కు ఈ నెల 22 వరకూ జ్యుడిషియల్ కస్టడీని పీఎంఎల్ఏ ప్రత్యేక కోర్టు గురువారం పొడిగించింది. ఈ విషయాన్ని మాజీ ముఖ్యమంత్రి తరపున న్యాయవాది, అడ్వకేట్ జనరల్ రాజీవ్ రంజన్ విలేకరులకు తెలిపారు. భూకుంభకోణానికి పాల్పడ్డారనే ఆరోపణలతో హేమంత్ సోరెన్‌పై మనీలాండరింగ్ కేసును ఈడీ విచారిస్తున్న సంగతి తెలిసిందే. జనవరి 31న రాత్రి సోరెన్‌ను ఈడీ అధికారులు అరెస్టు చేశారు. ఈ నెల 2న ముందుగా ఐదు రోజుల కస్టడీ విధించిన కోర్టు, తరువాత దానిని మరో ఏడు రోజులకు పొడిగించింది. మరోసారి మళ్లీ ఏడు రోజుల పాటు పొడిగించింది.

స్పోర్ట్స్ కోటా ఫలితాలను ప్రకటించి జేపీఎస్ పోస్టులను భర్తీ చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

172 జూనియర్ పంచాయతీ కార్యదర్శుల పోస్టుల భర్తీకోసం 2021, సెప్టెంబర్ ఆరున గత ప్రభుత్వం ఉద్యోగ నోటిఫికేషన్‌ను జారీ చేసిందని తెలిపారు. రాతపరీక్షను అదే ఏడాది డిసెంబర్ 21న నిర్వహించిందని పేర్కొన్నారు. పరీక్ష రాసి రెండేండ్లు గడుస్తున్నా, రాష్ట్ర ప్రభుత్వం నేటికీ వాటి ఫలితాలను వెల్లడించలేదని తెలిపారు. దీంతో పరీక్ష రాసి, ఉద్యోగం కోసం ఎంతో ఆశతో ఎదురుచూస్తున్న అభ్యర్థులు నిరాశా, నిస్పృహలకు గురవుతున్నారని పేర్కొన్నారు. ప్రస్తుతం సర్పంచ్‌ల కాలపరిమితి ముగిసిందని వివరించారు. ప్రత్యేక అధికారుల పాలన కొనసాగుతున్నదని తెలిపారు. ఈ నేపథ్యంలో గ్రామాల్లో మెరుగైన సేవలు ఎంతో అవసరమని సూచించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం స్పోర్ట్స్ కోటాలో నిర్వహించిన పరీక్ష ఫలితాలను వెంటనే ప్రకటించి, జేపీఎస్ పోస్టులను భర్తీ చేయాలని ఆయన కోరారు.

ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌కు అసెంబ్లీ ఆమోదం

- ప్రతిపక్ష సభ్యుల సందేహాలను నివృత్తి చేసిన డిప్యూటీ సీఎం భట్టి

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

ఓటాన్ అకౌంట్ బడ్జెట్ 2023-24కు మూజువాణి ఓటుతో శాసనసభ ఆమోద ముద్ర వేసింది. రూ.2,75, 891 కోట్ల బడ్జెట్‌కు అంగీకారం తెలిపింది. గురువారం శాసనసభలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్ సమావేశాలు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ అధ్యక్షతన ప్రారంభమయ్యాయి. హుక్కా, ఇతర మాదక ద్రవ్యాలను నిషేధిస్తూ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బిల్లుకు కూడా ఆమోదం లభించినట్టు స్పీకర్ ప్రకటించారు. అనంతరం కొత్తగా ఎన్నికైన సభ్యులకు సభ జీరో అవర్‌లో మాట్లాడేందుకు స్పీకర్ అవకాశం కల్పించారు. జీరో అవర్ అనంతరం మధ్యాహ్న భోజన విరామ కోసం 12: 15 గంటలకు సభను వాయిదా వేస్తున్నట్టు స్పీకర్ ప్రకటించారు. తిరిగి సభ మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభమైంది. ఆ సందర్భంగా ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌పై విపక్ష సభ్యులు లేవనెత్తిన పలు అంశాలకు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క సమాధానం ఇచ్చారు. బడ్జెట్‌పై చర్చలో ఎమ్ఐఎం పక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీ, బీఆర్ఎస్ సీనియర్ సభ్యులు కడియం శ్రీహరి, బీజేపీఎల్పీ నేత ఎ.మహేశ్వర్‌రెడ్డి, సీపీఐ పక్ష నేత కూనంనేని సాంబశివరావు, బీఆర్ఎస్ సభ్యులు ప్రశాంత్‌రెడ్డి, కాంగ్రెస్ సభ్యులు కె.సత్యనారాయణ, రాజ్‌ఠాకూర్, తదితరులు మాట్లాడారు. మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, తుమ్మల నాగేశ్వర్‌రావు, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి కూడా చర్చలో పాల్గొన్నారు. అనంతరం భట్టి మరోసారి సభ్యులు లేవనెత్తిన సందేహాలను నివృత్తి చేశారు. అనంతరం రాత్రి 8: 45 గంటల సమయంలో మూజువాణి ఓటుతో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్ ఆమోదం పొందినట్టు స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ తెలిపారు. అనంతరం సభను శుక్రవారం ఉదయం పది గంటలకు వాయిదా వేస్తున్నట్టు ఆయన ప్రకటించారు. కాగా, శుక్రవారం శాసనసభలో సాగునీటిపారుదల రంగంపై ప్రత్యేక చర్చ నిర్వహించే అవకాశముంది.

రోహిత్, జడేజా శతక జోరు

రాజ్‌కోట్ టెస్టు. టాస్ నెగ్గిన భారత్ తొలుత బ్యాటింగ్ ఎంచుకుంది. పరుగుల పిచ్‌పై ఆతిథ్య జట్టు బ్యాటర్ల జాతరే అనుకున్నారు. కానీ ఇంగ్లాండ్ సీమర్ మార్క్‌వుడ్ తొలి అర్థ గంటలోనే దెబ్బకొట్టాడు. యశస్వి జైస్వాల్ (10), శుభ్‌మన్ గిల్ (0), రజత్ పటీదార్ (5) నిరాశపరచగా.. 33 పరుగులకే భారత్ టాప్-3 వికెట్లు కోల్పోయింది. మిడిల్ ఆర్డర్‌లో సీనియర్ బ్యాటర్ల గైర్హాజరీలో టీమ్ ఇండియా పీకల్లోతు కష్టాల్లో కూరుకుంది.

కెప్టెన్ రోహిత్ శర్మ (131), లోకల్ బాయ్ రవీంద్ర జడేజా (110 బ్యాటింగ్) సెంచరీలతో చెలరేగారు. నాల్గో వికెట్‌కు 204 పరుగుల భాగస్వామ్యంతో భారత్‌ను గట్టెక్కించారు. అరంగ్రేట ఆటగాడు సర్ఫరాజ్ ఖాన్ (62) ధనాధన్ మెరుపులతో కదం తొక్కటంతో తొలి రోజు టీమ్ ఇండియా 326 పరుగుల మంచి స్కోరు నమోదు చేసింది. మరో ఐదు వికెట్లు చేతిలో ఉండగా నేడు భారత్ 400 ప్లస్ స్కోరుపై కన్నేసి బరిలోకి దిగనుంది.

- అర్థ సెంచరీతో రాణించిన సర్ఫరాజ్ ఖాన్
- యశస్వి జైస్వాల్, శుభ్‌మన్, రజత్ విఫలం
- భారత్ తొలి ఇన్నింగ్స్ 326/5
- రాజ్‌కోట్ టెస్టు మూడో రోజు





నవతెలంగాణ-రాజ్‌కోట్

రోహిత్ శర్మ (131, 196 బంతుల్లో 14 ఫోర్లు, 3 సిక్స్‌లు), రవీంద్ర జడేజా (110 నాటౌట్, 212 బంతుల్లో 9 ఫోర్లు, 2 సిక్స్‌లు) రాజ్‌కోట్‌లో శతక మోత మోగించారు. బ్యాటింగ్ లైనప్‌లో యువ క్రికెటర్లు విఫలమైన వేళ ఇద్దరు సీనియర్లు బాధ్యత తీసుకున్నారు. నాల్గో వికెట్‌కు 204 పరుగుల భారీ భాగస్వామ్యం నమోదు చేశారు. ఇంగ్లాండ్ పేసర్లు, స్పిన్నర్లు కవ్వించిన తరుణంలో స్ఫూర్తిదాయక ప్రదర్శన చేసిన రోహిత్ శర్మ, రవీంద్ర జడేజా తొలి రోజు ఆటలో ఆతిథ్య జట్టుకు పైచేయి అందించారు. అరంగ్రేట బ్యాటర్ సర్ఫరాజ్ ఖాన్ (62, 66 బంతుల్లో 9 ఫోర్లు, 1 సిక్స్) 48 బంతుల్లోనే అర్థ సెంచరీ సాధించాడు. టాస్ నెగ్గి తొలుత బ్యాటింగ్ ఎంచుకున్న టీమ్ ఇండియా తొలి ఇన్నింగ్స్‌లో 86 ఓవర్లలో 5 వికెట్లకు 326 పరుగులు చేసింది. ఇంగ్లాండ్ బౌలర్లలో మార్క్‌వుడ్ (3/69) మూడు వికెట్లు పడగొట్టగా.. స్పిన్నర్ టామ్ హర్ట్‌లీ (1/81) ఓ వికెట్ ఖాతాలో వేసుకున్నాడు.

ఆరంభంలో ఆందోళన భారత్ 93/3

బ్యాటింగ్ పిచ్‌పై టాస్ నెగ్గిన భారత్ తొలుత ఇంగ్లాండ్‌ను బౌలింగ్‌కు ఆహ్వానించింది. తొలి రెండు రోజులు పిచ్ బ్యాటింగ్‌కు అనుకూలం. దీంతో భారత బ్యాటర్లు దంచికొడతారనే అనుకున్నారు. కానీ ఇంగ్లాండ్ సీమర్ మార్క్‌వుడ్, స్పిన్నర్ టామ్ హర్ట్‌లీ తొలి పది ఓవర్లలోనే కోలుకోలేని దెబ్బకొట్టారు!. విశాఖ టెస్టు ద్వి శతక హీరో యశస్వి జైస్వాల్ (10) రెండు బౌండరీలతో ఊపందుకున్నాడు. కానీ మార్క్‌వుడ్ వేసిన బంతి అదనపు బౌన్స్ అంచనా వేయలేకపోయిన జైస్వాల్..స్లిప్స్‌లో దొరికిపోయాడు. దీంతో 24 పరుగుల తొలి వికెట్ భాగస్వామ్యానికి తెరపడింది. ఫామ్‌లో ఉన్న శుభ్‌మన్ గిల్ (0) నిరాశపరిచాడు. మార్క్‌వుడ్ మరో మెరుపు బంతితో గిల్ కథను సున్నా పరుగులకే ముగించాడు. దీంతో 24 పరుగుల వద్ద భారత్ రెండో వికెట్ కోల్పోయింది. నం.4 బ్యాటర్ రజత్ పటీదార్ (5) స్పిన్నర్ టామ్ హర్ట్‌లీ మాయలో పడ్డాడు. బౌన్స్‌ను అంచనా వేయలేని రజత్ పటీదార్ కవర్స్‌లో క్యాచౌట్‌గా నిష్క్రమించాడు. 8.5 ఓవర్లలో 33/3తో భారత్ పీకల్లోతు కష్టాల్లో కూరుకుంది. ఈ సమయంలో సర్ఫరాజ్ ఖాన్‌ను కాదని సీనియర్ ఆల్‌రౌండర్ రవీంద్ర జడేజా క్రీజులోకి వచ్చాడు. కుడి-ఎడమ కాంబినేషన్‌తో పాటు స్పెషలిస్ట్ బ్యాటర్‌ను నిలుపుకునే వ్యూహం ఫలించింది. తొలి సెషన్లో రోహిత్, జడేజా జోడి మరో వికెట్ పడకుండా జాగ్రత్త పడ్డారు. ఒత్తిడిలోనూ రోహిత్, జడేజాలు ఆకట్టుకున్నారు. కెప్టెన్ రోహిత్ శర్మ 8 ఫోర్లతో 72 బంతుల్లో అర్థ సెంచరీ పూర్తి చేశాడు. తొలి సెషన్లో భారత్ 25 ఓవర్లలో 3 వికెట్లకు 93 పరుగులు చేసింది.

ఇన్నింగ్స్ గాడిలో పడింది : భారత్ 185/3



ఉదయం సెషల్లో ఆరంభంలోనే మూడు వికెట్లు కోల్పోయిన భారత్..లంచ్ విరామం అనంతరం కుదురుకుంది. ఈ సెషన్లో భారత్ వికెట్ నష్టపోకుండా 92 పరుగులు సాధించింది. దీంతో భారత్ తొలి ఇన్నింగ్స్‌లో భారీ స్కోరుకు మంచి పునాది వేసుకుంది. సొంత మైదానంలో రవీంద్ర జడేజా సమయోచిత ఇన్నింగ్స్ ఆడాడు. ఓ ఎండ్‌లో రోహిత్ శర్మ దూకుడుగా పరుగులు సాధించగా, మరో ఎండ్‌లో రవీంద్ర జడేజా సహకారం అందించాడు. ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ రెండో సెషన్లో బౌలర్లను మార్చి ప్రయోగించినా ఎటువంటి ఫలితం దక్కలేదు. రోహిత్, జడేజా భాగస్వామ్యం విడదీసే ప్రయత్నాలు విజయవంతం కాలేదు. 97 బంతుల్లో ఐదు ఫోర్లు బాదిన రవీంద్ర జడేజా.. అర్థ సెంచరీ అందుకున్నాడు. దీంతో రెండో సెషన్లో టీమ్ ఇండియా పూర్తి ఆధిపత్యం సాధించింది. టీ విరామ సమయానికి భారత్ 185/3 పరుగుల వద్ద నిలిచింది.

సర్ఫరాజ్ ధనాధన్ : భారత్ 326/5

రోహిత్ శర్మ మెరుపు సెంచరీ నమోదు చేశాడు. 11 ఫోర్లు, రెండు సిక్సర్లతో 157 బంతుల్లో శతక మోత మోగించాడు. రోహిత్ శతక నాదంతో భారత్ పటిష్ట స్థితిలో నిలిచింది. జడేజాతో కలిసి నాల్గో వికెట్‌కు 204 పరుగులు జోడించిన అనంతరం రోహిత్ శర్మ వికెట్ కోల్పోయాడు. ఆ తర్వాత యువ ఆటగాడు సర్ఫరాజ్ ఖాన్ (62) మేనియా మొదలైంది. కెరీర్ తొలి ఇన్నింగ్స్‌ను సర్ఫరాజ్ ఖాన్ దూకుడుగా మొదలెట్టాడు. ఏడు ఫోర్లు, ఓ సిక్సర్‌తో 48 బంతుల్లోనే అర్థ సెంచరీ అందుకున్నాడు. జడేజా ఓ ఎండ్‌లో 99 పరుగుల వద్ద ఉండగా.. సర్ఫరాజ్ ఖాన్ వికెట్ల మధ్య పరుగులో సమన్వయ లోపంతో రనౌట్‌గా నిష్క్రమించాడు. దీంతో మెరుపు ఇన్నింగ్స్‌కు అనూహ్య ముగింపు పడింది. ఏడు ఫోర్లు, రెండు సిక్సర్లతో 198 బంతుల్లో సెంచరీ సాధించిన రవీంద్ర జడేజా.. తొలి రోజ ఆట ముగిసే సమయానికి అజేయంగా నిలిచాడు. నైట్‌వాచ్‌మన్ కుల్దీప్ యాదవ్ (1 నాటౌట్) వికెట్ నిలుపుకున్నాడు. మూడో సెషన్లో భారత్ రెండు వికెట్ల నష్టానికి 141 పరుగులు సాధించింది.

స్కోరు వివరాలు

భారత్ తొలి ఇన్నింగ్స్ : యశస్వి జైస్వాల్ (సి) జో రూట్ (బి) మార్క్‌వుడ్ 10, రోహిత్ శర్మ (సి) బెన్ స్టోక్స్ (బి) మార్క్‌వుడ్ 131, శుభ్‌మన్ గిల్ (సి) బెన్ ఫోక్స్ (బి) మార్క్‌వుడ్ 0, రజత్ పటీదార్ (సి) బెన్ డకెట్ (బి) టామ్ హర్ట్‌లీ 5, రవీంద్ర జడేజా బ్యాటింగ్ 110, సర్ఫరాజ్ ఖాన్ రనౌట్ (మార్క్‌వుడ్) 62, కుల్దీప్ యాదవ్ బ్యాటింగ్ 1, ఎక్స్‌ట్రాలు : 7, మొత్తం : (86 ఓవర్లలో 5 వికెట్లకు) 326.

వికెట్ల పతనం : 1-22, 2-24, 3-33, 4-237, 5-314.

బౌలింగ్ : జేమ్స్ అండర్సన్ 19-5-51-0, మార్క్‌వుడ్ 17-2-69-3, టామ్ హర్ట్‌లీ 23-3-81-1, జో రూట్ 13-1-68-0, రెహాన్ అహ్మద్ 14-0-53-0.

ఓటమితో నాకౌట్‌కు..!

- 2-3తో భారత్‌పై చైనా గెలుపు
- ఆసియా టీమ్ చాంపియన్‌షిప్స్



షా ఆలమ్ (మలేషియా) : అమ్మాయిలు చైనాపై మెరుపు విజయంతో క్వార్టర్ ఫైనల్లో కాలుమోపగా.. అబ్బాయిలు చైనా చేతిలో ఓటమితో నాకౌట్ దశకు చేరుకున్నారు. ఆసియా బ్యాడ్మింటన్ టీమ్ చాంపియన్‌షిప్స్‌లో భారత మహిళల, పురుషుల జట్లు క్వార్టర్‌ఫైనల్స్‌కు అర్హత సాధించాయి. మెన్స్ గ్రూప్-ఏ మ్యాచ్‌లో భారత్ 2-3తో చైనా చేతిలో పరాజయం పాలైంది. హాంగ్‌కాంగ్‌పై 4-1 విజయంతో నాకౌట్ బెర్త్ ఖాయం చేసుకున్న భారత్ స్టార్ జోడి సాత్విక్, చిరాగ్‌లకు విశ్రాంతి ఇచ్చింది. ప్రణయ్ 6-21, 21-18, 21-19తో వెంగ్‌పై, 21-11, 21-16తో లాన్ షిపై లక్ష్యసేన్ గెలుపొందారు. అర్జున్, కపిల జోడి 15-21, 21-19, 19-21తో, పృథ్వీ, రామకృష్ణమూర్తి జోడి 13-21, 9-21తో, చిరాగ్ సేన్ 15-21, 16-21తో నిరాశపరిచారు. మహిళల విభాగంలో టీమ్ ఇండియా నేడు క్వార్టర్‌ఫైనల్లో హాంగ్‌కాంగ్‌తో తలపడనుంది.

సుకన్యకు సీఎం అభినందన

ప్రపంచ వెయిట్‌లిఫ్టింగ్ పోటీలకు అర్హత



హైదరాబాద్ : ఈ ఏడాది మే 17 నుంచి జూన్ 21 వరకు అమెరికాలోని టెక్సాస్‌లో జరుగనున్న ప్రపంచ వెయిట్‌లిఫ్టింగ్ చాంపియన్‌షిప్స్‌కు అర్హత సాధించిన తెలంగాణ అథ్లెట్ తేజావత్ సుకన్యను రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి గురువారం అభినందించారు. గురువారం బంజార భవన్‌లో సేవాలాల్ మహరాజ్ 285వ జయంతి వేడుకల సందర్భంగా సుకన్యను రాష్ట్ర ప్రభుత్వం జ్ఞాపికతో సత్కరించింది.



యువతకు మాస్టర్స్ అథ్లెట్లు స్ఫూర్తి

మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

హైదరాబాద్ : 5వ మాస్టర్స్ అథ్లెటిక్స్ జాతీయ చాంపియన్‌షిప్స్‌లో పతకాలు సాధించిన మాస్టర్ అథ్లెట్లు యువతకు స్ఫూర్తిదాయకమని మల్కాజ్‌గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. వయసును లెక్క చేయకుండా యువోత్సాహంతో క్రీడల్లో పోటీపడుతూ రాష్ట్రానికి పతకాలు సాధించటం హర్షనీయమని చెప్పారు. కార్యక్రమంలో జాతీయ మాస్టర్స్ అథ్లెటిక్స్ వర్కింగ్ ప్రెసిడెంట్ లక్ష్మణ్ రెడ్డి, ఆఫీస్ బేరర్లు సహా పతక విజేతలు పాల్గొన్నారు.

నవచిత్రం



శివకార్తికేయన్, రుక్మిణి వసంత్

క్రేజీ కాంబోలో నయా సినిమా

శివకార్తికేయన్ హీరోగా, ఏఆర్ మురుగదాస్ దర్శకత్వంలో శ్రీ లక్ష్మీ మూవీస్ పాన్ ఇండియా స్థాయిలో భారీగా నిర్మిస్తున్న చిత్రం పూజా కార్యక్రమాలతో లాంఛనంగా ప్రారంభమైంది. తెలుగు, తమిళంలో గ్రాండ్‌గా రూపొందుతున్న ఈ చిత్ర షూటింగ్ గురువారం ఆరంభమైంది.

దర్శకుడు ఏఆర్ మురుగదాస్ తన పాపులర్ స్టోరీ టెల్లింగ్ స్టయిల్‌లో, యూనిక్ సెట్టింగ్‌తో హై యాక్షన్-ప్యాక్డ్ అనుభూతిని అందించేందుకు రంగం సిద్ధం చేస్తున్నారు. శివకార్తికేయన్ ఇంతకు ముందు చూసినట్లుగా కాకుండా పూర్తిగా ప్రత్యేకమైన, స్టైలిష్ అవతార్‌లో కనిపిస్తారు. కన్నడ నటి రుక్మిణి వసంత్ ఈ చిత్రంలో కథానాయికగా నటించనున్నారు. శ్రీ లక్ష్మీ మూవీస్ సంస్థ పాన్ ఇండియా స్థాయిలో భారీ ఎత్తున ఈ చిత్రాన్ని నిర్మిస్తోంది. అనిరుధ్ ఈ చిత్రానికి సంగీతం సమకూరుస్తున్నారు.

పద్మవ్యూహంలో చక్రధారి



ప్రవీణ్ రాజ్ కుమార్ హీరోగా శశికాటిక్కో, ఆషు రెడ్డి కీలక పాత్రలలో సంజయ్‌రెడ్డి బంగారపు దర్శకత్వంలో ఓ యూనిక్ ప్యూర్ లవ్ ఎమోషనల్ డ్రామా రూపొందుతోంది. కె.ఓ.రామరాజు నిర్మిస్తున్న ఈ చిత్రానికి 'పద్మ వ్యూహంలో చక్రధారి' అనే ఆసక్తికరమైన టైటిల్ పెట్టారు.

ఈ సందర్భంగా టైటిల్ లాంచ్ ప్రెస్‌మీట్‌లో ముఖ్య అతిథులుగా పాల్గొన్న దర్శకుడు శ్రీరామ్ ఆదిత్య, దర్శకుడు కృష్ణ చైతన్య, ప్రవీణ్ రాజ్ కుమార్ తదితరులు చిత్ర విజయాన్ని ఆకాంక్షించారు. దర్శకుడు సంజయ్‌రెడ్డి బంగారపు మాట్లాడుతూ,'రాయలసీమ ప్రాంతం అంటే ఇన్నాళ్లు గొడవలు ఫ్యాక్షన్ ఇవే చూశారు. ఈప్రాంతంలో ఉన్న స్వచ్ఛమైన ప్రేమని చూపించబోతున్నాం. గ్రామీణ నేపథ్యంలో జరిగే ఈ కథని ప్రేక్షకులు ఆదరిస్తారని ఆశిస్తున్నాం' అని అన్నారు. 'ఇందులో సత్య అనే పాత్రలో కనిపిస్తాను' అని శశికా చెప్పారు.

ఆషు రెడ్డి మాట్లాడుతూ, 'ఇందులో పద్మ అనే పాత్ర చేస్తున్నాను. చాలా భిన్నమైన పాత్ర ఇది' అని తెలిపారు. ప్రవీణ్ రాజ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరికి ఫస్ట్ లవ్ ఉంటుంది. కొందరు సక్సెస్ అవుతారు. కొందరు ఫెయిల్ అవుతారు. అయితే తన ఫస్ట్ లవ్ వద్దే ఆగిపోయిన ఓ వ్యక్తి అక్కడి నుంచి ఎలా బయటికి వచ్చాడనే పాత్రలో మధునందన్ కనిపిస్తారు. ఆ పాత్ర చాలా గుర్తుండిపోతుంది' అని చెప్పారు.

అరుదైన అవకాశం



అల్లు అర్జున్

ఇటీవల 'పుష్ప' చిత్రంలో ఉత్తమ నటనకి అల్లు అర్జున్ జాతీయ పురస్కారం అందుకున్న సంగతి తెలిసిందే. సినీ రంగంలో అత్యున్నత పురస్కారంగా భావించే ఈ ఉత్తమ నటుడి పురస్కారం అందుకున్న ఏకైక తెలుగు నటుడుగా అల్లు అర్జున్ రికార్డు క్రియేట్ చేశారు. అయితే తాజాగా ఆయన మరో అరుదైన గౌరవాన్ని పొందారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా భావించే బెర్లిన్ ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో భారతీయ సినిమా తరపున ప్రాతినిధ్యం వహించే అవకాశం దక్కించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన బెర్లిన్ 74వ ఇంటర్నేషన్ ఫిల్మ్ ఫెస్టివల్‌లో పాల్గొనేందుకు గురువారం జర్మనీకి పయనమయ్యారు. ఇదిలా ఉంటే, ఆయన నటిస్తున్న పుష్ప 2 చిత్రం ఆగస్టు 15న విడుదల కానుంది.

మన దేశ సినీ పరిశ్రమ తరపున బెర్లిన్ ఫిల్మ్ ఫెస్టివల్‌కి వెళ్ళడం చాలా ఆనందంగా ఉంది. ఇదొక అరుదైన అవకాశం. మన సినిమా స్థాయిని అంతర్జాతీయ స్థాయిలో మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్ళేందుకు ఈ ఫెస్టివల్ ఎంతగానో దోహదం చేస్తుంది. ఇక స్వాతంత్ర్య దినోత్సవ కానుకగా ఆగస్ట్ 15న పుష్ప2తో మీ ముందుకు రాబోతున్నా' అని అల్లుఅర్జున్ తెలిపారు.

మెరిసేదంతా బంగారం కాదు

ఇమ్రాన్ హష్మీ, మహిమా మక్వానా, మౌని రాయ్, రాజీవ్ ఖం డేల్‌వాల్, శ్రియా శరణ్, విశాల్ వశిష్ట, నీరజ్ మాధవ్, విజయ్ రాజ్, నసీరుద్దీన్ షా కీలక పాత్రల్లో నటించిన వెబ్ సిరీస్ 'షోటైమ్'.

ధర్మాటిక్ ఎంటర్‌టైన్‌మెంట్ పై సుమిత్ రాయ్, షో రన్నర్ మిహిర్ దేశాయ్ రచించడంతోపాటు రూపొందించారు. దీనికి మిహిర్ దేశాయ్, అర్చిత్ కుమార్ దర్శకత్వం వహించారు. సుమిత్ రాయ్, మిథున్ గంగోపాధ్యాయ, లారా చాందిని స్క్రీన్ ప్లే అందించగా, జెహాన్ హండా , కరణ్ శ్రీకాంత్ శర్మ సంభాషణలు రాశారు. ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న ఈ సిరీస్ ట్రైలర్ విడుదలైంది. డబ్బు, వ్యాపారం, గ్లామర్, సంబంధాలు, జీవనశైలి, బాలీవుడ్‌లో అత్యంత రహస్యంగా ఉంచబడిన అన్ని రహస్యాలను షోటైమ్ మార్చి 8న డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో ప్రత్యేకంగా చూపించేందుకు సిద్ధమైంది.

ధర్మాటిక్ ఎంటర్‌టైన్‌మెంట్ వ్యవస్థాపకుడు, మేనేజింగ్ డైరెక్టర్ కరణ్ జోహార్ మాట్లాడుతూ,"షోటైమ్ అనేది పరిశ్రమలోని అనేక విభిన్న ఛాయలను ప్రదర్శించే కార్యక్రమం. షోబిజ్, గ్లిట్జ్, గ్లామర్, డ్రామా ఉన్నప్పటికీ సెట్‌ల వెనుక బయటకు చెప్పని భావోద్వేగ రోలర్‌కోస్టర్‌ను కూడా ఇది తాకుతుంది. ఈ షో ప్రేక్షకులను పరిశ్రమలోని వ్యక్తుల జీవితాలకు దగ్గరగా తీసుకురావడానికి, సినిమా నిర్మాణం వెనుక ఏమి జరుగుతుందో చూపించే ప్రయత్నమిది' అని అన్నారు.



మహిమా మక్వానా, ఇమ్రాన్ హష్మీ

'ఇండస్ట్రీలో ఇన్నేళ్లుగా ఉన్నందున, బాలీవుడ్‌లో తెర వెనుక ఏమి జరుగుతుందో చూపించే షోటైమ్ లాంటి కథను చెప్పాలను కుంటున్నాం - మా మసాలా సినిమాల వెనుక ఉండే మసాలాను ఇది మీకు ఇస్తుంది. షోబిజ్ ప్రపంచంలోని మెరుపు, గ్లామర్, అహం పోరాటాలు, అధికార పోరాటాలను తెలియజేసేదే ఈ షో. బాలీవుడ్‌లో మెరుస్తున్నదంతా బంగారం కాదని మీకు చూపుతుంది. మార్చి 8 నుంచి ఈ షోటైమ్ డిస్నీ ప్లస్ హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ కానుంది. ఇది తప్పకుండా మిమ్మల్ని అలరిస్తుందని ఆశిస్తున్నాం' అని క్రియేటర్ సుమిత్ రాయ్ తెలిపారు.

ప్రీమియర్స్‌కు సూపర్ రెస్పాన్స్



హీరో సందీప్ కిషన్ నటించిన ఫాంటసీ అడ్వెంచర్ 'ఊరు పేరు భైరవకోన'. విఐ ఆనంద్ దర్శకుడు. కావ్య థాపర్, వర్ష బొల్లమ్మ కథానాయికలు. హాస్య మూవీస్ బ్యానర్‌పై రాజేష్ దండా లావిష్ స్కేల్ లో నిర్మించారు. ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్‌పై అనిల్ సుంకర సమర్పిస్తున్నారు. బాలాజీ గుత్తా సహ నిర్మాత. ఈ చిత్ర ప్రమోషనల్ కంటెంట్ ప్రేక్షకులలో హ్యూజ్ బజ్‌ను క్రియేట్ చేసింది. ఇప్పటికే ప్రదర్శించిన ప్రీమియర్స్‌కు బ్లాక్ బస్టర్ రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రం నేడు (శుక్రవారం) ప్రేక్షకుల ముందుకు వస్తోంది.

ఈ నేపథ్యంలో చిత్ర బృందం బ్లాక్ బస్టర్ ప్రీమియర్స్ సక్సెస్ ప్రెస్‌మీట్‌ని నిర్వహించింది. సందీప్ కిషన్ మాట్లాడుతూ, 'దాదాపు వంద ప్రీమియర్ షోలు పడ్డాయి. థియేటర్స్‌కి వచ్చిన ప్రతి ఒక్క ప్రేక్షకుడికి థ్యాంక్స్. పాటలు, ట్రైలర్‌కు మీరు ఇచ్చిన రెస్పాన్స్, మా మీద మీరు పెట్టుకున్న నమ్మకానికి చాలా రుణపడి ఉన్నాం. ముందుగా చెప్పినట్లే ప్రీమియర్ షో టికెట్ ఉన్నవారు 20శాతం డిస్కౌంట్ వివాహభోజనంభులో రిడీమ్ చేసుకోవచ్చు. ఇది నా తరపున ప్రేక్షకులకు చిరుకానుక. ప్రీమియర్స్‌కు అద్భుతమైన రెస్పాన్స్ వస్తోంది. నా పెర్ఫార్మెన్స్‌ని చాలా మెచ్చుకున్నారు. ఇది చాలా గొప్ప ఆనందాన్ని ఇచ్చింది' అని తెలిపారు.

సెంథిల్‌కు భార్యావియోగం



రూహి, సెంథిల్‌కుమార్

సినిమాటోగ్రాఫర్ కె.కె.సెంథిల్‌కుమార్ ఇంట విషాదం నెల కొంది. ఆయన సతీమణి, యోగా టీచర్ రూహి మరణించారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆమెను కుటుంబ సభ్యులు హైదరాబాద్‌లోని ఓ ప్రైవేట్ హాస్పిటల్‌లో జాయిన్ చేశారు. చికిత్స పొందుతూనే గురువారం తుదిశ్వాస విడిచారు. ఆమె అంత్యక్రియలు శుక్రవారం ఉదయం జూబ్లీహిల్స్‌లోని మహా ప్రస్థానంలో జరుగనున్నాయి. 2009లో రూహిని సెంథిల్ వివాహం చేసుకున్నారు. వీరికి ఇద్దరు పిల్లలు. రాజమౌళి దర్శకత్వంలో రూపొందిన 'సై', 'ఛత్రపతి', 'యమదొంగ', 'మగధీర', 'ఈగ', 'బాహుబలి 1', 'బాహుబలి 2', 'ఆర్ఆర్ఆర్' చిత్రాలకు సెంథిల్ సినిమాటోగ్రఫీ అందించారు.

ఆద్యంతం వినోదాత్మకం



హర్ష దివ్య శ్రీపాద

ఆర్ టీ టీం వర్క్స్, గోల్ డెన్ మీడియా పతాకాలపై రవితేజ, సుధీర్ కుమార్ కుర్రు నిర్మిస్తున్న చిత్రం 'సుందరం మాస్టర్'. హర్ష చెముడు, దివ్య శ్రీపాద ప్రధాన పాత్రలు పోషించారు. కళ్యాణ్ సంతోష్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం ఈనెల 23న విడుదల కాబోతోంది. ఈ నేపథ్యంలో చిరంజీవి చేతుల మీదుగా ట్రైలర్ రిలీజ్ అయింది.

ఈ సందర్భంగా చిరంజీవి మాట్లాడుతూ, 'ట్రైలర్ చాలా బాగుంది. హర్ష కోసమే ఈ పాత్ర పుట్టినట్టుగా ఉంది. తనకు తాను, తన టాలెంట్‌ను తాను నమ్ముకుని హర్ష ఈ స్థాయికి వచ్చాడు. ఈ రోజు హీరో స్థాయికి ఎదిగాడు. ఆసాంతం వినోదాత్మకంగా ఈ చిత్రం ఉంటుందని అర్థం అవుతోంది. కామెడీనే కాకుండా ఎమోషన్ కూడా ఇందులో ఉందని చెబుతున్నారు. ఇలాంటి వినూత్న ప్రయోగాలను ఆడియెన్స్ ఎప్పుడూ ఆదరిస్తారు. ఈ చిత్రం పెద్ద విజయాన్ని సాధించాలి' అని అన్నారు.

హర్ష చెముడు మాట్లాడుతూ, 'మా లాంటి కొత్త వాళ్లని, చిన్న సినిమాను ఎంకరేజ్ చేస్తూ ట్రైలర్ రిలీజ్ చేసిన చిరంజీవికి థ్యాంక్స్. సినిమా చాలా కొత్త పాయింట్‌తో రాబోతోంది. సుందరం మాస్టర్ పాత్రను చూస్తే మనలో ఒకరిని చూసినట్టుగానే అనిపిస్తుంది. అందరినీ ఆలోచింపజేసే చిత్రం అవుతుంది' అని చెప్పారు.

'ఈ సినిమా కోసం నేను చాలా రీసెర్చ్ చేశాను. ట్రైబల్ విలేజ్‌లో అందరూ ఇంగ్లీష్ అంత ఫ్లూయెంట్‌గా ఎలా మాట్లాడుతారు అనే దానికి ఓ కారణం ఉంటుంది. అదేంటో సినిమా చూస్తే తెలుస్తుంది' అని డైరెక్టర్ కళ్యాణ్ సంతోష్ అన్నారు. నిర్మాత సుధీర్ కుమార్ మాట్లాడుతూ, 'రవితేజతో కలిసి ఈ చిత్రాన్ని నిర్మించాను. సినిమా చూశాను. మూవీ చాలా బాగా వచ్చింది' అని అన్నారు.

Printed and Published by Nandayala Narsimha Reddy On behalf Of Navatelangna Printers Private Limited, Printed At M.H Bhavan, 1st Floor, Plot No. 21/1, Azamabad Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020,Telangana State, Published at Navatelangana Printers Private Limited, M.H Bhavan,1st Floor No.21/1, Azamabad, Near Rtc Kalyana Mandapam, Baghlingampally, Hyderabad-500020, Telangana State, Editor : R.Sudha Bhaskar. TELTEL/2014/59462.

వీసా, మాస్టర్ కార్డ్‌లపై ఆర్‌బీఐ కొరడా

చెల్లింపులు నిలిపివేయాలని ఆదేశాలు



ముంబయి : నిబంధనలు ఉల్లఘింస్తున్న విత్త సేవల సంస్థలపై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కొరడా ఝుళిపిస్తుంది. ఇప్పటికే మనీలాండరింగ్‌పై ఆరోపణలు ఎదుర్కొంటున్న పేటియంపై కఠిన చర్యలు తీసుకోగా.. తాజాగా వీసా, మాస్టర్‌కార్డ్‌కు షాక్ ఇచ్చింది. ప్రముఖ చెల్లింపు గేట్‌వే సంస్థలైన వీసా, మాస్టర్‌కార్డ్ కమర్షియల్ కార్డులను ఉపయోగించి చెల్లింపులు చేయకుండా చర్యలు చేపట్టింది. కాగా.. ఎందుకు నిషేధం విధించారనే దానిపై స్పష్టత రావాల్సి ఉంది. అయితే కెవైసీ లేని వ్యాపారులకు ఆయా కార్డుల ద్వారా చెల్లింపులు జరుగుతున్నట్లుగా ఆర్‌బీఐ గుర్తించింది. కార్డ్ నెట్‌వర్క్‌లు ఆమోదం లేకుండా పని చేస్తున్నాయని సమాచారం. ఫిన్‌టెక్‌లు, కార్డ్ నెట్‌వర్క్‌లు వ్యాపార విక్రేతలకు కార్డ్ చెల్లింపులు చేసే ప్రక్రియను సష్టం చేసే వరకు కార్డ్ చెల్లింపులు ఉపయోగించకూడదని ఆర్‌బీఐ వర్గాల సమాచారం. వాస్తవానికి క్రెడ్, పేటియం, నోబ్రోకర్ తదితర యాప్‌లు వినియోగదారులు కార్డుల ద్వారా చెల్లింపులు చేసేందుకు అనుమతిస్తుంటాయి. ఈ రంగంలో కార్డు చెల్లింపులు సాధారణంగా ఉపయోగించడానికి అవకాశం ఉండదని సమాచారం. కమర్షియల్ కార్డుల ద్వారా చెల్లింపులను నిలిపివేయాలని ఆర్‌బిఐ ఆదేశాలు ఇచ్చిందని ఓ ఫిన్‌టెక్ ప్రతినిధి తెలిపారు. దీంతో ప్రధానంగా ఇకపై కార్డుల ద్వారా చేసే ఇంటి అద్దెలు, ట్యూషన్ ఫీజుల చెల్లింపులు నిలిచిపోయే అవకాశం ఉందని తెలుస్తోంది.

పేటియం ఎగ్జిక్యూటివ్‌లను విచారించిన ఈడీ

పలు పత్రాల స్వాధీనం

మరో 5 శాతం షేర్ పతనం



న్యూఢిల్లీ : మనీలాండరింగ్, ఆర్థిక అవకతవకల ఆరోపణలు ఎదుర్కొంటున్న పేటియం మాతృసంస్థ అయినా వన్97 కమ్యూనికేషన్ సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లను గురువారం ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు విచారించారని సమాచారం. ఆ సంస్థపై ఆర్‌బీఐ ఆంక్షల నేపథ్యంలో వారి నుంచి కొన్ని పత్రాలను కూడా స్వాధీనం చేసుకున్నట్టు అధికార వర్గాలు తెలిపాయి. ఇటీవల ఆర్‌బీఐ ఆంక్షల నేపథ్యంలో పేటియంపై విచారణ చేయాలా వద్దా అనే దానిపై.. ఈ పత్రాలను పరిశీలించి ఈడీ నిర్ణయం తీసుకోనుంది. ఫెమా చట్టంలోని నిబంధనలను ఏమైనా ఉల్లంఘించారేమో అని ఆరా తీస్తున్నట్టు ఓ అధికారి పేర్కొన్నారు. ఈడీ అధికారులు కోరిన సమాచారం, పత్రాలను పేటియం ఇప్పటికే అందించినట్టు తెలుస్తోంది. వచ్చే వారంలోగా మరిన్ని వివరాలు అందజేయాలని ఇది ఆదేశించినట్టుగా సమాచారం. కాగా పేటియంపై చర్యల నేపథ్యంలో ఆర్‌బిఐ వద్ద ఉన్న సమాచారాన్ని ఇప్పటికే ఇడి, ఫైనాన్షియల్ ఇంటెలిజెన్స్ యూనిట్ (ఎఫ్‌ఐయూ) కోరాయి. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ లిమిటెడ ఫిబ్రవరి 29 నుంచి డిపాజిట్లను స్వీకరించొద్దని ఆర్‌బీఐ ఆంక్షలు విధించిన విషయం తెలిసిందే.

రూ.27వేల కోట్ల సంపద ఆవిరి..

పేటియంపై ఆర్‌బీఐ చర్యల నేపథ్యంలో ఆ సంస్థ షేర్ వరుసగా పడిపోతోంది. గురువారం మరో 5 శాతం క్షీణించి రూ.325.30 ఆల్‌టైం కనిష్ట స్థాయి వద్ద ముగిసింది. పేటీయంపై అవకతవకల ఆరోపణలపై ఈడీ విచారణకు దిగిందనే వార్తలు ఆ కంపెనీ షేర్‌ను మరింత ఒత్తిడికి గురి చేస్తున్నాయి. ఆర్‌బీఐ ఆంక్షలు విధించినప్పటి నుంచి 11 రోజులలో పేటియం ఇన్వెస్టర్లు సుమారు రూ.27 వేల కోట్ల సంపదను నష్టపోయారు. 2023 అక్టోబర్‌లో ఆల్ టైం గరిష్ట స్థాయి రూ.998 వద్ద నమోదయిన విలువతో పోల్చితే గురువారం నాటికి 66 శాతం పైగా పతనమైంది. కాగా లిస్టింగ్ సమయంలో దాదాపు రూ.1800 పైగా పెట్టి కొనుగోలు చేసిన ఈ స్టాక్స్ మదుపర్లు ఇప్పుడు లబోదిబోమంటున్నారు.

కెనరా హెచ్‌ఎస్‌బీసీ లైఫ్ ఇన్సూరెన్స్ కొత్త ప్లాన్

న్యూఢిల్లీ : కెనరా హెచ్‌ఎస్‌బిసి లైఫ్ ఇన్సూరెన్స్ ఐసెలెక్ట్ గ్యారెంటీడ్ ఫ్యూచర్ ప్లస్ ప్లాన్‌ను ఆవిష్కరించినట్లు తెలిపింది. ఇది జీవిత బీమా, సురక్షిత లక్ష్యాలకు హామీ ప్రయోజనాలను అందిస్తుందని పేర్కొంది. అనిశ్చిత సమయాల్లో ఆర్థిక భద్రతను అందిస్తుందని, 100 శాతం హామీ ప్రయో జనాలతో, ఆర్థిక లక్ష్యాలను సాధించడంలో ఈ ప్లాన్ హామీ ఇస్తుందని ఆ సంస్థ పేర్కొంది.

సిస్కోలో 4వేల మందిపై వేటు

న్యూయార్క్ : ఐటీ రంగంలో ఉద్యోగ భద్రత గాల్లో దీపంలా మారింది. ఎప్పుడు తీసేస్తారో తెలియని ఆందోళనలో టెకీలు ఉన్నారు. ప్రపంచ వ్యాప్తంగా కొత్త ఉద్యోగాల సృష్టి ఏమో కానీ.. ఉన్న ఉద్యోగాలు ఊడిపోతున్నాయి. తాజాగా మరో టెక్ దిగ్గజం అమెరికాకు చెందిన ప్రముఖ నెట్‌వర్కింగ్ సంస్థ సిస్కో సిస్టమ్స్ ప్రపంచ వ్యాప్తంగా 4వేల మంది తొలగించాలని నిర్ణయించింది. 2023 నాటికి సిస్కోలో 85 వేల మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. ఇందులో 5 శాతం ఉద్యోగులను తొలగించాలని కంపెనీ తాజాగా పేర్కొంది. గతేడాది మాంద్యం భయాలతో ఐటి కంపెనీల్లో ప్రారంభమైన ఉద్వాసనలు ఈ ఏడాదీ కొనసాగడం ఆందోళనకరం. కొత్త ఏడాది 2024లోనూ గూగుల్, మైక్రోసాఫ్ట్, అమెజాన్, లింక్డిన్, మెటా తదితర దిగ్గజాలు ఒక్కొక్కటిగా ఉద్యోగుల తొలగింపునపై ప్రకటనలు చేస్తున్న విషయం తెలిసిందే. గడిచిన పది రోజుల్లోనే ఫైనాన్సియల్ టెక్నాలజీ దిగ్గజం పేపాల్ ప్రపంచ వ్యాప్తంగా 9 శాతం ఉద్యోగులపై వేటు వేయాలని నిర్ణయించింది. దీంతో సుమారు 2,500 మంది ఉద్యోగులు రోడ్డున పడనున్నారు. రోబోటిక్ వ్యాక్యుమ్ క్లీనింగ్ సొల్యూషన్స్ అందించే ఐరోబోట్ తన సిబ్బందిలో 31శాతం మందికి ఉద్వాసన పలకనున్నట్టు ప్రకటించింది.

వృద్ధి, లాభదాయకతను కొనసాగించేందుకు పునర్వ్యవస్థీకరణ ప్రణాళికల్లో భాగంగా దాదాపు 350 ఉద్యోగులపై వేటు వేస్తున్నట్టు తెలిపింది. కాగా.. ఆయా కంపెనీలు భారీ ఆదాయాలు, లాభాలు సాగిస్తున్నప్పటికీ.. మరింత పొదుపు చర్యల్లో భాగంగా సిబ్బందిపై వేటు వేయడం గమనార్హం.

52ఏళ్ల తర్వాత చంద్రునిపై అమెరికా పరిశోధనలు

ప్రైవేట్ మూన్ ల్యాండర్ ప్రయోగం

కేప్ కేన్వరాల్ : అపోలో మిషన్స్ తర్వాత అర్థ శతాబ్దానికి పైగా సుదీర్ఘ విరామం అనంతరం అమెరికా, చంద్రుని ఉపరితలంపై పరిశోధనలు చేసేందుకు ప్రైవేట్ మూన్ ల్యాండర్‌ను పంపించింది. గురువారం తెల్లవారు జామున కేప్ కేన్వరాల్‌లోని కెన్నడీ స్పేస్ సెంటర్ నుండి ఒడిసెస్ ల్యాండర్‌ను తీసుకుని స్పేస్ ఎక్స్ ఫాల్కన్ 9 రాకెట్ నింగిలోకి ఎగిసింది. ప్రైవేటు కంపెనీ రూపొందించిన అంతరిక్ష నౌకతో ఈ ప్రయోగాన్ని నిర్వహించడం విశేషం. ఇప్పటివరకు ఐదు దేశాలు మాత్రమే అమెరికా, రష్యా, చైనా, భారత్, జపాన్‌లు చంద్రునిపై ల్యాండ్ అయ్యాయి. ఏ ప్రైవేటు సంస్థ కూడా ఈ ప్రాజెక్టును చేపట్టలేదు. హ్యూస్టన్‌లోని ఏరోస్పేస్ కంపెనీ అయిన ఇంటుటివ్ మెషిన్స్ 3,70,000 కిలోమీటర్ల దూరంలోని గమ్యాన్ని చేరుకునేందుకు ఈ మూన్ ల్యాండర్‌ను రూపొందించింది. ప్రత్యర్థి కంపెనీ ఆస్ట్రోబొటిక్ టెక్నాలజీ రూపొందించిన లూనార్ ల్యాండర్‌ను ప్రయోగించిన పది రోజుల తర్వాత భూమికి తిరిగి వచ్చేటపుడు దగ్ధమై పసిఫిక్ సముద్రంలో పడిపోయింది. ఆ ఘటన జరిగిన నెల రోజుల తర్వాత ఈ మూన్ ల్యాండర్ ప్రయోగం జరిగింది. దీన్ని సిద్ధం చేయడం కోసం ఎన్నో నిద్రలేని రాత్రులు గడిపామని ఇంటుటివ్ మెషిన్స్ సహ వ్యవస్థాపకుడు, చీఫ్ ఎగ్జిక్యూటివ్ స్టీవ్ అల్టెమస్ వ్యాఖ్యానించారు. 1972 డిసెంబరులో అపోలో 17లో వ్యోమగాములను చంద్రునిపైకి పంపిన ఏకైక దేశం అమెరికా.

అనరుల్ ఇస్లాం కుటుంబానికి సీపీఐ(ఎం) నాయకుల పరామర్శ

అండగా ఉంటామని హామీ

పోలీసులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్

న్యూఢిల్లీ : పశ్చిమ బెంగాల్ పోలీసుల చేతిలో హతమైన వామపక్ష కార్యకర్త అనరుల్ ఇస్లాం కుటుంబాన్ని సీపీఐ(ఎం) నాయకులు గురువారం పరామర్శించారు. అండగా ఉంటామని హామీ ఇచ్చారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి మహమ్మద్ సలీం నేతృత్వంలోని సీపీఐ(ఎం) నాయకుల బృందం ఇస్లాం కుటుంబాన్ని పరామర్శించింది. ఈ సందర్భంగా మహమ్మద్ సలీం మాట్లాడుతూ... ఇస్లాం మరణానికి కారణమైన పోలీసులను శిక్షించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 13న ముర్షిదాబాద్ జిల్లాలో బహరంపూర్‌లో శాంతియుతంగా శాసనోల్లంఘన కార్యక్రమం నిర్వహిస్తున్న వారిపై పోలీసులు కాల్పులు జరపడంతో అనరుల్ ఇస్లాం మృతి చెందగా, మరో 20 మంది తీవ్రంగా గాయపడ్డారు.

స్థానికంగా వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న వీరి పరిస్థితి కూడా ఆందోళనకరంగా ఉంది. కాగా, మరోవైపు ఈ శాసనోల్లంఘన కార్యక్రమంలో మరో 15 మందిని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. వీరిని బుధవారం కోర్టులో ప్రవేశపెట్టారు. రెండు రోజుల నుంచి వీరు పోలీసుల అదుపులోనే ఉన్నారు.

కాగా, శాంతియుతంగా నిరసన తెలుపుతున్న కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికులపై పోలీసులను ప్రయోగించిన పశ్చిమ బెంగాల్‌లోని టీఎంసీ ప్రభుత్వంపై విమర్శలు వెలువెత్తుతున్నాయి. ఢిల్లీ సరిహద్దుల్లో రైతులపై దాడికి పాల్పడుతున్న కేంద్రం, హర్యానాల్లోని బీజేపీ ప్రభుత్వాలను ముఖ్యమంత్రి మమతా బెనర్జీ విరుచుకుపడుతున్నారని, అయితే రాష్ట్రంలోని రైతులపై మమతా అదే విధంగా వ్యవహరిస్తున్నారని సీపీఐ(ఎం), ఇతర వామపక్ష నాయకులు విమర్శిస్తున్నారు.

సీఐటీయూ, ఏఐకేఎస్ పిలుపు మేరకు ఈ నెల 13న పశ్చిమ బెంగాల్ వ్యాప్తంగా శాసనోల్లంఘన కార్యక్రమాలను నిర్వహించారు. వీటిపై పోలీసులు అణిచివేత కారణంగా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 50 మంది గాయపడ్డారు.

ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌కు మండలి ఆమోదం

- సభ నిరవధిక వాయిదా

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌కు శాసనమండలి ఆమోదం తెలిపింది. గురవారం బడ్జెట్‌పై చర్చకు ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక మంత్రి మల్లు భట్టి విక్రమార్క సమాధానమిచ్చారు. రాత్రి 11 గంటల వరకు జరిగిన సభలో బీఆర్ఎస్, ఎంఐఎం, బీజేపీ, కాంగ్రెస్ సభ్యులతో పాటు ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి పలు అంశాలను ప్రస్తావించారు. బడ్జెట్‌లో పలు అంశాలకు సవరణలను వారు ప్రతిపాదించారు. సభ్యుల సందేహాలను నివృత్తి చేసిన డిప్యూటీ సీఎం పద్దును ఆమోదించాలని కోరారు. అనంతరం ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌కు మండలి ఆమోదముద్ర వేసినట్టు చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి ప్రకటించారు. ఐదు రోజుల పాటు సభా కార్యకలాపాల్లో 11 గంటల 5 నిమిషాల పాటు చర్చలు కొనసాగాయని తెలిపారు. మొత్తం 19 మంది సభ్యులు ప్రసంగించారనీ, మూడు బిల్లులు ఆమోదం పొందాయని వివరించారు. ఒక తీర్మానాన్ని ప్రభుత్వం సభలో ప్రవేశపెట్టిందని తెలిపారు. అనంతరం మండలిని నిరవిధికంగా వాయిదా వేస్తున్నట్టు ప్రకటించారు.

సీఎంఆర్ఎఫ్ దరఖాస్తులను తక్షణమే పరిష్కరించండి : డిప్యూటీ సీఎంకు చైర్మెన్ గుత్తా సూచన

పేద ప్రజలకు అత్యంత కీలకమైన సీఎంఆర్ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయనిధి) దరఖాస్తులను ఎట్టి పరిస్థితిలోనూ పెండింగ్‌లో పెట్టవద్దని మండలి చైర్మెన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు సూచించారు. గురువారం శాసనమండలిలో పలువురు సభ్యులు ఈ అంశాన్ని ప్రస్తావించారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ అధికార, విపక్ష సభ్యులనే తేడా లేకుండా ఏ పార్టీకి చెందిన ఎమ్మెల్యే అయినా, ఎమ్మెల్సీ అయినా సీఎంఆర్ఎఫ్ దరఖాస్తులను పంపితే వాటిని వెంటనే పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని భట్టిని కోరారు. ఈ అంశంపై ప్రత్యేకంగా దృష్టి సారించాలని సూచించారు.

రాజకీయ కరపత్రంలా బడ్జెట్

- బీఆర్ఎస్ సభ్యుడు తాతా మధు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పద్దు... బడ్జెట్ మాదిరిగా కాకుండా రాజకీయ కరపత్రంలాగా ఉందని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ తాతా మధు విమర్శించారు. గురువారం శాసనమండలిలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌పై జరిగిన చర్చ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ఇచ్చిన హామీల అమలుకు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వివరించకుండా గత బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని విమర్శించడంపైనే ధ్యాస పెట్టారని ఎద్దేవా చేశారు. తాము పాలించిన కాలంలో చంద్రబాబు చేసిన ఐటీ అభివద్ధినీ, వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి తెచ్చిన రాజీవ్ ఆరోగ్యశ్రీ తదితర పథకాలను అభినందిస్తూ కొనసాగించామని తెలిపారు. సీతారామ ప్రాజెక్టు విషయంలో ఎంత అవినీతి జరిగిందో నాడు బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రిగా ఉండి, నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా కొనసాగుతున్న తుమ్మల నాగేశ్వర్ రావు చెప్పాలన్నారు. కాళేశ్వరంపై విచారణ జరిపి బాధ్యులను శిక్షించాలే తప్ప ...విష ప్రచారం చేయడం తగదని హితవు పలికారు.

ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కూర రఘోత్తమ్ రెడ్డి మాట్లాడుతూ ఏపీ సబార్డినేట్ సర్వీస్ రూల్స్‌కు సంబంధించి కోర్టు కేసుల సమస్య నుంచి బయటపడేందుకు తెలంగాణ సర్వీస్ రూల్స్‌ను రూపొందించాలని సూచించారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్ మాట్లాడుతూ ఇక్కడి భూమి పుత్రులైన కాకతీయుల చిహ్నాలను రాష్ట్ర లోగో నుంచి తొలగించాలనుకోవడం సరికాదని అభిప్రాయపడ్డారు. బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాట్లాడుతూ సచివాలయం ఎదురుగా తెలంగాణ తల్లి విగ్రహం కోసం ఉద్దేశించిన స్థలంలో ఆ విగ్రహాన్ని ప్రతిష్టించాల్సిందేనని కోరారు.

మంత్రులు రావాలి : బండా ప్రకాష్

మండలిలో తాము మాట్లాడుతున్న సమయంలో మంత్రులు రావడం లేదని బీఆర్ఎస్ సభ్యులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో మండలి డిప్యూటీ చైర్మెన్ బండా ప్రకాష్ మంత్రులను రప్పించాలని కార్యదర్శిని కోరారు. కాంగ్రెస్ ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి మాట్లాడుతూ, సభ్యులు మాట్లాడుతున్న వాటిని తాను నోట్ చేసుకుంటాననీ చెప్పగా, మీరు సీనియర్ సభ్యులైనా, మంత్రి కాదు కదా అని బీఆర్ఎస్ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. జీవన్ రెడ్డి మంత్రి అయితే బాగుంటుందనీ, మండలి సభ్యులకు అందుబాటులో ఉంటారని తాతా మధు ఈ సందర్భంగా వ్యాఖ్యానించారు. అనంతరం మంత్రులు శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి మండలికి వచ్చారు. సభ్యులు అడిగిన పలు విషయాలపై వారు స్పందించారు.

శ్రమజీవులకు పెన్షన్ సౌకర్యం కల్పించండి

- పెండింగ్ వేతనాలు బిల్లులను విడుదల చేయండి
- ఆ దిశగా బడ్జెట్‌లో నిధులు కేటాయించండి : కూనంనేని

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

జీవితాంతం కష్టపడి పనిచేసేటోళ్లు వృద్ధాప్యంలో ఇబ్బందులు ఎదుర్కోకుండా ఉద్యోగులకు మాదిరిగానే పెన్షన్ పథకాన్ని తీసుకురావాలని ప్రభుత్వాన్ని సీపీఐ పక్ష నేత కూనంనేని సాంబశివరావు కోరారు. ప్రతి నెలా కార్మికులు, దినసరి కూలీలు, వ్యవసాయ కార్మికుల నుంచి కొంత అమౌంట్‌ను తీసుకునీ, దానికి మరికొంత ప్రభుత్వం కలిపి పెన్షన్ సౌకర్యాన్ని కల్పించాలని సూచించారు. ప్రజల భాగస్వామ్యంతో హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీని కూడా తీసుకురావాలని విన్నవించారు. గురువారం శాసనసభలో ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌పై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు. హైదరాబాద్‌లో వేల ఎకరాల ప్రభుత్వ భూములు కబ్జాకు గురయ్యాయనీ, వాటి రక్షణ కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఫామ్‌హౌజ్‌లు, రియల్ ఎస్టేట్ వ్యాపారం, సొసైటీల ముసుగులో ల్యాండ్ సీలింగ్ అర్థాన్నే మార్చేశారని వాపోయారు. సొసైటీల పేరుతో ఎన్ని ఎకరాలనైనా ఉంచుకోవచ్చుననేది సరిగాదని సూచించారు. ఎక్కువ ఆస్తులు గల వారి నుంచి సంపద పన్ను ద్వారా ఆదాయ వనరులు పెంచుకోవచ్చునన్నారు. కేంద్రం నుంచి తగిన నిధులు రావట్లేదని అనిపిస్తున్నదనీ, వాటిని రాబట్టుకునేందుకు ఐక్యంగా పోరాడాలని పిలుపునిచ్చారు. కొత్తగూడెం జిల్లాలో పోలీసులకు రెండేండ్లుగా పెండింగ్‌లో ఉన్న టీఏ, డీఏలు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. గ్రామపంచాయతీ కార్మికులు, మధ్యాహ్న భోజన కార్మికులు, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఆశాలు, ఏఎన్ఎమ్‌లకు పెండింగ్ వేతనాలు లేకుండా చూడాలని కోరారు. ఒకటి రెండు నెలల పింఛన్లు పెండింగ్‌లో ఉన్నాయనీ, వాటిని వెంటనే విడుదల చేయాలని విన్నవించారు. హోంగార్డులకు ఉద్యోగ, ఆరోగ్య భద్రత కల్పించాలని కోరారు. పనిఒత్తిడి తగ్గించేందుకు పోలీసులకు షిఫ్టుల వారీగా డ్యూటీ వేయాలనీ, ఫలితంగా కొత్త ఉద్యోగాలను కూడా సృష్టించ వచ్చునని ప్రభుత్వానికి సూచించారు. ఇల్లు, వైద్యం, విద్య, పెన్షన్ సౌకర్యాలు కల్పిస్తే పేదలకు న్యాయం చేసినట్టు అవుతుందన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను విడుదల చేయండి : అక్బరుద్దీన్ ఓవైసీ

ఎంఐఎం పక్ష నేత అక్బరుద్దీన్ ఓవైసీ మాట్లాడుతూ..2018 నుంచి పెండింగ్‌లోని విద్యార్థులకు సంబంధించిన ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని సభను కోరారు. స్టేట్ ఫైనాన్స్ కమిషన్ సూచించిన 37 రికమండేషన్స్‌ను అమలు చేయాలని సూచించారు. జీహెచ్ఎంసీకి ప్రత్యేకంగా నిధులివ్వాలని విన్నవించారు. ఓవర్‌సీస్ స్కాలర్‌షిప్పుల సమస్యనూ పరిష్కరించాలని కోరారు. స్పౌస్ బదిలీలను పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. జిల్లా అభివృద్ధి సమీక్షా సమావేశాలను పునరుద్ధరించాలని సూచించారు. ఓల్డ్‌సిటీలో మెట్రో లైన్‌కు శంకుస్థాపన చేయాలని కోరారు. పాతబస్తీలోని సమస్యలను

హామీలకు దేశబడ్జెట్ కూడా సరిపోదు : మహేశ్వర్‌రెడ్డి

బీజేఎల్పీనేత ఎ.మహేశ్వర్‌రెడ్డి మాట్లాడుతూ..రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలకు దేశబడ్జెట్ కూడా సరిపోదని విమర్శించారు. రుణమాఫీ ఎలా చేస్తారు? రైతు బంధు ఇస్తారా? బోనస్ సంగతేంటి? అని ప్రశ్నించారు. పీఎం ఆవాస్ యోజన పథకం కింద రాష్ట్ర ప్రభుత్వం కట్టే ఇండ్లకు ఇందిరమ్మ ఫొటోతో పాటు వాజ్‌పేయి ఫొటోనూ పెట్టాలని సూచించారు. వనరులు ఏవిధంగా సమకూర్చుకుంటారని ప్రశ్నించారు.

కేఆర్ఎంబీకి ప్రాజెక్టులు అప్పగించడంలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం నాన్చిందనీ, కాంగ్రెస్ ప్రభుత్వం కూడా అదే దారిలో పోతుందంటూ మహేశ్వర్‌రెడ్డి అనటంతో మంత్రులు జూపల్లి కృష్ణారావు, తుమ్మల నాగేశ్వర్‌రావు, బీఆర్ఎస్ సభ్యులు ప్రశాంత్‌రెడ్డి జోక్యం చేసుకుని మాట్లాడారు. చర్చలో కాంగ్రెస్ సభ్యులు కె.సత్యనారాయణ, రాజ్‌ఠాకూర్, తదితరులు మాట్లాడారు.

ప్రమాదాలపై సమగ్ర విచారణ జరపాలి

మృతుని కుటుంబానికి రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలి

సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కలెక్టరేట్ ఎదుట ధర్నా

- డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్

నవతెలంగాణ- మెదక్ ప్రాంతీయ ప్రతినిధి



పారిశ్రామిక ప్రాంతంలోని వివిధ ఫ్యాక్టరీలలో జరుగుతున్న అగ్ని ప్రమాదాలపై సమగ్ర విచారణ జరిపించాలని సీపీఐ(ఎం) సంగారెడ్డి జిల్లా కార్యదర్శి జి.జయరాజ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం సంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పాశమైలారం పారిశ్రామికవాడలో సీఎంహెచ్ పరిశ్రమలో రియాక్టర్ పేలి సంభవించిన అగ్ని ప్రమాదంలో మృతిచెందిన శ్యాంబాబు కుటుంబానికి రూ.50 లక్షల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. గాయపడిన కార్మికులకు మెరుగైన వైద్యం అందించాలన్నారు. సంగారెడ్డి జిల్లాలోని పరిశ్రమల్లో వరుస ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్‌ను సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లాలో ఇలాంటి ప్రమాదాలు నిత్యకృత్యమయ్యాయన్నారు. గడ్డపోతారం, పాశమైలారం, జిన్నారం, ఖాజిపల్లి, హత్నూర ప్రాంతంలో రెగ్యులర్‌గా ప్రమాదాలు జరుగుతున్నా సంబంధించిన అధికారులు పట్టించుకోవడం లేదన్నారు. బొల్లారం అమర్ కెమికల్ పరిశ్రమ, పాశమైలారం మోనాక్షి లైఫ్ సైన్సెస్, టైర్ల పరిశ్రమ, జిన్నారం మండలంలో లీఫార్మాలో భారీ ప్రమాదం జరిగినా పట్టించుకోలేదన్నారు. ఫసల్వాది శివారులోని గణపతి ఫ్యాక్టరీలో కార్మికులు ప్రమాదానికి గురై మరణించారని గుర్తు చేశారు. బొర్పట్ల అరవిందోలో జరిగిన ప్రమాదంలో కార్మికుడు మరణిస్తే.. బయటికి పొక్కకుండా చేశారన్నారు. ప్రమాదాలపై స్పందించాల్సిన ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికారులు తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. వీరిని వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. లేబర్ డిపార్ట్‌మెంట్ అధికారులు కూడా సరిగ్గా తనిఖీలు చేయడం లేదని విమర్శించారు. పరిశ్రమల్లో జరుగుతున్న వరుస ప్రమాదాలపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకోవాలన్నారు. పరిశ్రమల్లో సేఫ్టీ మెజర్‌మెంట్స్ విషయంలో పరిశ్రమల యాజమాన్యాలు నిర్లక్ష్యంగా ఉంటున్నాయన్నారు. కార్మికుల కుటుంబాలను తక్షణమే ఆదుకునే విధంగా ప్రభుత్వ పరంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. అనంతరం కలెక్టరేట్ ఏఓ పరమేశంకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బి.మల్లేశం, కె.రాజయ్య, జి.సాయిలు, నాయకులు నర్సింహులు, ఎం.యాదగిరి, బాగారెడ్డి, భూషణం, కృష్ణ పాల్గొన్నారు.

కార్పొరేట్ విరాళాల్లో 90% బీజేపీకే !

- కాంగ్రెస్‌కు తగ్గిన దాతలు

న్యూఢిల్లీ : 2022-23లో వివిధ పార్టీలకు కార్పొరేట్ సంస్థలు అందజేసిన విరాళాల్లో ఒక్క బీజేపీయే 90% సొంతం చేసుకుంది. అసోసియేషన్ ఫర్ డెమొక్రటిక్ రిఫామ్స్ (ఏడీఆర్) నివేదిక ప్రకారం ఆ సంవత్సరంలో ఇతర రాజకీయ పార్టీలు రూ.70 కోట్ల కార్పొరేట్ విరాళాలు పొందితే బీజేపీ రూ.610.491 కోట్లు అందుకుంది. ఆ సంవత్సరం తమకు రూ.850.438 కోట్ల విరాళాలు అందాయని జాతీయ పార్టీలు ప్రకటించాయి. వీటిలో బీజేపీకి రూ.719.858 కోట్లు అందాయి.

2022-23లో కాంగ్రెస్, ఆమ్‌ఆద్మీ, సీపీఐ (ఎం), నేషనల్ పీపుల్స్ పార్టీ (ఎన్‌పీపీ)లు అందుకున్న మొత్తం విరాళాల కంటే బీజేపీకి ఐదు రెట్లు అదనంగా విరాళంగా లభించాయి. 2022-23 ఆర్థిక సంవత్సరంలో రూ.20,000 కంటే ఎక్కువ విరాళం అందుకున్న జాతీయ పార్టీల సమాచారం ఆధారంగా ఏడీఆర్ ఈ నివేదికను రూపొందించింది. కేంద్ర ఎన్నికల సంఘానికి రాజకీయ పార్టీలు సమర్పించిన వివరాలనే ఏడీఆర్ పరిగణనలోకి తీసుకుంది. ఈ నివేదిక ప్రకారం కాంగ్రెస్‌కు రూ.79.92 కోట్లు, ఆప్‌కు రూ.37 కోట్లు, ఎన్‌పీపీకి రూ.7.4 కోట్లు, సీపీఐ (ఎం)కు రూ.6 కోట్ల విరాళాలు వచ్చాయి. తనకు రూ. 20 వేలకు మించి విరాళం అందలేదని బీఎస్పీ ప్రకటించింది.

2022-23లో జాతీయ పార్టీలకు అంతకుముందు సంవత్సరం కంటే రూ.91.701 కోట్లు అంటే 12.09% ఎక్కువగా విరాళాలు అందాయి. పార్టీల వారీగా చూస్తే బీజేపీకి వచ్చిన విరాళాలు రూ.614.626 కోట్ల నుండి రూ.719.858 కోట్లకు పెరగ్గా కాంగ్రెస్ విరాళాలు రూ.95.459 కోట్ల నుండి రూ.79.924 కోట్లకు తగ్గాయి. ఢిల్లీ (రూ.276.202 కోట్లు), గుజరాత్ (రూ.160.509 కోట్లు), మహారాష్ట్ర (రూ.96.273 కోట్లు) నుండి జాతీయ పార్టీలకు ఎక్కువగా విరాళాలు వచ్చాయి. ఎన్నికల విరాళాల్లో కార్పొరేట్, వ్యాపార రంగ విరాళాలే కీలక పాత్ర పోషించాయి. మొత్తం విరాళాల్లో వీటి వాటా 80.017%.

ద్వైపాక్షిక సంబంధాలపై సమీక్ష

కతార్ పాలకుడితో మోడీ భేటీ

భవిష్యత్ రంగాల్లో పరస్పరం సహకరించుకోవడానికి ఎదురుచూస్తున్నామని ప్రధాని నరేంద్ర మోడీ కతార్ అమీర్‌తో భేటీ సందర్భంగా పేర్కొన్నారు. కతార్ పాలకుడు షేక్ తమిమ్ బిన్ హమద్‌తో సమావేశమై పూర్తి స్థాయిలో ద్వైపాక్షిక సంబంధాలను సమీక్షించామని చెప్పారు. వివిధ రంగాల్లో సహకారాన్ని మరింత పెంపొందించుకునేందుకు గల మార్గాలను చర్చించినట్లు చెప్పారు. అలాగే మన భూగోళానికి ప్రయోజనాలు కలిగించ గల భవిష్యద్ రంగాల్లో కూడా సహకారం కోసం చూస్తున్నట్లు తెలిపారు. యుఎఇలో రెండు రోజుల పర్యటన అనంతరం బుధవారం రాత్రి కతార్ రాజధాని దోహాకు చేరుకున్న ప్రధాని మోడీకి ఘన స్వాగతం లభించింది. అనంతరం కతార్ ప్రధానితో కూడా భేటీ అయి పలు అంశాలపై చర్చలు జరిపారు. ఈనాడు అందరినీ కలుపుకుని పోయే ప్రభుత్వాలే ప్రపంచానికి అవసరమని అంతకుముందు దుబాయ్‌లో మోడీ వ్యాఖ్యానించారు. ప్రతి ఒక్కరినీ మనతో పాటూ ముందుకు తీసుకుని వెళుతూ అవినీతి రహిత పరిశుద్ధ ప్రభుత్వాన్ని అందించాలన్నారు.

ఆరోగ్య కారణాలవల్ల పోటీ చేయడం లేదు

రాయ్‌బరేలి ఓటర్లకు సోనియా గాంధీ లేఖ

న్యూఢిల్లీ : రాయ్‌బరేలి లోక్‌సభ నియోజకవర్గ ఓటర్లకు ఆ ప్రాంత ఎంపీ, కాంగ్రెస్ నాయకురాలు సోనియాగాంధీ గురువారం ఒక బహిరంగ లేఖ రాసారు. ఆరోగ్య కారణాలతో వచ్చే ఎన్నికల్లో పోటీ చేయడం లేదని ఆ లేఖలో పేర్కొన్నారు. 'ప్రస్తుతం నేను సాధించినదంతా మీ కారణం వలనే.. అయితే పెరుగుతున్న వయస్సు, ఆరోగ్యకారణలతో వచ్చే లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేయడం లేదు' అని లేఖలో తెలిపారు. 'ఈ కారణంతో మీకు నేరుగా సేవ చేసే అవకాశం నాకు లభించకపోవచ్చు. అయితే నా హృదయమంతా ఎల్లప్పుడూ మీరే ఉంటారు' అని లేఖలో తెలిపారు. తనకు, తన కుటుంబానికి మద్దతు కొనసాగిస్తున్నందుకు ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. వరసగా గత నాలుగు పర్యాయాల నుంచి రాయ్‌బరేలి నుంచి సోనియాగాంధీ విజయం సాధించారు. ఈ సారి రాజస్థాన్ నుంచి రాజ్యసభకు సోనియా పోటీ చేస్తున్నారు.

నందికొండలో చైర్‌పర్సన్, వైస్ చైర్మెన్‌పై నెగ్గిన అవిశ్వాసం

- నూతన చైర్మెన్ ఎన్నిక లాంఛనమే..

నవతెలంగాణ-మిర్యాలగూడ



నల్లగొండ జిల్లా నాగార్జునసాగర్ నందికొండ మున్సిపాలిటీ చైర్‌పర్సన్, వైస్ చైర్మెన్‌పై పెట్టిన అవిశ్వాసం నెగ్గింది. మున్సిపల్ చైర్‌పర్సన్‌కు వ్యతిరేకంగా బీఆర్ఎస్ చీలిక వర్గం, కాంగ్రెస్ కౌన్సిలర్లు మొత్తం 9 మంది ఓటేశారు. దీంతో మున్సిపల్ చైర్‌పర్సన్ కర్ణ అనూష శరత్‌రెడ్డి, వైస్ చైర్మెన్ మంద రఘువీర్(బిన్ని) పదవులు కోల్పోయారు. గురువారం మున్సిపల్ సమావేశ మందిరంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం ప్రిసైడింగ్ అధికారిగా వ్యవహరించిన ఆర్డీవో చెన్నయ్య ఆధ్వర్యంలో 9వ వార్డు కౌన్సిలర్ ఈర్ల రామకృష్ణ అవిశ్వాస తీర్మానాన్ని ప్రతిపాదించగా మిగతా ఎనిమిది మంది సభ్యులు ఆమోదించారు. మున్సిపాలిటీలో 11 మంది సభ్యులు ఉండగా.. 9 మంది సభ్యులు ఏకతాటిపై ఉండటంతో చైర్‌పర్సన్‌కు పదవీ గండం తప్పలేదు. అవిశ్వాస తీర్మానానికి అనుకూలంగా మొత్తం 9 మంది మంది కౌన్సిలర్లు చేతులు పైకెత్తడంతో, తీర్మానం నెగ్గిందని ధ్రువీకరించారు. కొత్త చైర్‌పర్సన్ ఎన్నికకు తేదీ ప్రకటిస్తామని తెలిపారు. మారిన రాజకీయ సమీకరణాల నేపథ్యంలో కాంగ్రెస్‌కు చెందినవారే తదుపరి చైర్‌పర్సన్‌గా ఎన్నికయ్యే అవకాశం ఉంది.

పీజీటీ పోస్టుల్లో వికలాంగులకు అన్యాయం

బీఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి డా.కేతిరెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

గత ప్రభుత్వం చేపట్టిన ఉద్యోగ నియామకాలను తమవిగాగా చెప్పుకునేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేసిన తొందర పాటు వికలాంగులకు అన్యాయం జరిగిందని బీఆర్ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి డా.కేతిరెడ్డి విమర్శించారు. గురువారం తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీఆర్ఎస్ హయాంలో ఎస్సీ,ఎస్టీ, మైనార్టీ, బీసీ గురుకులాలు మొదలగు తొమ్మిది విభాగాల్లో 9,231 పోస్టులను నోటిఫికేషన్ ఇచ్చి ఆగస్టులో పరీక్షలను నిర్వహించామని తెలిపారు. అందులోని 1,276 పోస్టులకు సంబంధించి ప్రక్రియ గందర గోళంగా ఉందని అనుమాన వ్యక్తం చేశారు. వికలాంగుల రిజర్వేషన్ల అమల్లో స్పష్టత లేదని ఆందోళన వ్యక్తం చేశారు. ఎంపికపై నిజానిజాలు వెల్లడించాలని డిమాండ్ చేశారు.